సమావేశము - VII
వాల్యూము - II
నెం. 1

వెల : రూ. 40-50
20 మార్చి, 2017
సోమవారం,
(శక సం. 1938,
ఫాల్గుణం - 29)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

*విషయ సూచిక*

| | | | |
|---|---|---|---|
| | | | **పేజీ. నెం.** |
| **1.** | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 01 |
| 2. | ఆర్థిక శాఖ మంత్రి గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు | ... | 16 |
| 3. | సభా కార్యక్రమము : వాయిదా తీర్మానం అనుమతి గురించి | ... | 16 |
| 4. | 2017-2018 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ | ... | 16 |
| 5. | 2017-2018 సం.పు వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు (ఆమోదించబడినవి) (అనుబంధం-1) | ... | 76 |

* * *

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

# అధికార నివేదిక

# ( ఏడవ సమావేశము – ఏడవ రోజు)

## సోమవారం, మార్చి 20, 2017

### (సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

### (గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**మిస్టర్ స్పీకర్ :–** ప్రశ్న సంఖ్య 41 (2439)

**బ్రాహ్మణ సంక్షేమ పరిషత్**

ప్రశ్న సంఖ్య 41 (2439) సర్వశ్రీ వొడితెల సతీష్ కుమార్ (హుస్నాబాద్), దాస్యం వినయ్ భాస్కర్(వరంగల్–వెస్ట్), మలిపెద్ది సుధీర్ రెడ్డి(మేడ్చల్) – గౌరవనీయులైన గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని పేద బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

ఇ) సదరు ఉద్దేశం నిమిత్తం ఏదేని బడ్జెటు కేటాయింపును చేయడమయిందా; అయితే ఆ వివరాలేమిటి?

**గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి గారు (శ్రీ ఎ.ఇంద్ర కరణ్ రెడ్డి):** – అ) అవునండీ.

ఆ) తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తును 2001, సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం క్రింద సొసైటీగా నమోదు చేయడమయింది.

ఇ) అవునండీ. 2016–17 బడ్జెటు అంచనాలలో రూ.100 కోట్ల మొత్తాన్ని కేటాయింపు చేయడమయింది.

**శ్రీ వొడితెల సతీష్ కుమార్ :–** అధ్యక్షా, యావత్ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా పేద బ్రాహ్మణ సంక్షేమం గురించి ఒక మీటింగును ఏర్పాటు చేసి ఎటువంటి నిధులు ఇవ్వాలి, ఏమి కావాలని గౌరవ ముఖ్యమంత్రి గారు అడగడం చాలా మంచి విషయం. గత బడ్జెట్‌లో ముఖ్యమంత్రి గారు రూ.100 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రస్తుత బడ్జెట్‌లో కూడా రూ.100 కోట్లు కేటాయించి బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తును నెలకొల్పి బ్రాహ్మణులకు అండగా నిలబడడానికి ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. బ్రాహ్మణ సంఘం రిజిస్ట్రేషన్ జరిగింది. పనులు కూడా ప్రారంభించదలచారు. ఏ విధంగా ఈ సంఘం పని చేస్తుంది, ఎటువంటి వాళ్లు దీనికి అప్లై చేసుకోవచ్చు, ధూప, దీప, నైవేద్యాలు కాని, ట్రెజరీ నుండి అర్చకులకు డబ్బులు ఇవ్వడం వంటి విషయాల్లో ప్రభుత్వం ఇది వరకు నడిపించినట్లు నడిపిస్తుందా లేక ఏ విధంగా చేస్తుందనే ఒక ప్రశ్న వస్తుంది కానుక తగిన వివరాలు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ మలిపెద్ది సుధీర్ రెడ్డి :–** అధ్యక్షా, బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి అభినందనలు తెలియజేస్తూ, ప్రధానంగా గ్రామాల్లో ఉన్న దేవాలయాల యొక్క బాగోగులు చూసేది, దూప, దీప, నైవేద్యాలు పెట్టేది బ్రాహ్మణులే. గ్రామాల్లో బ్రాహ్మణ వృత్తి నిర్వహించే వారు పేదలుగా ఉన్నారు. వారి సంక్షేమం కోసం రాష్ట్ర ఖజానా నుండి గత సంవత్సరం గత100కోట్లు, ప్రస్తుత సంవత్సరం రూ.100కోట్లు పెట్టినందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. భగవంతునికి పెట్టే ధూప, దీప, నైవేద్యాల విషయంలో ఇబ్బంది పడుతున్నారు కనుక ఆ ఖర్చును పెంచాల్సిన అవసరం ఉంది. అదే విధంగా వారి

జీతాల విషయంలోను ఇబ్బంది ఉంది కనుక పెంచే ఆలోచన ఏమైనా ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

**శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ) :–** అధ్యక్షా, ధూప, దీప, నైవేద్యాల విషయంలో బ్రాహ్మణుల పట్ల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా బాగుంది. గిరిజన తాండాల్లోను, గూడేల్లోనూ గిరిజన బావోజీలు, బకత్‌లు అని ఉంటారు. చాలా తాండాలలో కులానికి, మతానికి సంబంధించిన ఆలయాల్లోని పూజార్లకు కూడా గౌరవ వేతనం ఇచ్చే విధంగా మరియు ధూప, దీప, నైవేద్యాలకు సంబంధించిన నిధులు కూడా ఇచ్చే విధంగా మంత్రి గారు ఆలోచించాలని కోరుతున్నాను.

**శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట):–** అధ్యక్షా, బ్రాహ్మణ పరిషత్‌ను ఏర్పాటు చేయడమనేది స్వాగతించాల్సిన విషయం. చాలా సంవత్సరాలుగా దేవాలయాల్లో పూజార్లుగా ఉంటున్న అర్చకుల జీతాలు ట్రెజరీ ద్వారా చెల్లించాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతున్నాయి, ప్రభుత్వాలు హామీలు ఇస్తున్నాయి. కానీ, హామీలు అమలు జరగడం లేదు. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్చకుల జీతాలను ట్రెజరీ ద్వారా చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ హామీలను అమలు చేయడంలేదు. అర్చకుల్లో 99శాతం మంది బ్రాహ్మణులే ఉంటారు. బ్రాహ్మణ పరిషత్తును ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి కృషి చేస్తున్న ఈ పరిస్థితుల్లో ట్రెజరీ ద్వారా అర్చకులకు జీతాలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి :–** అధ్యక్షా, భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత వివిధ కుల, మతముల అభివృద్ధికై తెలంగాణ రాష్ట్రం అనేక అభివృద్ధి పనులను చేపట్టింది. ఇందులో భాగంగానే బ్రాహ్మణుల స్థితి గతులను దృష్టిలో ఉంచుకుని కేవలం బ్రాహ్మణీయ వృత్తిపై జీవిస్తున్న వారి పిల్లల భవిష్యత్తుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్రంలోని పేద బ్రాహ్మణుల అభివృద్ధికై రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు గారు బ్రాహ్మణ అర్చకులతో, వేద పండితులతో, బ్రాహ్మణ ప్రముఖులతో చర్చలు జరిపారు. హైదరాబాదులో బ్రాహ్మణ సదనము ఏర్పాటు చేయ సంకల్పించి ప్రభుత్వం స్థల సేకరణ జరిపింది. సేకరించిన స్థలానికి సంబంధించి మున్సిపల్ శాఖ హైదరాబాదు వారికి ప్రతిపాదనలు పంపుటకు చర్యలు చేపడుతున్నది. సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు 267, తేది. 28.01.2017ను అనుసరించి 17మంది సభ్యులతో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తును ఏర్పాటు చేయడమైంది. 30.01.17 తేదీ నాడు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు రిజిస్ట్రారు అసోసియేట్ ట్రస్టు ద్వారా రిజిస్ట్రేషన్ చేయబడినది. ప్రణాళికా శాఖ ఉత్తర్వుల మేరకు 03.02.2017 తేది నాడు రూ.100 కోట్లు జారీ చేయడం జరిగింది. రెవెన్యూ అసైన్‌మెంట్–2 విభాగం నుండి 297 ఉత్తర్వుల ద్వారా 23.12.2016 ద్వారా సర్వే నెంబరు 74/బి గోపన్నపల్లి గ్రామం, శేర్‌లింగంపల్లి మండలము, రంగా రెడ్డి జిల్లాలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తును నిర్మించడానికి 6 ఎకరాల 10గుంటల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించడం జరిగింది. ఈ భూమిని 14.03.2017 తేదీ నాడు కమీషనరు, దేవాదాయ శాఖ మెంబర్ సెక్రెటరీ గారు స్వాధీన పరుచుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు సతీష్ కుమార్ గారు, సుధీర్ రెడ్డి గారు, రవీంద్ర కుమార్ గారు, కిషన్ రెడ్డి గారు అడిగినట్లుగా పేద బ్రాహ్మణులకు ఏ విధంగా సహాయం చేయాలన్న ఉద్దేశంతో 17 మంది సభ్యులతో కూడిన కమిటీని ముఖ్యమంత్రి గారు వేయడం జరిగింది.

**10.10 ఉ.** చైర్మన్‌గా కె.వి రమణాచారి, రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. అధికారిని నియమించి, 17 మంది ఇతర సభ్యులతో కమిటీని వేయడం జరిగింది. అర్చకుల స్థితిగతులపై సమావేశం ఏర్పాటు చేసి, ఏ విధమైన కార్యక్రమాలు చేయాలనే వాటిపై నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. గిరిజన ప్రాంతాల్లో ధూపదీప నైవేధ్యాల గురించి రవీంద్రకుమార్ రమావత్ గారు అడిగారు. ఈ విషయంపై ట్రైబల్ వెల్ఫేర్ శాఖ నుంచి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ధూపదీప నైవేధ్యం నిమిత్తం 1,805 స్కీమ్స్ ఇస్తున్నాము. కొత్త స్కీమ్‌లను ఇచ్చేటప్పుడు, ట్రైబల్ వారికి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. కిషన్‌రెడ్డి గారు అర్చకులకు 010 క్రింద జీతాలను ఇవ్వడానికి ట్రెజరీ నుంచి హామి ఇచ్చారని అన్నారు. అటువంటి హామి ఎప్పుడు ఇవ్వలేదు. 010 నుంచి సమస్యలు ఉత్పన్నమౌతున్నందున, ఏ విధంగా వారికి సహాయం అందించాలన్న విషయంపై చర్చలు జరుగుతున్నవి. అతి తొందరలో అర్చకులకు ఇచ్చే వేతనాలను పెంచి ఇవ్వడానికి ముఖ్యమంత్రి గారు ఆదేశించడం జరిగింది. తొందరలోనే ఆ విషయాలను ప్రకటించబడతాయని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

### సాదా బైనామాల క్రమబద్ధీకరణ

L.A.Q No. 42 (2260 ) Sri Jeevan Reddy Thatiparthi (Jagityal), Smt. Aruna D.K (Gadwal), Sri Tammannagari Ram Mohan Reddy (Pargi),

Dr. G. Chinna Reddy (Wanaparthi), Sri S.A. Sampath Kumar (Alampur) — Will the Minister for Housing, Law and Endowments be pleased to state:

a) Whether it is a fact that regularization of Sada Bainamas have been taken up in the State;

b) If so, the modalities thereof;

c) The number of applications received for such regularization;

d) The time by which it will be completed

DEPUTY CHIEF MINISTER (REVENUE) (SRI MOHAMMAD MOHAMOOD ALI): & a) Yes, Sir.

b) Modalities mentioned in G.O Ms. No. 153, Revenue (Assn. I) Department dated 03.06.2016 read with G.O Ms. No. 294, Revenue (Assn. I) Department dated 19.12.2016 and G.O Ms. No. 33, Revenue (Assn. I) Department dated 04.02.2017.

c) 11,17,426

d) As early as possible.

**శ్రీ టి.జీవన్ రెడ్డి:-** అధ్యక్షా, సాదా బైనామాల క్రమబద్ధీకరణ గురించి, పేద రైతాంగం భూములు కొనుగోలు చేసుకున్నప్పటికీ, వాటిని చట్ట పరంగా రిజిస్ట్రేషన్ చేసుకోనటువంటి పరిస్థితుల్లో ఆ భూమిపై పూర్తి స్థాయి హక్కులు కల్పించే విధంగా, గతంలో 2009 పూర్వం record of right sale ద్వారా ఈ కార్యక్రమాలు చేపట్టబడటం జరిగింది. సాదా బైనామాల ద్వారా భూములు కొనుగోలు చేసుకున్న రైతాంగానికి, ఆ భూముల (టైటిల్) హక్కు ప్రసాదించే విధంగా ఏదైతే నిర్ణయం తీసుకున్నారో, ఆ నిర్ణయం మంచిదని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం 03-06-2016నాడు ఈ విషయమై నిర్ణయం తీసుకున్నది. కానీ, దానికి సంబంధించిన విధి విధానాలు 04-02-2017న రూపొందించారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తదుపరి, విధి విధానాల రూపకల్పన కోసం ఎనిమిది మాసాలు జాప్యం చేసింది. ప్రభుత్వం ఏ విషయంలోనైనా నిర్ణయం తీసుకోబోయే ముందు, దానిని అమలు చేసే కార్యాచరణ, విధి విధానాలు రూపొందించుకుని, నిర్ణయం తీసుకోవడం జరగాలి. కాని ఆ విధంగా కాకుండా, ప్రభుత్వం నిర్ణయం తీసుకుని, విధి విధానాలు రూపొందించడానికి ఎనిమిది మాసాల సమయం తీసుకున్న విషయాన్ని గమనించాల్సిన అంశం ఒకటి.

రెండవ అంశం సాదా బైనామాల విక్రయదారుడు చనిపోయినప్పుడు, విక్రయదారుడి వారసుడు ఆ భూమి విషయాలను తిరగతోడినప్పుడు చాలా ఇబ్బందులు ఎదురౌతున్నాయి. 1971 భూ హక్కుల చట్టానికి అనుగుణంగా, 12 సంవత్సరాలు Continuous possessionలో ఉంటే, అది Adverse possession to the interest of the Pattedar. అంటే, పట్టాదారుకు సంబంధం లేకుండా ఎవరైనా 12 సంవత్సరాలు Continuousగా, ఆ భూమి ఆధీనంలో ఉన్నట్లైతే, అతనికి హక్కు కలిగే విధంగా చట్టం ఉంది. కనుక విక్రయ దారుడే కానీ, విక్రయ దారుడు చనిపోయిన పరిస్థితుల్లో వారి వారసులే కానీ, వారు సింపుల్ సేల్‌ను ఎగ్జిక్యూట్ చేయడం జరిగిందో దానికి అనుగుణంగా స్టేట్‌మెంట్ ఇవ్వని పక్షంలో, కొనుగోలు దారుడిని ఏ విధంగా మీరు కాపాడబోతున్నారు? విక్రయదారుడు అవకాశం వచ్చింది కదా అని, ఏమి చెల్లిస్తావు, నువ్వు రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పుడు ఇంత ఖర్చు వస్తుందన్న ఉద్దేశం, పరిస్థితులు ఉన్నప్పుడు గ్రామాల్లో బాగా తకరార్లు మొదలౌతున్నాయి. కనుక భూ హక్కు చట్టానికి అనుగుణంగా, adverse possession ద్వారా హక్కు కల్గించేటటువంటి అవకాశం ఉన్నదో, 12 సంవత్సరాలు Continuousగా possessionలో ఉన్న హక్కును ఆసరా చేసుకుని, ఆ కొనుగోలుదారుకు, టైటిల్‌ను గ్రాంట్ చేసే విధంగా మీరు నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం అమలు చేసే ఏ కార్యక్రమమైనా Legal scrutinyకి నిలబడే విధంగా, అంటే, ఈ మధ్య ప్రభుత్వం ఏ ఉత్తర్వులు జారీ చేసినా కానీ, కోర్టులో ఇవి నిలబడడం లేదు. కనుక ఈ గ్రాంట్‌కై చేయబోయే పట్టా, ఈ చట్టానికి అనుగుణంగా Legal scrutinyకి నిలబడే విధంగా కార్యక్రమాలను అమలు చేయాలి. లేకపోతే మీరు పట్టా అమలు చేస్తారు, కానీ పట్టా అయిన తదుపరి, ఆ విక్రయదారుడు తదుపరి వారసుడు ఎవరో మరల తకరారు సృష్టించే అవకాశాలు ఏర్పడే పరిస్థితులు ఉన్నాయి. కనుక Legal scrutinyకి నిలబడే విధంగా, ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడానికి రెవెన్యూ శాఖతో రూపకల్పన చేయించాలని కోరుతున్నాను. adverse possessionపై కూడా క్లారిటీ ఇవ్వాలని అడుగుతున్నాను. తేదీని మీరు మెన్షన్ చేయలేదు. నిర్ణయం తీసుకుని దాదాపు ఎనిమిది మాసాలు గడిచిపోయింది. ఇంత వరకు విచారణ ప్రక్రియ ఆరంభం కాలేదు. దానికి కారణం ప్రభుత్వ జాప్యమని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది, కానీ విధివిధానాలను రూపకల్పనకు ఎనిమిది మాసాలు

తీసుకుంది. మీరు ఎప్పటిలోపు దీనిని అమలు చేయబోతున్నారు? రెండు నుంచి మూడు మాసాల్లో ఈ కార్యక్రమాలను అమలు చేసే విధంగా చర్యలు చేపడితే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను.

**శ్రీమతి డి.కె.అరుణః–** పెద్దలు జీవన్ రెడ్డి గారు తెలిపినట్లు, సాదాబైనామాల విషయంలో గొడవలు వచ్చిన విషయాలు మనందరికీ తెలుసు. గతంలో భూమిని అమ్మిన వారి, వారసులు వచ్చి ఆ భూముల్ని అమ్మలేదని, రక రకాలుగా ఇబ్బందులు పడుతున్న సమయంలో సాదా బైనామాల విషయంలో జీ.ఓ.ను తీసుకువచ్చి, వాటిని అమలు చేసే విషయాలను పరిశీలించి, ఆ రైతుకి న్యాయం జరిగే విధంగా చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలియజేస్తున్నాను. దీనిలో విధివిధానాలను ఫిబ్రవరి మాసంలో రూపొందించినట్లు తెలుపుతున్నారు. దరఖాస్తులు దాదాపు 11,17,486 వచ్చాయని తెలిపారు. దరఖాస్తులను మొదటి దశలోనే రిజెక్ట్ చేస్తున్నారు. ఎన్ని దరఖాస్తులు రిజెక్టయ్యాయో తెలపాల్సిన అవసరం ఉంది. అదే విధంగా దరఖాస్తుల స్థాయిలోనే రిజెక్టైనట్టుగా రైతులు చెబుతున్న విషయాలు నా దృష్టికి వచ్చాయి. ఎక్కడైతే గ్రామాల్లో ఈ భూమి ఉన్న వారికి, అదే విధంగా పొసెషన్‌లో ఉన్న వారికి ఏ విధమైన హక్కు ప్రభుత్వం కల్పిస్తుంది. లీగల్ సమస్యలు రాకుండా రైతుని ఏ విధంగా ప్రొటెక్ట్ చేస్తారు. ఎప్పటిలోగా సమస్యను పరిష్కరిస్తారు. గ్రామ సభల ద్వారా గ్రామాల్లో ఎంక్వైరీ చేసి, ఏ రైతులు పొసెషన్‌లో ఉన్నారన్న విషయాలు, వాస్తవాలను తెలుసుకోవాలని, అదే విధంగా అమ్మకాలు జరిగాయా లేవా అన్న విషయాలు తెలుసుకుని, అమ్మిన తరువాత ఆ రైతు వారసుడు ఆ భూమి తనదని పెద్ద ఎత్తున గ్రామాల్లో తగాదాలు జరుగుతున్నాయి. కనుక ఈ విషయాన్ని అమలు చేసి, రైతుకు హక్కు కల్పించే విధంగా ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళుతుందనే విషయాలను, అదే విధంగా ఎన్ని దరఖాస్తులు రిజెక్ట్ అయ్యాయనే విషయాలను తెలపాలని కోరుతున్నాను.

10.20 ఉ. **శ్రీ టి.రామ్మోహన్ రెడ్డిః–** అధ్యక్షా, 2007 సంవత్సరం కోనేరు రంగారావు గారి కమిటి రిపోర్టు ప్రకారం జిల్లా కలెక్టర్‌గారికి 70శాతం పిటీషన్లు వచ్చాయి. ముఖ్యంగా సేద్యం చేస్తున్న రైతుల వివరాలు పహణీలల్లో నమోదు కాలేదు. పరిగి నియోజకవర్గంలోని తహశిల్దారుతో నేను మాట్లాడినప్పుడు, సర్వే నెంబర్లు లేని మూలంగా మేము ప్రాసెస్ చేయలేకపోతున్నామని వారు చెప్పారు. 55 సంవత్సరాల నుంచి నారాయణరెడ్డి అనే రైతు కబ్జాగా ఉన్న భూమిలోనే సేద్యం చేస్తున్నాడు. వాళ్లు పిటీషన్ పెడితే, ఈ రోజు దాన్ని అమలు చేయడం లేదు. ఎవరైతే కబ్జాలో ఉన్నారో, అలాంటి వాళ్లకు సాదా బైనామాను అమలు చేయాలని కోరుతున్నాను. 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 70శాతం మంది రైతులకు సాదా బైనామాను అమలు చేయడం జరిగింది. సాదా బైనామా అమలు కానందున రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పరిగి నియోజకవర్గంలో 25మంది రైతులు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతు ఆత్మహత్యలు నివారించాలంటే సత్వరమే, ఎవరైతే కబ్జాలో ఉన్నారో వాళ్లకు సాదాబైనామాలు అమలు చేయాలని మీ ద్వారా నేను రెవెన్యూ శాఖ మంత్రిగారిని కోరుతున్నారు.

**శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్ః–** 2004 సంవత్సరానికి సంబంధించిన ఆన్ రికార్డ్ నా దగ్గర ఉన్నది. యు.ఎస్.బేస్డ్ ఒక ఛారిటి ఆర్గనైజేషన్ ల్యాండ్, ఎస్.ఎ. ఆర్గనైజేషన్, డీటైల్‌గా మన తెలంగాణ రాష్ట్రంలో అప్పుడున్నటువంటి సమైక్య రాష్ట్రంతోపాటు, తెలంగాణకు సంబంధించి జిల్లా వారీగా ఆన్ రికార్డు మన దగ్గర సమాచారం అందుబాటులో ఉన్నది. ఆ ప్రకారం పోయినా ఇబ్బంది లేకుండా ఉండేది. గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో వీలైనంత త్వరగా సాదాబైనామాలు అమలు చేస్తామంటున్నారు. వీలైనంత త్వరగా చేయండి, చేయాలనే ఆలోచన వచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ విషయంలో డిలే కావడం వలన గ్రామాల్లో వైషమ్యాలు పెరిగిపోతున్నాయి. 10,20,50 ఎకరాలు భూమి ఉన్న పెద్దపెద్ద రైతులకు ఏ ఇబ్బంది ఉండకపోవచ్చు. ఎకరం, రెండు ఎకరాలు భూమి ఉన్న బీదవారికి ప్రభుత్వ ఆఫీసు చుట్టూ తిరగడం, లేకపోతే ప్రభుత్వం పెట్టినటువంటి రూల్స్, ప్రొసీజర్స్ ఫాలో కావడంలో ఉన్న ఇబ్బందులు వలన చిన్న రైతులు ఇబ్బందిపడుతున్నారు. కనుక దయచేసి గౌరవ మంత్రిగారు ఈ విషయంలో త్వరగా నిర్ణయం తీసుకోవాలి. కటాఫ్ డేట్ పెట్టినా కూడా ఇది చాలా పెద్ద సబ్జెక్ట్. It is a vast subject. దానితో పాటు అడంగల్ పహాణీ ఏదైతే ఉందో it will give vast details of that particular land and owners also. అవన్నీ ఉన్న తర్వాత కూడా టైమ్ లిమిట్ లేకపోతే ఆఫీసర్లు దాని మీద శ్రద్ధ పెట్టలేరు. బాధితులు ఇంకా కృంగిపోయే అవకాశం ఉంది కనుక, ధైర్యంగా గౌరవ ప్రధంగా చిన్న రైతు బ్రతకాలంటే వీలైనంత త్వరగా దీనిని అమలు చేయాలి. కలెక్టర్లు ఎం.ఆర్.ఓ.లకు క్లియర్‌గా ఆదేశాలు ఇచ్చారు. నవంబర్ 31వరకు ఆగండి ఆ తర్వాత సాదాబైనామాలు అమలు చేస్తామన్నారు. తర్వాత ఈ సంవత్సరం అయిపోని డిసెంబర్‌లో అమలు చేస్తామన్నారు. ఇప్పుడు మళ్లీ జనవరి 31

అంటున్నారు. ఆ రకంగా ప్రొలాంగ్ అవుతూనే ఉంది. ఈ రకంగా ఎంత ప్రొలాంగ్ అయితే అంత ఆవేదన బీదరైతుల్లో పెరుగుతున్నది. వీలైనంత త్వరగా కటాఫ్ డేట్ పెట్టి గ్రామాల్లో అశాంతి, ఆందోళన, వైషమ్యాలను తొలగించడానికి ప్రయత్నం చేయండి.

**శ్రీ మహమ్మద్ మహమూద్ అలీః–** అధ్యక్షా, గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డిగారు, శ్రీమతి డి.కె.అరుణగారు, రాంమోహన్ రెడ్డిగారు, సంపత్ కుమార్‌గారు వీరందరు ఈ సాదాబైనామాల గురించి మాట్లాడారు. దీనిని చాలా కేర్‌ఫుల్‌గా చేస్తున్నాము. ఈ విషయంలో మూడు జీ.ఓలను జారీ చేశారు. ఈ జీ.ఓలల్లో కొన్ని మార్పులు చేశారు. మొదటి జీ.ఓలో అగ్రికల్చరల్ ల్యాండ్ కోసం చేస్తున్నారు. .........

پھر چھ مہینے کے بعد دوسرا جی او جاری کیا گیا۔ اس کے اندر HMDA, QQSUDA and municipal urban areas میں بھی کسی کسی کی تھوڑی تھوڑی زمین تھی۔ ان لوگوں کو سادہ بیع نامہ پر کرنے کے لئے دوسرا جی او جاری کیا گیا۔ تیسرا جی او بھی پچھلے ضلع رنگا ریڈی اور سنگا ریڈی اور سدی پیٹ کے چند گاؤں کے لئے اپیل کئے تھے، وہ تیسرا جی او ان کے لئے جاری کیا گیا۔ یہ کام بہت تیزی سے چل رہا ہے۔ محترم سی ایم صاحب تلنگانہ بننے کے بعد خاص طور پر land issues میں جتنے litigations ہیں انہیں ختم کرنا چاہتے ہیں۔ غریب کسان جو بہت غریب ہیں، گاؤں میں بیٹھ کر سادہ بیع نامہ پر آپس میں طے کر لئے تھے۔ سابقہ حکومت نے بھی 1989 میں سادہ بیع نامہ کو رجسٹر کرنے کے لئے registration charges لگائے تھے۔ اس مرتبہ تلنگانہ بننے کے بعد سی ایم صاحب کی ہدایت پر ان غریب کسانوں کو without registration charges کے ان کے نام پر ٹرانسفر کیا جا رہا ہے۔ mutation کیا جا رہا ہے۔ یہ کام بہت تیزی سے اور بہت carefully سے چل رہا ہے۔ اس طرح سے اس کو time bound رکھنے کی بات کر رہے ہیں۔ میں figure بتا رہا ہوں۔ بہت کام ہوا ہے اور online کر دیا گیا ہے۔ روزانہ online پر چیک جانے کا کام کئے ہیں۔ deal کر رہے ہیں اور ہمارے جتنے کلکٹرس، MROs and RDOs ہیں بہت carefully کر رہے ہیں کیونکہ وہ litigation lands ہیں۔ اور جیسا ہمارے ممبر صاحب نے کہا کہ possession کے ساتھ رہا تو اسی کو کر رہے ہیں۔ without possession، کسی کو بھی mutation نہیں کر رہے ہیں۔ میں figures بتا رہا ہوں اور روزانہ ان figures میں اضافہ ہو رہا ہے۔ یہ آن لائن سے دونوں پہلے کے figures ہے۔ میدک کے اندر 85,182 applications آئے تھے۔ اس میں جب search applications کئے تو اس کے اندر owner کی دستخط نہیں تھی یا کئی جگہوں پر رہ رہے نہیں تھے اور purchaser possession پر نہیں تھا۔ اس طرح 33,249 applications reject ہوئے۔ 51,933 balance میں 25,633 کا verification ہو چکا ہے۔ اس کے اندر 26,300 pending میں سے process میں ہیں۔ 21,209 کو 17(b) کے تحت ہم نے Certificates بھی issue کئے۔ اگر ہم پورے تلنگانہ میں دیکھیں تو تقریباً 39.20% لوگوں کا settle کر چکے ہیں۔ اور سی ایم صاحب آج سے ایک مہینہ پہلے Collectors' Conference میں کلکٹروں کو بلا کر ہدایت دے کہ یہ سادہ بیع نامہ جلدی سے جلدی ختم کر دیں گے۔ اپریل کے بعد ہم دو تین مہینے کا drive کر کے اس کو مکمل طریقے سے solve کرنے کی بہت کوشش کر رہے ہیں۔ اسی طرح پورے اضلاع کے اندر اچھا کام ہو رہا ہے۔ اور اس کے لئے conditions کے تحت ہی کام کیا جا رہا ہے۔ اس میں کسی کو کسی قسم کی تکلیف نہیں ہوگی اور جتنے کسان ہیں ان کو جہاں تک ہو سکے پورا چیک کر کے ہوئے جن لوگوں نے سادہ بیع نامہ کیا ہے۔ ان کو آخر میں mutation کر کے ہوئے ان کو Certificates دیا جا رہا ہے۔ جس سے ان کو bank loan کی بھی سہولت ہو ان کو حاصل ہو سکے۔ اس کے لئے جس طرح systematic کرنا چاہئے اسی طرح کرنے کی کوشش کی جا رہی ہے اور ہم اسے جلد سے جلد مکمل کریں گے۔

**శ్రీ టి.జీవన్ రెడ్డిః–** ఎవరైతే విక్రయదారుడు ఉంటాడో, ఆయన కానీ, ఆయన వారసులు కానీ, ఆ విక్రయానికి అనుగుణంగా దాన్ని ఆమోదిస్తున్నట్లు స్టేట్‌మెంట్ ఇవ్వని పక్షాన, మీరు ఆ సేల్ ట్రాన్‌జాక్షన్‌ను వ్యాలిడ్ చేస్తున్నారా? రెండవది నేను adverse possession గురించి స్పష్టంగా అడిగాను. 12సంవత్సరాలు కంటిన్యూవస్ పొసెషన్ ఉన్నట్లయితే పట్టేదారులకు సంబంధం లేకుండా ఉంటే ఆ కబ్జాదారులకు టైటిల్ గ్రాంట్ చేసే అవకాశం చట్టంలో ఉన్నది. మీరు adverse possession అనుగుణంగా టైటిల్ గ్రాంట్ చేయడానికి ఏమైనా నిర్ణయం తీసుకుంటున్నారా? మనం అమలు చేసుకుంటున్న భూహక్కు చట్టం 1971 చట్టం నిజాం కాలం నుంచి వారసత్వంగా వస్తున్నటువంటి చట్టం. తెలంగాణ రాష్ట్రంలో పేదరైతు భూమిని హక్కుగా భావిస్తాడు. దాన్ని కల్పించడానికి ఒక కొత్త చట్టాన్ని రూపొందించుకునే విధంగా just not by adopting the A.P State 1971 Act. దాన్నీ అడాప్ట్ చేసుకోవడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక కొత్త చట్టాన్ని రూపొందించుకోవడానికి, మీరు ఎదైనా ఒక కమిటి వేయడం, దాన్ని పరిశీలించి చట్టాన్ని రూపొందించుకుంటే బాగుంటుందని సూచిస్తున్నాను. మీరు ఒక హౌస్ కమిటి వేస్తే బాగుంటుంది. మొదటి రెండు విషయాలకు నాకు క్లారిటీగా సమాధానం కావాలి. ఎందుకంటే గ్రామాల్లో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్ః–** గౌరవ రెవెన్యూ శాఖా మాత్యులు చాలా వివరంగా సమాధానం ఇచ్చినందుకు చాలా సంతోషం. ఏ ఏ జిల్లాలో ఎన్నెన్ని అప్లికేషన్లు వచ్చాయెా ఆ వివరాలను అందజేయాల్సిందిగా కోరుతున్నాను.

**10.30 ఉ.** గౌరవ మంత్రి గారు జిల్లాల వారీగా డీటేల్స్ ఇచ్చారు. మా జోగులాంబ గద్వాల్ జిల్లాలో నమోదైన సాదా బైనామా దరఖాస్తుల్లో ఏ ఒక్కటి కూడా ఇంత వరకూ పరిశీలించ లేదు, సమస్యనూ పరిష్కరించ లేదు. పాస్ పుస్తకాలను కూడా జారీ చేయలేదు. ఈ సమస్య పరిష్కరించేందుకు గాను మంత్రి గారు దృష్టి పెట్టాలని కోరుతున్నాను. సాదా బైనామాల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ. ప్రకారం కొన్ని చోట్ల మిస్ యూజ్ అయ్యే పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఔటర్ రింగు రోడ్డు, ఇరిగేషన్ ప్రాజెక్టులు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోంది. గతంలో పొలము రేట్లు తక్కువగా ఉండేవి. ఎకరమో, అర్థ ఎకరమో పొలం ఉన్న రైతులకు ఈ రోజు బైపాస్ రోడ్డు వల్లనో, ఇరిగేషన్ ప్రాజెక్టు రావడం

వల్లనో, మండలం నుంచి జిల్లా హెడ్ క్వార్టర్‌కు, జిల్లా హెడ్ క్వార్టర్ నుంచి స్టేట్ హెడ్ క్వార్టర్‌కు వేసే రోడ్ల వల్లనో సహజంగానే ఆయా భూములకు రేట్లు పెరగడంతో, ఆ భూముల మీద పెద్దల దృష్టి పడి బీద బిక్కీకి ఉండే ఎకరం, అర్థ ఎకరాలను ఈ జీ.ఓ.ను ఆసరా చేసుకొని మాల్ ప్రాక్టీస్ జరిగే అవకాశం ఉన్నందున, దయచేసి గైడ్‌లైన్లలో అలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూడాలి.

**శ్రీ మహమ్మద్ మహమూద్ అలీః–** గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు చాలా మంచి సలహా ఇచ్చారు. భూమి హక్కుదారు అమ్మినప్పుడు భవిష్యత్తులో వారి పిల్లల నుంచి ఎలాంటి డిస్ప్యూట్ రాకుండా దాని మీద పంచనామా చేయిస్తున్నాము. నల్సార్ యూనివర్సిటీ వారు లా కి సంబందించి అవసరమై మార్పులు చేస్తున్నారు. ఈ విషయం మీద కొంచెం సీరియస్‌గా పని చేస్తున్నారు. సంపత్ కుమార్ గారు అడిగిన దానికి సమాధానంగా చాలా మటుకు పని జరిగింది. మహబూబ్‌నగర్లో 26,082 అప్లికేషన్లు వస్తే, అందులో 15,554 అప్లికేషన్లు రిజక్ట్ అయ్యాయి. 10,525 అప్లికేషన్లు బ్యాలెన్స్ అయ్యాయి. 2,709 అప్లికేషన్లకు 13బి సర్టిఫికేట్ ఇచ్చాము. మహబూబ్‌నగర్‌కు సంబంధించి మొత్తం రిపోర్ట్‌ను ఆన్‌లైన్‌లో చూస్తే తెలుస్తుంది.

**శ్రీ కడియం శ్రీహరిః–** గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు రెండు, మూడు పెర్టినెంట్ ఇష్యూలు రైజ్ చేశారు. ఒకటి విక్రయం చేసిన వారి కుటుంబ సభ్యులు కాని, లేదా వారే వ్యతిరేకించినప్పుడు ఏమి చేస్తున్నారని ఒక ప్రధాన ప్రశ్నను అడగ్గా, అందుకు గౌరవ మంత్రి గారు సమాధానంగా మేము గ్రామాలకు వెళ్లి పంచనామా చేసి దాని ఆధారంగా సాదా బైనామీల రిజిస్ట్రేషన్ చేస్తున్నామని ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పారు. ROR Actలో కొన్ని మార్పులు చేస్తే బాగుంటుందని మీరు ఒక ప్రతిపాదన తీసుకురాగా, అందుకు గాను నల్సార్ యూనివర్సిటీని సంప్రదించడం జరిగింది. నల్సార్ యూనివర్సిటీ క్రొత్త యాక్ట్‌ను రూపొందించే పనిలో ఉందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో భూమి వివాదాలను పరిష్కరించి, భూమి మీద హక్కులను కల్పించాలనే సదుద్దేశంతోనే గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ నిర్ణయం తీసుకున్నారు. అన్ని దశల్లో పనులు చాలా వేగవంతంగా నడుస్తున్నాయి. 31 జిల్లాలకు సంబంధించిన అన్ని విషయాలు మొత్తం సమాచారం వెబ్‌సైట్‌లో ఉంది. గౌరవ సభ్యులు మీ జిల్లా వెబ్‌సైట్‌కు వెళ్లి ఆ సమాచారాన్ని తీసుకునే అవకాశం ఉంది. రామ్మోహన్ రెడ్డి గారు పర్టిక్యులర్‌గా ఒక రైతు గురించి చెప్పారు. ఆ విధంగా స్పెసిఫిక్‌గా ఎవరైనా రైతుకు, లేదా గ్రామానికి ఏమైనా ఇబ్బందులు కనుక జరిగినట్లైతే ప్రభుత్వ దృష్టికి తీసుకురండి. ప్రభుత్వం తప్పకుండా వాటిని పరిష్కరిస్తుందని తెలియజేస్తున్నాను. జీవన్ రెడ్డి గారు అడిగినట్లుగా adverse possession can be done, as an advocate అది మీకు తెలుసు. అధ్యక్ష, మీ ద్వారా రాష్ట్ర రైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవ్వరూ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. మీ దగ్గర క్రయవిక్రయాలకు సంబంధించిన కాగితం ఉంటే వాటిని తహశీల్దార్ ఆఫీస్‌కు కానీ, కలెక్టర్ ఆఫీస్‌కు కానీ దరఖాస్తు చేసుకోండి. తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా ఎలాంటి కరప్షన్ లేకుండా ఎలాంటి ఇబ్బంది లేకుండా వాటిని రెగ్యులరైజ్ చేసే ప్రయత్నం చేస్తుంది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీల భర్తీ

ప్రశ్న నెం. 43 (2605) సర్వశ్రీ వి.శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్)– గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో ప్రస్తుతమున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సంఖ్య ఎంత ;

ఆ) సదరు కేంద్రాల్లో మంజూరైన వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది పదవుల సంఖ్య ఎంత ;

ఇ) ప్రస్తుతమున్న ఖాళీ పదవుల సంఖ్య ఎంత ;

ఈ) ఎప్పటిలోగా వాటిని భర్తీ చేయడమవుతుంది ?

**ఆరోగ్య, వైద్య, కుటుంబ, సంక్షేమ శాఖ మంత్రి (డా సి. లక్ష్మా రెడ్డి):–** అ) రాష్ట్రంలో పి.హెచ్.సి. ల సంఖ్య –698.

ఆ) పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఈ) హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ ద్వారా ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖలో రెండు వేల ఒక వంద పద్దెనిమిది (2,118) ఖాళీ పదవులను భర్తీ చేయడానికి ప్రభుత్వం 13-07-2016 తేదీగల ఆర్థిక శాఖ (హెచ్.ఆర్.ఎం.– VII ) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.89 ద్వారా అనుమతినిచ్చింది.

పట్టిక ఈ ప్రకారం 15,196 పోస్టులు మంజూరవ్వగా, అందులో 3,606 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ప్రశ్నకు సమాధానం.

## అనుబంధం

| వరుస సంఖ్య | పదవి పేరు | మంజూరైనవి | ప్రస్తుతమున్నవి | ఖాళీలు |
|---|---|---|---|---|
| 1. | సిఏఎస్ | 1368 | 913 | 189 (ఒప్పందంపై పనిచేస్తున్న 225ను మినహాయించి) |
| 2. | డిఏఎస్ | 63 | 56 | 7 |
| 3. | ఎమ్‌సిహెచ్‌వి (ఎమ్) | 2623 | 1432 | 1191 |
| 4. | ఎమ్‌సిహెచ్‌వి (ఎఫ్) | 4246 | 3077 | 1169 |
| 5. | గ్రేడ్–II ల్యాబ్ టెక్నీషియన్ | 652 | 545 | 107 |
| 6. | గ్రేడ్–II ఫార్మాసిస్ట్ | 687 | 569 | 98 |
| 7. | పారా మెడికల్ అధికారులు | 163 | 158 | 5 |
| 8. | రేడియోగ్రాఫర్లు | 170 | 120 | 50 |
| 9. | స్టాఫ్ నర్సులు | 2756 | 2551 | 205 |
| 10. | ఎఎమ్‌ఓలు | 14 | 7 | 7 |
| 11. | ఎఎస్‌ఓలు | 36 | 18 | 18 |
| 12. | ఎమ్‌సిహెచ్‌ఎస్ (ఎమ్) | 1080 | 962 | 118 |
| 13. | ఎమ్‌సిహెచ్‌ఇఓ | 442 | 418 | 24 |
| 14. | పిహెచ్‌ఎస్ (టి) | 51 | 24 | 27 |
| 15. | పిహెచ్‌ఎస్ (ఎస్‌టి) | 402 | 362 | 35 |
| 16. | హెడ్ నర్స్ | 396 | 340 | 56 |
| 17. | డిఎస్‌ఓ | 47 | 38 | 9 |

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:–** అధ్యక్ష, ఈ రాష్ట్రంలో దాదాపు 2 కోట్లకు పైగా జనాభా గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్నారు. ఈ 2 కోట్ల మంది జనాభా వారికి ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు వచ్చినా, క్రింద పడినా, ప్రసవాల కోసం, గర్భంలో ఉన్న శిశువుకు ఏదైనా అపాయం జరిగినా, మొదటగా వచ్చేది ప్రైమరీ హెల్త్ సెంటర్లకు. గ్రామీణ ప్రాంతంలో ప్రైమరీ హెల్త్ సెంటర్, సిటీ హాస్పిటల్, ఏరియా హాస్పిటల్, జిల్లా హాస్పిటల్స్ ఉండగా, హైదరాబాద్‌లో టీచింగ్ హాస్పిటల్ ఉంది. ఏరియా హాస్పిటల్, జిల్లా హాస్పిటల్ బ్రహ్మాండంగా పని చేస్తున్నాయి. అప్పట్లో సర్కారు దవాఖానా అనగానే పాటలు పాడుకునే వారు. "అమ్మా పోదాము సర్కారు దవాఖానాకు, అంటే నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు అని పాటలు కూడా పాడుకునేవారు". సర్కారు దవాఖానాల్లో ఎడమ కన్నుకు ఆపరేషన్ చేయాల్సి ఉంటే కుడి కన్నుకు చేసే వాళ్లు. ఒక కిడ్నీ తీసే బదులు ఇంకో కిడ్నీ తీసే వాళ్లు. ప్రభుత్వ హాస్పిటళ్ల పరిస్థితి అంత ఘోరంగా ఉండేది. ప్రభుత్వ హాస్పిటల్లో అడ్మిట్ అయితే ఉంటామో, పోతామో అనే పరిస్థితిని ప్రత్యక్షంగా చూశాము. ఈ రోజు ఒక కలెక్టర్ కూతురు కూడా ప్రభుత్వ హాస్పిటల్‌కు ప్రసవానికి వెళుతోందంటే ప్రభుత్వ హాస్పిటల్స్ యొక్క పని తీరు అంతగా మెరుగు పడిందని అర్థము. గతంలో మందుల కోసం రూ.84 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయిస్తే, ఇప్పుడు ముఖ్యమంత్రి గారి చొరవతో రూ.218 కోట్ల రూపాయలను మందుల కొనుగోలుకు, ఐ.సి.యు. సెంటర్ల ఏర్పాటుకు, డయాలసిస్ సెంటర్ల ఏర్పాటుకు ఇంకా అనేక రకాలుగా ప్రైవేట్ హాస్పిటల్స్‌కు ధీటుగా ఏరియా, జిల్లా ప్రభుత్వ హాస్పిటల్స్‌ను తయారు చేయడానికి నిధులు కేటాయించడం జరిగింది. హైదరాబాద్‌లోని ఉస్మానియా, నిమ్స్, హాస్పిటల్స్‌కు కూడా అత్యధికంగా నిధులు కేటాయించడం జరిగింది.

పి.హెచ్.సి.లను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. గతంలో ఎవరు అధికారంలో ఉంటే, ఎవరికి బలం ఉంటే వారు ఒక్కొక్క మండలానికి రెండు రెండు పి.హెచ్.సి.లను కూడా కేటాయించుకున్నారు, భవనాల నిర్మాణం కూడా జరిగింది. ఆ పి.హెచ్.సి.ల్లో సిబ్బంది నియామకం మాత్రం అరకొరకగా జరిగింది. 2001 నుంచి ఇప్పటి వరకు పి.హెచ్.సి.ల్లో సరైన సిబ్బంది లేక గ్రామీణ ప్రాంత వాసులు చాలా ఇబ్బంది పడుతున్నారు. పి.హెచ్.సి.లో ఒక అనస్థీషియన్, గైనకాలజిస్టు, పిల్లల వైద్య నిపుణుడు ఉండాలి. ఈ ముగ్గురితో పాటు పారా మెడికల్ సిబ్బంది కూడా చాలా అవసరము. ఫార్మాసిస్టు, అసిస్టెంటు, చిన్న చిన్న కుట్లు వేయడానికి స్టాఫ్ నర్సు, ఈ పోస్టులన్నింటిని భర్తీ చేసినట్లైతే పి.హెచ్.సి.లు బలోపేతం అవుతాయి. నేషనల్ హెల్త్ మిషన్ వారు శిశు మరణాలను అరికట్టడానికి, గర్భిణీ స్త్రీలను ఆదుకోవడానికి అధికంగా నిధులను కేటాయిస్తున్నారు.

**10.40 ఉ.** శిశుమరణాలు తగ్గడానికి, గర్భిణీ స్త్రీలు చనిపోకుండా ఉండడానికి నేషనల్ హెల్త్ మిషన్ నుండి మనకు రూ.100కోట్లు వస్తున్నాయి. నేషనల్‌వైడ్‌గా మనకు ఫండ్స్ వస్తున్నాయి. కొత్త పోస్టులను క్రియేట్ చేసి, అపాయింట్ చేసినట్లయితే శిశు మరణాలు తగ్గుతాయి. దేశ వ్యాప్తంగా మనకు మంచి పేరు వస్తుంది. పిహెచ్‌సిలలో స్టాఫింగ్ పేటర్న్ పెంచడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా? మంత్రిగారు మాట్లాడుతూ ఎమ్‌పిహెచ్‌ఎలను మెర్జ్ చేశారని చెప్పారు. డయేరియా, సీజనల్ డిసీజెస్‌ని వారు కంట్రోల్ చేస్తారు. వారు గ్రామీణ ప్రాంతాలలో ఉంటారు. అక్కడ వ్యాధులు రాకుండా ఉండడానికి వారి అవసరం ఎంతో ఉంది. జబ్బు రాకముందే ముందు జాగ్రత్త తీసుకుంటే మంచిది. కాబట్టి అలాంటి పోస్టలను క్రియేట్ చేయాలి. కొత్తగా స్టాఫింగ్ ప్యాటర్న్‌లో ఏఏ పోస్టులు చేర్చారు? చాలామంది డాక్టర్స్ పిహెచ్‌సిలలో ఉండడం లేదు. ఫారెన్ డెప్యుటేషన్ మీద హైదరాబాద్‌కు వస్తున్నారు. జైల్ డిపార్ట్‌మెంట్, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్, వాలంతరీ, డిఆర్‌డిఎ మొదలైన వాటిలో పని

చేయడానికి వస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో డాక్టర్స్ ఎవరూ ఉండడం లేదు. ఎవరైనా ఒక సంవత్సరం ఆఫ్‌సెంట్ అయితే ఆ పోస్ట్‌ను రద్దు చేసి కొత్తగా రిక్రూట్ చేయాలనే జిఒ ఉంది. చాలా చోట్ల సంవత్సరాల తరబడి డాక్టర్స్ ఉండడం లేదు. ఆ దిశగా ఎంతమందిని తొలగించారు.

గతంలో డాక్టర్స్ రిక్రూట్‌మెంట్ చేస్తే డాక్టర్స్ చాలా తక్కువగా ఉండి ఎక్కువ మంది అప్లై చేసేవారు కాదు. కాని ఈ రోజు చాలా మెడికల్ కాలేజీలు వచ్చాయి, ఒక్క పోస్ట్‌కు పదిహేను నుండి 20 మంది డాక్టర్స్ యువకులు పనిచేయాలనే ఉత్సాహంతో ఉన్న డాక్టర్స్ ఉన్నారు. వెంటనే పిహెచ్‌సిలలో డాక్టర్స్ రిక్రూట్‌మెంట్ చేసి, వారి జీతభత్యాలు పెంచాలి.

**మిస్టర్ స్పీకర్:** క్వశ్చన్ అవర్‌లో ప్రశ్న అడగడానికి పది నిమిషాలు సమయం తీసుకుంటే ఎలా? మిగతా ప్రశ్నలు కూడా చాలా ముఖ్యమైనవే.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు, ఎమ్.ఐ.ఎమ్ సభ్యులు తమకు మైక్ ఇవ్వాలని అడిగారు.)

**శ్రీ వి. శ్రీనివాసగౌడ్:** గర్భిణీ స్త్రీలు గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో డెలివరీ చేయించుకునేలా ప్రజలలో భరోసా కల్పించాలి. అక్కడ డాక్టర్స్, పారా మెడికల్ సిబ్బంది నియమించివారు అక్కడే ఉండేలా కఠినమైన నిర్ణయాలు తీసుకుంటేనే గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య వ్యవస్థ మెరుగుపడుతుంది. గ్రామీణ ప్రాంతాలలో మాతా, శిశుమరణాలు తగ్గుతాయి. ప్రభుత్వం గవర్నమెంట్ ఆసుపత్రులకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి బాగుచేయిస్తోంది. ప్రయివేటు ఆసుపత్రులకు గర్భిణీ స్త్రీలు వెళితే సిజేరియన్ ఆపరేషన్స్ చేస్తున్నారు, మామూలు స్త్రీలకు గర్భ సంచి తీసి వేస్తున్నారు.

**డాక్టర్ సి. లక్ష్మారెడ్డి:** గౌరవ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్‌గారు చెప్పిన విధంగా పిహెచ్‌సిలను స్ట్రెంగ్తెన్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. గౌరవ సభ్యులు ఏవైతే అడగాలనుకున్నారో వాటన్నిటికీ సమాధానం చెబుతాను. అర్బన్ పిహెచ్‌సిలకు సంబంధించి వేరే ప్రశ్న ఉంది. పిహెచ్‌సిలను గతంలో కొంత నిర్లక్ష్యం చేయడం జరిగింది. గౌరవ సభ్యులందరూ తమ తమ నియోజక వర్గాలలో ఉన్న పిహెచ్‌సిలను ఒకసారి వెళ్లి పర్యవేక్షించండి. రెండు నెలల ముందు పిహెచ్‌సి పరిస్థితి ఎలా ఉంది, ఇప్పుడెలా ఉందో చూడండి. అన్ని పిహెచ్‌సిలకు కలరింగ్, రిపెయిర్స్, ఫర్నిచర్, ఎక్విప్‌మెంట్ మొదలైనవన్నీ సమకూర్చడం జరిగింది. పిహెచ్‌సిలు చక్కగా పనిచేస్తేనే మిగతా హాస్పిటల్స్ మీద భారం తగ్గుతుంది. కాబట్టి పిహెచ్‌సిలను స్ట్రెంగ్తెన్ చేయడం జరిగింది. గతంలో పిహెచ్‌సిలలో ఫెసిలిటీస్, స్టాఫ్, ఎక్విప్‌మెంట్ సరిగా లేక పేషెంట్స్‌ను పై ఆసుపత్రులకు రెఫర్ చేసేవారు. వాటిపై ఎక్కువ లోడ్‌పడి చాలా ఇబ్బంది అయ్యేది. ప్రస్తుతం ఎక్కడికక్కడ పిహెచ్‌సిలను స్ట్రెంగ్తెన్ చేయడం జరిగింది. స్టాఫ్ ప్యాటర్న్ గురించి అడిగారు. పిహెచ్‌సిలలో మొత్తం తొమ్మిది మంది స్టాఫ్ ఉంటారు. అందులో ఒక డాక్టర్, ఒక ఎమ్‌పిహెచ్‌ఒ, ఒక ఫార్మాసిస్ట్, ఒక స్టాఫ్ నర్స్, ఒక ల్యాబ్ అసిస్టెంట్, ఒక సీనియర్ అసిస్టెంట్, ఒక సిహెచ్‌ఒ, ముగ్గురు నాలుగవ తరగతి ఎంప్లాయస్ ఉంటారు. పిహెచ్‌సిలలో చాలా ఖాళీలున్నాయి. అవి చాలా రోజుల నుండి పెండింగ్‌లో ఉన్నాయి. రిక్రూట్‌మెంట్ జరగలేదు. రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ మొదలైంది. త్వరలోనే రిక్రూట్‌మెంట్ కంప్లీట్ చేసి అన్ని పిహెచ్‌సిలకు స్టాఫ్‌ను నియమించడం జరుగుతుంది. కొన్ని డిపార్ట్‌మెంట్స్‌కు అవసరం లేని చోట గతంలో ఫారెన్ డెప్యుటేషన్ మీద కొంత మంది డాక్టర్స్‌ను ఇవ్వడం జరిగింది. ఏ డిపార్ట్‌మెంట్‌లో అవసరం ఉందో వారిని అక్కడ ఉంచుతాము. ఎక్కడైతే అవసరం లేదో డెప్యుటేషన్‌ను క్యాన్సిల్ చేసి, ఆ డాక్టర్స్ పిహెచ్‌సిలలో పని చేసేలా నిర్ణయం తీసుకుంటాము. పిహెచ్‌సిలను అన్నిటిని పూర్తి స్థాయిలో ఇంప్రూవ్ చేయడం జరుగుతుంది. అర్బన్ పిహెచ్‌సిల గురించి తరువాత ప్రశ్న ఉంది. అప్పుడు డీటెయిల్డ్‌గా మాట్లాడుకుందాము.

**శ్రీ వి. శ్రీనివాస్‌గౌడ్:–** రిక్రూట్‌మెంట్ చేస్తున్నారు, చాలా సంతోషం . రిక్రూట్‌మెంట్‌లో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్‌లను మిస్ చేశారు. వాటిని కూడా ఇంక్లూడ్ చేయండి. డాక్టర్స్‌కు పారా మెడికల్ సిబ్బందికి సంబంధించి సెపరేట్ రిక్రూట్‌మెంట్ అనౌన్స్ చేశారు. పారామెడికల్ సిబ్బందికి టిపిఎస్‌సి ద్వారా, డాక్టర్స్‌కు డిపార్ట్‌మెంట్ ద్వారా రిక్రూట్‌మెంట్ చేస్తామని చెప్పడం జరిగింది. దానిపైన టిపిఎస్‌సి ఛైర్మన్‌గారు కూడా అభ్యంతరం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగారితో చర్చించి అన్ని పోస్ట్‌లు టిపిఎస్‌సి ద్వారా చేస్తారా? లేక అన్ని పోస్ట్‌లను డిపార్ట్‌మెంట్ ద్వారా రిక్రూట్‌మెంట్ చేస్తారా? త్వరగా రిక్రూట్‌మెంట్ చేస్తే చాలా సమస్యలు తీరుతాయి. పట్టణాలలో మాదిరిగా గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య వ్యవస్థ మెరుగుపడుతుంది. ఈ ప్రక్రియను త్వరగా కంప్లీట్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

**డా. సి. లక్ష్మారెడ్డి:–** గ్రామీణ ప్రాంతాలలో కాంట్రాక్ట్ డాక్టర్స్ చాలా రోజులుగా పని చేస్తున్నారు. వారిని డిపార్ట్‌మెంట్ రిక్రూట్‌మెంట్ చేయడం జరుగుతుంది. మిగతా వారిని పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా రిక్రూట్‌మెంట్ చేయడం జరుగుతుంది.

**రూపాయికి కిలో బియ్యం పథకానికి సబ్సిడీ**

ప్రశ్న నెం. 44(2404) సర్వశ్రీ జి. కిషన్ రెడ్డి, డాక్టర్ కె.లక్ష్మణ్ (ముషీరాబాద్), చింతల రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్), ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ (ఉప్పల్) – గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక, పౌరసరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) ఒక రూపాయికి కిలో బియ్యం పథకంపై ఖర్చు చేసిన నిధుల పరిమాణం ఎంత?

(ఆ) 2015-16 సంవత్సరంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చిన సబ్సిడీ అంశం ఎంత?

**ఆర్థిక, ప్రణాళిక, పౌరసరఫరాల శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్) :–** (అ) ఒక రూపాయికి కిలో చొప్పున బియ్యాన్ని సరఫరా చేయడానికి 2015-16 సంవత్సరంలో రూ. 6380/- ల కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

ఆ. 2015-16 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ అంశం రూ. 2,655 కోట్లు, కేంద్రప్రభుత్వ సబ్సిడీ అంశం రూ. 3715 కోట్లు.

**శ్రీ జి. కిషన్ రెడ్డి : -** అధ్యక్షా, ముందుగా ఆర్థిక, ప్రణాళిక , పౌరసరఫరాల శాఖామాత్యులైనటువంటి రాజేందర్ గారికి మనందరి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఫండమెంటల్‌గా ఇది సభకు సంబంధించిన విషయం. నేను నాలుగు అంశాల మీద ప్రశ్న వేశాను. ఇందులో పై రెండు అంశాలను తీసుకొని, కింది రెండు అంశాలను తీసివేశారు. వాటిని ఎట్లా తీసివేశారు? నేను నాలుగు అంశాల మీద ప్రశ్న వేశాను. ఏ,బి,సి,డి లలో ఏ,బిలను తీసుకొని సి,డిలను తీసి వేశారు. కేవలం ఏ, బిలకు సమాధానం చెప్పారు. స్పీకర్‌గా మీరు దీని మీద రూలింగ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇది ఏ రకంగా జరిగింది? సిస్టమ్ ఏమైనా ఉందా? నేను ఏమైనా అన్‌పార్లమెంటరీ క్వశ్చన్స్ అడిగానా? అడగకూడని క్వశ్చన్స్ ఏమైనా వేశానా? ఇది మన అసెంబ్లీది తప్పా లేక డిపార్ట్‌మెంట్‌ది తప్పా? దీని మీద మీరు రూలింగ్ ఇవ్వాలి. ఆ తరువాత చర్చ చేద్దాము. సి, డి ప్రశ్నల గురించి అడుగుతున్నాను. ఇటీవల కాలంలో చాలా మంది ......

**మిస్టర్ స్పీకర్ : -** మీరు ఒక ప్రశ్న అడిగారు. నేను క్లారిటీ ఇస్తాను. మీరు నాలుగు అంశాలపై ప్రశ్నను వేయడం జరిగింది. సిమిలర్‌గా ఇంకొక క్వశ్చన్ కూడా అడ్మిట్ అయి ఉంది. ఈ రెండు పాయింట్స్ అందులో యాడ్ అయ్యాయి. అందులో మిమ్మల్ని సిగ్నటరీగా పెట్టాము. ఇంకొక క్వశ్చన్ కూడా ఉంది.

**శ్రీ జి. కిషన్ రెడ్డి : -** అందులో నేను సిగ్నటరీ కాదు సార్. నా రైట్ ఎట్లా అవుతుంది? నేను వేసిన క్వశ్చన్‌ను సగం తీసుకొని, సగం జవాబు చెప్పడం అంటే ఎట్లా? ఇది అన్యాయం. ప్రశ్నను సగం తీసుకోవడం అనేది ఫస్ట్ టైమ్ చూస్తున్నాను. నేను ఈ శాసనసభలో గత13 సంవత్సరాల నుండీ ఉన్నాను. సగం ఆన్సర్ చెబుతాము, సగం ఆన్సర్‌ను ఇంకొక క్వశ్చన్‌లో కలుపుతామంటే ఎట్లా? ఎక్కడ పొరపాటు జరిగిందో చెప్పండి.

**మిస్టర్ స్పీకర్ :** ఆ ప్రశ్నలో మిమ్మల్ని సిగ్నిటరీగా పెట్టాము. ఆ ప్రశ్నలో మీరు కూడా మాట్లాడండి.

**శ్రీ కె. జానారెడ్డి** (నాగార్జునసాగర్): అధ్యక్షా, ఒక వేళ ఇంకొకరు వేసిన క్వశ్చన్‌లో ఇవే అంశాలుంటే, వాటిని ఇందులోనే చేర్చి వారినే ఇందులో సిగ్నిటరీగా పెడితే మర్యాదగా ఉండేది కదా. వీళ్ల ప్రశ్నలు తీసివేసి, ఇంకొక దాంట్లో కలపడం అంటే ఇది ఏ రకంగా కరెక్ట్? ఇది హైలీ అబ్జెక్షనబుల్. సభ దీనికి సమాధానం చెప్పాలి, ఫర్దర్‌గా ఇలాంటివి జరగకుండా చూడాలి.

**మిస్టర్ స్పీకర్ :-** తప్పకుండా మీ సూచనతో ఏకీభవిస్తున్నాము. ఇంకొకసారి ఇలా రిపీట్ కాకుండా చూస్తాము.

**శ్రీ జి. కిషన్ రెడ్డి :** ఎందుకంటే, నేను వేసిన క్వశ్చన్‌పై సభలో చర్చకు రాలేదంటే.....

**MR. SPEAKER**: We are accepting.

**శ్రీ జి. కిషన్ రెడ్డి :** థాంక్యూ అధ్యక్షా, మూడవ క్వశ్చన్ ఇప్పుడు అడుగుతున్నాను. ఇటీవల కాలంలో చాలా మంది ఆహార భద్రతా కార్డులు తొలగించిన విషయం వాస్తవమేనా, అందుకు గల కారణాలేమిటి? నాల్గవ క్వశ్చన్ అధ్యక్షా, రాష్ట్రంలో ఆహార భద్రతా కార్డులను కొత్తగా ముద్రించి, పంపిణీ చేయడానికి జరుగుతున్న ఆలస్యానికి గల కారణాలు ఏమిటి? గత రెండున్నర సంవత్సరాలుగా ఎందుకు వాయిదా వేస్తున్నారు, ఎప్పటిలోగా కొత్త కార్డులు ముద్రించి పంపిణీ చేస్తారు? ఇవి నా ప్రశ్నలు అధ్యక్షా. చాలా సంతోషం అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి రెండింటికి జవాబు వచ్చింది, మిగిలిన రెండు అంశాలకు కూడా జవాబులు చెప్పాలి. రాష్ట్రప్రభుత్వం రూపాయికి కిలో బియ్యం పథకానికి రూ. 2665/- కోట్లు ఖర్చు పెడుతుంటే, కేంద్రప్రభుత్వం దీనికి రూ. 3715/- కోట్లు సబ్సిడీ ఇస్తోంది. అంటే అదనంగా రూ. 1000/- కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కంటే కేంద్రప్రభుత్వం ఎక్కువగా నిధులు వెచ్చిస్తోందని చెప్పారు, చాలా సంతోషం. 3, 4 వ ప్రశ్నలు ఏమిటంటే, ఈరోజు రాష్ట్రంలో చాలా పెద్దఎత్తున రేషన్ కార్డులను తొలగిస్తున్నారు. పేద నిరుద్యోగ యువకులు, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుండి, ఫైనాన్స్ కంపెనీల

నుండి వెహికిల్స్ తెచ్చుకొని, సాఫ్ట్‌వేర్ కంపెనీలలో మున్సిపల్ ఆఫీసులలో పెడుతున్నారు. ప్రభుత్వం ఈ విధానాన్ని ఎంకరేజ్ చేస్తోంది. జీహెచ్ఎంసీ, ముద్రా బ్యాంకు, కేంద్రప్రభుత్వ నిధులతో వెహికిల్స్‌ను తీసుకోమని మనమే ఎంకరేజ్ చేస్తున్నాము. ఆ విధంగా వెహికిల్స్ కొన్నారని, ఆర్‌టీఏ ఆఫీసు నుండి సివిల్‌సప్లైస్ అధికారులు లిస్ట్ తెప్పించుకొని ఎవరి పేర్లతో వాహనాలు రిజిస్టర్డ్ అయి ఉన్నాయో, వారందరి కార్డులను తొలగిస్తున్నారు. అలా చాలా ఉన్నాయి. కొన్ని వివరాలు మీకు పంపిస్తున్నాను. ఫోర్ వీలర్స్ ఉన్నటువంటి వారి కార్డులు తొలగించారు. (పేపర్స్ చూపిస్తూ) ఇవన్నీ అవే. ప్రాపర్టీ ట్యాక్స్, ఎలక్ట్రిసిటీ బిల్స్ కట్టడం పాపం అయ్యింది. మీరు వెయ్యి రూపాయలు ఎలక్ట్రిసిటీ బిల్ కట్టారు, మీరు వెయ్యి రూపాయలు ప్రాపర్టీ ట్యాక్స్ కట్టారని వాళ్ల కార్డులు తొలగిస్తున్నారు. నా దగ్గర ఒక వ్యక్తి దరఖాస్తు పెట్టుకున్నాడు. నా నియోజకవర్గంలోని సంజయ్ గాంధీ నగర్‌లో దళితులున్న బస్తీలో అతనికి యాభై గజాల స్థలం ఉంది. అందులో అతను ఇల్లు కట్టుకున్నాడు. అతనికి గతంలో ప్రాపర్టీ ట్యాక్స్, రెండు వందల రూపాయలు వచ్చేది. ఈరోజు దాన్ని రూ. 3000/- కు పెంచారు. రూ. 200-300 ఉన్న ప్రాపర్టీ ట్యాక్స్‌ను ఇటీవల విపరీతంగా రూ. 6000/-, రూ. 7000 /-, రూ. 8000/- రూ. 9000/- కు పెంచారు. ఈ సమస్యను హైదరాబాద్ ఎం.ఎల్.ఏలు అందరూ ఎదుర్కొంటున్నారు.

(ట్రెజరీ బెంఛీల నుండి అంతరాయం)

పెంచుతున్నారు సార్. మీరు చూడకపోతే ఎట్లా తెలుస్తుంది? మీరు కొత్తగా అసెస్‌మెంట్ చేస్తున్నారు. మీకు తెలియకపోతే చెబుతాను నేను. నా వెంట వస్తే చూపిస్తాను. ఈ రకంగా ప్రాపర్టీ ట్యాక్స్ వెయ్యి రూపాయలు కట్టారని, ఎలక్ట్రిసిటీ బిల్‌వెయ్యి రూపాయలు కట్టారని రేషన్‌కార్డులు తొలగిస్తున్నారు. హైదరాబాద్ సిటీలో ఆ రకంగా లక్షా ఇరవై రెండు వేల ఆరు వందల నలభై ఎనిమిది కార్డులను తొలగించారు. ఎందుకు తొలగించారంటే, రీజన్ రాశారు అధ్యక్షా. ఇది గవర్నమెంట్ రిపోర్ట్. More than one thousand rupees property tax, electricity bill కట్టారని కార్డులు తొలగించారు అధ్యక్షా. మూడవది అధ్యక్షా, not drawing ration cards from 3-4 months above. అధ్యక్షా, April, 2016 నుండి జ్వరం వచ్చి ఒకటి, రెండు నెలలు రేషన్ తీసుకోకపోతే కార్డులు తొలగిస్తున్నారు. ఇప్పుడు రీజన్ ఇవ్వకుండా కార్డులు తొలగిస్తున్నారు. రీజన్ ఎందుకు ఇవ్వడం లేదు. ఇటీవల కొత్తగా రీజన్ కూడా ఇవ్వడం లేదు. ఫోర్ వీలర్ ఉందని, ప్రాపర్టీ ట్యాక్స్ కట్టారని, ఎలక్ట్రిసిటీ బిల్ కట్టారని ఇది వరకూ రీజన్ ఉండేది. రీజన్ లేకుండా తీసివేశారు. ప్రాపర్టీ ట్యాక్స్ వివరాలు కూడా మీకు ఇస్తున్నాను. ఒకతనికి 35 గజాల స్థలం ఉంది. అతను ప్రాపర్టీ ట్యాక్స్ కట్టాడు. అది నేరమా? అతని రేషన్ కార్డును ఏ విధంగా తొలగిస్తారు? ఆ వివరాలు కూడా మీకు పంపిస్తున్నాను. నా నియోజకవర్గంలో సుమారు 7168 కార్డులు తీసివేశారు. అన్యాయంగా ఎవరికైనా కార్డులుంటే తొలగించండి, అందుకు మేము కూడా సపోర్ట్ చేస్తాము. కాని నిజంగా పేద వాళ్లని తీసివేస్తే ఎట్లా? పేద మహిళలు సివిల్ సప్లైస్ ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు. 60,70,80 సంవత్సరాల వృద్ధ మహిళలు చెట్ల కింద కూర్చొని ఉంటున్నారు. మీరు ఎందుకొచ్చారు అని అడిగితే మా రేషన్ కార్డులు తీసివేశారు, వాటి కోసం వచ్చామని చెబుతున్నారు. కొంత మంది ఫింగర్ ప్రింట్ మ్యాచ్ అవ్వడం లేదని కూడా కార్డులు తొలగిస్తున్నారు. పేద ప్రజలు ఆ రకంగా చాలా ఇబ్బంది పడుతున్నారు. రేషన్ కార్డుల తొలగింపులో పేద ప్రజలకు అన్యాయం జరుగుతోంది. ప్రభుత్వం ఈ విషయమై క్లారిఫై చెయ్యాలని కోరుతున్నాను.

**11.00 ఉ.** **డా. కె. లక్ష్మణ్ :-** అధ్యక్షా, గౌరవ మంత్రి గారి సమాధానంలో కేంద్రప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ గురించి ప్రస్తావించారు. మోదీ ప్రభుత్వం దేశప్రజలందరికీ ఆహార భద్రత కల్పించాలనే ఒక గొప్ప సంకల్పంతో ఈ గొప్ప సబ్సిడీని అందిస్తున్న విషయాన్ని అందరూ గమనించాలి. మోదీ ప్రభుత్వం కిలో బియ్యానికి రూ.29.67 పైసలు సబ్సిడీ ఇస్తుంటే రాష్ట్రప్రభుత్వం దానికి రెండు రూపాయలు అదనంగా జోడించి "రూపాయికి కిలో బియ్యం" పథకాన్ని ఈ రాష్ట్రం అమలు చేస్తున్నది. కాబట్టి కేంద్రప్రభుత్వం ఇచ్చే రాయితీ వల్ల రెండు కోట్ల మంది తెలంగాణ పేద ప్రజలకు లబ్ధి పొందుతున్నారనేది మీద్వారా స్పష్టం చేస్తూ, కేంద్రప్రభుత్వం గతేడాది రాష్ట్రానికిచ్చే మూడు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చే కోటాను ఇటీవల పెంచిన విషయం వాస్తవం. అంతే కాకుండా రూ.5.65 పైసలకు కిలో బియ్యాన్ని హాస్టళ్లకు సరఫరా చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం అడిగిన వెంటనే 3,432 మెట్రిక్ టన్నుల బియ్యం కోటా నుంచి 6,434 మెట్రిక్ టన్నులకు పెంచిన మాట వాస్తవం కాదా అనేది ఆర్థిక శాఖామంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. కేంద్రప్రభుత్వం పేదలకు రెండు పూటలా కడుపునిండా అన్నం పెట్టాలనే లక్ష్యంతో సహాయం చేస్తున్నది.

ఇందాక మా సభ్యులు చెప్పినట్లుగా రేషన్‌కార్డుల తొలగింపు ప్రక్రియ చాలా దారుణంగా తయారైంది. టీఆర్ఎస్ ప్రభుత్వం

అధికారంలోకి వచ్చిన తరువాత ఒక కొత్త రేషన్ కార్డును కూడా జారీ చేయకపోవడంతోబాటు శాశ్వత రేషన్‌కార్డులు కూడా ఇవ్వలేదు. ఆహారభద్రత కార్డులు లేనందున పేదప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వానికి శాశ్వత రేషన్‌కార్డులు జారీచేసే ఆలోచన ఏమైనా ఉన్నదా? ఈ ప్రభుత్వమొచ్చి మూడు సంవత్సరాలైనా పేదప్రజలు శాశ్వత రేషన్‌కార్డులు ఇవ్వలేదు. కొత్త రేషన్‌కార్డుల పంపిణీ ఎప్పటిలోగా చేస్తారు? కొత్త రేషన్ కార్డుల కోసం ఇప్పటికే లక్షలాది మంది దరఖాస్తులు పెట్టుకుంటుంటే ఉన్న కార్డులను తొలగించడానికి వివిధ కారణాలతో అధికారులు ప్రయత్నం చేయడం మంచిది కాదు.

2017-18 సంవత్సరానికి పౌరసరఫరాల శాఖకు బడ్జెట్‌లో గతంలోకంటే నిధులు తగ్గించారన్న మాట వాస్తవమా కాదా అన్నది మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి. ఆర్థికశాఖ మంత్రిగా ఉండి తాను నిర్వహించే శాఖకు గతంలో రూ.2,200 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేవలం రూ.1,759 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. ఇది ఎంతవరకు సమంజసం? నిజంగా పేదవాళ్లకు మేలుచేసే ఈ పథకాన్ని అమలు చేయడానికి మంచి మనసుతో ప్రభుత్వం ముందుకు రావాలి. ఈ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తున్నదని చెబుతున్నది కానీ ప్రస్తుతం లబ్ధిదారుల సంఖ్య ఎంత, దాని బడ్జెట్ పెంచాల్సింది పోయి తగ్గించారు. 2014-15 సంవత్సరంలోనేమో రూ.200 కోట్లు కేటాయించి కేవలం రూ.600 కోట్లు ఖర్చు పెట్టారు. 2015-16 సంవత్సరంలో రూ.2,200 కోట్లు కేటాయించి కేవలం రూ.904 కోట్లు ఖర్చు పెట్టారు. కానీ ఈ సంవత్సరానికి ప్రతిపాదించిన బడ్జెట్‌లోనే కోత విధించారు. అంతే కాకుండా పౌరసరఫరాల శాఖలో అవినీతి, అక్రమాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ఒకవైపేమో ఇపాస్, జిపిఎస్ సిస్టం ఇంట్రడ్యూస్ చేసి అవినీతిని అరికట్టడంతోబాటు సన్న బియ్యం అక్రమ రవాణాను అరికడుతున్నామని చెప్పినప్పటికీ ప్రతీరోజూ అక్రమాల గురించి పత్రికలలో వస్తున్నాయి.

ఈ మధ్య కాలంలోనే హైదరాబాదు నగరంలో ఒక్క డివిజన్‌లోనే బియ్యం అక్రమ రవాణా జరిగిందని తెలిసింది. ఈ రకంగా కొత్త కొత్త రూట్లలో సర్కార్ బియ్యం హైదరాబాదు చుట్టుపక్కల ప్రాంతాలైన ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోతుంటే మన అధికార యంత్రాంగం ఏం చేస్తున్నది? ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నది? సుమారు 18వేల మంది రేషన్ డీలర్లకిచ్చే కమిషన్ పెంచకుండా, వారిని ప్రభుత్వోద్యోగులుగా పరిగణించకుండా ఎక్కడైనా ఏమైనా జరిగితే వాళ్లమీద నెపం పెట్టి వారిని ఇబ్బంది పెట్టే ప్రయత్నాలే జరుగుతున్నాయి తప్ప వాళ్లను ఏ విధంగా ఆదుకుందాము, వాళ్లకిచ్చే కమిషన్ ఏ విధంగా పెంచుదాము అనే ఆలోచన ఈ ప్రభుత్వం చేయాలి.

2013 జాతీయ ఆహార భద్రతా చట్టం కింద డీలర్లకు పాత బకాయిలు చెల్లించడానికి ఈ ప్రభుత్వం సుముఖంగా ఉందా? రేషన్ డీలర్లకిచ్చే కమిషన్ పెంచడం, వారిని ప్రభుత్వోద్యోగులతో సమానంగా పరిగణించే అవకాశమున్నదా అనేది స్పష్టంగా చెప్పాలి. అంతే కాకుండా కొత్తగా దరఖాస్తులు పెట్టుకున్న వారికి ఎప్పటిలోగా కార్డులు జారీ చేస్తారనేది కూడా మీద్వారా మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

**శ్రీ చింతల రాంచంద్రారెడ్డి:** అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 86 లక్షల మంది రేషన్‌కార్డులపైన పౌరసరఫరాల శాఖ నుంచి లబ్ధి పొందుతున్నారు. ఇంతకుముందు మా నాయకులు చెప్పినట్లుగా ప్రాపర్టీ ట్యాక్స్‌లు కడుతున్నారనే నెపంతో తొలగించిన రేషన్ కార్డులను వెంటనే పునరుద్ధరించాలి. కొత్తగా రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి, ఉమ్మడి కుటుంబంగా ఉండి వారి వివాహానంతరం విడిగా సంసారం పెట్టుకున్నవారు ఎంతోమంది రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ రేషన్‌కార్డులు జారీ చేయని విషయం వాస్తవమా కాదా? ట్యాక్స్ చెల్లింపును ప్రామాణికంగా తీసుకొని రేషన్ కార్డులను తొలగించడమనేది ఏ యాక్టులో ఉన్నది? ఆదాయం పెరిగిన వారెవరైనా అధికారికంగా తెలిస్తే అటువంటి వారిని జాబితాలో నుంచి తొలగించాలి గానీ ఆర్‌టీఓ ఆఫీసు నుంచి వెహికిల్స్ కొన్నారని, వేల రూపాయలలో ఎలక్ట్రిసిటీ బిల్స్ కడుతున్నారని, వెయ్యి రూపాయలు పైబడి ప్రాపర్టీ ట్యాక్స్ కడుతున్నారని పేద, బడుగు, బలహీన వర్గాలు మరీ ముఖ్యంగా స్లమ్ ఏరియాలలో నివశించే దళితులు చాలామందికి రేషన్‌కార్డులు తీసేసిన విషయానికి సంబంధించిన చర్యలను వెంటనే ఆపేసి సమగ్రమైన ఎంక్వైరీ చేయించి నిజంగా ఎలిజిబిలిటీ లేని వారుంటే వారిని తొలగిస్తే బాగుంటుంది గానీ ప్రాపర్టీ ట్యాక్స్‌లు కట్టిన వారికి మరియు ఉపాధి కింద ట్యాక్సీలు కొనుగోలు చేసిన వారికి రేషన్ కార్డులను తొలగించడం జరిగింది. కాబట్టి తొలగించిన రేషన్‌కార్డులను వెంటనే పునరుద్ధరించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్:-** అధ్యక్షా, కొత్త రేషన్ కార్డులను జారీచేసేటప్పుడు కేంద్రప్రభుత్వం యొక్క సహకారం కూడా భారీఎత్తున ఉండటం, అదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క సహకారం కూడా ఉన్న నేపథ్యంలో కొత్త రేషన్ కార్డులు

జారీ చేసేటప్పుడు ప్రధానమంత్రి గారి బొమ్మ, రాష్ట్ర ముఖ్యమంత్రిగారి బొమ్మ కూడా దానిపైన ఉండేటట్లుగా చూడాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కార్డులకు సంబంధించిన విషయంలో అన్నపూర్ణ, అంత్యోదయ కార్డులు కూడా ఉన్నాయి. అన్నపూర్ణ కార్డులకు సంబంధించిన కార్డుల విషయంలో వాస్తవాలను సభ దృష్టికి తీసుకొస్తే ఆశ్చర్యపోతారు. మహబూబాబాద్ జిల్లాలో అన్నపూర్ణ పథకం కింద కేవలం ఇద్దరికే లబ్ధి చేకూరుతున్నట్లుగా, ఇద్దరికే బియ్యం ఇస్తున్నట్లుగా మన గణాంక వివరాలు తెలియజేస్తున్నాయి. వరంగల్ అర్బన్‌లో 23, వరంగల్ రూరల్‌లో 15 ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు ఉన్నాయి. సిద్ధిపేటలో 90 ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో 45 ఉన్నాయి. హైదరాబాదు జిల్లాలో 291 కార్డులున్నాయి. ఈ విధంగా మొత్తం 31 జిల్లాలకు సంబంధించి అన్నపూర్ణ పథకం కింద ఎంతమందికి లబ్ధి చేకూరుతున్నదనే పూర్తి వివరాలు గమనిస్తే వందలలో ఉన్న విషయాన్ని మీదృష్టికి తీసుకొస్తున్నాను.

అన్నపూర్ణ పథకం అనేది వయోవృద్ధులకు, పెన్షన్ కవరేజ్ లేనివారికి ఇవ్వాలని చెబుతున్నాను. పెన్షన్‌కి సంబంధించి మగవారికి పెన్షన్ ఇస్తే ఆడవారికి ఇవ్వడం లేదు. ఆడవారికిస్తే మగవారికి ఇవ్వడం లేదు. కాబట్టి కనీసం ఈ అన్నపూర్ణ పథకం కింద ఆరుకిలోల బియ్యం, నాలుగు కిలోల గోధుమలు కూడా పొందే అవకాశం లేనట్లుగా మన ప్రభుత్వం వ్యవహరిస్తున్నదనే దానికి ఈ సమాచారం నిదర్శనమని తెలియజేసుకుంటూ ఒకవైపున కేంద్రప్రభుత్వం పేదవారికోసం అనేక రకాల పథకాలను ప్రవేశపెడుతుంటే మన రాష్ట్రం ఆ పథకాల అమలును నీరు గారుస్తున్నది.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది )

11.10 ఉ. **శ్రీ ఈటల రాజేందర్**: అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి , లక్ష్మణ్ , రామ చంద్రారెడ్డి మరియు ప్రభాకర్ గార్ల తపన అర్థమైంది. ప్రభాకర్ గారు వారి మాటల్లోనే వారి తపనను చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల నిధులిస్తుంటే ఆ ఫలితాన్ని ప్రజలందరికి అందించకుండా చేస్తున్నారని మాట్లాడటం మీకు తగునా అని నేను మాట్లాడుతున్నాను. Is it fair? మాట్లాడే ముందర ఆలోచించుకొని బాధ్యతాయుతంగా మాట్లాడటం మంచిది. కానీ, బట్ట కాల్చి మీదేసే ప్రయత్నం మంచిది కాదు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అవుతున్నప్పటికి పేద వాడికి అన్నం పెట్టలేని దౌర్భాగ్యస్థితిలో దేశం ఉన్నదని, ఇప్పటికైన ఆకలితో బాధ పడుతున్న పేదలందరికి అన్నం పెట్టాలని యూపిఏ ప్రభుత్వం అక్టోబర్, 2013వ సంవత్సరంలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటి యాక్ట్‌ను అమలులోకి తెచ్చింది. అవును, కాంగ్రెస్ పార్టీ, యూపిఏ ప్రభుత్వమే తెచ్చింది. దీనిలో భాగంగానే 2015వ సంవత్సరం నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలులోకి తెచ్చింది.

నేషనల్ ఫుడ్ సెక్యూరిటి యాక్ట్‌లో భాగంగా ఆనాడు తెలంగాణ రాష్ట్రంలోని పది జిల్లాలకు కలిపి 1,91,69,600 మందికి అనగా 50.13 లక్షల కుటుంబాలకు మాత్రమే బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ధారించింది. ప్రభాకర్ గారు చెప్పేదే నిజం అయితే, నేషనల్‌ఫుడ్ సెక్యూరిటి యాక్టు క్రింద కేంద్ర ప్రభుత్వం ప్రతి మనిషికి కేవలం 5 కేజీల బియ్యం మాత్రమే ఇస్తుండగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దానిని ఆరు కేజీలకు పెంచేదా, కేంద్ర ప్రభుత్వం ఎన్ఎఫ్ఎస్ఏ లో భాగంగా మూడు రూపాయలు కేజీ బియ్యం ఇస్తుండగా తెలంగాణ ప్రభుత్వం కేవలం రూపాయకే కిలో బియ్యం ఇస్తోంది. గతంలో గ్రామీణ ప్రాంతంలో సంవత్సరాదాయం అరవై వేల రూపాయలు, మరియు పట్టణ ప్రాంతాల్లో సంవత్సరాదాయం ఒకటిన్నర లక్షల లోపు గల వారికే రేషను కార్డు ద్వారా బియ్యం అందిస్తుండంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వార్షికాదాయాన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఒకటిన్నర లక్షల వరకు, పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షలకు పెంచింది. గతంలో ఒకటిన్నర ఎకరాలుగా ఉన్న తరిని మూడున్నర ఎకరాలకు మరియు మూడున్నర ఎకరాల ఖుష్కి, ఏడు ఎకరాలకు పెంచి వారందరికి రేషను కార్డు ద్వారా బియ్యాన్ని అందిస్తోంది.

ప్రస్తుతం మేము బియ్యం సరఫరా చేస్తున్న కార్డుల సంఖ్య–2,74,66,000. గతానికన్నా 82,96,000 మందికి అదనంగా మేము బియ్యాన్ని అందిస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం 50 లక్షల కుటుంబాలకే బియ్యం అందిస్తుండగా, 82.96 లక్షల కుటుంబాలకు బియ్యాన్ని అందిస్తోంది. గతంలో గరిష్ఠంగా ఇరవై కేజీల బియ్యాన్ని మాత్రమే ఇస్తుండగా ప్రస్తుతం అలాంటి క్యాప్‌ని తొలగించి కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఆరు కేజీల చొప్పున బియ్యాన్ని ఇస్తున్నాము. ఒకవేళ కుటుంబంలో 20 మంది వ్యక్తులు ఉంటే 120 కేజీల బియ్యాన్ని ఇస్తున్నాము. క్యాపింగ్ లేకుండా బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ప్రభాకర్ గారికి తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు సివిల్ సప్లైస్ డిపార్టుమెంటుకు రూ.900 కోట్ల రూపాయలే ఖర్చు చేశారని తెలిపారు. ఏవిధంగా అయితే డబ్బులు ఉన్నా లేకున్నా జీతాలకైతే

ఖర్చు చేస్తామో అదే విధంగా ఈ సివిల్‌సప్లైస్ శాఖకు కూడా డబ్బులు ఉన్నాయా లేవా అనేది ముఖ్యం కాదు, అందరికి బియ్యం ఇవ్వాలనేదే ముఖ్యం. మేము ఆరోజు అందాజగా రూ.2200 కోట్లు పెట్టకోగా వాస్తవంగా 2,800 కోట్ల రూపాయలకు పైగా ఖర్చైంది. ఈ విషయమై 2700 కోట్ల రూపాయలతో ఈ సంవత్సరం బడ్జెట్‌గా రూపొందించుకున్నాము. కార్డులు తొలగించిన మాట వాస్తవమా అని గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు అడిగిన విషయంలో ఉద్దేశపూర్వకంగా కార్డులను తొలగించే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. ఒక వేళ ఆ విధంగా చేసినట్లైతే ఈరోజు 90 లక్షల మందికి అధికంగా బియ్యం ఇచ్చే ఆస్కారం లేదు, ఆ తొలగించే ఉద్దేశమే ఉంటే ఐదు కేజీలను ఆరు కేజీలకు పెంచేవాళ్లమా, కేజీకి మూడు రూపాయల ఉన్న దానిని ఒక రూపాయగా చేసే ఆస్కారమే లేదు. ఆకలితో ఉన్న ప్రతి పేద కుటుంబానికి కడుపు నిండా అన్నం పెట్టాలనేదే ఈ ప్రభుత్వ అజెండా అని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఈ రోజు జంట నగరాల్లో మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడైనా ఇంకా బియ్యం పొందని పేదలున్నారని చెబితే వారందరికి బియ్యం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని మనవి చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలోని మూడున్నర కోట్ల జనాభలో 2.75 లక్షల మందికి, ఇంత పెద్ద మొత్తంలో బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే లెక్కలు చూడొచ్చని తెలియజేస్తున్నాను. పౌరసరఫరాల శాఖలో అవినీతి జరుగుతోందని గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు చెప్పారు. ప్రస్తుతం గౌరవ సభ్యులు సభలో లేరు. ఈ అంశమై చర్చ పెడితే ఒక రోజంతా చర్చించడానికైనా సిద్ధంగా ఉన్నాము. జూన్ 2, 2014వ సంవత్సరం నుంచి నేను ఛార్జ్ తీసుకున్న మొదటి రోజు నుంచే, ఇందులో ఇన్వాల్వయిన రేషన్ డీలర్లు, మిల్లర్లతో, ఇతరులతో చర్చలు జరిపి, అయ్యా, ప్రజల విశ్వాసం కోల్పోయిన ఈ శాఖ ఇది, ప్రజలతో ప్రత్యక్షంగా సంబంధం ఉన్న శాఖ ఇది. ఈ శాఖలో అన్యాయం జరిగితే ప్రజలు క్షమించరు. న్యాయంగా వ్యవహరించాలని, దొడ్డిదారిన డబ్బులు సంపాదించే విధంగా ఉండొద్దని, అనేక వర్గాలతో చర్చోపచర్చలు జరిపి అనేక సంస్కరణలు తెచ్చిన మాట వాస్తవం.

ఈ ప్రశ్నోత్తరాల సమయంలో ఆమొత్తం విషయాన్ని ఇప్పుడు చెప్పలేను, కానీ, మేము చాలా రకాల టాస్క్‌ఫోర్సులను వేశాము, చాలా జీ.ఒలు ఇచ్చాము, చాలా కేసులు పెట్టాము. ఈ శాఖను స్ట్రీమ్‌లైన్ చేయడానికి మేము చేసిన పనులను సందర్భం వచ్చినప్పుడు మరల చెబుతాను. ఈ సందర్భంగా ఒక చిన్న విషయం చెబుతాను. 2007 నుంచి 2014వ సంవత్సరం వరకు నిజామాబాద్ లాంటి జిల్లాల్లో ట్యాక్స్ ఎగవేసిన వారి నుంచి ఈ రోజు ట్యాక్స్ రాబడుతున్నాము. గత పది సంవత్సరాలుగా అక్రమంగా సివిల్ సప్లైస్‌కి బియ్యం పెట్టకుండా, ఖాళీ బస్తాలను ఇవ్వకుండా ఈ శాఖను, ప్రభుత్వాన్ని మోసం చేసిన వారందరిపై ఉక్కు పాదం మోపి వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నాము.

ఈ తెలంగాణ ప్రభుత్వం అక్రమార్కులకు ఫేవర్ చేయదని, ఎవరికోసం తలొగ్గదని, ప్రతి నిత్యం ఈ శాఖ గొప్పగా పనిచేయడానికి, ఈ శాఖ పేదల కోసమే పని చేస్తుందే తప్ప ఎక్కడా ఆ ఆశయం నుంచి డీవియేట్ కాదు. గౌరవసభ్యులు కిషన్ రెడ్డి గారు చెప్పినట్లుగా ట్యాక్సీ డ్రైవర్లు మరియు తెలంగాణ రాష్ట్రంలో ఏ మనిషైతే ఈ బియ్యం తింటామని ముందుకు వస్తారో అలాంటి వారందరికి , వాళ్లందరూ కలిపి మూడు కోట్లు, మూడు కోట్ల ఇరవై లక్షల మందైన వారందరికి బియ్యం ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాము. బియ్యం తీసుకొని అక్రమంగా అమ్ముకునే వారికి సపోర్ట్ చేయకూడదని కోరుతున్నాము. Ration Card is meant for rice only, ration card is not meant for other purpose అనే విధంగా జీ.ఒ. ఇచ్చాము. స్పెసిఫిక్‌గా మీ దృష్టికి వచ్చిన సమస్యలు మా దృష్టికి తెచ్చే ప్రయత్నం చేసినట్లైతే వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

**11.20 ఉ.** **శ్రీ జి. కిషన్ రెడ్డి :–** అధ్యక్షా, మంత్రి గారు సగం జవాబు చెప్పారు. సగం జవాబు చెప్పలేదు. మంత్రి గారికి అనుకూలమైన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. లేని వాటికి చెప్పలేదు. రేషన్ కార్డులు తొలగించలేదని అంటున్నారు. తొలగించకపోతే నగరంలో 1,22,648 రేషన్ కార్డులను తొలగిస్తే, అధికార పక్ష పార్టీ ఎం.ఎల్.ఏలతో సహా నగర ఎం.ఎల్.ఏ.లు అందరూ కలిసి అడిగితే 19,641 రేషన్ కార్డులు రెస్టోర్ అయ్యాయి. రేషన్ కార్డులను తొలగించలేదని చెప్పి మంత్రి గారు సభను తప్పుదోవ పట్టించడం సబబు కాదు. తొలుత తొలగించి అర్హులైన వారికి మరల పునరుద్ధరించారు. టి.ఆర్.ఎస్. పార్టీ ఇచ్చినా, బి.జె.పి. పార్టీ ఇచ్చినా, మేమేమీ బి.జె.పి. ఆఫీసు నుండి, వారు టి.ఆర్.ఎస్. భవన్ నుండి డబ్బు తీసుకు రావడం లేదు. ఎవరైనా సరే ప్రజలు మనందరినీ గెలిపించారు కాబట్టి, ప్రజల డబ్బు పేద ప్రజల కోసం ఖర్చు పెట్టాలి. రూపాయికి కే.జీ. బియ్యం విషయంలో మంత్రి గారు చెప్పిన ప్రకారం

రాష్ట్ర ప్రభుత్వం కంటే కేంద్ర ప్రభుత్వం రూ.ఒక లక్షా, యాభై కోట్ల రూపాయలు అధనంగా ఖర్చు పెడుతోంది. నరేంద్ర మోదీ గారేమీ వారి ఇంటి నుండి ఇవ్వడం లేదు. తెలంగాణ వచ్చి రెండున్నర సంవత్సరాలైనా రేషన్ కార్డులు ప్రింట్ చేయలేని పరిస్థితుల్లో ఉన్నామా? ఎందుకు రేషన్ కార్డులు ప్రింట్ చేయడంలేదో కారణమేమిటి చెప్పాలి, మతలబ్ ఏమిటో తెలియాలి. ఆర్.టి.ఎ., మున్సిపల్, విద్యుత్తు ఆఫీసులకు స్లమ్‌లలో ఉండే ప్రజలు కూడా బిల్లులు కడుతున్నారు. అటువంటి వారికి వెయ్యి రూపాయలు బిల్లు కట్టిన వారికి రేషన్ కార్డుల తొలగిస్తామంటే న్యాయమా? ఈ విషయమై మంత్రి గారు సభకు క్లారిటీ ఇవ్వలేదు. పిల్లలు పెరిగిన తర్వాత ఉన్న ఇంటికి పైన ఇంకొక ఫ్లోర్ కట్టుకుని ఆస్థి పన్ను చెల్లిస్తున్న వారికి కూడా రేషన్ కార్డులు ఎందుకు తొలగిస్తున్నారో మంత్రి గారు చెప్పాల్సి ఉంది.

**శ్రీ ఈటల రాజేందర్ :–** అధ్యక్షా, మొత్తం విషయాలు చెప్పడానికి సమయం సరిపోదని చెప్పడం లేదు. రేషన్ కార్డుల విషయంలో ఒకటిన్నర సంవత్సరం క్రితమే ప్రింట్ చేయాలని స్టీమ్‌లైన్ చేసుకుని ఆర్డర్ కూడా ఇచ్చిన మాట వాస్తవము. కాని, ఇంతలోపే కొత్త జిల్లాల ఏర్పాటు అంశం వచ్చింది. ఏ జిల్లా పేరు మీద ప్రింట్ చేయాలనే సందేహంతో సగం ప్రింట్ అయిన రేషన్ కార్డులను కూడా ఆపాము. ప్రింట్ అయిన సగం రేషన్ కార్డులను కూడా మార్చుకుని ప్రింట్ చేయించి అందించే ఏర్పాటు చేస్తాము. తిన గలిగే వాళు, పేదలుగా ఉన్న వాళ్లు, బియ్యాన్ని అమ్ముకోలేని వాళ్ల ఎంత మంది ఉన్నా తప్పకుండా బియ్యం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం తరఫు నుండి హామీ ఇస్తున్నాను. రెండు కోట్ల డెబ్బై నాలుగు లక్షల మందికి రేషన్ కార్డులను ఇచ్చాము. అనేక గ్రామాల్లోని ప్రజలు ఫీజు రీ–ఇంబర్స్‌మెంట్ గురించి, ఆరోగ్యశ్రీ కార్డు గురించి రేషన్ కార్డును తీసుకుని, ఆ కార్డు మీద బియ్యాన్ని తీసుకుని అమ్ముకుంటున్నారు. ఈ విధంగా చాలా బియ్యం నిరుపయోగమవుతున్నాయి. ఈ విధంగా ఉన్న చాలా చోట్ల కంట్రోల్ చేయగలిగాము. అయినప్పటికీ హైదరాబాదు నగరంలో పేదలెవరైనా ఉండి ఉంటే బియ్యం ఇవ్వడంతో బాటు, కొత్త రేషన్ కార్డులను కూడా జారీ చేస్తామని తెలియజేస్తున్నాను. ఇ–పాస్ మిషన్ల ద్వారా చాలా మందికి ఇబ్బంది కలుగుతుంది. అనేక చోట్ల నుండి, ఓల్డ్ సిటీ నుండి కూడా మాకు రిప్రజెంటేషన్లు వచ్చాయి. ఇ–పాస్ మిషన్ల ద్వారా వేలి ముద్రలు అరిగిపోయి, వేలి ముద్రలు పడక ఇబ్బంది పడుతున్నారో, అటువంటి వాటికి శాశ్వతంగా ఒక పరిష్కారాన్ని కనుగొంటాము.

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గారి ఇంటి నుండి, కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి గారి ఇంటి నుండి డబ్బులు తీసుకు రావని సభ్యులు కిషన్ రెడ్డి గారు మంచి మాట చెప్పారు. నూటికి నూరు శాతం అది కరెక్ట్. జి.ఎస్.టి మీటింగ్ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కొట్లాడుతున్నప్పుడు కేంద్రం పేరు, రాష్ట్రం పేరు కాన్సెప్ట్ తప్పని నేను ఒక మాట చెప్పాను. రాష్ట్ర ప్రజలు పన్నులు చెల్లించడం ద్వారానే కేంద్ర ప్రభుత్వానికి డబ్బులు వస్తాయన్న విషయం మర్చిపోవద్దు, కేంద్ర ప్రభుత్వం పేరు, రాష్ట్ర ప్రభుత్వం పేరు అనే ఆలోచన చేయొద్దనేదే మా కర్తవ్యం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంత గొప్పగా అభివృద్ధి పనులు చేస్తున్నప్పుడు కిషన్ రెడ్డి గారు కూడా కేంద్ర ప్రభుత్వానికో, ప్రధాన మంత్రి గారికో చెప్పి ఎక్కువ డబ్బులు ఇప్పించే ప్రయత్నం చేస్తే తెలంగాణ మరింత అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సహాయ సహకారాలు ఏవైతే ఉన్నాయో అవి ప్రజలు సొమ్మని మర్చిపోవద్దు, వాటిని పక్క దారి పట్టించకుండా సక్రమంగా ఖర్చు పెట్టుకోడానికి మీరు మేము సహకరించుకొని పని చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

**శ్రీ కె. జానా రెడ్డి :–** అధ్యక్షా, గత ప్రభుత్వం ఎన్ని కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చింది, ఇప్పటి ప్రభుత్వం ఎన్ని కుటుంబాలకు రేషన్ కార్డులు ఇస్తుందని మంత్రి గారిని అడుగుతున్నాను. గతంలో ఎన్ని మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయింపు ఉండేది, ఇప్పుడు ఎన్ని మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయింపు ఉంది. ఇచ్చే మెట్రిక్ టన్నులన్నింటి మీద రూ.29 ప్రభుత్వ సబ్సిడీ ఉండడం మూలాన మిగతా మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం కలుపుకుంటుంది. ఈ మెట్రిక్ టన్నుల విషయం చెప్తే ఎంత మొత్తం రాష్ట్రప్రభుత్వం కలుపుతుందన్న విషయం తెలుస్తుంది. కాబట్టి, ఈ రెండు విషయాలను చెప్పమని మంత్రి గారిని అడుగుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్ :–** అధ్యక్షా, ఆనాడు తెలంగాణ ప్రాంతలో మూడు కోట్ల మూడు వేల ప్రజల సంఖ్య ఉండేది. కుటుంబాల లెక్కలో అయితే ఒక కోటి ఐదు వేల కుటుంబాలు ఉండేవి. యు.పి.ఎ. ప్రభుత్వం నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను తీసుకొచ్చినప్పుడు మళ్లీ సర్వే చేయిస్తే ఆ నాటి ప్రభుత్వంలో బిలో పవర్టీ లైన్ క్రింద ఉన్న ప్రజల సంఖ్య 1,91,69,600. బియ్యం ఇబ్బడి ముబ్బడిగా ఇస్తున్నాము, ఇది సమంజసం కాదు, మిస్ యూజ్ అవుతున్నాయి, మూడు కోట్ల మంది ఎక్కడా లేరని ఆనాటి ప్రభుత్వమే నిర్ధారించి దాదాపు 60 శాతం రూరల్ ఏరియా 40

శాతం అర్బన్ ఏరియాగా ఫిక్స్ చేసింది తప్ప ఎన్.ఎఫ్.ఎస్.ఏ. క్రింద ఫిక్స్ చేసింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాదు. ఒక కుటుంబానికి రెండు రేషన్ కార్డుల చొప్పున ఉన్న వాటిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆధార్ ద్వారా అరికట్టగలిగాము. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న 2,74,00,000 మందిలో కూడా డూప్లికేషన్ ఉన్నట్టుగా నేను భావిస్తున్నాను. తప్పకుండా దీనిని స్ట్రీమ్‌లైన్ చేయాల్సిన అవసరం ఉంది. 3,50,00,000 మందిలో 2,74,00,000 మంది బియ్యం తినే ఆసారం లేదు కాబట్టి, తప్పకుండా దీనిని మరింత స్ట్రీమ్‌లైన్ చేసి ప్రతి పైసాను పేదలకే ఖర్చు పెడతాము. బ్రోకర్లకు, ఉన్న వారికి చెందకుండా చూడడమే మా కర్తవ్యం అని విజ్ఞప్తి చేస్తున్నాను.

## ప్రతి శాసన సభ నియోజక వర్గంలో అగ్నిమాపక కేంద్రం

ప్రశ్న నెం.45 (2451) సర్వశ్రీ గాదారి కిశోర్ కుమార్ (తుంగతుర్తి), గువ్వల బాలరాజు(అచ్చంపేట), పాయం వెంకటేశ్వర్లు (పినపాక)– గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని అగ్నిమాపక కేంద్రాల సంఖ్య, వాటి జిల్లా–వారీ వివరాలు ఏమిటి;

ఆ) అగ్నిమాపక కేంద్రాలు లేని అసెంబ్లీ నియోజకవర్గాలలో అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఇ) అగ్నిమాపక అవుట్ పోస్టులను పూర్తి స్థాయి అగ్నిమాపక కేంద్రాలుగా స్థాయిని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఈ) ప్రభుత్వం ద్విచక్ర అగ్నిమాపక టెండర్లను ప్రవేశ పెట్టిన విషయం కూడా వాస్తవమా?అయితే, ఆ వివరాలు ఏమిటి?

**హోంశాఖ మంత్రి (నాయిని నర్సింహారెడ్డి):–** అ) తెలంగాణ రాష్ట్రంలో 96 అగ్నిమాపక కేంద్రాలు పనిచేస్తున్నాయి. అగ్నిమాపక కేంద్రాల జిల్లా–వారీ వివరాలు చూపే పట్టికను సభా సమక్షంలో ఉంచడమైనది.

ఆ)అవునండీ.

ఇ) అవునండీ

ఈ) అవునండీ. నూట ఇరవై ఒక్క ద్విచక్ర అగ్నిమాపక టెండర్లను సేకరించి, తెలంగాణ రాష్ట్రంలోని అగ్నిమాపక కేంద్రాలన్నింటికీ కేటాయించడమయింది.

**శ్రీ గాదారి కిషోర్ కుమార్:–** ఒక అసెంబ్లీ నియోజక వర్గంలో తప్పనిసరిగా ఒక ఫైర్ స్టేషన్ ఉండే విధంగా చర్య చేపట్టిన మాట వాస్తవమేనా? అని అడుగుతున్నాను. గతంలో మా నియోజక వర్గ ప్రాంతానికి వచ్చి అధికారులు సర్వేలు చేశారు. అయితే, అసెంబ్లీ నియోజకవర్గంలో ఇచ్చే ఫైర్ స్టేషన్‌ని, నియోజక వర్గ హెడ్ క్వార్టర్‌లో ఏర్పాటు చేస్తున్నారా? లేక ఉన్న పరిస్థితిని బట్టి అన్ని దిక్కులకు మధ్యలో ఉండే విధంగా స్థలాన్ని గుర్తించే అవకాశం ఉందా అనే విషయాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నా నియోజక వర్గం దాదాపు 120 కి.మీ.లు ఉండే అవకాశం ఉంది. నియోజక వర్గానికి ఒక అగ్నిమాపక కేంద్రం అనే ప్రాతిపదకన ఏర్పాటు చేస్తే, ఎప్పుడైనా ఎక్కడైనా ఒక అగ్ని సంఘటన జరిగితే దానిని సత్వరమే చేరుకునే అవకాశం ఉండదు. కనుక హైదరాబాద్‌లో ప్రవేశపెట్టినట్లుగా అగ్ని మాపక ద్విచక్ర వాహనాలను ఏర్పాటు చేసినట్లు జిల్లాల్లో కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉందా? అగ్నిమాపక సిబ్బందికి సంబంధించి ఔట్ పోస్టులను, అగ్నిమాపక కేంద్రాలుగా మార్చే అవకాశం ఉందా? అదే విధంగా నూతన భవనాల నిర్మాణాలను నిర్మించే ప్రతిపాదన ఉందా? ఉద్యోగాలకు సంబంధించి ఖాళీగా ఉన్న శాంక్షన్డ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉందా? కొత్తగా ఏర్పాటు చేస్తున్న అగ్నిమాపక కేంద్రాల్లో నూతన ఆరు మరియు నాలుగు చక్రాలు గల వాహనాలను ప్రభుత్వం కొనుగోలు చేయదలచుకుందా, లేక హైర్‌కి తీసుకుని వాటి ద్వారా నడిపించదలచుకున్నారా? అనే విషయాల పట్ల మంత్రి గారు స్పష్టత ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

**శ్రీ గువ్వల బాలరాజు:–** అచ్చంపేట నియోజక వర్గం అమరావతి మండలంలో ఉన్న ఔట్‌సోర్సింగ్ అగ్నిమాపక కేంద్రం మూత పడ్డ, దానిని పునరుద్ధరించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? అదే విధంగా నా నియోజక వర్గంలో ఉన్న ఫైర్ ఆఫీస్‌లో 5 ఫైర్‌మెన్, డ్రైవర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేసే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నదా? ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అలంపూర్, కొడంగల్, కొత్తకోట, జడ్చర్లలో అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేస్తారనే విషయాలను వార్తల్లో చూడడం జరిగింది. కనుక వీటిని ఏర్పాటు చేసే ఆలోచన ఏమైనా ఉందా? అదే విధంగా జాతీయ రహదారుల్లో రెస్క్యూ టెండర్స్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత అగ్నిమాపక ఆఫీసులకు సంబంధించి భవనాలు శాంక్షన్ చేసినందుకు, ప్రజల తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. కొన్ని విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ స్టాండర్స్‌తో చాలా మార్పులు తీసుకురాగలిగింది. అవసరం

అనుకుంటే, కొత్త చట్టాలను అమలులోకి తీసుకువచ్చైనా సరే, హైవేలపై జరుగుతున్న ప్రమాదాల్లో, కారు ప్రమాదానికి గురైతే కారులోనే ఇరుక్కుని చనిపోవడం వంటి విషయాలు, దారుణమైన సంఘటనలు మనం చూస్తున్నాము. కనుక ఈ విషయాల్లో ప్రత్యేకమైన టీమ్‌లను ఏర్పాటు చేసి, రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చట్టాలను తీసుకువస్తే బాగుంటుందని కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్శింహారెడ్డి:-** ఫైర్ స్టేషన్లు లేని నియోజకవర్గాలు.,చొప్పదండి, మానకొండూర్, వేములవాడ, నిజామాబాదు రూరల్, పాలకుర్తి, భూపాలపల్లి, వర్ధన్నపేట, పాలేరు, వైరా, దేవరకద్ర, చాంద్రాయణ గుట్ట, అంబర్-పేట ఆలేరు, తుంగతుర్తి, మేడ్చల్, ఘన్-పూర్ స్టేషన్, ఖానాపూర్, ఆలంపూర్, ఖైరతాబాద్ (బంజారాహిల్స్), యూసఫ్-గూడా (జూబ్లిహిల్స్)లలో కొత్తగా ఫైర్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నాం.

అయితే, ఆలంపూర్, చాంద్రాయణ గుట్ట, అంబర్-పేట, ఖైరతాబాద్ (బంజారాహిల్స్), యూసఫ్-గూడా (జూబ్లిహిల్స్)లలో తప్ప, మిగతా పదిహేను (15) చోట్ల అవసరమైన స్థలాలను సేకరించాం.

మణుగూరు, భీంగల్, రామన్నపేట్, మరిపెడ, గాంధారి మండల్, రాయకల్, రామాయంపేట, నర్సాపూర్, షాద్-నగర్, హుస్నాబాద్, అమరాబాద్, ధర్మపురి, కల్వకుర్తి, గీసుకొండ, రాజేంద్రనగర్, నేలకొండపల్లి, గజ్వేల్‌లలో ఉన్న పదిహేడు(17) ఫైర్ అవుట్-పోస్టులను పూర్తిస్థాయి ఫైర్ స్టేషన్లుగా మారుస్తున్నాం. గజ్వేల్‌లో ఇప్పటికే ఫైర్ స్టేషన్ మంజూరు చేసాం. ప్రారంభం కావాల్సి ఉంది.

అగ్ని ప్రమాదాలప్పుడు, ట్రాఫిక్ రద్దీని, ఇరుకు రోడ్లను తట్టుకుని ప్రమాద స్థలానికి ఫైర్ ఇంజన్ చేరుకునే లోపు ప్రాణ-ధన నష్టం ఎక్కువ అవుతోంది.

దీనిని, అధిగమించడానికి, ప్రారంభ దశలో అగ్నిని అదుపులోకి తేవడానికి, ప్రాణహాని తగ్గించడానికే కొత్తగా, ఫైర్ మోటార్ సైకిళ్లు ప్రవేశపెట్టాం. ప్రతి ఫైర్ స్టేషన్‌కు ఒకటి లేదా రెండు చొప్పున మొత్తం నూట ఇరవై మోటార్ సైకిల్స్ ఇవ్వడం జరిగింది.

వీటికి అగ్నిని ఆర్పడం కోసం కంప్రెస్డ్ ఎయిర్ ఫోం కలిగి ఉన్న వాటర్ మిస్ట్ ఆధారిత ఫైర్ ఫైటింగ్ సిస్టం అమర్చి ఉంటుంది. ఇది అగ్ని వ్యాపించకుండా చూసి.... అగ్నిని నివారిస్తుంది. దీనిలో ఒక లీటర్ నీరు పదహారు వందల లీటర్ల మిస్ట్ (పొగమంచు)గా మారుతుంది. ఒక్కొక్క దానికి, పది లీటర్ల వాటర్ మిస్ట్ సామర్థ్యం గల ఎక్విప్-మెంట్ అమర్చబడి ఉంటుంది.

అంతేకాకుండా వీరు ప్రమాద స్థలానికి ముందుగానే చేరుకొని, తగిన జాగ్రత్తలు తీసుకోవడానికి, సూచనలు చేయడానికి కూడా అవకాశం ఉంది. అగ్నిప్రమాదాలలో నష్టాన్ని తగ్గించడానికి, నివారించడానికి..... ఇది ఒక సరికొత్త ప్రయోగం.

ఒక్కొక్క ఫైర్ మోటార్ సైకిల్‌కి ఆరు లక్షల నలభై రెండు వేలు రూపాయలు ఖర్చౌతుందని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: The Question hour is over.

## ఆర్థిక శాఖ మంత్రి గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు

ఈరోజు శ్రీ ఈటల రాజేందర్, ఆర్థిక శాఖ మంత్రి గారి జన్మదినం, సందర్భంగా వారికి నా తరఫున, శాసన సభ తరఫున హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రజా సేవలో వారు మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానం అనుమతి గురించి

శ్రీ కె.జానారెడ్డి గారు ఇతర సభ్యులు "కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజక వర్గంలో లెథర్ పార్క్ ఏర్పాటు చేసే విషయమై " ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ జి.కిషన్ రెడ్డి గారు "గ్రామ పంచాయతీలకు నిధుల కేటాయింపు" గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ సున్నం రాజయ్య గారు "కేంద్ర, రాష్ట్ర పథకాల్లో పని చేస్తున్న స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ " ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

MR.SPEAKER: Now Tea Break for 15 Minutes.

(The House then adjourned for Tea at 11.39 PM.)

The House re-assembled at 12.13 Noon with the Hon'ble Speaker in the Chair)

12.10 మ. ***MR. SPEAKER:*** Please resume your seats.

## 2017-2018 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ

**శ్రీ చింతల రామచంద్రారెడ్డి:-** అధ్యక్షా, పద్దులపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు

తెలుపుతున్నాను. అసమాన త్యాగాల పునాదులు మీద సాధించుకున్న తెలంగాణను, అంతే దీటుగా అభివృద్ధి చేసుకోవాలని, సమగ్ర అభివృద్ధి సాధించనిదే రాష్ట్రసాధనకు సార్థకత చేకూరదు. వ్యవసాయ అభివృద్ధి లేనిదే అభివృద్ధి అనిపించుకోదు. కావున, 60శాతం జనాభా వ్యవసాయంపైన ఆధారపడి మన దేశంలో, మన రాష్ట్రంలో సాగు సజావుగా సాగినప్పుడే సమాజంలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయి. మన ఆకలి తీర్చే అన్నదాత మోహంలో ఆనందం వికసిస్తుంది. పాడి, పశువులు లేనిదే మన వ్యవసాయానికి సంపూర్ణత చేకూరదు. వ్యవసాయం ఎంత ముఖ్యమో పాడి, పశుసంపద అంతే ముఖ్యము. ఖజానా కళకళలాడినప్పుడే ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమమైన, సంక్షేమ పథకాలన్నింటిని మెరుగ్గా నిర్వహించుకోగలుగుతాము. అలా అని చెప్పి పన్నులతో ప్రజలను పీడించినా పాపం పాలకులకే తగులుతుంది. ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చిపెట్టే వాణిజ్య పన్నులు రెవెన్యూ రిజిస్ట్రేషన్ అత్యంత కీలకమనడంలో కొంచెం కూడా అతిశయోక్తి లేదు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలి. ఆదాయాన్ని పెంపొందించుకోవాలి. రెండింటికి సమ ప్రాధాన్యం ఇవ్వాల్సిన రెండు వైపుల పదును కత్తి అబ్కారి శాఖ. పేదోడి కడుపు నిండాలన్నా సబ్సిడి ప్రయోజనాలు ప్రక్కదారి పట్టవద్దన్నా అభివృద్ధికి అవకాశాలు కల్పించాలన్నా పౌర సరఫరా, సహకారానిదే ప్రాధాన్యం. శాంతి భద్రతలు సజావుగా లేకుంటే సంపద ఎంత ఉన్నా సుఖం ఉండదు. ఆ సమాజంలో సంతోషం కానరాదు. పౌరులు నిశ్చింతంగా కునుకు తీయాలన్నా ఆ భరోస కల్పించాలన్నా, హోం శాఖ పనితీరే ప్రామాణికం. ఇలా ఏ శాఖను విస్మరించలేము. ఏ విభాగానికి ఉన్న ప్రాముఖ్యత దానిదే. మన శరీరంలో అన్ని అవయవాలు సక్రమంగా పని చేసినప్పుడు ఎలా ఆరోగ్యంగా ఉండగలమో, ప్రభుత్వంలోని అన్ని శాఖలు విభాగాలు మెరుగ్గా ఉన్నప్పుడే పాలన ప్రజలకు చేరవవుతుంది. అభివృద్ధి వేగం పుంజుకుంటుంది.

గత సంవత్సరం వ్యవసాయానికి రూ.6,7,59కోట్లు బడ్జెట్ కేటాయిస్తే, ఈ సంవత్సరం 2017-2018లో రూ.5,4,33కోట్లకు కుదించారు. గతంతో పోలిస్తే 20శాతం నిధులను తగ్గించారు. ఎన్నో పథకాల ద్వారా, ఎన్నో రకాలుగా ఈనాడు కేంద్రప్రభుత్వం మనకు సహాయం అందిస్తుంటే, మనం ఎందుకు ఈ సంవత్సరం బడ్జెట్ తగ్గించుకున్నామో అర్థం కావడం లేదు. టి.ఆర్.ఎస్. పార్టీ అధికారంలోకి రానప్పుడు వాళ్ల యొక్క మేనిఫెస్టోలో 34రకాల సంక్షేమ పథకాలు అమలుచేస్తామని చెప్పారు. ఈ మూడు సంవత్సరాల్లో 34 పథకాలను ఎందుకు అమలు పరచలేదో వ్యవసాయ మంత్రిగారు చెప్పవల్సిందిగా కోరుతున్నాను. గత సంవత్సరం లక్షా పన్నెండు వేల కోట్లతో బడ్జెట్ పెట్టుకుంటే, ఈ సంవత్సరం లక్షా నలభై తొమ్మిది కోట్లు పెట్టారు. 20శాతం వ్యవసాయ బడ్జెట్ తగ్గించడం ఎంత వరకు భావ్యమని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

ఇన్సూరెన్స్ విషయానికి వస్తే కేంద్రప్రభుత్వం ఫసల్ భీమా పథకాన్ని ప్రారంభించింది. గత సంవత్సరం మొత్తం 55 లక్షల వ్యవసాయదారులకు గాను, ఆరు లక్షల వ్యవసాయదారులకు మాత్రమే ఇన్సూరెన్స్ చేసిన మాట వాస్తవమా? కాదా? ఈ సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం రైతులందరికి ఇన్సూరెన్స్ చేస్తామని చెబుతున్నది. 55 లక్షల రైతులందరిని ఇన్సూరెన్స్‌లో చేర్పించడానికి ఈ ప్రభుత్వం ఏమైనా ప్రణాళికలు రూపొందిస్తుందా అనే విషయాన్ని మంత్రిగారు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

ఋణమాఫీకి సంబంధించి, వి.ఎల్.ఆర్. స్కీమ్ క్రింద 3శాతం నిధిని కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. రైతులు అప్పులు తీసుకున్న దానికి సబ్సిడి రూపంలో మన రాష్ట్ర ప్రభుత్వం నాలుగు శాతం ఋణమాఫీ ఇవ్వడం జరుగుతోంది. సకాలంలో రైతులకు నాలుగు శాతం వడ్డీ చెల్లించడం లేదు. రైతులు ప్రైవేటుగా అప్పులు తీసుకొని ఏ రకంగా బాధపడుతున్నారో ప్రభుత్వం గమనించాలి. 75శాతం రైతులు మన రాష్ట్రంలో జాతీయ శాంపుల్ సర్వే వారు చేసిన ఆలిండియా డెట్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రకారం 75శాతం రైతులు అప్పులల్లో కూరుకుపోయారని తేలింది. వాళ్లు ఇచ్చినటువంటి సమాచారాన్ని మంత్రిగారు గమనించాల్సిందిగా కోరుతున్నాను.

పాలీహౌస్‌కు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు, ముఖ్యమంత్రి కాకముందే పాలీ హౌస్‌ల ద్వారా ఒక ఎకరానికి కోటి రూపాయలు ఆదాయం వస్తుందని చెప్పారు. యావత్ రాష్ట్రంలో ఉన్నటువంటి నవ యువకులందరూ మళ్లీ పల్లెలకు పోయి వాళ్లకున్నటువంటి పొలాల్లో పాలీ హౌస్‌లు వేసుకొని గ్రీన్ హౌస్‌లల్లో కలర్‌కలర్ క్యాప్సికమ్స్ వంటివి పెట్టారు. ఈ సంవత్సరం పాలీహౌస్‌లకు సంబంధించి నిధులు బడ్జెట్‌లో కేటాయించలేదు. గత సంవత్సరం ఎస్.సి. ఎస్.టి. సబ్‌ప్లాన్ నుంచి ఈ పాలీ హౌస్‌లకు నిధులు కేటాయించారు. దాని ద్వారా రైతులు ఎంత ఆదాయం సంపాదించారో చెప్పవల్సిందిగా కోరుతున్నాను. ఆ లెక్కలు ఏమైనా మన దగ్గర ఉన్నాయా? రాబోవు సంవత్సరానికి ఎస్.సి., ఎస్.టి సబ్‌ప్లాన్ ద్వారా ఈ పాలీ హౌస్‌లకు ఏమైనా నిధులు కేటాయిస్తారా?

**12.20 మ.** కేంద్రం ద్వారా అమలయ్యే స్కీమ్‌లు 18 ఉన్నాయి. గత సంవత్సరం 16 లక్షల, 48వేల, 8వందల కోట్లు రూపాయలను 18 స్కీముల కోసం దేశం మొత్తానికి ఇవ్వడం

జరిగింది. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ, ఎమ్.ఐ.డి.హెచ్., నేషనల్ మిషన్ ఆన్ ఆయిల్ సీడ్స్ అండ్ ఆయిల్ ఫామ్, నేషనల్ మిషనరీ ఆన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ అండ్ టెక్నాలజీ, సెక్రటేరియట్ సర్వీసెస్, అగ్రికల్చర్ సెన్సస్, నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ ప్రోగ్రామ్, డిబెంచర్స్ ఆఫ్ ల్యాండ్ బ్యాకింగ్, మార్కెటింగ్, ఇంటిగ్రేటెడ్ స్కీమ్ ఆన్ అగ్రికల్చర్ కార్పొరేషన్, ఆర్.కె.బి.వై., ప్రైజ్ స్టెబిలైజేషన్ ఫండ్, నేషనల్ అగ్రిటెక్ అండ్ ఇన్‌ఫ్రాటెక్, మైక్రో మేనేజ్‌మెంట్, సెంట్రల్ అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ స్కీము, పి.ఎమ్.కె.ఎస్.వై., ఎమ్.ఆర్.ఎ. ఇలాంటిని 18 రకాల స్కీముల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి 16వేల కోట్ల రూపాయల పై చిలుకు వచ్చిన దాంట్లో మన రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా రాబట్టిందా? కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రప్రభుత్వానికి ఎంత సబ్సిడీని దీని ద్వారా రాబట్టడం జరిగిందనే విషయాన్ని మన మంత్రి గారు సభకు తెలియాజేయాలని కోరుతున్నాను.

రాష్ట్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన వ్యవసాయ బడ్జెట్ 2,900 కోట్ల రూపాయల పై చిలుకు, అందులోనే రైతుల రుణ మాఫీ కూడా పోతే మిగిలేది 2,446 కోట్ల రూపాయలు. ఈ రూ.2,446 కోట్లతో ఏ రకంగా రైతు అభివృద్ధి జరిగి, అతని ఆదాయం ఏ విధంగా పెరుగుతుందనే విషయాన్ని మనం ఆలోచించాలి. 2022 సంవత్సరం వరకు రైతు తన ఆదాయాన్ని పెంచుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం 2015-16లో అగ్రికల్చర్ అండ్ ఫామ్ వెల్ఫేర్‌కు పెట్టిన బడ్జెట్ 22వేల 92 కోట్ల రూపాయలు. 2016-17 సంవత్సరానికి 44వేల 485 కోట్ల రూపాయలను పెట్టినప్పటికీ, ఖర్చు పెట్టింది మాత్రం 48వేల 73 కోట్ల రూపాయలు. ఈ సంవత్సరం 2017-18కి గాను 51వేల 26 కోట్ల రూపాయల బడ్జెట్‌ను పెట్టడం ద్వారా వ్యవసాయానికి 6.1 శాతాన్ని పెంచుకుంది. ఆ దిశగా మన రాష్ట్రప్రభుత్వం కూడా పయనించాలని మీ ద్వారా ఆర్థిక శాఖ మంత్రి గారిని, వ్యవసాయ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

రైతులకు కావాల్సిన పని ముట్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సబ్సిడీ వస్తున్నప్పటికీ, మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సబ్సిడీ లేదని, ఉదాహరణకు ఒక రైతు, పేరు పాండూ గౌడ్, s/o యాదయ్య గౌడ్, చేవెళ్ల మండలంలో గొల్లపల్లి గ్రామం, అతను ఒక కల్టివేటర్ తీసుకొని 49వేల రూపాయలకు డి.డి. కడితే, 49వేల రూపాయల సబ్సిడీ, అతని చేత 20 రూపాయల స్టాంప్ పేపర్ మీద ఒక అగ్రిమెంట్ వ్రాయించుకున్నారు. ఒకవేళ మూడు నెలల్లో సబ్సిడీ రాకపోతే, డబ్బు కట్టాలని అతని నుంచి చెక్కు తీసుకుని కల్టివేటర్ ఇవ్వడం జరిగింది. ఇలాంటివి మీకు తెలియకుండా ఏమైనా జరుగుతున్నాయా? ఈ విషయం మీద మంత్రి గారు వెంటనే స్పందించి, రైతులకు కావాల్సిన ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, కల్టివేటర్లు, స్ప్రింకలర్లు, స్ప్రేర్లు, పవర్ ట్రిల్లర్లు, కాని బ్రష్ కట్టర్స్, కట్టర్స్, వీట్ పీడర్స్, మల్టీ కట్టర్స్, ట్రాక్టర్ మోటార్స్ స్ప్రేర్లు ఇలాంటివి రైతులకు కావాల్సిన పని ముట్లను కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో మన ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఇప్పించడానికి ప్రయత్నిస్తోందా?

నరేంద్ర మోదీ గారు అన్నట్టు పర్ ఏ డ్రాప్ పర్ మోర్ క్రాప్ అనే ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది. వ్యవసాయదారునికి కావాల్సిన మూడు విషయాల మీద ఒకటి భూసార పరీక్ష, రెండు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం రావడం, ప్రొడక్టివిటీ విషయంలో సాధారణమైన పెట్టుబడితో, ఉన్న మ్యాన్‌పవర్‌తో ఎక్కువ ప్రొడక్షన్ ఎలా చేయాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేయాలి. ఒకప్పుడు మన రాష్ట్రంలోని రైతు ఎకరానికి 5 క్వింటాళ్ల కందులను పండిస్తే, ఈ రోజుల్లో 20 క్వింటాళ్లు పండిస్తున్నాడు. ప్రతి రైతు కూడా ఒక ఎకరానికి 20 క్వింటాళ్ల కందులు పండించే విధంగా వ్యవసాయ పనిముట్లు, నాణ్యమైన విత్తనాలు, సమయానికి బ్యాంకు లోను అందించే విషయంలో, బ్యాంకు లోనుకు సంబంధించి 4 శాతాన్ని సబ్సిడీ ఇవ్వడంలో, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఇన్సూరెన్స్ పథకాల విషయంలో వీటన్నింటి మీద ప్రభుత్వం సమగ్రమైన ఆలోచన చేయాలి.

రాష్ట్రీయ కృషి యోజన, ప్రధాన మంత్రి కృషి సంచాయి యోజన, జాతీయ ఆహార భద్రత ఇలాంటి మ్యాచింగ్ గ్రాంట్ల గురించి రాధామోహన్ సింగ్ గారు, కేంద్ర ప్రభుత్వం కూడా మీకు ఎంత కావాలన్నా చెప్పండి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పిన విషయం దిశగా రాష్ట్రము ఏమైనా పయనిస్తోందా అని అడుగుతున్నాను. సాయిల్ హెల్త్ కార్డుల విషయానికి వస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వస్తున్నాయి. భూసార పరీక్షలను సమగ్రంగా జరిపించినట్లైతే, అక్కడ ఏ పంట వేస్తే లాభం వస్తుందో ఆ విధంగా వేసుకోవడానికి అవకాశం ఉంటుంది. సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌లు పన్నెండే ఉన్నందున వాటిని ఇంకా పెంచాలని గౌరవ సీనియర్ సభ్యులు మొన్న సభలో చెప్పారు. ఇప్పుడు వేసవి సెలవులు ఇచ్చిన డిగ్రీ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీల్లో సైన్స్ ల్యాబ్స్ ఉన్న దగ్గర ఆ కాలేజీల్లోని పిల్లలకు సెలవుల్లో ఈ సాయిల్ టెస్టింగ్ నేర్పించినట్లైతే వారికి కూడా ఆర్థికంగా కొంత డబ్బు వచ్చినట్లౌతుంది. మూడు నెలల్లో సాయిల్ టెస్ట్ చేయిస్తే దాని వల్ల ఏయే పంటలు వేస్తే ఏమి లాభాలు వస్తాయో తెలుసుకొని ఆ విధంగా

మనం ముందుకు సాగడానికి అవకాశం ఉంటుంది. ఈ దిశగా మనం ఏమైనా ప్రయత్నం చేయగలమా అని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

కరువు విషయానికి సంబంధించి 2015-16లో కేంద్ర ప్రభుత్వం నుంచి 791 కోట్ల రూపాయలు ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చినా, ఇప్పటి వరకూ చాలా మంది రైతులకు అందలేదు. మొన్నటికి మొన్న మూడు రోజుల క్రితం అకాల వర్షాలు రావడంతో కొన్ని వందల వేల ఎకరాల పొలాలు పాడయిన విషయాన్ని మనం కేంద్రానికి ఏమైనా నివేదికను సమర్పించామా? వర్షాలు పడ్డా, వర్షపాతం పెరిగినా మొక్కజొన్న, కందులు ఇవన్నీ వేసినా ఎండి పోయిన విషయం మీకు తెలుసు. అక్కడ కరువు మండలాలుగా డిక్లేర్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించి నిధులు ఏమైనా రాబట్టామా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. పాడిందే పాడరా, పాచిపళ్ల దాసిగా అన్నట్టు విత్తన భాండాగారమైన మన తెలంగాణ రాష్ట్రం యావత్ భారతదేశానికి, విదేశాలకు సప్లై చేసుకునే అవకాశం ఉందని చెప్పుకుంటున్నాము. ఈ మూడు సంవత్సరాల్లో విత్తన భాండాగారాన్ని మనం ఎంత పెంచాము. మన రాష్ట్రంలో రైతులకు ఈ విత్తనాలను పెంచడానికి కావాల్సిన వ్యవస్థను ఏమి ఏర్పాటు చేశాము. ఈ మూడు సంవత్సరాల్లో ఎంత వరకు వారికి నిధులు సమకూర్చి భారతదేశానికి విత్తనాలు సప్లై చేసే అవకాశాలు కల్పించాము? విత్తన భాండాగారానికి అనువైన స్థలాలు, పొలాలు మన దగ్గర ఉన్నాయి. దాని కోసం ఏమైనా చేస్తున్నారా?

రైతు రుణ మాఫీకి సంబంధించి, 2016-17 సంవత్సరంలో ఖరీఫ్‌లో 18వేల కోట్ల పంట రుణాలను ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, సెప్టెంబర్ 30 వానా కాలం చివరి వరకు కూడా 12వేల కోట్ల రూపాయలను కూడా మనం ఇవ్వలేకపోయాము. 66శాతం మాత్రమే మనం లక్ష్యం చేరుకోగలిగాము. రబీలో 10వేల కోట్లని లక్ష్యం ఉన్నా, మనకున్న సమాచారం ప్రకారం 5వేల కోట్లే అని 50 శాతమే రుణాలు ఇప్పించడంలో సఫలీకృతం అయ్యాము. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో మూడో విడత రుణ మాఫీని బ్యాంకులకు జమ చేయనందుకే ఈ దుస్థితి దాపురించింది.

2016-17లో మనం సకాలంలో రుణాలను ఇప్పించలేక పోయాము. 2017-18లో 32వేల కోట్ల రూపాయలను రైతుల పంట రుణాలుగా నిర్ణయించిన ప్రకారం ఈ సంవత్సరం అనుకుంటున్న లక్ష్యాన్ని చేర గలమా? అలా చేరడానికి ఏదైనా ప్రత్యేకమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకునే అవకాశం మనకు ఉందా అని మీ ద్వారా అడుగుతున్నాను. యాసంగిలో 7లక్షల హెక్టార్లలో వరి పంట వేయొచ్చని అనుకున్నాము, కానీ 5.5 లక్షల హెక్టార్లలోనే యాసంగిలో వరి పంట వేయడం జరిగింది. దక్షిణ తెలంగాణలో ఉన్న 137 మండలాలు తీవ్ర దుర్భిక్షాన్ని ఎదుర్కొంటున్న విషయాన్ని ముఖ్యమంత్రి గారు అంగీకరించాలి.

**12.30 మ.** దక్షిణ తెలంగాణలోని 137 మండలాలలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కొంటున్నా ముఖ్యమంత్రిగారు ఈ నిజాన్ని అంగీకరించడం లేదు. ముఖ్యమంత్రిగారు, వ్యవసాయ శాఖామాత్యులు తెలంగాణలో ఈ కరువు ఉందంటే ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదు. సరైన సమయంలో కేంద్ర ప్రభుత్వానికి సరైన సమాచారం ఇచ్చి, ఇన్‌పుట్ సబ్సిడీ ఎందుకు తెప్పించుకోలేకపోతున్నారో అర్థం కావడం లేదు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వందలాది గ్రామాలలో ఇప్పటికీ త్రాగడానికి నీరు లేని పరిస్థితి నెలకొంది. నరేంద్రమోడిగారి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నిధులు కేటాయించింది. వాటి నుండి రాష్ట్ర ప్రభుత్వం నిధులు రాబట్టుకొని వ్యవసాయాన్ని అభివృద్ధి చేసినప్పుడే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

రైతులకు ఫసల్ భీమా పథకాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించింది. 55 లక్షల మంది రైతులను ఈ పథకంలోకి తీసుకురావాలని కోరుతున్నాను. భూసార పరీక్షలతోపాటు ఇది కూడా తప్పనిసరిగా చేయాలి.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో పెరిగింది. అయినా రిజిస్ట్రేషన్స్ అయిన వెంటనే ఎమ్ఆర్ఓ ఆఫీసులలో, మండల ఆఫీసులలోని పాస్‌బుక్స్‌లో టైటిల్ డీడ్స్ ఎందుకు మార్చలేకపోతున్నారనే విషయాన్ని మంత్రిగారు చెప్పాలి. ప్రతి మూడు నాలుగు నెలలకొకసారి రెవిన్యూ ఏరియాలో రెవిన్యూ సదస్సులు నిర్వహించాలని కోరుతున్నాను. సర్వే అండ్ సెటిల్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగస్థుల కొరత ఎక్కువగా ఉంది. ల్యాండ్ సర్వే జరగక పోవడం వల్ల రైతులు వారి పొలాల పక్కన గట్ల విషయంలో రైతులందరూ కొట్టుకుంటున్నారు. అందుకని సర్వేయర్స్‌ను త్వరగా నియమించాలి. నియామకం ఆలస్యం అయ్యేట్లయితే ప్రయివేటు సర్వేయర్స్‌ను మనం ఎంగేజ్ చేసి త్వరగా సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని కోరుతున్నాను. భూముల సరిహద్దులు నిర్ణయించడంలో నిజామాబాద్ జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భూభారతి పేరున సర్వే చేయడం జరిగింది. తరువాత అది అమలు జరగడం లేదు. నిజాం పారిపాలనలో ఉన్న సర్వే కాబట్టి రీ సర్వే

అన్ని జిల్లాలో చేయాలి. నిజాం కాలం నాడు అనేక భూవివాదాలు ఉన్నాయి వాటిని తెలంగాణ ప్రభుత్వం వెంటనే పరిష్కరించవలసిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సాదా బైనామాల గురించి ఇప్పటి వరకు చర్చ జరిగింది. నేను అందులోకి పోదలచుకోలేదు. జీవన్‌రెడ్డిగారు చెప్పారు. విక్రయదారుకు సంబంధించిన వాళ్లు మరల వచ్చి రేట్లు పెరిగిన తరువాత భూమిని అమ్మలేదని చెబుతున్నారు. రేటు పెరిగిన తరువాత అలా చెప్పకుంటే అమ్మామని చెబుతారా? రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు ఆడపిల్లలకు కూడా సమాన హక్కు ఉంది. కాని వారి భర్తలు రానివ్వడం లేదు. వారు తమకు వాల్యూ ఇవ్వాలని అంటున్నారు. దీనిపై సమగ్రమైన ఆలోచనతో సాదాబైనామాలను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాను.

31 కొత్త జిల్లాలు ఆవిర్భవించాయి. మొన్న గౌరవ సభ్యులు జిల్లాలకు కావలసిన ఆఫీసు వ్యవస్థ రెవిన్యూ డివిజన్‌కు కావలసిన ఆఫీసు వ్యవస్థ, మండలాలకు కావలసిన ఆఫీస్ వ్యవస్థను సమకూర్చాలని చెప్పడం జరిగింది. మొన్ననే ముఖ్యమంత్రిగారు రూ.600 కోట్లు నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. అది సరిపోదు. స్టాఫ్ కూడా కావాలి. 31 మంది కలెక్టర్స్ అంటే సామాన్యమైన విషయం కాదు. కొత్తగా వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో 31 జిల్లాలు చేశారు. 31మంది కలెక్టర్స్‌కు కావలసిన స్టాఫ్, కార్యాలయాలు, వారి యొక్క జీతాలు మొదలైన వాటి అవగాహనతో ముందుకు పోతేనే చిన్న జిల్లాల స్వపరిపాలన చక్కగా జరుగుతుంది.

అదే రకంగా పాత రంగారెడ్డి జిల్లాలో ఏడు వేల ఎకరాల అసైన్డ్ భూమి ఉంది. లక్షా ఎనభైవేల ఎకరాల అసైండ్ భూమి గురించి తేల్చవలసి ఉంది. తెలంగాణలో నిజాం కాలం నాడు ఒక సామెత ఉంది. తాలూకా సిరిసిల్ల, తహసీల్దార్ అబ్దుల్లా, జమాబందీ ఈదుల్లా అంటే ఈతచెట్లు అప్పటి నుండి ఇదే పద్ధతి కొనసాగుతుంది. ఈ పరిస్థితిని మనం మార్చాలి. తెలంగాణ కొత్త బంగారు తెలంగాణ అనుకుంటున్నామో రెవిన్యూ వ్యవస్థను కూడా ఆ విధంగా మార్చాలని కోరుతున్నాను. భూదాన్‌భూములు చాలా అన్యాక్రాంతం అయ్యాయి. ట్రస్ట్ ఛైర్మన్‌లు ఏరకంగా అమ్ముతున్నారనే వాటి మీద సమగ్రమైన విచారణ జరిపించి వాటిని కాపాడాలని కోరుతున్నాను.

వాణిజ్య పన్నులశాఖలో పది సంవత్సరాల నుండి ఎన్నో కేసులు పేరుకుపోయాయి. అప్పుడు చేసిన డివిజన్ సర్కిల్స్ ఇప్పటికీ ఉన్నాయి. వాటిలో మార్పు రావడం లేదు. డివిజన్ సర్కిల్‌లో ఉన్న ఒక్కొక్క సిటిఓకు ఏడు వేల నుండి పది వేలకు పైన ట్యాక్స్ కట్టే వారుంటారు. వెయ్యి నుండి పన్నెండు వందల మంది ఒక్కో సిటిఓకు ట్యాక్స్ కట్టేవారున్నారు. తప్పనిసరిగా వెయ్యి పన్నెండు వందల మందికి కావలసిన సర్కిల్స్‌ను ఏర్పాటు చేయాలి. సిటిఓలు కలెక్ట్ చేయాలంటే చాలా కష్టమవుతుంది. జిఎస్‌టి రాబోతోంది. అది కేంద్ర ప్రభుత్వం నుండి అసిస్టెంట్ కమీషనర్ ఉంటారు. వాణిజ్య పన్నుల శాఖలో సిటిఓ ఉంటారు. వీరిద్దరికీ వ్యత్యాసం ఎంత ఉంది ? కేంద్రంతో మాట్లాడి ట్యాక్స్ విధానం సరైన పద్ధతిలో అమలు చేస్తే బాగుంటుంది. మంత్రిగారు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలి. వ్యాట్ ట్రిబ్యునల్ కేసులు చాలా పెండింగ్‌లో ఉన్నాయి. వ్యాట్ ట్రిబ్యునల్ ఒకటే ఉంది, రెండు వ్యాట్ ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. బోధన్‌లో జరిగిన బోగస్ పాస్‌బుక్స్‌తో, బోగస్ సర్టిఫికెట్స్‌తో పైసలు వసూలు చేసిన కేసులో అతనిని సస్పెండ్ చేశారు. తగిన చర్యలు తీసుకున్నారు. అటువంటివి ఇకముందు జరగకుండా చూడాలి.

సివిల్ సప్లైస్‌కు సంబంధించి ప్రజా పంపిణీ వారు ఎస్‌బిఐ క్యాష్ క్రెడిట్ సౌకర్యాన్ని ఉపయోగించుకొని రూ.7వేల కోట్లు లోన్ తీసుకున్నారు. ఇది కాకుండా అదనంగా రూ.3వేల కోట్లు అప్పు చేశారు. అంటే సుమారు రూ.10 వేల కోట్లు సివిల్ సప్లై వారు అప్పు చేస్తే, ఆ అప్పు ఎందుకు చేశారో తెలపాలి. ఆ విషయం గురించి బడ్జెట్‌లో కూడా తెలపలేదు. కాని సివిల్ సప్లై నుండి మనకు ఆదాయం రాదు. ఆదాయం రాని చోట రూ.10వేల కోట్లు అప్పు చేస్తే రాష్ట్రప్రభుత్వం వెంటనే బరించి, డిపార్ట్‌మెంట్‌కు మిత్తీ లేకుండా చేయాలని ఆర్థికశాఖామంత్రిగారిని కోరుతున్నాను. నాకు తెలిసిన సమాచారం ప్రకారం చెప్పాను. గత మూడు సంవత్సరాల నుండి మంత్రిగారు ఈ సమస్యపైన ఎక్కడా అధికారులతో కూర్చుని ఏ మాత్రం సమీక్ష జరపలేదని నాకున్న సమాచారం . ఒకవేళ సమీక్ష జరిపితే సంతోషం .

అదే విధంగా రూ.3715 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి సబ్సిడీ రూపంలో వస్తుందని మంత్రిగారు చెప్పారు. రాష్ట్రప్రభుత్వం ఇచ్చేది రూ.2665కోట్లు. కొత్త రేషన్ కార్డ్స్ మీద నరేంద్ర మోడిగారి ఫోటో, ముఖ్యమంత్రిగారి ఫోటో పెట్టి రేషన్ కార్డ్స్ తయారు చేస్తున్నారా, లేదా? కేంద్రం నుండి సూచన రావడం జరిగిందని మాకు సమాచారం ఉంది . ఆ దిశగా పయనిస్తున్నామా లేదా తెలపాలని కోరుతున్నాను.

12.40 మ. ఇంకొకటి అధ్యక్షా. ల్యాండ్ లేనటువంటి పేద వాళ్లకు మూడెకరాల ల్యాండ్ ఇస్తామన్నారు. ఆ ల్యాండ్ ఇచ్చారు. వారితో మనం ట్యాక్స్ కట్టించుకున్నాము. ట్యాక్స్ కట్టారని వారి రేషన్ కార్డులను తీసివేశారు. ఇది ఏ రకంగా ఉందో ఆలోచించాలి. పేద వాడికి భూమి ఇచ్చి రేషన్ కార్డులు తీసివేస్తే, వారికి రేషన్ రాకపోతే ఎంత ఇబ్బంది పడతారో ఆలోచించండి.

అధ్యక్షా, పశు సంవర్థక శాఖకు సంబంధించి మాట్లాడతాను. సాక్షాత్తు మా ఫ్లోర్‌లీడర్ ఈ పథకం మంచిదని చెప్పారు. మీరు అడిగిన వెంటనే, మేము డబ్బులు ఇస్తామని, 16, మార్చి, 2017న మేనేజింగ్ డైరెక్టర్, ఎన్‌సీడీసి నుండి మీకు లెటర్ వచ్చింది. స్వయంగా వారు చెప్పిన గొర్రెలను పెంచడానికి రూ. 5000/- కోట్లలో వెయ్యి కోట్ల రూపాయల రుణాన్ని కేంద్రప్రభుత్వం ఇస్తామన్నారు.

(ఈ సందర్భంగా శ్రీ నాయిని నర్సింహారెడ్డి చే అంతరాయం)

ఇప్పుడు హోం శాఖా మంత్రి గారు చెబుతున్నారు. ఏకాన చెల్లుబాటులో లేదు అధ్యక్షా. గౌరవ మంత్రి గారు ఏకాన చెల్లుబాటులో ఉందని చెబుతున్నారు. ఇది సభా ఉల్లంఘన అధ్యక్షా. ఏకాన చెల్లుబాటులో లేదని సభకు తెలియదు. అయిదు పైసలు, పది పైసలు వచ్చాయి. అర్థం చేసుకోండి.

అధ్యక్షా, ఎన్.సీ.డీ.సి నుండి వచ్చిన లెటర్‌ను స్పీకర్ ద్వారా మంత్రి గారికి పంపిస్తాను. ఇది మంత్రి గారికి వచ్చింది. అందరికీ తెలుసు. కేంద్రప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలు శాంక్షన్ చేస్తే మేము కూడా ఇస్తామని ఎన్.సి.డి.సి మేనేజింగ్ డైరెక్టర్ చెప్పారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి బడ్జెట్ పెంచడాన్ని మేము వెల్‌కమ్ చేస్తున్నాము. గొర్రెలను ఇతర రాష్ట్రాల నుండి తీసుకురావడం గురించి ఇంతకు ముంది గౌరవసభ్యులు మాట్లాడారు. ఏ రాష్ట్రంలో ఎన్ని గొర్రెలున్నాయో స్టాటిస్‌టిక్స్ ఇవ్వడం జరిగింది. ఈ రెండు సంవత్సరాలలో గొర్రెల పెంపకందార్లు ఆర్థికంగా ఏ విధంగా ఎదుగుతారో ఆలోచించి ఆ మేరకు చర్యలు తీసుకోండి.

ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ గురించి చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం, బంగారు తెలంగాణాగా కాక మద్యం తెలంగాణగా మారిందని ప్రజలు అంటున్నారు. లాస్ట్ ఇయర్ బడ్జెట్‌లో రూ.19,000/- కోట్లు మద్యం ద్వారా ఆదాయం తీసుకురావాలని ప్రయత్నం చేశారు. నేను ఒక ఉదాహరణ చెబుతాను. గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఈ పుస్తకాన్ని ప్రింటే చేసింది. 2015-16లో ఎక్సైజ్ ద్వారా రూ. 3800/- కోట్లు, అదే విధంగా 2016-17 లో రూ. 5800/- కోట్లు, 2017-18లో రూ. 9000/- కోట్లు రావాలని ప్లాన్ చేశారు. అంటే మూడు సంవత్సరాలలో మూడు వేల కోట్ల రూపాయల నుండి తొమ్మిది వేల కోట్ల రూపాయల ఆదాయం ఎక్సైజ్ ద్వారా రావాలని ప్రయత్నం చేస్తున్నారంటే ఇది సామాన్య విషయం కాదు.

ట్రాన్స్‌పోర్ట్ విషయాలు ప్రస్తావిస్తాను అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం టీ.ఎస్.ఆర్.టీ.సికి ఇవ్వవలసిన బకాయిలను గురించి చెప్పారు. అదే రకంగా రాష్ట్రప్రభుత్వ బకాయిలను రాష్ట్రబడ్జెట్ నుండి కాక గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి రూ.250-300 కోట్లు ఇప్పించడం జరుగుతోంది. ఇది ఎంతవరకూ సమంజసం? కేంద్రప్రభుత్వ నిధులతో 350-400 బస్సులు తీసుకొచ్చారు. అవి బస్ డిపోలలో ఉన్నాయి. రోడ్ల అభివృద్ధి కూడా సరిగ్గా జరగడం లేదు. యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ క్రింద పోలీసులు చెకింగ్ చేస్తున్నారు. నేషనల్ హైవేల వద్ద చెక్ చేస్తే సమయం కలిసి వస్తుంది, యాక్సిడెంట్స్ కూడా తగ్గే అవకాశం ఉంటుంది. తొమ్మిది పద్దుల మీద మాట్లాడమన్నారు. ఎంత సేపంటే అంత సేపు మాట్లాడమని లెజిస్లేటివ్ ఆఫైర్స్ మినిస్టర్ గారు చెప్పారు. వ్యవసాయానికి కావలసిన నిధులు మంజూరు చెయ్యాలి, రైతులను ఆదుకోవాలి, సాయిల్ టెస్టింగ్ చెయ్యాలి, పంటల అభివృద్ధి జరగాలని తెలియజేస్తున్నాను.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

**శ్రీ ఆర్. కృష్ణయ్య :** అధ్యక్షా, డిమాండ్స్ పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తొమ్మిది డిమాండ్స్‌లో వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రవాణ, రిజిస్ట్రేషన్ పద్దులు చాలా ముఖ్యమైనవి. ప్రభుత్వానికి ప్రధానంగా ఆదాయాన్ని సమకూర్చే పద్దులివి. దీని మీద లోతైన, విశ్లేషణాత్మకమైన చర్చ జరగాలి. ప్రభుత్వానికి ఆదాయం వచ్చే మార్గాలేమిటి, ఉన్నటువంటి లూప్‌హోల్స్ ఏమిటి, వాటిని అరికట్టి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే మార్గాల గురించి సభలో చర్చిస్తే బాగుంటుంది. నేను ప్రధానంగా వ్యవసాయం మీద దృష్టి కేంద్రీకరిస్తాను. మన దేశంలో 70 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. తెలంగాణ వచ్చిన తరువాత వ్యవసాయంలో నూతన పోకడలకు వెళ్లాలని, మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులు

పూడిక తీయాలని, నీటివనరులను పెంచాలని మనం అనుకున్నాము. అది ఒక వైపు కొనసాగుతోంది. మరొక వైపు వ్యవసాయానికి సంబంధించి 15-20 శాతం బడ్జెట్‌ను తగ్గించుకుంటూ రావడం వల్ల ఆ శాఖ అనేక విపత్తులను ఎదుర్కోవలసి ఉంటుంది. ఆ దశలో వ్యవసాయం నూతన పోకడలకు పోవాలి. వ్యవసాయాన్ని ఆధునీకరించాలి, కొత్త పుంతలు తొక్కాలి. వ్యవసాయం మూడు రకాలుగా జరుగుతోంది. రాష్ట్ర అవసరాలు, దేశ అవసరాలు, అంతర్జాతీయ ఎగుమతుల ద్వారా ఇతరత్రా మాదకద్రవ్యాలను తీసుకొచ్చే విధంగా వ్యవసాయాన్ని తీర్చిదిద్దాలి. అందుకోసం వ్యవసాయ శాఖలో అగ్రికల్చర్, హార్టికల్చర్ అని రెండు యూనివర్శిటీలను వ్యవసాయ శాఖతో అనుసంధానం చేసి, కొత్త రీసర్చ్ చేసి వ్యవసాయ శాఖను ఆధునిక అవసరాలకు తగినట్లుగా చేయవలసిన అవసరం ఉంది. దేశంలో డెబ్బై శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు.

**12.50 మ.** వంద శాతం ప్రజలు మన రైతులు పండించే బియ్యం, జొన్నలు, పప్పుదినుసులతో కడుపు నింపుకొని జీవిస్తున్నారు. ఇంత ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ శాఖను ఏ విధంగా ప్రభుత్వం తీర్చిదిద్దాలని రిసర్చ్ కోణంలో ఆలోచించాల్సిన అవసరమున్నది. పంట ఉత్పాదకత పెంచాల్సిన అవసరముంది. దిగుబడులు పెంచాల్సిన అవసరమున్నది. అందుకోసం నేను ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తున్నాను. 70 శాతం మంది రైతులు ట్రెడీషనల్ పంటలే పండిస్తున్నారు. చెరకు పంట పండించే రైతులు మరలా, మరలా అదే పంటలు పండిస్తున్నారు. పంట మార్పిడి లేకుండా అవే పంటలు పండిస్తున్నారు. కాబట్టి దీనిని నిరోధించడానికి ఒక ప్రత్యేక వింగ్‌ను వేయాలి. ప్రతి మండల స్థాయిలో భూసార పరీక్షలు జరిపి పంటల మార్పిడి ఎలా చేయాలి, ఏ పంటలు వేస్తే బాగుంటుందనేది ఆలోచించి అమలుచేయాలి.

అమెరికా దేశంలో ఏయే పంటలు ఎంత విస్తీర్ణంలో వేయాలి అనేది అక్కడి ప్రభుత్వం నిర్ణయించి డైరెక్షన్ ఇస్తుంది. కానీ మన దగ్గర మాత్రం ఏ పంట పండించాలనే విషయంలో రైతు స్వేచ్ఛకు వదిలేస్తున్నాము. ఉదాహరణకు ఒక సంవత్సరం ఉల్లిగడ్డ షార్టేజీ వచ్చిందని, దానివలన ఉల్లి ధర మార్కెట్లో ఎక్కువ లభిస్తుందని రైతులందరూ ఉల్లిగడ్డ పండిస్తే ఉల్లికి ధర పడిపోయింది. టమాటా పంటకి కూడా అదే పరిస్థితి ఉన్నది. దీనివల్ల రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర లభించక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కాబట్టి ఒక ప్రణాళికాబద్ధమైన ప్లాన్ రైతులు, ప్రభుత్వం సమన్వయంతో ఏయే పంటలు ఎంతెంత విస్తారంలో పంటలు పండించాలని ఒక విజనరీ ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నది. అందుకోసం ప్రతి మండలస్థాయిలోని ప్రతి భూమిలో భూసార పరీక్షలు జరిపి ఫలానా భూమిలో ఫలానా పంటలు పండిస్తే బాగా ఉపయోగంగా ఉంటుందనేది ఒక టేబుల్ రూపంలో ప్రదర్శించాలి. నీటి వనరులు, రుతుపవనాలు, రైతుల యొక్క స్థోమత, గ్రామ పరిస్థితి, ఆ పంటకుండే మార్కెట్ డిమాండును పరిగణనలోనికి తీసుకొని రైతులకు సూచనలివ్వడానికి ప్రతి మండలంలో ఒక మండలస్థాయి అగ్రికల్చరల్ అధికారితో కో ఆర్డినేషన్ చేసుకుంటూ ఒక వింగ్ ఏర్పాటుచేయాల్సిన అవసరమున్నదని ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

ప్రతీ రైతుకు ఉండే భూములలో సమగ్రమైన సర్వేచేసి భూసార పరీక్షలు చేయించినట్లైతే సమాజానికి, రాష్ట్రానికి, రైతుకు ఉపయోగకరంగా ఉంటుందని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అంతే కాకుండా రైతులకు నాణ్యమైన విత్తనాలు దొరకక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి రైతులకు ప్రభుత్వమే నేరుగా నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయడంతోబాటు నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్నవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.

రుణాలకు సంబంధించి రైతులు విత్తనాలు నాటేటప్పుడే రుణాలు అందించగల్గితే అన్ని రకాలుగా రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. పంట కోతకు వచ్చే సమయానికి రుణాలు అందజేస్తున్న బ్యాంకులు, క్రెడిట్ సంస్థలున్నాయి. సకాలంలో రైతులకు రుణాలు రాక ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర ఎక్కువ వడ్డీకి రుణాలు తెచ్చుకొని చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిమీద సమగ్రమైన ఆలోచనా విధానంతో ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకున్నట్లైతే రైతుల ఆత్మహత్యలను అరికట్టగల్గుతాం, రైతులు అప్పులపాలు కాకుండా ఉంటారు, పంట దిగుబడి పెరిగి రాష్ట్ర సంపద కూడా పెరగడానికి ఉపయోగపడుతుంది. కాబట్టి ప్రభుత్వం వ్యవసాయ రంగం మీద నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇంకొకవైపు ఆర్గానిక్ పంటల మీద ప్రజలను దృష్టి మరల్చే ప్రయత్నం చేయాలి. పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్ వాడటం వల్ల రకరకాల రోగాలు వస్తున్నాయి. గతంలో ఆర్గానిక్ ఫుడ్ తిన్నప్పుడు ఎలాంటి రోగాలు లేవు. కాబట్టి రైతులు ఆర్గానిక్ పంటలు పండించేందుకు రైతులను మెంటల్‌గా మేకప్ చేయాలి. ఆ విధమైన ట్రైనింగ్‌ను అగ్రికల్చరల్ ఆఫీసర్ల ద్వారా ఇచ్చినట్లైతే సమాజానికి ప్రత్యక్షంగా, పరోక్షంగానూ ఉపయోగపడుతుంది.

అదే విధంగా రైతులు పండించే పంటలకు సంబంధించి రాష్ట్ర అవసరాలను మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా దేశ అవసరాలను, అంతర్జాతీయ అవసరాలను అంటే విదేశాలకు కూడా ఎగుమతి చేసే పంటలను పండించేందుకు వీలుగా రైతులకు ఆ విధమైన శిక్షణ ఇచ్చినట్లైతే ఏ పంటలను పండిస్తే విదేశాలకు ఎగుమతి చేయొచ్చు, ఇతర రాష్ట్రాలకు పంపిస్తే ఎక్కువ ఆదాయం వస్తుంది, పన్నులొస్తాయి, అధిక రాబడులొస్తాయనే అంశాన్ని రైతులకు ట్రైనింగ్‌నిచ్చి ఏ పంటలను పండిస్తే దేశానికి విదేశీ మారకద్రవ్యమొస్తుంది, ఇతర రాష్ట్రాలకు పంపించే పంటలను, రాష్ట్ర అవసరాలు తీర్చే పంటలను క్లాసిఫైచేసి ప్రణాళికాబద్ధంగా రైతులు పంటలు పండిస్తే మన రాష్ట్ర అవసరాలు, దేశావసరాలు మరియు మన యొక్క సంపద కూడా పెరిగే అవకాశముంటుంది.

పారిశ్రామికాభివృద్ధి వలన కేవలం కొద్దిమంది చేతుల్లోనే సంపద కేంద్రీకరిరచబడుతుంది. కానీ వ్యవసాయం ద్వారా సంపద పెరిగితే అది వికేంద్రీకరణ ద్వారా 90 శాతం మంది ప్రజలకు సంపద పెరుగుతుంది. కాబట్టి ఎక్కువ మంది ప్రజలకు డీసెంట్రలైజేషన్ ద్వారా సంపద పెరిగే వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం అంటే ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని నేను అనను గానీ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఇన్నోవేటివ్ ఐడియాలతో, ప్లాన్‌లతో ఏ విధంగానైతే ఐ.టి రంగాన్ని ప్రోత్సహిస్తున్నామో వ్యవసాయ రంగాన్ని కూడా నూతన ఆలోచన విధానాలతో, ఆధునిక హంగులతో, ఆధునిక పరికరాలను ఉపయోగించాల్సిన అవసరమున్నది. ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అగ్రికల్చర్ యూనివర్సిటీని, ఉద్యానవన యూనివర్సిటీతో అనుసంధానం చేసి కొన్ని మార్పులు, కొత్త పోకడలకు పునాది వేస్తే వ్యవసాయ రంగానికి చాలా ఉపయోగపడుతుంది.

అంతే కాకుండా వ్యవసాయ రంగంలో ఈ మధ్య కొత్త పోకడ వచ్చింది. గ్రామాలలో చాలామంది భూస్వాములు, పారిశ్రామికవేత్తలు వెళ్లి వంద, రెండు వందల ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి పడావు పెడుతున్నారు. ఈ విషయం నా దృష్టికొచ్చినప్పుడు ఎవరైతే ఆ భూములను అమ్ముకున్నారో వారే మరలా వ్యవసాయం చేసుకోమని భూమిని కొనుగోలు చేసిన వ్యక్తి వచ్చినప్పుడే ఆ భూమిని విడిచిపెట్టమని చెప్పాను. వందల ఎకరాల భూములను కొనుగోలు చేసి పడావు పెడుతున్న పద్ధతిని కూడా అరికట్టాల్సిన అవసరమున్నది. ఎందుకంటే జాతి సంపదను పడావు వేస్తే అక్కడ ఉత్పత్తి ఆగిపోతే జాతికి నష్టం జరుగుతుంది. కాబట్టి ప్రభుత్వం అవసరాన్ని బట్టి చట్టాన్ని తీసుకొచ్చి మూడు సంవత్సరాలకంటే ఎక్కువ పడావు ఉంటే దాని మీద ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే పద్ధతిలో చర్యలు చేపడితే బాగుంటుందని ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

అబ్కారీ శాఖ చాలా ముఖ్యమైనది. ఈ శాఖ గతంలో ప్రభుత్వానికి ఆదాయం తేవడంలో మొదటి స్థానంలో ఉండేది. కానీ ఈ మధ్య ఒకవైపు మద్యపాన నిషేధం అంటూనే ఇంకొకవైపు బెల్టు షాపులను పెట్టి ఇంకా విచ్చలవిడిగా మద్యం అమ్మకాన్ని ప్రోత్సహిస్తున్నట్లుగా ఉన్నది. కాబట్టి బెల్టు షాపులను నిరోధించడంలో భాగంగా నీరా కల్లును ప్రోత్సహించాల్సిన అవసరమున్నది. స్వచ్ఛమైన కల్లు మనిషి ఆరోగ్యానికి మంచిది, గతంలో దేవతలు కూడా కల్లు తాగేవారు, అందుకే కల్లుకు సురాపానం అనే పేరుంది. స్వచ్ఛమైన కల్లు మనిషికి సంపూర్ణమైన ఆరోగ్యాన్నిస్తుంది. ఈత చెట్లు, తాటి చెట్లను పెంచడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. అది చాలా మంచి చర్య. కానీ వాటిని సంరక్షించే చర్యలు కూడా తీసుకోవాలి. ఈత చెట్టును మగకార్తిలో కొట్టి జున్ను తినడానికి చూస్తారు. ఆ విధంగా ఈత చెట్లను నరికితే వారిని శిక్షించే విధంగా చర్యలు చేపట్టాలి. నిజాం సర్కారులో కూడా ఈత చెట్లను నరికితే 6 నెలలు కఠిన కారాగార శిక్ష విధించేవారు. ఇప్పుడు కూడా ఆ చట్టం అమలులో ఉన్నదనుకుంటున్నాను. కానీ దానిని అమలు చేయడం లేదు. ఆ చట్టానికి మరింత ప్రచారం కలుగచేయాలి. ఈత చెట్లు, తాటి చెట్లు నరకడాన్ని నిషేధించినట్లైతే ప్రభుత్వానికి మంచి ఆదాయం వస్తుంది. ప్రజల ఆరోగ్యం బాగుపడుతుంది. తద్వారా వైన్స్ తాగి చెడిపోయే వారందరూ బాగుపడతారు.

గీత కార్పొరేషన్ చాలా కాలం నుంచి ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేస్తున్నది. కానీ గీత కార్పోరేషన్‌కి ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం ఒక్క పైసా కేటాయించలేదు. అది బి.సి వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఉందా, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఉందా, దాని ఉనికేంటి దాని అస్తిత్వమేమిటి, దానికి కేటాయించిన నిధులెన్ని అనే దానిమీద ప్రభుత్వం మరొకసారి పునరాలోచన చేసి గీత కార్పోరేషన్‌కి బడ్జెట్ కేటాయించి కల్లుగీత పరిశ్రమను మరింత ప్రోత్సహించడానికి ఈత, తాటి చెట్లను ఇంకా ఎక్కువ సంఖ్యలో నాటడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరమున్నది.

**1.00 మ.** ఈత మరియు తాటి చెట్లను ఎక్కువ సంఖ్యలో నాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. విమానం మరియు రాకెట్ మీద నుంచి పడిపోతున్న సందర్భంలోనూ మనుషులు హైడ్రోజన్ బెలూన్‌ల ద్వారా ప్రాణాలు రక్షించుకుంటున్న సందర్భంలో తాటి మరియు ఈత చెట్ల పై నుండి పడి ప్రాణాలు కోల్పోతున్నారు. కావున, ఈ విధంగా గీత కార్మికులు చెట్ల మీద నుంచి పడిపోకుండా అరికట్టే టెక్నాలజీని అగ్రికల్చర్ యూనివర్సిటీ లేదా ఉద్యావన శాఖ కనిపెట్టలేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. గీత పరిశ్రమపై ప్రభుత్వం ప్రత్యేక చర్య తీసుకోవలసి ఉంది. విమానం నుంచి పడిపోయిన సందర్భాల్లోనూ మనుషులు ప్రాణాలు కాపాడుకుంటున్న సందర్భంలోతాటి మరియు ఈత చెట్లపై నుంచి పడిపోయి చనిపోయే వారిని కూడా రక్షించలేని స్థాయిలో ఉండొద్దని మనవి చేస్తున్నాను. వీరి రక్షణకై ఒక పరికరాన్ని తయారు చేసే బాధ్యతను తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కల్లు మరియు నీరా పరిశ్రమను ఆధునిక హంగులతో తీర్చిదిద్దినట్లైతే బాగుంటుందని మనవి చేస్తున్నాను. తరతరాల నుంచి బార్లను మరియు వైన్స్ గౌడ్స్‌కు ఇచ్చేవారు కానీ ఈ మధ్య కాలంలో అందరూ వీటిని తీసుకుంటున్నారు. కుల వృత్తిగా ఈత మరియు తాటి పరిశ్రమను చేపడుతున్న గౌడ్స్ మరియు గీత కార్మికులకే వంద శాతం వైన్స్, బార్లలను అందించే డిమాండ్‌ను పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పశు సంవర్థక శాఖ పరంగా ప్రభుత్వం విప్లవాత్మకమైన చర్యలు చేపడుతోంది. గొర్రెల పెంపకానికి నాలుగు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వ సంకల్పాన్ని అభినందిస్తున్నాము. ఆ విధంగా బడ్జెట్‌లో నిధులను కేటాయించినప్పుడే ఆ అంశానికి అంథెటిసిటి వస్తుందని మనవి చేస్తున్నాను. భారతదేశం వ్యవసాయిక దేశం. ప్రభుత్వం ప్రతి మండలంలో ఒకరిద్దరు రైతులకే ట్రాక్టర్లిస్తున్నందును కేవలం వారే అభివృద్ధి చెందుతున్నారు. చాలా వరకు రైతులు నేటికి ఎడ్ల ద్వారానే వ్యవసాయం చేయడానికి ఇష్టపడుతున్నారు. ఎడ్లను ఉపయోగించి పొలం దుక్కి దున్నవచ్చు, వరాలకి ఉన్న గడ్డిని ఎడ్లు తినడం వల్ల వరాలు గట్టిపడుతాయి. బర్రెలు, గొర్రెలు, మేకలను అందిస్తున్న విధంగానే అత్యంత వెనకడిన ఎస్సీ, ఎస్టీ, వెనకబడిన వర్గాల్లోని రైతులను గుర్తించి ప్రతి రైతుకు రెండు ఎడ్లను అందించే దిశగా ఆలోచించాలని, ఈ రకమైన చర్యలు మంచి ఫలితాలను ఇస్తాయని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ప్రభుత్వం మత్స్య పరిశ్రమను బాగా అభివృద్ధి చేస్తోంది. ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణి చేయడం వల్ల చేపల ఉత్పత్తి అధికంగా పెరిగిన సందర్భంలో ఆ చేపలను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయనట్లైతే డిమాండ్ కన్నా అధికమైన ఉత్పత్తి వల్ల ధరలు తగ్గి రైతులు ఇబ్బంది పడే పరిస్థితి ఉన్నది. ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ వంటి చేపలు తక్కువగా లభించే రాష్ట్రాలకు మత్స్య శాఖ ద్వారా చేపలను ఎగుమతి చేయాల్సి ఉంది. చేపలు అధికంగా ఉత్పత్తి అయిన సందర్భంలో ధరలు పడిపోకుండా ఉండేందుకు చేపలు ఎండు చేపలుగా తయారు చేయాలి, ఈ విధంగా ఎండు చేపలను తయారు చేసే టెక్నాలజీ ఏమైనా డెవలప్ అయిందా.

రవాణ విషయంలో కొత్త బస్సులను తీసుకొస్తామని మంత్రి గారు చెప్పడం సంతోషకరం. ఆక్యుపెన్సీ లేదని, లాభాలు రావడం లేదని నేటికీ కొన్ని మారు మూల గ్రామాలకు రవాణ శాఖ బస్సులను నడపడం లేదు. ఆర్‌టిసి అనేది లాభాల కోసం కాదు. ప్రజల సేవ కోసమే ఆర్‌టిసి పని చేస్తుందని బస్సులపైనే రాసి ఉంది. ఆక్యుపెన్సీ లేకపోయిన, లాభం రాకపోయిన మారు మూల గ్రామీణ ప్రాంతాలకు బస్సులను పంపే ప్రయత్నం చేయాలి. ఆటోలు, ట్యాక్సీలను ప్రజల ఆశ్రయించడం మూలానా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆటోలు, ట్యాక్సీలు ప్రజల నుంచి అధిక డబ్బులను వసూలు చేస్తున్నారు. అవసరాలకు అనుగుణంగా గ్రామాలకు బస్సుల సంఖ్యను పెంచాలి. ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించడం వల్ల ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోంది. అవసరాలకు అనుగుణంగా బస్సులను అన్ని ప్రాంతాలకు పంపించినట్లైతే ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

ప్రభుత్వానికి అత్యంత ఆదాయం అందించేది వాణిజ్య పన్నుల శాఖ. ఈ శాఖలో అనేకకేసుల వల్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ కేసులను త్వరితగతిన పరిష్కరించడంతో బాటుగా ఈ శాఖలోని లోటుపాట్లను అరికట్టి, ఎటువంటి అవినీతికి, అక్రమాలకు తావులేకుండా పన్నులు వసూలు చేయడం కోసం నిజాయితీపరులైన అధికారులను నియమించడంతోబాటుగా, ట్రైబ్యునల్స్‌లో కేసులు త్వరత్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలి. వాణిజ్య శాఖ అప్పిలేట్ ట్రైబ్యునల్ కొన్ని కేసులు గత ఎనిమిది నుంచి పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. బాగా డబ్బున్న పారిశ్రామిక వేత్తలు, పెద్ద కంపెనీల వాళ్లే ట్యాక్స్‌లు కట్టకుండా ఎగవేతకు పాల్పడటంతో బాటుగా లూప్‌హోల్స్ విషయంలో లీగల్‌సైడ్ నుంచి కేసులు వేసి పన్నులు కట్టకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తారు. చిన్న వ్యక్తులు మరియు చిన్న వ్యాపారస్థులు సక్రమంగా ట్యాక్సెస్ కడుతుంటారు. వాణిజ్య పన్నులను మరింతగా

పెంచుకునే విధంగా, వాణిజ్య శాఖ పారదర్శకంగా పని చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎవరైన వ్యక్తులు ఆటోలు మరియు ట్యాక్సీలను కొనుగోలు చేసినట్లైతే వారి తెల్ల రేషన్ కార్డులను తీసేస్తున్నారు. ప్రభుత్వం ఉచితంగా ఆటోలను మరియు ట్యాక్సీలను ఇచ్చిన సమయంలో తెల్ల రేషను కార్డును తీసేయడం సమంజసమే. కానీ, ప్రజలు అప్పులు చేసి వారు ఆటోలను మరియు ట్యాక్సీలను కొనుగోలు చేస్తున్నారు. ఈ విధంగా కార్డులు తీసే విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుతున్నాను. ఈ విషయంలో లోతుగా చర్యలు తీసుకొని ఆయా కార్డులను వెంటనే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెల్లరేషన్ కార్డులు తగ్గాలంటే ధనవంతులు, పారిశ్రామికవేత్తలు, చదువుకున్న వాళ్ల సంఖ్య పెరగాలి, బీసీలకు ఇండస్ట్రియల్ పాలసీలను ఏర్పాటు చేసినట్లైతే, తెల్లరేషన్ కార్డులు తగ్గుతాయి. తెల్ల రేషన్ కార్డులు పెరుగుతున్నాయంటే పేదరికం పెరుగుతోందని అర్థం. హోం గార్డులను పర్మినెంట్ చేస్తామని హామి ఇవ్వడం సంతోషకరం, తొలగించిన కొంతమంది హోంగార్డుల్లో కొంతమందిని తీసుకోవడానికి ఒప్పుకున్నప్పటికి, ఇంకా కొంత మందిని తీసుకోవాల్సి ఉంది. హోంశాఖమంత్రివర్యులు దయామయుడు. వారి వద్ద తూటాలు లేని తుపాకి ఉంది. వారికి తూటాలు కూడా ఇవ్వాలని కోరుతున్నాను. తీసేవేసిన హోమ్ గార్డులందరికి ఉద్యోగాలిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని మనవి చేస్తున్నాను.

**1.10 మ.** కొందర్ని తీసుకుని కొందర్ని తీసుకోకపోతే వాళ్లు కూడా బాధ పడుతున్నారు. మాకు మంచి బెనిఫిట్స్ వస్తున్నాయని తెలంగాణ ప్రజలు ఆలోచిస్తున్న సందర్భంలో మూడు వందల మంది హోంగార్డులను తొలగిస్తామని చెప్తున్నారు కాబట్టి, తొలగించిన ప్రతి హోంగార్డును ఉద్యోగంలోకి తీసుకుని వారిని రెగ్యులరైజ్ చేయాలని హోంశాఖ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సభలో ఒక సభ్యుడు మాట్లాడడానికి 20 నిమిషాలు, 30 నిమిషాల సమయం మాత్రమే అంటే ఎక్కువ అంశాలను మాట్లాడే అవకాశం ఉండదని స్పీకర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అవసరమైతే సాయంత్రం సమయాలు కూడా సభ నిర్వహించుకుని అంశాలపై లోతైన చర్చ జరిగితే ప్రభుత్వానికి ఉపయోగపడుతుంది, అందులో ఉండే లోటు పాట్లు తెలుస్తాయి, లూప్‌హోల్స్ తెలుస్తాయి, మరింత సమర్థవంతమైన నీతివంతమైన పాలనకు ఉపయోగ పడుతుంది కాబట్టి, ఆ దిశగా మీరు కూడా ఆలోచించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర):-** అధ్యక్షా, వ్యవసాయం, రెవెన్యూ, ఎక్సైజ్, ట్రాన్స్‌పోర్ట్ తదితర పద్దులపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వరుసగా నాలుగు సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకు మరియు ఈ రోజు వారి జన్మదినం సందర్భంగా ఈటల రాజేందర్ గారికి అభినందనలు తెలియజేస్తున్నాను.

బడ్జెట్ అనేది ప్రజల అవసరాలను తీర్చే విధంగా ఉండాలనే విషయాన్ని పాలనలో ఉన్న ప్రభుత్వాలు ఆలోచించాల్సిన అవసరం ఉంది. చెప్పే లెక్కలన్నీ వాస్తవాలకు దగ్గరగా ఉంటే ఎంతోకొంత ప్రభుత్వాల పైన, మనం ఏర్పాటు చేసిన స్కీముల మీద ప్రజలకు నమ్మకం కలిగి, అవి వస్తాయన్న ఆశతో వారి జీవనం సాగిస్తారు. ఈ బడ్జెట్‌తో సహా గత మూడు బడ్జెట్‌లను చూస్తే వాస్తవానికి దగ్గరగా ఏవీ లేవు. వారు ప్రజెంట్ చేసిన బడ్జెట్‌కి, వాస్తవానికి చాలా పెద్ద వ్యత్యాసం ఉంది. ఏదో మొదటి సంవత్సరం అంటే అనుకోవచ్చు కానీ, ఇప్పటికే మూడు సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత కూడా ఇంత వ్యత్యాసం ఉంది. మళ్లీ అదే స్థాయిలో 2017-18 సంవత్సరానికి రూ.1,49,646 కోట్లతో పెద్ద ఎత్తున రాష్ట్రంలో బడ్జెట్ ప్రవేశ పెడుతున్నాము. దీనికి సంబంధించి నిర్వహణ వ్యయం రూ.61,607 కోట్లుగా, రూ.85కోట్లు ప్రగతి పద్దుగా చూపిస్తూ ఇది అద్భుతం, అపూర్వమని ఆర్థిక శాఖా మాత్యులు మాట్లాడారు. భారత దేశంలో చాలా సంవత్సరాల తర్వాత ప్లాన్, నాన్ ప్లాన్ బడ్జెట్లు మారిన తర్వాత మొట్టమొదటి సారి ఈ రాష్ట్రంలో బడ్జెట్ ప్రవేశ పెట్టే విధానంలో మార్పుతో ప్రవేశ పెట్టిన మాట వాస్తవమే. అయినప్పటికీ ఇది ప్రగతి పద్దు, అపూర్వంగా ఉంటుందని నేనేమీ భావించడం లేదు. రెవెన్యూలో గత బడ్జెట్ చూస్తే ఎప్పుడూ మీరు చూపించిన ప్లాన్ బడ్జెట్‌లో అనుకున్న లక్ష్యాలను సాధించినట్లు ఏ బడ్జెట్‌లో కూడా కనపడలేదు. ఈ సంవత్సరం కూడా నిర్వహణ వ్యయం కంటే రూ.85కోట్లు ప్రగతి పద్దు ప్రవేశ పెట్టాము కాబట్టి, ప్రజల జీవితాల్లో పెద్ద ఎత్తున అన్ని మార్పులు వస్తాయని, ప్రగతి నడుస్తుందనే భావన నాకు ఎక్కడా కలగలేదు. గత మూడు బడ్జెట్‌లతోబాటు నాల్గవ బడ్జెట్‌ను చూస్తే కూడా ద్రవ్య లోటు అనేది పెరుగుకుంటూ వస్తుంది తప్ప ఎక్కడా తగ్గలేదు. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి పెద్ద ఎత్తున రూ.26 వేల 96 కోట్ల ద్రవ్య లోటు ఉందని చూపిస్తున్నారు. 2014-15 సంవత్సరంలో 1,06,37 కోట్లతో ప్రవేశ పెడితే యాక్చువల్ వచ్చే సరికి రూ.62,306 కోట్లుగా కనిపించింది. 2015-16 సంవత్సరంలో రూ.1,15,689 కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెడితే యాక్చువల్‌కి వచ్చే సరికి రూ.97,922కోట్లు

పరిధిలోకి వచ్చేశాము. 2016-17 సంవత్సరంలో రూ.1,30,000కోట్ల రూపాయలతో . .

**శ్రీ టి. హరీష్‌రావు (నీటిపారుదల శాఖ మంత్రి):-** అధ్యక్షా, సభ్యులు భట్టి విక్రమార్క గారు బడ్జెట్ మీద మాట్లాడుతున్నారా లేక పద్దుల మీద మాట్లాడుతున్నారా అనే విషయమై మాకు కొంచెం కన్ఫ్యూజన్ వస్తుంది. బహుసా బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం మీకు రాలేదు కనుక బడ్జెట్ మరియు పద్దులు కలిపి మాట్లాడుతున్నారా? నిన్న బడ్జెట్ అయిపోయింది, మంత్రి గారు రిప్లై కూడా ఇచ్చారు. వ్యవసాయం మీద వివిధ పద్దుల మీద చర్చ జరుగుతుంది. ఇప్పటి వరకూ నాలుగైదు నిమిషాల నుండి వింటున్నాము. పద్దుల్లోకి వస్తారేమో అనుకుంటే బడ్జెట్ మీదే మాట్లాడుతున్నారు. క్లారిటీ ఇచ్చి మాట్లాడితే బాగుంటుంది.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క :-** లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రి గారూ, నేను పద్దుల మీదనే మాట్లాడుతున్నాను. అయితే పద్దులకు అలాట్ చేసిన బడ్జెట్ కూడా ఈ బడ్జెట్‌లోనిదే. బడ్జెటేతర నిధులు కాదు. కాబట్టి, పద్దుల మీద మాట్లాడేటప్పుడు బడ్జెట్‌లో ఉన్న సమగ్రమైన విషయాన్ని చెప్పి తర్వాత పద్దుల గురించి మాట్లాడడమనేది సహజంగా చేస్తారు. బహుశా వారికి వేరే ఆలోచన ఉంటే నేనేమీ చేయలేను.

గొప్పలుగా చెప్పుకుంటున్న బడ్జెట్ ఎక్కడా సక్రమంగా లేదని చెప్పడం కోసమే నేను ఈ ఉదాహరణలు చెప్తున్నాను. వ్యవసాయం గురించి పెద్ద ఎత్తున మేము నిధులు కేటాయించాము. ఈ నిధులతో రాష్ట్రంలోని వ్యవసాయం పెద్ద ఎత్తున అభివృద్ధి చెందబోతోంది. దీనితో రాష్ట్రంలో ఉన్నటువంటి జనాభా యొక్క జీవితాలు మారిపోతాయని ఆర్థిక శాఖా మంత్రి గారు, ఇతర మంత్రులు మాట్లాడారు. 2017-18 వ్యవసాయ శాఖకు సంబంధించి రూ.5,942 కోట్లతో ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్‌లో 52 శాతం జనాబా వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున ఆధారపడిన వ్యవసాయ రంగం కోసం మేము చాలా పెద్ద ఎత్తున చేశాము, అద్భుతాలు సృష్టించబోతున్నామని చెప్తున్నారు. గత మూడు సంవత్సరాల నుండి మీరు అద్భుతాలు చూపించిన వ్యవసాయ బడ్జెట్‌లో మీరు సాధించిన విజయాలు ఏమైనా ఉన్నాయా అని వ్యవసాయ రంగాన్ని లోతుగా చూస్తే నాకు ఎక్కడా పెద్దగా అద్భుతాలు కనిపించలేదు. వీళ్లు గొప్పగా చెప్పుకుంటున్న వ్యవసాయ రంగం మీద ఎలాట్ చేసిన బడ్జెటే కాకుండా వ్యవసాయ రంగానికి సంబంధించి మేము ఒకే సారి లక్ష రూపాయల వరకు ఋణ మాఫీ చేశామని చాలా గొప్పగా చెప్తున్నారు. 2016-17 సంవత్సరానికి బ్యాంకుల నుండి రూ.46,946 కోట్లు అగ్రికల్చర్ లెండింగ్ టార్గెట్ ఫిక్స్ చేశామని చెప్తున్నారు. మూడు సంవత్సరాల నుండి అస్తవ్యస్థమైన మీ ఋణ మాఫీ విధానం వలన ఈ రాష్ట్రంలో ఏ కమర్షియల్ బ్యాంక్ కూడా 35లక్షల మంది రైతులకు కమర్షియల్ బ్యాంకుల వారు ఎవరూ కూడా ఋణాలు ఇచ్చే పరిస్థితి లేదు. లేకపోగా, ఈ మూడు సంవత్సరాల నుండి నాలుగు వాయిదాలు చేయడం వలన ఇరెగ్యులర్ అకౌంట్‌గా మారిపోయింది. ఆ విధంగా మారిపోవడం వలన అతనికి కావాల్సిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ వ్యవసాయ పెట్టుబడికి కమర్షియల్ బ్యాంకులు పెట్టుబడులు అప్పులు ఇవ్వని పరిస్థితుల్లో బయటకు పోయి వడ్డీకి తెచ్చుకున్న పరిస్థితి ఉత్పన్నమైతే ఆ పరిస్థితుల్లో కూడా ఒక్కొక్కళ్లు రెండు రూపాయలకో, మూడు రూపాయలకో వడ్డీకి తీసుకొచ్చి అంతిమంగా వ్యవసాయం చేసుకుంటూ ముందుకు పోతూ ఉంటే మూడు సంవత్సరాలు మీరు చెప్పినటువంటి నాల్గవ వాయిదా కూడా పూర్తి అయితే అంతిమంగా వాళ్లు లక్ష రూపాయలు కట్టాల్సిన రైతు మూడున్నర లక్షల రూపాయలు అప్పు భారంగా మిగిలే పరిస్థితి ఈ రాష్ట్రంలోని రైతుల మీద చాలా స్పష్టంగా కనిపిస్తోంది.

**1.20 మ.** దానికితోడు, డీమానిటైజేషన్ పేరుపై డబ్బులు అన్నీ బ్యాంకులోనే వేయాలని చెప్పడం వల్ల రెండు మూడు రూపాయలతో దొరికే వడ్డీ కూడా దొరకనటువంటి పరిస్థితుల్లో రైతులు, రబీ పంటల్లో వ్యవసాయం చేయలేక మూలనపడిన పరిస్థితులను మన రాష్ట్రంలో చాలా స్పష్టంగా చూస్తున్నాము.

ఈ రాష్ట్రంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం కోసం పెద్ద ఎత్తున 25వేల కోట్ల రూపాయలతో మిషన్ కాకతీయ పేరుతో, 46వేల చెరువుల్లో మా ప్రభుత్వం పూడిక తీస్తున్నదని, దాదాపు 20 నుంచి 30వేల చెరువులు పనులు పూర్తయ్యాయని, చెరువులన్నీ కూడా జలంతో కళకళలాడుతున్నాయని చెబుతున్నారు. కానీ, లక్ష రూపాయల రుణ మాఫీ చేసి, 25వేల కోట్లతో మిషన్ కాకతీయ పేరుతో దాదాపు 30వేల చెరువుల పూడిక తీసి జలాలతో నింపి అద్భుతంగా కళకళలాడుతూ ఉంటే, మరి పెద్ద ఎత్తున వ్యవసాయాభివృద్ధి, ఉత్పత్తి, వ్యవసాయ సాగు విస్తీర్ణ ప్రాంతం కాగా దీనితోపాటు తొమ్మిది గంటల కరెంటు కూడా ఇస్తుంటే, ఉత్పత్తులు పెరగాలి, తప్ప తరగడానికి అవకాశమే లేదు.

ఈ మూడు సంవత్సరాల్లో ఏమి ప్రగతి సాధించారంటే, 2014-15సంవత్సరాల్లో 53లక్షల హెక్టార్లు ఉన్న భూమి,

2015-16సంవత్సరానికి వచ్చేలోపు 48లక్షల హెక్టార్లకు కుదించుకుపోయింది. అదే విధంగా ఆహారధాన్యాల ఉత్పత్తి 2015-16సంవత్సరాల్లో 72లక్షల, 18లక్షల టన్నులు ఉత్పత్తి ఉంటే, 2015-16సంవత్సరానికి కల్లా 51లక్షల,45లక్షల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోయింది. వరిసాగు విషయంలో పంట బాగా పండుతుందని అనుకుంటే, గతంలో 2015-16సంవత్సరాల్లో 3.69లక్షల హెక్టార్లకి 10.46లక్షల హెక్టార్లు ఉన్నది, 3.69లక్షల హెక్టార్లకి పూర్తిగా పడిపోయింది. అదే విధంగా రబీ సాగులో ఆహార ధాన్యాల దిగుబడి 25లక్షల టన్నుల నుంచి 15లక్షల టన్నులకు పడిపోయింది. మొక్కజొన్న 7లక్షల హెక్టార్ల నుంచి, 5.73లక్షల హెక్టార్లకి పడిపోయింది. వీటితోపాటు మీరు సాధించిన ప్రగతి ఏమంటే, ఈ రాష్ట్రంలో దాదాపు 12వేల మంది రైతులు, రైతు కూలీలు అనేక రకాలైన కారణాలతో అప్పులు పుట్టక, అదేవిధంగా పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక, తీసుకున్న అప్పులు తీర్చలేక పంట వారి కళ్లముందు ఎండిపోతూ ఉంటే, ఆత్మహత్యలు చేసుకున్నారనే వార్తా కథనాలు పెద్ద ఎత్తున రాష్ట్రంలో పత్రికల్లో చదివాము. నేషనల్ క్రైమ్ బ్యూరో రిపోర్ట్ ప్రకారం 1400మంది రైతులు, మరియు కూలీలు మరణించారని ఆత్మహత్యలు చేసుకున్నారని లెక్కలు చెబుతున్నాయి. ఈ లెక్కలను ఎందుకు తెలుపుతున్నానంటే, గత మూడు సంవత్సరాల నుంచి, మేము విజన్‌తో వ్యవసాయంపై ఈ రకమైన పెట్టుబడులు పెట్టామని, చెరువులు బాగుచేస్తున్నామని, లేకపోతే లక్షరూపాయలు మాఫీ చేసామనే విధంగా తొమ్మిది గంటల కరెంటు ఇస్తున్నామని, చెరువులన్నీ నీటితో కళకళలాడుతున్నాయని, ప్రాజెక్టుల నుంచి నీరు వస్తున్నాయని, అద్భుతంగా పనులు సాగుతున్నాయంటే, నేను రాష్ట్రంలో ఉన్న లెక్కలివని తెలియజేస్తున్నాను. సాధించిన ప్రగతి అంతా ఆత్మహత్యల్లోను, పంట వ్యవసాయం సాగు విస్తీర్ణం తగ్గడంలోను, ఆహారధాన్యాల ఉత్పత్తిలోనే తగ్గింది తప్ప, సాధించిన ప్రగతి నాకు ఎక్కడా కూడా కనపడడం లేదు. ఇన్ని ఇబ్బందుల్లో ఉన్న రైతులు రకరకాలైన పంటలు పండిస్తే ఆ పంటలకైనా ధర కల్పిస్తున్నారా అంటే, అదే విధంగా ధర కల్పించే విధంగా అయినా రాష్ట్రం ఉందా, అంటే అలా కూడా లేదు అధ్యక్షా. పండిన పంటల ధరలను గమనిస్తే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. గతంలో పత్తి ధర రూ.6000 ఉంటే, ప్రస్తుతం రూ.4,500 నుంచి రూ.5000లకు అమ్ముకునే పరిస్థితి కనిపిస్తున్నది. గతంలో తేజా మిర్చి రూ.13,100 ఉంటే, ప్రస్తుతం రూ.7,000లకు పడిపోయింది. కాలా మిర్చి రూ.11,000 నుంచి ప్రస్తుతం రూ.5000 రూ.5,500లకు పడిపోయింది. మొక్కజొన్న రూ.1,400 ఉంటే, ప్రస్తుతం రూ.1,300లకు పడిపోయింది. గతంలో మిర్చి, పత్తి పంటలను ఆపి, కంది పంటను విరివిగా సాగు చేయమని ముఖ్యమంత్రి గారు చెప్పారు. వారి మాట విని వేలాదిమంది రైతులు కంది పంటను పండిస్తే గతంలో రూ.15,000 ఉంటే, ప్రస్తుతం రూ.4,200లకు కందిపప్పును అమ్మే పరిస్థితి కనపడుతున్నది. మార్కెట్ యార్డ్‌లో ఆ అమ్మే ధర, అందరూ కందులను కొనకుండా, కొద్దిమందివి బయటకు పంపే పరిస్థితిని మనం రాష్ట్రంలో చూస్తున్నాము. వేరుశెనగ రూ.6,000 ఉంటే, రూ.4,500కి అమ్ముకునే పరిస్థితి ఉంది. పెసలు రూ.9,000 ఉంటే, రూ.3,600కి అమ్ముకునే పరిస్థితి రాష్ట్రంలో చూస్తున్నాము. గతంలో పసుపు రూ.17,500లు ఉంటే, రూ.5,400 నుంచి రూ.5,500కి అమ్ముకునే దుస్థితిని ఈ రోజు చూసున్నాము. ఇలా ఉంటే, ఏ ప్రగతిని మనం సాధించామని అడుగుతున్నాను. పెట్టుబడి విపరీతంగా పెరుగుతున్నప్పుడు, వచ్చే ఆదాయం, రాబడి పెరగాలే తప్ప పండిన పంట రేటు పెరగాలే తప్ప, పెట్టుబడి పైకి పోతున్నది, పంట ధరలేమో క్రిందకు వస్తున్నాయి.

వ్యవసాయ శాఖ మంత్రి గారు, రాష్ట్ర ప్రభుత్వం చాలా పెద్ద ఎత్తున వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం కోసం ఫార్మ్ మెకనైజేషన్ చేస్తున్నామనీ, ట్రాక్టర్లు సబ్సిడీతో రైతులకు ఇస్తున్నామని చెబుతున్నారు. విత్తనాలు సరఫరా చేస్తున్నామని చెబుతున్నారు. ఫార్మ్ మెకనైజేషన్ ఇచ్చిన తరువాత రాబడి ఉందా, అంటే అది కూడా లేకపోగా, సబ్సిడీ ట్రాక్టర్లలో మాత్రము అక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్న మాట ఈ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సబ్సిడీ ద్వారా తీసుకున్న ప్రతి వ్యక్తుల ద్వారా కానీ, పంపిణీ చేసిన వ్యవసాయ శాఖ ద్వారా జరుగుతున్న అక్రమాల గురించి ప్రతి రోజు పేపర్‌లో చదువుతున్నాము. ఒక్కొక్క ట్రాక్టరుపై కావాల్సిన విధంగా ఉన్న రేటును తగ్గించి, కొన్నింటికి రేట్లు పెంచి, కావాల్సిన విధంగా సబ్సిడీని యాడ్ చేసుకుని, సబ్సిడీ ఇస్తున్నామనే పేరుతో, కావాల్సిన వారికి సబ్సిడీ ట్రాక్టర్లను ఇస్తూ, అంతిమంగా అసలైన అర్హత కలిగిన రైతులకి ట్రాక్టర్లు ఇవ్వకుండా రకరకాలైన ఇబ్బందులు పెడుతున్న వైనాన్ని రాష్ట్రంలో మాట్లాడుతున్నారు. వ్యవసాయం పనిముట్లపై మీరు అందిస్తున్న సబ్సిడీలో గోల్‌మాల్ జరిగింది, అవినీతి జరిగిందని చెప్పి బయట మాట్లాడుతున్నారు, కనుక దయచేసి అగ్రికల్చర్ ఇంప్లిమెంట్స్‌పై ట్రాక్టర్ల కొనుగోళ్లు, పంపిణీలపై విచారణ జరిపించాలని, మీ ద్వారా రాష్ట్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

నకిలీ విత్తనాలు స్వైర విహారం చేస్తున్నాయి. మిర్చి, మొక్కజొన్న, పత్తి పండించుకునే రైతులు వారు వేసిన విత్తనాల పంటలు, వారి కళ్లముందు పంట ఏపుగా పెరిగి కాత రాకుండా ఉంటే, ఆ పొలంలో భార్యాభర్త, పిల్లలతో సహా ఆ చెట్లను చూస్తూ ఏడ్చేటటువంటి అనేక కన్నీటి గాథలు ఈ రాష్ట్రంలో చూశాము. మరీ ముఖ్యంగా ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్, నల్గొండ, అదిలాబాద్ వంటి అనేక ప్రాంతాల్లో నకిలీ విత్తనాలతో ఈ రాష్ట్రంలో ఉన్న రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈ విషయాన్ని రైతుల పక్షాన ఉద్యమాలు చేస్తే ఆ విషయాలపై చర్యలు తీసుకుంటామని అన్నారు. కానీ, ఇంతవరకు కూడా నకిలీ విత్తన సంస్థల యాజమాన్యాలు, నకిలీ విత్తనాలను రాష్ట్రంలో అమ్ముకోడానికి లైసెన్స్‌లు ఇచ్చిన పెద్ద మనుషులపై ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, కేవలం ఆయా మండలాల్లో ఉన్న......

(బెల్)

1.30 ము. అధ్యక్షా, ఉన్న వాస్తవాలను నేను సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. రాష్ట్రముఖ్యమంత్రిగారు చాలా సందర్భాల్లో ఈ రాష్ట్రాన్ని సీడ్ బౌల్‌గా మారుస్తామన్నారు. దేశంలో ఉన్న అనేక రాష్ట్రాలు ఇక్కడకు వచ్చి విత్తనాలు కొనుక్కొని పోయే విధంగా చేస్తానని, ఈ రాష్ట్రాన్ని ఆదర్శంగా అభివృద్ధి చెందే ప్రాంతంగా మారుస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం నకిలీ విత్తనాల భాండాగారంగా మారుతున్నదని, దీన్ని అరికట్టి ఆ విత్తన యాజమాన్య సంస్థలపైన కఠినమైన చర్యలు తీసుకొని, పి.డియాక్ట్‌లు పెట్టి, చర్యలు తీసుకోకపోతే ఈ రాష్ట్రానికి అత్యంత ప్రమాదం జరుగుతుందని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారిని నేరుగా నేను కోరేదేమనగా, ఈ నకిలీ విత్తన సంస్థల యాజమాన్యాలపైన ఎంక్వైరీ చేయించండి. ఆ ఎంక్వైరీ రిపోర్టును సభలో పెట్టండని మీ ద్వారా అడుగుతున్నాను. జీవా, ఆగ్రి , జనటిక్స్, గ్రీన్‌ఇరా లాంటి అనేక సంస్థలు పెద్దఎత్తున ఈ రాష్ట్రంలో నకిలి విత్తనాలు అమ్మి రకరకాలుగా రైతులను నష్టపరుస్తున్నారు. వ్యవసాయానికి సంబంధించి జరుగుతున్న నష్టాలపైన వెంటనే ఈ ప్రభుత్వం స్పందించి, ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.

నాలుగు రోజుల క్రితం వరంగల్, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, లాంటి అనేక జిల్లాల్లో వడగండ్ల వాన పడింది. అక్కడ పండినటువంటి ప్యాడీ, మేజ్, మ్యాంగో, టమాటా, పుసుపు వంటి పంటలన్నీ నష్టపోతే ఇంత వరకు వ్యవసాయశాఖకు సంబంధించినటువంటి అధికారులు కానీ, శాఖ కానీ స్పందించకపోవడం చాలా బాధాకరం. ఇన్ని రకాలుగా తప్పులు చేస్తూ రకరకాలుగా మేము గొప్పలు చేస్తున్నామని చెబుతున్నారు. మొత్తం ప్రొడక్షన్ అంతా పోయింది. రైతులంతా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. చెరువులన్నీ ఎండిపోయాయి. ఎటువంటి ప్రగతి సాధించక పోగా, ప్రతిపక్షంలో ఉన్నటువంటి నాయకులందరిని చూస్తూ, మీకు విజన్ ఉందా, మీకు విజన్ లేదు కాబట్టి ఇట్లా ఉన్నారు. మాకు విజన్ ఉంది కాబట్టి మేము అద్భుతాలు చేస్తున్నాము అంటున్నారు. ఈ రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి అద్భుతంగా పెరిగి, ఎటువంటి కరువు కాటకాలు లేకుండా మనుషులంతా సుభిక్షంగా బ్రతుకుతున్నారంటే, ఆనాటి కాంగ్రెస్ నాయకత్వ ప్రభుత్వాలు ఆలోచనలు చేసి, ప్రణాళికలు చేసి, ముందుకు పోయారు కాబట్టే, ఈనాడు మనం సుభిక్షంగా ఉండగలుగుతున్నాము.

1943సంవత్సరం బెంగాల్‌లో ఫేమీన్ వచ్చి దాదాపుగా 40లక్షల మందికి ఆహారం దొరక్క చనిపోయారు. అప్పుడు మా నాయకురాలు ఇందిరాగాంధీ గారి ఆలోచనతో 1967-1968 నుంచి 1977-1988 వరకు దశాబ్ద కాలంలోనే గ్రీన్ రెవెల్యూషన్ తీసుకు వచ్చి 120కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఆహార ధాన్యాల కొరత లేకుండా, ప్రపంచంలోనే అత్యున్నతమైనటువంటి, అగ్రగామిగా ఉన్నటువంటి, ఆహారధాన్యాలు ఉత్పత్తి చేసి, ఎక్స్‌ఫోర్ట్ చేసేటువంటి దేశంగా మార్చగలిగామంటే ఆనాడు మాకు విజన్ ఉంది కాబట్టే చేయగలిగాము.

ఈనాడు డైరీ గురించి మాట్లాడుతున్నారు. డైరీ ఉత్పత్తికి సంబంధించి ఆనాడు లాల్‌బహుదూర్ శాస్త్రి గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు "నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్" ద్వారా భారతప్రభుత్వం ఆధ్వర్యంలో అమూల్, ఆనంద్ లాంటి అతిపెద్ద కోఆపరేటివ్స్ ఇండస్ట్రీని పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. వర్గీస్ కురియన్ లాంటి మహానుభావులు భారతదేశంలో ఈ వైట్ రెవెల్యూషన్‌ను తీసుకువచ్చారు. తద్వారా ఈ రోజు ప్రపంచ దేశాల్లో, భారతదేశం అతి పెద్ద మిల్క్ ప్రొడక్ట్స్ ఉత్పత్తి చేసే దేశంగా గుర్తింపబడింది. అంటే మాకు విజన్ ఉంది కాబట్టే చేయగలిగాము. మాకు విజన్ ఉంది కాబట్టే, 2004 నుంచి 2014వరకు అనేక రకాలుగా వ్యవసాయం మీద చర్యలు తీసుకున్నాము. లక్ష రూపాయల ఋణమాఫీ ఒకే సారి చేశాము. రైతులకు ఉచితంగా కరెంట్

ఇచ్చాము. రూ.1750లకు బి.టి. విత్తనాలు అమ్ముతుంటే ఆ విత్తన సంస్థల యాజమాన్యాలను పిలిచి రూ.750కి బి.టి. విత్తనాలు ఇచ్చే వెసులుబాటు రైతులకు కల్పించాము. అనేక చెరువులను బాగు చేయించాము. 2014నుంచి జలయజ్ఞం పేరు మీద ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి క్రిష్ణానదిపైన, గోదావరి నదిపైన అనేక ప్రాజెక్టులను మొదలు పెట్టి పెద్దఎత్తున రైతులకు నీళ్లు ఇప్పించగలిగాము. 2000 నుంచి 2014వరకు దాదాపు 74శాతం ఆహారధాన్యాల ఉత్పత్తి చేసి ఆనాడు ఉమ్మడి రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో రికార్డు సృష్టించాము. ఆనాడు మాకు విజన్ ఉంది కాబట్టే రకరకాలైనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు తీసుకున్నాము. ఆ విజన్‌ను అర్థం చేసుకోనటువంటి మనుషులు ఈ రోజు ఈ సభలో కూర్చొని మీకు విజన్ ఉందా అంటే ఎలా?

(గౌరవ డెప్యూటి స్పీకర్ అధ్యక్షత స్థానంలో ఉన్నారు)

మీకు విజన్ ఉంటే ఈ మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఈ దుస్థితి వచ్చేది కాదు. మీకు తెలియనటువంటి అంశాలు ఏమైనా ఉంటే ఇక్కడ అపారమైన అనుభవం కలిగినటువంటి నాయకులు అనేకమంది ఉన్నారు. అనేక రకాలైనటువంటి ప్రణాళికలతో ఈ దేశ భవిష్యత్తు కోసం ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం పునాదులు వేసి అభివృద్ధి చేసినటువంటి వ్యవస్థలు ఉన్నాయి. వాళ్లను అడిగితే, కనీసం తెలుస్తుందని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. అడ్డగోలగా, అహంకారపూరితంగా, ప్రతిపక్షాలు అడిగినటువంటి ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఎదురుదాడి చేయడం కరెక్ట్ కాదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాలు ఎంత ముఖ్యమో ప్రతిపక్షాలు కూడా అంతే ముఖ్యం. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు ప్రతిపక్షాలు ప్రభుత్వానికి, వాస్తవాలు తెలియజేయడానికి వస్తారు. సభలో లేవనెత్తిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలన చేసి, ఉన్న విషయాల గురించి మాట్లాడాలి తప్ప, లేవనెత్తినటువంటి ప్రతి అంశాన్ని అపహాస్యం చేస్తూ, మీకు విజన్ ఉందా, మీకు ఏమి తెలుసు అని మాట్లాడటం ప్రభుత్వానికి సరికాదని ఈ సందర్భంగా చెబుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, భట్టిగారు, ఒక 20సార్లు విజన్ ఉందా అని అన్నారు. పెద్దలు జానారెడ్డిగారికి నేను ఒక విషయం చెప్పదలచారు. భట్టిగారు, వ్యవసాయానికి సంబంధించి చెబుతూ, ఈ సంవత్సరం, గత సంవత్సరం , అంతకుముందు సంవత్సరాన్ని పోలుస్తూ మాట్లాడారు. నీళ్లు, కరెంట్ ఉంటే రైతాంగాన్ని మీరు ఆపినా పంటలు పండించుకుంటారు. 2014-2015 సంవత్సరంలో కరువు ఉన్నది. 2015-2016 సంవత్సరంలో వర్షాలు సరిగా పడలేదు. 2016-2017 సంవత్సరంలో లేటుగా వర్షాలు పడినా, అత్యధికంగా పంటలు పండుతున్నాయి.

**1.40 మ.** ప్రాజెక్టుల్లో నీళ్లు ఉండి, భూమిలో నీళ్లు ఉండి కూడా మేము మేనేజ్‌మెంట్ చేయలేక పంటలు పండ లేదా? నీళ్లు ఉండి కూడా 9 గంటలు నాణ్యమైన కరెంటు ఇవ్వకపోవడం వల్ల పంటలు పండ లేదా? కరెంటు కోతలు ఉన్నాయా? మీరు ఎలా మాట్లాడుతున్నారు. మీ ఎమ్.ఎల్.ఏ. ల బృందంతో కలిసి ఎస్.ఆర్.ఎస్.పి. కాలువ క్రిందకు వెళదాము. ఈ ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టు వచ్చిన తరువాత టేల్ ఎండ్ ప్రాంతాలకు నీళ్లు వచ్చిన చరిత్ర ఈ సంవత్సరంలోనే జరిగింది. నిజాం సాగర్ విషంలో కానీ, ఎస్.ఆర్.ఎస్.పి. విషయంలో కానీ నేను వట్టిగా మాట్లాడ్డం లేదు. మీరు మీ 30, 40 సంవత్సరాల కాలంలో చివరి ఆయకట్టుకు నీళ్లు ఇస్తే మీరు దేనికంటే దానికి మేము రెడీగా ఉన్నాము. మేము ఇస్తే మీరు దేనికైనా సిద్ధంగా ఉన్నారా అని ఛాలెంజ్ చేస్తున్నాను. నేను ఎమ్.ఎల్.ఏ.గా ఉన్నప్పుడు మీ ముఖ్యమంత్రి గారు ఎస్.ఆర్.ఎస్.పి. కాలువల కోసం 89 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. ఎస్.ఆర్.ఎస్.పి. మీద సిమెంటు గోడలు కట్టడానికి ఇచ్చారు తప్ప, కాలువలు బాగు చేయడానికి ఇవ్వలేదు. మొదటిసారిగా 130 కోట్ల రూపాయలను మంజూరు చేసి, లైనింగ్ చేసి, ఖమ్మం జిల్లా వరకు, నల్గొండ జిల్లా వరకు నీళ్లు ఇచ్చిన చరిత్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిది. అలాంటి ప్రభుత్వం మీద మీరు నిందలు వేయడం మంచి పద్ధతి కాదు.

భట్టి గారు 12వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అనడం మీకు ధర్మమేనా? ఎంత అన్యాయం, ఆ లెక్కలన్నీ మా వాళ్లు చెబుతారు. నేను ఒక్కటే చెప్పాలనుకుంటున్నాను, గతంతో పోలిస్తే ఈ రోజు కమిట్‌మెంట్‌తో పని చేస్తున్నాము, ఉన్న వనరులను ఉపయోగించుకొని ప్రజలకు మేలు జరిగే విధంగా తెలంగాణ కాంటెక్స్ట్‌లో పని చేస్తున్నామని చెబుతున్నాము తప్ప ఎవ్వరినీ విమర్శించడం లేదు. మేము మాత్రమే గొప్పవాళ్లము అని చెప్పడానికి ప్రయత్నించడం లేదు. రాష్ట్రాభివృద్ధికి మీ అనుభవాలను జోడించే ప్రయత్నం చేయండి, మంచి మాటలు చెప్పే ప్రయత్నం చేయండి తప్ప మీరు ఆత్మనూన్యతా భావంతో బ్రతకకండి అని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ కె. జానా రెడ్డిః-** వారు చెప్పినట్టుగానే వివిధ పరిణామాలు, ప్రకృతి అన్నీ క్రిందకు మీదకు అవుతుంటాయి. కానీ మీరు మాట్లాడే ప్రతిసారి మీకు విజన్ ఉందా అని ఎదురుదాడికి దిగుతున్నారు. అలాగే మీ విజన్‌కు సంబంధించి పరిస్థితులు ఇటూ అటూ అవుతున్నాయి ఏమిటి పరిస్థితి? విజన్ అనేది ఇద్దరికీ ఉంటుందని మీరు ఒప్పుకుంటే ఇబ్బంది లేదు. మీరు కొద్దోగొప్పో ఒప్పుకున్నారు కూడా. నల్గొండ జిల్లాకు ఎస్.ఆర్.ఎస్.పి. ద్వారా నీళ్లు ఇచ్చామని అంటున్నారు, ఇది నిజమా? నిజమైతే ఇరిగేషన్ మంత్రి గారు ఎప్పుడు ఇచ్చారు, ఎన్నెన్ని పారాయి? ఏదో కొన్ని చెరువులను నింపడానికి మీరు ప్రయత్నం చేశారు. ఎస్.ఆర్.ఎస్.పి. కి 2లక్షల 40 వేల ఎకరాలకు కాలువ చివరి ప్రాంతానికి నీళ్లు ఇవ్వడానికి ప్రయత్నం చేశారా? ఇది నిజమా? ఇరిగేషన్ మంత్రి గారు ఆ వివరాలన్నీ తెప్పించుకొని చెబితే బాగుంటుంది, తప్ప ఇలా దబాయించకూడదని చెప్పడానికే ఇంతసేపు మాట్లాడాను.

**శ్రీ టి. హరీష్ రావుః-** పెద్దలు గౌరవనీయులు జానారెడ్డి గారికి చాలా అనుభవం ఉంది. ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 2 క్రింద నల్గొండ జిల్లాలోని తుంగతుర్తి మరియు సూర్యాపేట నియోజక వర్గాల్లోని 355 చెరువులను నింపడంతో దాదాపు 25 వేల ఎకరాలకు స్టేజ్ 2 క్రింద ఆ చెరువుల క్రింద ఆయకట్టు వచ్చింది. మొన్న కూడా కొంత తక్కువ పడుతోంది, ఇబ్బంది అవుతోందని మా దృష్టికి తీసుకు వస్తే, గత వారం కూడా కొన్ని నీళ్లు విడుదల చేసి పంటలు కాపాడే ప్రయత్నం చేశాము. స్టేజ్ 1 కే యాక్షన్ ప్లాన్ పెట్టుకున్నాము. స్టేజ్ 2కు యాక్షన్ ప్లాన్ పెట్టుకోలేదు. ఈ సంవత్సరం నీళ్లు ఎందుకు ఇవ్వగలిగామంటే పెద్దలు ఆర్థిక మంత్రి రాజేందర్ గారు చెప్పినట్టుగా మేము కాకతీయుల కాలం నాటి కాలువలను మోడ్రనైజేషన్ చేయడం వల్ల ఆ ఫ్లగ్ టైమ్‌లో నీళ్లను మొదటిసారిగా క్రిందకు పుష్ చేయగలిగామనే విషయాన్ని చెప్పే ప్రయత్నం వారు చేశారు. గతంలో కూడా ఇంత స్థాయిలో వెళ్లలేదు. మీకు కూడా తెలుసు ఆ కాలువల పనే మీరు చెయ్యలేదు. గెయిల్ కాని గ్యాస్‌కు సంబంధించి పైపులైనులు ఉండి అసలు ఆయకట్టే వెళ్లలేదు. ఇప్పుడు ఆ పనులన్నీ చేయిస్తున్నాము. వంద శాతం గెయిల్ పనులన్నీ పూర్తి చేసి ముందుకు తీసుకు వెళ్లే ప్రయత్నం ఈ ప్రభుత్వ హయాంలోనే జరుగుతోంది.

**మేడమ్ డిప్యూటి స్పీకర్ః-** భట్టి గారు రెండు నిమిషాల్లో పూర్తి చేయండని చెబితే, వారు మాట్లాడ్డానికి ఇష్టపడడం లేదు. మనం టైము ఫిక్స్ చేసుకుంటాము. ఆ టైమ్ ప్రకారం అలాట్ చేస్తాము. అలాట్ చేసిన టైమ్‌లో మాట్లాడాలి. తరువాత కూడా టైమ్ కావాలంటే కుదరదు.

**శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి (వ్యవసాయ శాఖ మంత్రి)ః-** వడగళ్ల వాన పడితే ఇంతవరకు అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆ ప్రాంతాలను పరామర్శించడానికి వెళ్లలేదని గౌరవ శాసన సభ్యులు భట్టి విక్రమార్క గారు ఒక కామెంట్ చేశారు. వడగళ్ల వాన పడిన అన్ని జిల్లాల్లో వ్యవసాయ యంత్రాంగము, వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు పర్యటిస్తున్నారు. ప్రాథమిక సర్వే చేసి దాని నివేదిక సమర్పిస్తున్నారు. దానికి తోడుగా నిన్న ఈ సమయంలో వడగళ్ల వాన పడిన ప్రాంతాన్ని నేనే పర్యటిస్తున్న ఆధారాలు కూడా ఉన్నాయి. మొన్న మా నిజామాబాద్ ఎం.పి. కవిత గారు ఎక్కడైతే ఎక్కువ ప్రాంతం నష్టం జరిగిందో అక్కడ వారు కూడా పర్యటించడం జరిగింది. మంత్రులుగా మేము, పార్లమెంటు సభ్యులు, బోధన్ ఎమ్.ఎల్.ఎ. షకీల్ గారు పర్యటించారు. అధికారులు అంచనాలు వేస్తున్నారు. ఆ అంచనాలను సమీకరిస్తున్నాము. మా యంత్రాంగం అంతా పని చేస్తోంది. ఎవ్వరూ పరామర్శించడానికి వెళ్లలేదనే గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారికి నా క్లారిఫికేషన్ సమర్పిస్తున్నాను.

**మేడమ్ డిప్యూటి స్పీకర్ః-** వారు మాట్లాడమనే కూర్చున్నారు. భట్టి గారు రెండు నిమిషాల్లో పూర్తి చేయండి. అలాట్ చేసుకున్న టైమ్ ఉంటుంది, అర గంట, గంట కావాలంటే ఇవ్వరు. చాలా సేపు నుంచి రిక్వస్ట్ చేస్తున్నాము. టైమ్ తక్కువగా ఉంది. ఈ సబ్జెక్టు మీద మీ సభ్యులు మాట్లాడారు.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్కః-** నాలుగైదు సబ్జెక్టులు ఇచ్చారు. కేవలం వ్యవసాయం ఒక్కటే అయి ఉంటే ఇప్పటికే ముగించే వాణ్ణి. ఎక్సైజ్ శాఖకు సంబంధించి రాష్ట్రంలో భారీ ఎత్తున ఇబ్బందులు ఉన్నాయని బయట రకరకాలుగా మాట్లాడుకుంటున్నారు. బార్లను బార్లా తెరిచి పెట్టారు. వైన్ షాపులకు మాత్రం టెండర్లు పిలిచి, అదనంగా ఇచ్చే బార్లను మాత్రం ఇష్టానుసారంగా ఇస్తున్నారని మాట్లాడుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా అభివృద్ధి చేసుకోవాలని మాట్లాడుకునే ఈ రాష్ట్రంలో లిక్కర్ మాల్స్ ఇస్తున్నారు. లిక్కర్ మాల్స్ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు అమ్ముకోవచ్చు అనే విధానం వల్ల ఈ తెలంగాణ రాష్ట్రం ఎటు పోతోందో ఒక్కసారి ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను.

మైక్రో బేవరేజస్‌ను ప్రోత్సహిస్తూ, నగరంలో ఉన్న యువకులంతా చెడిపోయే విధంగా యువత అంతా విచ్చలవిడిగా,

పెడదారి పట్టే విధంగా మైక్రో బేవరేజస్‌ను విపరీతంగా తెరిచి సమాజానికి ఇబ్బందికరంగా మారుతున్న పరిస్థితిని మీ ద్వారా వారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ట్రాన్స్‌పోర్టు శాఖకు సంబంధించి రిజిస్ట్రేషన్ శాఖ లెక్కల ప్రకారం 17.82 లక్షల వాహనాలను రిజిస్ట్రేషన్ చేసుకున్నామని చెప్పారు.

**1.50 మ.** అధ్యక్షా, రాష్ట్రంలో టీ.ఎస్.ఆర్.టీ.సి ద్వారా దాదాపు 10,464 బస్సులు తిరుగుతున్నాయి. ప్రతిరోజూ 95 లక్షల మంది ప్రయాణీకులను వాళ్ల గమ్యాలకు ఈ బస్సులు చేరుస్తున్నాయి. ప్రతిరోజూ దాదాపు ఈ బస్సులు 34 లక్షల కి.మి తిరుగుతున్నాయి. దాదాపు 19 లక్షల 35 వేల మంది డ్రైవర్లకి రాష్ట్రంలో లైసెన్సులిచ్చారని చెబుతున్నారు. రాష్ట్రంలో, దేశంలో యాక్సిడెంట్స్ విపరీతంగా పెరిగిపోతున్నాయని నేను ఈ లెక్కలు చెబుతున్నాను. రహదారుల్లో విపరీతంగా యాక్సిడెంట్స్ పెరిగిపోతున్నాయి. సంవత్సరానికి రమారమి ఒక లక్షా నలభై ఆరు వేల మంది మరణిస్తున్నారు. దాదాపు పది లక్షల మంది ఈ యాక్సిడెంట్స్ వల్ల గాయాల పాలై నిస్తేజంతో బతుకుతున్నారు. రివాల్వర్స్ నుండి బులెట్స్ ఏ విధంగా వస్తాయో, ఎటు పోయి ఎవరికి ఆ బులెట్స్ తగులుతాయో తెలియదు. డ్రైవింగ్ ప్రాపర్‌గా రానటువంటి వ్యక్తి వాహనాలు నడిపితే అంతే ప్రమాదం ఉంటుందని తెలియజేస్తున్నాను. డ్రైవింగ్ లైసెన్సులు ఇష్యూ చేసేటప్పుడు టెక్నాలజీని ఉపయోగించండి. డ్రైవింగ్ సిమిలేటర్స్‌ను అభివృద్ధి చెందుతున్న దేశాలలో అమలుచేస్తున్నారు. మనమిచ్చే ప్రతి లైసెన్స్‌ను డ్రైవింగ్ సిమిలేటర్స్ ద్వారా టెస్ట్ చేయించి ఇవ్వాలని మనవిచేస్తున్నాను. ఆ విధంగా చర్యలు తీసుకోవలస్సిందిగా కోరుతున్నాను. ఆర్.టీ.సికి సంబంధించిన వంద బస్ స్టాండ్లను మినీ థియేటర్స్‌కు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లుగా వార్తల్లో చదువుతున్నాము. దీనిని ఏ రకంగా చేయబోతున్నారు? పీ.పీ.పి మోడ్‌లో చేయబోతున్నారా, టెండర్స్ ఏ రకంగా పిలవబోతున్నారు అనే విషయాలు చెప్పాలి. ఇవి రాష్ట్ర ఆస్తులు అధ్యక్షా. ఈ ఆస్తులను అన్యాక్రాంతం చేసేటప్పుడు ఒకసారి ఆలోచించాలని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్నటువంటి బెల్ట్ షాప్స్ వల్ల చాలా మంది తాగి వాహనాలను నడిపి యాక్సిడెంట్స్‌కి గురవుతున్నారు. కాబట్టి వాటిని కంట్రోల్ చేయవలసిందిగా కోరుతున్నాను. హోమ్ శాఖకు సంబంధించి, గత మూడు సంవత్సరాలలో, ఈ రాష్ట్రంలో ఎప్పుడూ లేనటువంటి ఒక ప్రత్యేకమైన సంస్కృతి కనబడుతోంది. కేవలం కొద్ది మాసాలలోనే ఈ రాష్ట్రంలో ఎస్.ఐలుగా నియమించబడిన యంగ్‌స్టర్స్ ఒత్తిడికి తట్టుకోలేక ఆరు మంది ఆత్మహత్యలు చేసుకున్నారంటే, ప్రభుత్వ ఒత్తిడి వారిపై ఏ రకంగా ఉందో తెలుస్తుంది. యారాల, పెద్దపెల్లి, కుక్కునూరు పల్లి ఎస్.ఐలు ఆత్మహత్యలు చేసుకున్నారు. చిట్టిబాబు అనే వ్యక్తి రివాల్వర్‌తో కాల్చుకున్నాడు, రాజేంద్రనగర్ ఎస్.ఐ ఆత్మహత్య చేసుకున్నారు. యంగ్‌స్టర్స్ అందరూ ఎంతో ఆశతో ఒక శాఖలోకి ఉద్యోగం నిమిత్తం వచ్చి, ఆ ఉద్యోగం ద్వారా వచ్చే హోదాతో ఈ సమాజానికి సేవ చెయ్యాలకునే ఎస్.ఐలు ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నారు, ఎవరు ఒత్తిడి చేస్తున్నారు? ట్రాక్టర్ల యజమానులు ఒక శ్యాండ్ మాఫియాగా తయారయ్యారు, ఈ రాష్ట్రంలో ఎస్.ఐల ద్వారా ఆ వసూళ్లు, దందాలు చేయిస్తున్నారు. ఆ దందాలు, వసూళ్లు చెయ్యలేక మేము ఆత్మహత్యలు చేసుకుంటున్నామని ఎస్.ఐలు వాళ్ల నోట్‌లో రాసుకొని చనిపోయిన సంగతిని మనం చూస్తున్నాము. రెంజ్యాల మండలంలో కొండకుర్తిలో ఎల్.ఐ స్కీమ్‌కి సంబంధించి ట్రయల్‌రన్ నడుస్తుంటే, ఉమ్మడి రాష్ట్రంలో ఇరిగేషన్ శాఖామాత్యులుగా పనిచేసిన సుదర్శన్ రెడ్డి గారు ఒక పెద్ద మనిషిగా మాజీ మంత్రిగా, దానిని శాంక్షన్ చేసిన వ్యక్తిగా చూడడానికి వెళ్లి వస్తుంటే, ఆ పెద్దమనిషిపై అన్యాయంగా, అక్రమంగా కేసులు పెట్టించే ఒక విష సంస్కృతి రాష్ట్రంలో పెరుగుతోంది. దీనిని సరిచేసుకోవలసిందిగా చెప్పదలచుకున్నాను.

**శ్రీ టి. హరీష్ రావు :** అధ్యక్షా, స్వీపింగ్ రిమార్క్స్ వద్దని మనవిచేస్తున్నాను. మీరు చాలా సత్యదూరమైన విషయాలను చెబుతున్నా ఇంటరప్ట్ చేయకూడది నేను లేవలేదు. నేను అన్నీ నోట్ చేసుకుంటూనే ఉన్నాను. మీరు చాలా సత్యదూరమైన విషయాలు చెప్పారు. స్వీపింగ్ రిమార్క్స్ చేస్తే సభ వన్ సైడ్‌లో వెళ్తుంది. మీరు చెప్పిన విషయాలన్నీ రాసుకుని రిప్లైలో చెబుదామని ఊరుకున్నాను. నిన్నటి విషయం ఏమిటంటే, సుదర్శన్ రెడ్డి గారు నేను ఇనాగరేషన్ చేస్తానని అక్కడ కూర్చున్నారు. అక్కడున్నటువంటి టీ.ఆర్.ఎస్. కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎం.పీ.టీ.సీలు ఏ స్టేటస్‌లో ఇనాగరేషన్ చేస్తావని ప్రశ్నించారు. నేను ఇనాగరేషన్ చేస్తాను, ఇనాగరేషన్ చేసే దాకా ఇక్కడి నుండి వెళ్లను అని వారు చెప్పారు. అక్కడున్న ఇంజనీర్లు, సార్, మేము ట్రయల్ రన్ చేస్తున్నాము, అఫీషియల్ ఇనాగరేషన్ అప్పుడు మీకు ఇన్‌ఫార్మ్ చేస్తాము, ఇప్పుడు చేయడానికి వీలు లేదని చెప్పారు. కొద్ది గంటల పాటూ ఆయన అక్కడే కూర్చొని, మొండి పట్టుదలతో దానిని ఇనాగరేట్ చేసి, నాలుగు గంటలు నడిపిన తరువాతే అక్కడ నుండి వెళ్లాడు. ఆ విషయమై విజ్ఞతను మీకే వదిలేస్తున్నాము. అయినా ఎవరూ కేసు

పెట్టలేదు. ఇనాగరేట్ చేయడానికి వీలు లేదు, ప్రజాప్రతినిధులున్నారు, మంత్రి ఉన్నాడు, జిల్లా మంత్రి ఉన్నాడని అని అన్నా కూడా, నో, నథింగ్ డూయింగ్ నేను చేసే వెళ్తాసన్న క్రమంలో టీ.ఆర్.ఎస్ కార్యకర్తలు ఇది కరెక్ట్ కాదని చెబితే ఆయన వెంట ఉన్న వారు వీళ్లపై దాడి చేశారు. దాడిచేసినప్పుడు దెబ్బతిన్న ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పోలీస్ స్టేషన్‌లో కంప్లెయింట్ చేశారు. ఏదో సామెత చెప్పినట్లు మీరే వచ్చి ఇనాగరేషన్ చేశారు, మీరే అడ్డుకున్నారు, మీరే కొట్టారు. ఆ విధంగా చేసి, మమ్మల్ని, మీరే, అడ్డుకున్నారనే విధంగా మాట్లాడడం సబబు కాదు. అక్కడున్న రైతులు మీరు మాట్లాడింది చూశారు, మేము మాట్లాడింది చూశారు. రైతులకు, ప్రజలకు తెలుసు.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క** :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. ట్రయల్ రన్ చేస్తుంటే ఆయన చూడడానికి వెళ్లారు తప్ప మరొకటి కాదు. కమర్షియల్ ట్యాక్సెస్‌కి సంబంధించి రూ. 35000 /- కోట్లు రాబడిలో దాదాపు రూ. 20,000 /- కోట్లు మద్యం, పెట్రోలియం ప్రొడక్ట్స్ నుండి వస్తాయి. రాష్ట్రం, మద్యం మీద ఆధారపడి పరిపాలన చేస్తోంది. ఇది సరైనది కాదని చెబుతున్నాను. అద్భుతాలు సృష్టిస్తున్నాము, ఉద్యోగావకాశాలు కల్పించాము, చాలా రాబడి తీసుకొచ్చామని చెబుతున్నారు. ఏ ఒక్క పరిశ్రమ అయినా వ్యాట్ ద్వారా ఖజానాకి ఒక్క రూపాయి అయినా జమ చేసిందా? అప్పులు పెరుగుతున్నాయి తప్ప మీకు ఒక్క రూపాయి కూడా రాలేదని చెబుతున్నాను. జూన్, 2, 2014న రూ. 61,714 /- కోట్లుంటే ఈ మూడు సంవత్సరాలలో రూ. 62,110 /- కోట్లకు ఈ రాష్ట్రం అప్పుల భారాన్ని పెంచి సగటున రూ. 20, 000 /- కోట్లు ఈ రాష్ట్రంపై భారం వేసే విధంగా విజన్ కనబడుతోంది. మొన్న ఎన్నికల సందర్భంలో చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, మూడెకరాల భూమి

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

**శ్రీ చెన్నమనేని రమేష్ (వేములవాడ):** అధ్యక్షా, నేను వ్యవసాయ, సహకార శాఖ పద్దుల మీద మాట్లాడాలని కొద్దిగా హోమ్ వర్క్ చేసుకున్నాను. ఇంతకు ముందు మాట్లాడిన సందర్భంలో కొంత మంది చెప్పిన విషయాలు విన్న తరువాత కొన్ని విషయాలపై వారికి స్పష్టతలేదని అనుమానంగా ఉంది.

**2.00 మ.** టిఆర్ఎస్‌పార్టీ అధికారంలోకివచ్చిన తరువాత ఈరాష్ట్రంలో వ్యవసాయ రంగంలో సంక్షోభం వచ్చినట్లుగా కొంతమంది సభ్యులు చిత్రీకరిస్తున్నారు. అరవై సంవత్సరాల పాటు ఉమ్మడి రాష్ట్రంలో త్రాగునీటికి తీవ్రమైన ఎద్దడి ఉంది. అలాంటి సమయంలో రైతాంగం అంతా సాగునీరు కావాలనే ప్రధాన లక్ష్యంతో ఈ రాష్ట్రాన్ని సాధించుకుని కోటి ఎకరాల వరకు సాగునీరు అందించి వ్యవసాయాన్ని సంక్షోభం నుండి కాపాడాలనే ఉద్దేశ్యముతో ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. అటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల వ్యవసాయ రంగంలో సంక్షోభం వచ్చిందని చెప్పడం సత్యదూరం .

అదే విధంగా విమర్శలు చేయాలనే ఉద్దేశ్యముతో నేను మాట్లాడడం లేదు. కోపరేటివ్ రంగంలో గొప్ప పేరు గాంచిన కురియన్‌గారు భారతదేశం అంతా తెలుసు. వారి స్ఫూర్తితో ఈ సభలో 1995లో ఆంధ్రప్రదేశ్ మ్యూచువల్లీ కోపరేటివ్ యాక్ట్ తీసుకురావడం జరిగింది. ఆ యాక్ట్‌ను 2007లో అప్పుడున్న ప్రభుత్వం రద్దు చేసింది. కోపరేటివ్ స్ఫూర్తిని నాశనం చేసిన అప్పటి పాలకులే ఇప్పుడు ఆ గొప్ప వ్యక్తిని స్మరిస్తున్నారు. ఈ విధంగా మాట్లాడడం వారికే చెల్లుతుంది.

వ్యవసాయం రంగానికి గ్రామీణాభివృద్ధికి రూ.13,640కోట్లు అంటే 15.49 శాతం, ఇరిగేషన్ రంగానికి రూ.23,675కోట్లు అంటే 20.68 శాతం నిధులు కేటాయించారు. పవర్ సెక్టార్‌కు రూ.3,853కోట్లు అంటే నాలుగు శాతం కేటాయించారు. మొత్తం 46.5 శాతం కేటాయించారు. మొత్తం నిధులు గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ రంగానికి సంపూర్ణంగా దోహదపడి వ్యవసాయం రంగం అభివృద్ధి జరిగేలా ఈ పద్దులున్నాయి. రూ.17వేల కోట్లు రుణమాఫీకి సంబంధించి రూ.4వేల కోట్లు నాలుగవ విడత రుణమాఫీని ప్రభుత్వం చేసింది.

గతంలో 2015-16లో రూ.1.15 లక్ష కోట్లు బడ్జెట్ పెట్టినప్పుడు ఆర్థికమంత్రిగారు ఆనాడే చెప్పడం జరిగింది. సంక్షోభం గురించి మాట్లాడినప్పుడు మనం ఎక్కడ ఉన్నాము, ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్లాలి, వ్యవసాయంపై ప్రభుత్వానికి సరైన అవగాహన ఉందా, లేదా అనే విషయం గ్రహించి మాట్లాడాలి. అప్పుడు రాజేందర్‌గారు ఏమన్నారంటే Agriculture is the main stay for people close to 50% of the State population. However, the contribution of agriculture to the GSDP is only 18%. Agriculture in Telangana is characterized by low productivity, raising input cost and stagnant public investments. With the result, agriculture in Telangana is in crisis. తెలంగాణలో రెండు సంవత్సరాల క్రితం ఒక అబ్జెక్టివ్ అసెస్‌మెంట్ తయారుచేసింది.

సంక్షోభం నుండి ఎలా బయటపడాలనే ఉద్దేశ్యముతో మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనం గ్రహించాలి. 46.5శాతం వ్యవసాయానికి దానికి సంబంధించిన పవర్‌కు, ఇరిగేషన్‌కు కేటాయించి దీర్ఘకాలికంగా వ్యవసాయాన్ని సంక్షోభంలో పడకుండా చూడాలని అంత పెద్ద మొత్తం కేటాయించడం జరిగింది. Public investments in rural infrastructure will, always, attract private investments and productivity.

చిన్నకారు, సన్నకారు రైతులను అభివృద్ధిలోకి తీసుకురావలంటే చాలా సమస్యలతో కూడుకున్నది. కాని ఈ ప్రభుత్వం దీనికి కట్టుబడి ఉన్నది. పెద్ద పెద్ద కమతాలు కావాలని అనుకోవడం లేదు. చిన్న, సన్నకారు రైతులను కాపాడాలంటే వారికి సంబంధించిన అన్ని రకాల ఇన్‌పుట్ సబ్సిడీలు, సాగునీరు అందించాలి. వ్యవసాయరంగానికి రూ.6000 కోట్లు పెడితే సరిపోదు. ఇరిగేషన్‌కు, గ్రామీణ రోడ్లకు, గిడ్డంగులకు, రుణమాఫీ చేసినా అవన్నీ వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం పెట్టినట్లే అవుతుంది. లేదంటే నాకు నచ్చిన పద్దు గురించి నేను మాట్లాడుతానంటే అది పొరపాటు అవుతుంది.

గతంలో ఎరువుల కొరత , విత్తనాల కొరత, కరంటు కొరత ఉండేవి. ఇప్పుడు అవేవి లేవని చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది. వ్యవసాయ రంగం సంక్షోభం నుండి బయటకు రావాలంటే ఐదు నుండి పది సంవత్సరాల పాటు పెట్టుబడులు పెట్టి , రైతుల వద్ద నుండి వాటన్నిటిని సమీకరించి కోపరేటివ్ రంగంలోకి కాని ఇతరత్రా రంగంలోకి తీసుకువచ్చినప్పుడే మనం ముందుకు పోయే అవకాశం ఉంది. ఎందుకంటే 60 సంవత్సరాలు సంక్షోభలో ఉంది.

ఉదాహరణకు నా నియోజకవర్గంలో పదిహేను సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కాలువలు త్రవ్వి, ఎక్కడిదక్కడ ఉన్న పరిస్థితులలో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఆ ప్రాజెక్టుకు రూ.600కోట్లు ముఖ్యమంత్రిగారు కేటాయించారు. మంత్రిగారు దానిని విజిట్ చేసుకుంటూ ఈ మధ్యనే ఆ ప్రాజెక్టు పూర్తి చేశారు. మొట్టమొదటి సారిగా 20వేల ఎకరాలకు గోదావరి జలాలు వచ్చాయి. ఇప్పుడు ఒక్కొక్క గ్రామంలో ఒక్కో కోటి రూపాయల వేసంగి పంట పండుతుంది. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం కావాలంటే పెట్టుబడులు పెట్టాలి. ఆ మార్పుకు దోహదపడవలసి వస్తుంది. వ్యవసాయ రంగానికి వచ్చే ఐదు సంవత్సరాలలో గణనీయమైన పెట్టుబడులు పెట్టే విధంగా ప్రభుత్వ బడ్జెట్‌లో కేటాయింపులు చేసుకుంటున్నాము. ఆ విధంగా ముందుకు పోతున్నామని అందరం గ్రహించాలని కోరుతున్నాను. అంతేకాకుండా మెట్ట ప్రాంతంలో ఉండేటువంటి పంటలకు రాబోయే రోజులలో కోటి ఎకరాలకు నీరిచ్చినప్పుడు ఇరిగేషన్‌లో, అగ్రికల్చర్‌లో చాలా మార్పులు వచ్చే అవకాశం ఉంది. వాటి మీద కూడా ప్రభుత్వం శ్రద్ధ పెడుతోంది. పద్దులలో రీసెర్చ్‌కు, డెవలప్‌మెంట్‌కు, హార్టీకల్చర్‌కు, డెయిరీకి వచ్చే కొత్త పద్ధతులను అవలంభించడానికి ప్రాముఖ్యత ఇస్తున్నట్టుగా మనం చూస్తున్నాము. ఈసారి చాలా స్పష్టంగా ఆర్థిక శాఖ మంత్రిగారు Tax free development cum welfare oriented budget అని చెప్పారు. గత మూడు బడ్జెట్‌లలో ఉన్నటువంటి పంథాను ఈ బడ్జెట్‌లో కూడా పాటిస్తున్నాము. దీనికి ప్రాముఖ్యత ఉన్నది. Revival of rural economy.

చేతి వృత్తులకు, గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం ఆధారంగా ఉన్నవాటికి మొదటి ఫేజ్‌లో ప్రాముఖ్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆ విధంగా మనం పొందుపరచి అమలు చేసుకునే అవకాశం ఉంది. కోపరేటివ్‌కు వచ్చినప్పుడు చిన్న, సన్నకారు రైతుల యొక్క వాల్యూ చెయిన్ అంటే విత్తనాలు వేసినప్పటి నుండి మొదలు పెడితే పంట పూర్తి అయి, కోత అయిపోయిన తరువాత దానిని ప్రాసెసింగ్ చేసి, కన్స్యూమర్ డైనింగ్ టేబుల్‌కు ప్రొడక్ట్ వచ్చే వరకు రైతు యొక్క షేర్ ఉండాలి.

**2.10 ప.** ఇప్పుడు ఏమవుతున్నదంటే వడ్లు పండగానే అమ్మడం, ఆ తరువాత రైతుకు దానితో సంబంధం లేకుండా పోతున్నది. కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో ప్రాసెసింగ్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయడం కొరకు ప్రభుత్వం చేస్తున్న కృషి, ఈ బడ్జెట్‌లో కూడా మనకు పొందుపర్చిన నిధులు తప్పకుండా వాటి అభివృద్ధికి దోహదపడతాయి. ఏ దేశమైనా పది, పదిహేను శాతం వ్యవసాయంలో ఉంటే ముప్పై శాతం ప్రాసెసింగ్, ట్రాన్స్‌పోర్టు ప్యాకింగు వంటి వాటిల్లో ఉద్యోగాలు వచ్చే అవకాశాలను ప్రపంచవ్యాప్తంగా చూశాము. కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో అక్కడే ప్రాసెసింగ్ చేసినట్లైతే, అక్కడే లోకల్ మార్కెట్లను ఆర్గనైజ్ చేసి జాబ్స్ ఇచ్చే అవకాశముంటుంది. కాబట్టి వ్యాల్యూ అడిషన్‌ను తీసుకొని మార్కెట్ చేసే విధంగా ఈసారి బడ్జెట్‌లో డబ్బు పొందుపర్చడం జరిగింది. ఇది చాలా గొప్ప పరిణామం. దీనిని మరింత పటిష్టపర్చాల్సిన అవసరమున్నది. అంతే కాకుండా వ్యాల్యూచైన్‌లో కో ఆపరేటివ్ పాత్ర ఉంటేనే అది జరుగుతుంది. అది డ్వాక్రా

మహిళలు కావచ్చు, అక్కడుండే గ్రామీణ యువత కావచ్చు వీళ్లందరిని కూడా కో ఆపరేటివ్స్‌లో తీసుకున్నప్పుడే వారు ఆ కార్యక్రమాలు చేసే ఆస్కారముంటుంది. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో కో ఆపరేటివ్స్‌కు ఒక ప్రముఖమైన స్థానం ఇచ్చే అవకాశమున్నది. అందుకే కో ఆపరేటివ్ చట్టంలో చేసిన మార్పులు, చేర్పులను మరింత పరిపుష్టం చేయాల్సిన అవసరమున్నది. దానిపైన మంత్రిగారు స్టేక్ హోల్డర్స్‌తో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి మారుతున్న కొత్త విధానాలకు అనుగుణంగా కో ఆపరేటివ్ చట్టాన్ని మార్చాల్సిన అవసరమున్నదని తెలియజేసుకుంటూ, తెలంగాణ ప్రాంతంలో కేవలం బ్రతుకుదెరువు కోసం వ్యవసాయం చేశారు తప్పితే లాభాల కోసం ఎవ్వరూ వ్యవసాయం చేయలేదు.

చరిత్రలో మొట్టమొదటిసారి తెలంగాణ గడ్డమీద ఇచ్చే సబ్సిడీలు, ఇతరత్రా విధానాలు, టెక్నాలజీ వంటి వాటిద్వారా తెలంగాణ రాష్ట్రంలో లాభాల కొరకు వ్యవసాయం చేసే శకం ప్రారంభమయ్యే మంచి అవకాశాలు మనకు కనిపిస్తున్నాయి. రైతులతో మాట్లాడినప్పుడు కూడా వారు చెబుతున్నదేమిటంటే సాగునీరు వచ్చినట్లైతే, ఇప్పుడున్న విద్యుత్ సరఫరా ఇలాగే ఉన్నట్లైతే, ఇంకా సబ్సిడీలు, ఇన్‌పుట్స్ వచ్చినట్లైతే వ్యవసాయంలో లాభాలు పొందవచ్చునని తెలిపారు. ఈ ప్రభుత్వం ప్రతి మండలంలో ఒక గిడ్డంగి నిర్మాణాన్ని చేపట్టింది. ఇటువంటివన్నీ ఉండి గిట్టుబాటు ధరను మనం ఆర్గనైజ్ చేసుకున్నట్లైతే తప్పకుండా రైతు మొదటిసారి లాభాల కొరకు చిన్నకారు, సన్నకారు రైతులు వ్యవసాయం చేసే అవకాశం వస్తుందనే ఆశతో రైతులున్నారు. ఆ దిశగా మన బడ్జెట్ తప్పకుండా పయనిస్తుందని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):-** అధ్యక్షా, వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో రూ.5,942 కోట్లు కేటాయించారు. గతంతో పోలిస్తే 3.9 శాతం ఉంది. రాష్ట్రంలో 115 లక్షల టన్నుల ఆహారధాన్యాన్ని పండిస్తున్నారు. అందులో నూనెగింజలు 11 లక్షలు పండిస్తున్నారు. 48 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి చేయాలని ఉన్నది కానీ పత్తి పంట విస్తీర్ణాన్ని తగ్గించాలన్నప్పుడు దానిని తగ్గించే పరిస్థితి ఉన్నది. అట్లాగే వ్యవసాయ రంగంలో నూటికి యాభై శాతానికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న రైతులు 14 నుంచి 15 శాతం ఉత్పత్తి సమకూరుతుంది. కాబట్టి కేటాయింపుల విషయంలో పునరాలోచించాల్సిన అవసరమున్నది. మారుతున్న వాతావరణానికి అనుగుణంగా పంటల మార్పిడి చేయకపోవడం వలన రైతులకు తగిన సూచనలు ఇవ్వకపోవడం వలన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిజ్ఞానంతో కూడిన సాంప్రదాయ పంటలను వేస్తే లాభాలు వస్తున్నాయి. వ్యవసాయ ఉపకరణాలను అందించడంలో ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడం వలన రైతులు అధిక దిగుబడిని సాధించలేకపోతున్నారు.

భూమి వినియోగానికి సంబంధించి తెలంగాణలోని భూమి వాస్తవ సాగు 142 లక్షల ఎకరాలు ఉంది. ఇందులో 59. 20 లక్షల ఎకరాలు సాగు బీడుభూమిగా ఉంది. మరో 5 లక్షల ఎకరాలు సాగుకు యోగ్యమైన భూమి ఉంది. ఈ భూమిని పరిశ్రమలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు ఉపయోగించారు. సాగు భూమిగా ఉండాల్సిన దానిని ఇతర వాటికి మార్చడం వలన వ్యవసాయానికి ఇబ్బంది అవుతున్నది.

భూసార పరీక్షలకు సంబంధించి రాష్ట్రంలో 38 కేంద్రాలున్నాయి. అవి ఎక్కడా సరిగా నిర్వహించడం లేదు. రైతులకు భూసార పరీక్షకు సంబంధించి కార్డులు ఇవ్వాల్సిన అవసరమున్నది. ప్రతి మండల కేంద్రంలో భూసార పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలి. అవసరమైతే ల్యాబ్ టెక్నీషియన్‌లను కూడా నియమించాలి. రాష్ట్రంలో 15 వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు ఉన్నప్పటికీ అవి ఎక్కడా పనిచేయడం లేదు. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఈ సంవత్సరం రూ.98 కోట్లు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రూ.150 కోట్లు కేటాయించాల్సిన అవసరమున్నది కానీ కావలసినన్ని నిధులు కేటాయించకపోవడం వలన పరిశోధనా ఫలితాలు ఆశాజనకంగా ఉండటం లేదు. అందువల్ల దీనిమీద దృష్టి పెట్టాల్సిన అవసరమున్నది.

ఎరువులకు సంబంధించి అశాస్త్రీయంగా ఎరువులను మన రాష్ట్రంలో వినియోగిస్తున్నందున రైతులకు పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఎక్కడ చూసినా నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందుల వలన రైతులు రుణగ్రస్థులవుతున్నారు. సేంద్రీయ ఎరువులను ప్రోత్సహించాల్సిన అవసరమున్నది. ఆ దిశగా ప్రభుత్వం సరైన ప్రోత్సాహకం, సరైన సహకారం ఇవ్వడం లేదు.

విత్తనాలకు సంబంధించి భారతదేశంలోనే 60 శాతం మంది తెలంగాణ రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తున్నారు. కానీ ఉత్పత్తి చేసే కంపెనీలు దగాకోరు కంపెనీలున్నాయి. మాన్సాంటా, కార్గిల్, స్టింజెంటా వంటి వాటి నియంత్రణకు బహుళజాతి కంపెనీలు తలొగ్గే విధంగా ఉన్నాయి. గద్వాల్‌లో గత సంవత్సర కాలంలో రైతులు నకిలీ విత్తనాల

వల్ల పంట పండనందుకు అప్పులలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. పరిశోధనా కమిటీ కూడా తూతూ మంత్రంగా చేసింది. దానిని కూడా పటిష్టం చేయాల్సిన అవసరమున్నది.

అట్లాగే రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వలేదు. రైతాంగం పూర్తిగా రుణగ్రస్థులయ్యే పరిస్థితిలో ఉన్నారు. కానీ రైతాంగం పంటలు పండించడానికి ఆదర్శంగా కేరళ రాష్ట్రాన్ని మన మంత్రులు అధ్యయం చేసి వచ్చారు. అక్కడి సహకార వ్యవస్థ గానీ జిల్లా సహకార బ్యాంకుల్లో అమలు చేస్తున్న విధానాన్ని చూసొచ్చారు తప్ప మన రాష్ట్రంలో కేరళ రాష్ట్రంలోని రైతులు అధునాతన పద్ధతిలో ఎలా పండిస్తున్నారు, దిగుబడి ఎలా వస్తున్నదనేది కనీస పరిశోధనా పరిస్థితి మన దగ్గర లేదు. మార్కెట్‌లో రైతులకు కనీస మద్దతు ధర లేకపోవడం వలన రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉన్నది. ఎందుకంటే మన రాష్ట్రంలో పత్తి పంటను తగ్గించి కంది పంట మరియు ఇతర పంటలను పండించడానికి శ్రద్ధ చూపిస్తున్నారు. క్వింటాలుకు రూ.12వేలు ఇవ్వాల్సిన కంది పంటకు కేవలం రూ.4వేలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంటుంటే రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అట్లాగే ఇతర పంటలైన మినుములు, పెసల ధరలు చాలా దారుణంగా ఉన్నాయి. గత సంవత్సరం క్వింటాలకుకు రూ.12వేలు ఉంటే అది ఈ సంవత్సరం రూ.6వేలకు పడిపోయింది. పెసలుకు కూడా క్వింటాలుసకు రూ.6వేలు ఉండే ఇప్పుడు రూ.3వేలకు పడిపోయింది. అందువల్ల రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అట్లాగే వ్యవసాయ శాఖలో 1,112 పోస్టులు ఉండాలి. మండలానికొక వ్యవసాయశాఖాధికారి ఉండాలి. కానీ ఇంతవరకు లేరు. అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు ఎక్కడా లేరు. మూడు గ్రామాలకు ఒక అధికారి ఉండాలని జయతీఘోష్ వంటివారు సిఫార్సు చేశారు. 2,500 ఎకరాలకు ఒక అధికారి ఉండాలన్నారు. అంతే కాకుండా మూడు గ్రామాలకు ఒక అధికారి ఉండాలనే సూచనలను ప్రభుత్వం అమలు చేయడం లేదు. సంగారెడ్డిలోని రాష్ట్ర ఇంజనీరింగ్ కళాశాలలో అగ్రికల్చర్ కోర్సు చదివిన వారు ప్రతి సంవత్సరం 70, 80 మంది పట్టభద్రులవుతున్నారు. ఇప్పటివరకు 1200 మంది ఉద్యోగాలకు అర్హులుగా ఉన్నారు. కానీ ప్రభుత్వం వ్యవసాయ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం లేదు. యాంత్రికీకరణ, బింధు సేద్యం, ఫుడ్ ప్రాసెసింగ్ లాంటి వాటికి ఇంజనీర్లుగా ఉండే పిల్లలు సంగారెడ్డిలో గత వారం, పది రోజుల నుంచి నిరాహార దీక్ష చేస్తున్నారు. వారు చేస్తున్న ఆర్థనాదాలకు ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ అగ్రికల్చర్ కోర్సు చదివిన విద్యార్థులను వారి అర్హతకు తగిన పోస్టులలో నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**2.20 మ.**

గత 18 రోజులుగా సమ్మె చేస్తున్న వారిని పట్టించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 80 లక్షల గొర్రెలను పంపిణి చేస్తామని ముఖ్యమంత్రి గారు బడ్జెట్‌లో చెప్పడం సంతోషకరం, మన వాతావారణ పరిస్థితుల్లో జీవించే గొర్రెలనే పంపిణి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గతం ప్రభుత్వం హయాంలో హర్యాణ రాష్ట్రం నుంచి తీసుకువచ్చిన పాడి గేదెలు మన దగ్గర బ్రతకలేదు. మన వాతావరణానికి అనుకూలంగా ఉండే గొర్రెలను పంపిణి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గిరిజనులు వ్యవసాయానికి అనుబంధమైన పశుపోషణను కూడా చేపడుతున్నారు. కావున, వీరికి కూడా గొర్రెలను మరియు మేకలను ఇస్తామని ప్రభుత్వం చెప్పిన విధంగా తగు చర్యలు తీసుకోవాలని పభుత్వాన్ని కోరుతున్నాను. 250 డాక్టరు పోస్టులకు గాను 190 పోస్టులనే భర్తీ చేశారు, మందులు కూడా సక్రమంగా అందుబాటులో లేవు. అనేక వెటర్నరి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మా భద్రాచలం కొత్తగూడం వెటర్నరి కళాశాలలోని 9 డాక్టరు పోస్టులు, 30 సిబ్బంది, అటెండరు పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం ఒక్కో యూనిట్ గొర్రెలకు రెండు లక్షల వరకు సబ్సిడీని ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. యూనిట్‌లను సొసైటీలకే ఇచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను. 60 సంవత్సరాల వయస్సు నిబంధనను తొలగించాలని, ప్రమాదంలో చనిపోయిన గొర్రెల కాపరులకు ఆరు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను ఇవ్వాలని, ఎక్స్‌గ్రేషియాకు సంబంధించిన జీ.ఒను వెంటనే ఇచ్చి, ఇంప్లిమెంటేషన్ విషయమై తగు చర్యలు తీసుకోవాలని, హామి ఇచ్చిన దిశగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా 18 రకాల వస్తువులను పంపిణి చేయాల్సి ఉన్నప్పటికి కేవలం బియ్యం మరియు ఐదారు రకాలైన వస్తువులనే సరఫరా చేస్తున్నారు. తొమ్మిది, పది నిత్యావసర వస్తువులను అందించినట్లైతే మారుమూల ప్రాంతాల్లోని ప్రజా పంపిణి వ్యవస్థ పటిష్టమౌతుంది. అస్థవ్యస్తమైన ప్రజాపంపిణి వ్యవస్థను పటిష్టపరచాలని కోరుతున్నాను. ఏడెకరాల ఖుష్కి పొలం ఉన్నవారికి కూడా తెల్ల రేషన్ కార్డు ఇస్తామని తెలియజేయడం సంతోషకరం,

గిరిజన ప్రాంతాల్లో పదెకరాల భూమి ఉన్నప్పటికి రెండు లక్షల మేరకు కూడా ఆదాయం రాదు. వర్షాధార వ్యవసాయంపై ఆధారపడిన గ్రామీణ గిరిజనులకు పదెకరాలున్నప్పటికి సరైన ఆదాయం లేదు. భూమి ఉందన్న పేరుతో రేషన్ కార్డులు, పింఛను తీసేస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా అర్హులు రేషన్ కార్డుల కోసమై ఎదురు చూస్తున్నారు.

ప్రజల వీపులు పగులగొట్టేలా నిర్బంధాలు జరుగుతున్నాయే కానీ శాంతిభద్రతలు రక్షించే దిశగా హోం శాఖ చర్యలు లేవు. ధర్నాలు చేయడానికి వీలుగా ఉండే ధర్నాచౌక్‌లను తీసివేయడం వల్ల, ఊరికి దూరంగా ఉన్న ప్రాంతానికి లక్షల మందిని తరలించి సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. కేసులు పెడుతున్నారు, కొడుతున్నారు, ఇలాంటి నిర్బంధ పరిస్థితులు లేకుండా చూడాల్సి ఉంది. ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న హోంగార్డులను పర్మినెంట్ చేస్తామని చెప్పడం సంతోషకరం, ఆ విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నాను, అర్హులైన వారందరికి వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సిబ్బందిపైన అధికారుల వేధింపులు లేకుండా చూడాలి. జిల్లాల విభజన తరువాత జోన్ల విషయంలోనూ ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.31 జిల్లాల్లో ఐఏఎస్ అధికారులు ఉన్నప్పటికీ, మిగతా ఆఫీసు సిబ్బంది లేదు.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్**: దయచేసి పూర్తి చేయండి.

**శ్రీ సున్నం రాజయ్య**: భూ పంపిణీ అనేది కమ్యూనిస్ట్ పార్టీ సిద్ధాంతం, మూడెకరాల భూమి పంపిణీ చేస్తామని చెప్పిన కార్యక్రమాన్ని ఆచరించి చూపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రవాణ సౌకర్యాల విషయంలో గతంలో మా దగ్గర ప్రమాదం జరిగితే మంత్రి గారు వెంటనే స్పందించి తగు సహాయం చేశారు. ఆర్‌టిసి ఇంద్ర బస్సును ఆటో అధిగమించి వేగంగా ముందుకుపోతోంది. రవాణ వ్యవస్థను మెరుగు పరచాల్సి ఉంది. నాణ్యత ప్రమాణాల లేని ప్రైవేట్ బస్సుల్లో దూరప్రయాణాలు చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలాలకు, గ్రామలకు ముఖ్యమైన ప్రదేశాలకు కాలం చెల్లిన బస్సులను నడుపుతున్నారు. భద్రాచలం నుండి హైదరాబాదుకు రావడానికి బస్సు ఎక్కినట్లైతే మోతే, చివ్వలం మూల మలుపు దగ్గరకు రాగానే బస్సులు ఆగిపోతున్నాయి. బస్సులను ఆధునికీకరించాల్సిన అవసరం ఉన్నది. కొత్త బస్సులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నది.

ఎక్సైజ్ శాఖ మూడు పువ్వులు ఆరు కాయలుగా పనిచేస్తోంది. చనిపోయిన గీత కార్మికులకు ఎక్సైజ్ శాఖ ద్వారా ఆరు లక్షల పరిహారం ఇవ్వాల్సి ఉంది. తుమ్మ పుల్లయ్య అనే గిరిజనుడు భూపాలపల్లి జిల్లా మురుమురు గ్రామానికి చెందిన తాటిచెట్టు మీద నుంచి పడిపోయిన విషయాన్ని ప్రభుత్వానికి, మంత్రిగారికి విన్నవించినప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. గీత వృత్తి మీద ఆధారపడి జీవించే వారు మరణించిన సందర్భంలో వెనువెంటనే ఎక్స్‌గ్రేషియా ఇచ్చి తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. వ్యవసాయం ప్రధానమైనది. వ్యవసాయాభివృద్ధికి పరిమితులు పెంచి, తగు నిధులు పెంచాల్సిన అవసరం ఉన్నది. వ్యవసాయం మీద ఆధారపడి జీవించే వారిని అన్ని విధాల రక్షించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి, మంత్రి గారు ప్రతి మండలానికి ఒక గోదామును నిర్మించడం సంతోషకరం, వ్యవసాయాన్ని ఆధునీకరించేలా, వ్యవసాయోత్పత్తులకు తగు గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**Madam Deputy Speaker:** Reply by the Deputy Chief Minister, on behalf of the Chief Minister.

**శ్రీ కడియం శ్రీహరి:** అధ్యక్షా, వాణిజ్య పన్నుల శాఖ డిమాండ్స్ గురించి సభలో సభ్యులు లేవనెత్తిన సమస్యల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున సమాధానం చెప్పే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గడిచిన ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం తీసుకొన్న చర్యల వల్ల వాణిజ్య పన్నులు గణనీయంగా పెరిగాయని చెప్పడం నాకు సంతోషాన్ని కలిగిస్తోంది.

ఏప్రిల్ 2015 నుంచి మార్చి 2016 వరకు12.85 శాతం గ్రోత్ రేటు ఉండగా, 2016 ఏప్రిల్ నుంచి 2017 ఫిబ్రవరి వరకు, మార్చికి సంబంధించిన పూర్తి వివరాలు అందనందున, ఈ నెలకు వచ్చే ఆదాయన్ని కూడా అంచనా వేసుకుంటే 15.35 శాతం గ్రోత్ రేటు సాధిస్తామని అంచనా వేస్తున్నాము. దేశ వ్యాప్తంగా వాణిజ్య పన్నుల వసూళ్ల విభాగంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానాన్ని సాధించిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. రాష్ట్రప్రభుత్వం, వాణిజ్య పన్నుల విభాగంలో తీసుకొన్న అనేక రకాల ఇనిషియేటివ్స్ మూలంగానే ఈ గ్రోత్ రేటు సాధ్యమైందని ఈ సందర్భంగా గుర్తు

చేస్తున్నాను. గతంలో ఏదైనా సమాచారం వస్తే రివార్డుగా పది వేల రూపాయలు ఇవ్వగా, ప్రస్తుతం దానిని 50వేల రూపాయలకు పెంచడం వల్ల తద్వార అధిక సమాచారం వస్తోంది, రౌండ్ ది క్లాక్ ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేశాము, దీని ద్వారా మనకు సమాచారం వస్తున్నందున వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతోంది. సుమారు 12 కోట్ల రూపాయల ఖర్చుతో చెక్‌పోస్టులను మనం ఆధునికీకరించుకోవడం జరిగింది, సర్వైలెన్స్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసుకోవడం వల్ల ఈ గ్రోత్ సాధ్యమైందని మనవి చేస్తున్నాను.

**2.30 మ.** దానితోబాటు ట్యాక్స్ డిడక్షన్ అట్ సోర్స్‌ను కూడా అమలు చేస్తున్నాము. అన్ని కార్యక్రమాల వలన వెబ్ సర్వీసులకు కూడా ప్రొవైడ్ చేయడం వలన మన గ్రోత్ రేటు పెరిగింది. లీకేజీలను అరికట్టడానికి కూడా చాలా ప్రయత్నాలు చేశాము. ఆ ప్రయత్నాల ఫలితంగాను, మేము చేసిన ఇనీషియేటివ్స్ మూలంగా గ్రోత్ రేటును మనం సాధించగలిగాము.

కేంద్ర ప్రభుత్వం జి.ఎస్.టి.ని అమలు చేయబోతోంది. జి.ఎస్.టి. వలన కొన్ని అడ్వాంటేజెస్ ఉన్నాయి, కొన్ని డిజడ్వాంటేజస్ కూడా ఉన్నాయని అనేక సందర్భాలో రాష్ట్రప్రభుత్వం చెప్పడం జరిగింది. డిజడ్వాంటేజస్‌కి సంబంధించి అగ్రికల్చర్ ప్రొడ్యూస్ పైన పాడి మరియు ఇతర ఫుడ్‌గ్రేన్స్‌ను సివిల్ సప్లై కార్పోరేషన్‌కు మనము కొనుగోలు చేసినప్పుడు దాదాపు రూ.700కోట్ల వరకు ట్యాక్స్ వచ్చేది. సెంట్రల్ సేల్స్ ట్యాక్స్ ద్వారా సాలీనా రూ.1,157కోట్ల వరకు యావరేజ్ ట్యాక్స్ వచ్చేది. దానితోబాటు వాల్యు యాడెడ్ ట్యాక్స్‌లో కూడా 50శాతం షేర్ కేంద్ర ప్రభుత్వానికి వెళ్లే అవకాశాలు ఉన్నాయి. జి.ఎస్.టి. అమలైతే ఈ విధంగా కొన్ని డిజడ్వాంటేజస్ మనకు వస్తాయి. కాని అడ్వాంటేజెస్ ఏమంటే ప్రధానంగా సర్వీస్ ట్యాక్స్ షేర్ పెరుగుతుంది. సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్ షేర్ కూడా పెరుగుతుంది. మనకు వచ్చే నష్టం 14శాతానికి మించి ఉంటే కేంద్ర ప్రభుత్వం కంపెన్సేట్ చేస్తుందని కూడా చెప్పడం జరిగింది. To asses exactly the impact of GST మనకు లాభమా, నష్టమా అనే విషయం కరెక్ట్‌గా చెప్పాలంటే community wise rate of taxation ను కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తే తప్ప మనకు లాభం జరుగుతుందా, నష్టం జరుగుతుందా అనే విషయాన్ని ఇప్పుడే చెప్పలేము. అంచనాలను మాత్రమే గౌరవ సభ్యుల దృష్టికి తీసుకురావడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఒక్కొక్క సి.టి.ఓ. 7వేల నుండి 10వేల మంది డీలర్లను హ్యాండిల్ చేయాల్సి వస్తుందని గౌరవ సభ్యులు రామ చంద్రా రెడ్డి గారు చెప్పారు. వాస్తవంగా వెయ్యి నుండి పన్నెండు వేల డీలర్ల కంటే ఎక్కువ మందిని డీల్ చేయలేరు, వీటి సర్కిల్స్ పెంచాలని వారు చెప్పడం జరిగింది. ప్రస్తుతానికి మన వద్ద ఎనిమిది సర్కిళ్లు ఉన్నాయి. ఒక్కొక్క సర్కిల్‌లో 5వేల మంది కంటే ఎక్కువ డీలర్లు ఉన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే నార్మల్ కంటే ఈ సంఖ్య ఎక్కువనే. సర్కిల్స్‌ను పెంచే ఆలోచనలో ఉన్నాము. కాని జి.ఎస్.టి. వచ్చిన తర్వాత కమర్షియల్ ట్యాక్స్ వాళ్లు చేసే డ్యూటీలు, అసిస్టెంట్ కమీషనర్లు చేసే డ్యూటీల షేరింగ్‌లను బట్టి, సర్కిల్స్ అవసరమా, లేదా అనే విషయం డిసైడ్ చేసుకోడానికి అవకాశం ఉంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మొత్తంగా రీ-ఆర్గనైజేషన్ చేయాల్సిన అవసరం ఉంటుంది. ఒకసారి జి.ఎస్.టి ఫైనలైజ్ అయిన తర్వాత డీలర్ల సంఖ్యను బట్టి, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అసిస్టెంట్ కమీషనర్లు ఏ విధంగా పనులు షేర్ చేసుకుంటారు, రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన కమర్షియల్ ట్యాక్స్ వాళ్లు ఏ విధంగా వర్క్ షేర్ చేసుకుంటారనే అసెస్‌మెంట్ వచ్చిన తర్వాతనే సర్కిల్స్ రీ-ఆర్గనైజేషన్ చేసుకోడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

రేపు జి.ఎస్.టి. ఇంట్రడ్యూస్ అయితే సి.టి.ఓ. హ్యాండిల్ చేస్తారా, అసిస్టెంట్ కమీషనర్ సెంట్రల్ ఎక్సైజ్ వారు హ్యాండిల్ చేస్తారా అని సభ్యులు రామ చంద్రారెడ్డి గారు అడిగారు. ఇందులో మూడు కేటగిరీలు ఉన్నాయి. అవి ఏమంటే:

ఒకటి, డీలర్ల టర్నోవరు 1.5కోట్ల రూపాయలకు తక్కువగా ఉన్నట్లైతే 90శాతం డీలర్లను కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ డీల్ చేస్తుంది. 10శాతం డీలర్లను మాత్రమే సెంట్రల్ ఎక్సైజ్ అఫీషియల్స్ డీల్ చేస్తారు.

రెండవది, ఆ విధంగా కాకుండా డీలర్ల టర్నోవరు 1.5 కోట్ల రూపాయలకు ఎక్కువగా ఉన్నట్లైతే 50శాతం డీలర్లను కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ డీల్ చేస్తుంది, 50శాతం డీలర్లను ఎక్సైజ్ అఫీషియల్స్ డీల్ చేస్తారని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మూడవది, వ్యాట్ ట్రిబ్యునల్‌కి సంబంధించి అడిషనల్ బెంచ్ అవసరం ఉంది. దానిపైన నిర్ణయం తీసుకున్నారని అడిగారు. ఇప్పటికే ప్రభుత్వం ఇన్ ప్రిన్సిపుల్ డెసిషన్ తీసుకుంది. అడిషనల్ బెంచ్ కావాలని మనము ఆలోచిస్తున్నాము. అడిషనల్ బెంచ్ సెటప్ చేసే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఒక తీవ్రమైన ఆరోపణ అని అందామా లేక అవాస్తవమైన విషయమని అందామా. రూ.20కోట్లు ఎక్సైజ్ ద్వారానే వస్తుందని, ఎక్సైజ్ ద్వారానే మీ ప్రభుత్వం నడుస్తుందని సభ్యులు భట్టి విక్రమార్క గారు మాట్లాడడం జరిగింది. కానీ, అది వాస్తవము కాదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వాస్తవంగా కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా దాదాపు రూ.35వేల కోట్ల రూపాయలు కలెక్ట్ చేస్తే, అందులో లిక్కర్ మరియు పెట్రోలియం ప్రొడక్టుల అమ్మకాలు మొత్తం కలిపి దాదాపు రూ.15,600కోట్లు వస్తున్నాయి. ఈ రూ.15,600కోట్లలో రూ.7,620కోట్లు ఎక్సైజ్ నుండి వస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా మనకు ప్రస్తుతం ఉన్న 15.35 గ్రోత్ రేటు వచ్చే సంవత్సరం పెరుగుతుందని ఆశిస్తున్నాము. కానీ, జి.ఎస్.టి. వచ్చిన తర్వాత జి.ఎస్.టి. ఇంపాక్ట్ స్టేట్ కమర్షియల్ ట్యాక్స్ పైన ఏ విధంగా ఉంటుందని ఇప్పుడే చెప్పలేమని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

చాలా మంది గౌరవ సభ్యులు కట్ మోషన్స్ ఇచ్చారు. సభ్యులు ఇచ్చిన కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకుని కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన "డిమాండ్ నెంబర్ 7"ను గౌరవ సభ్యులందరూ ఆమోదించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): میڈم ڈپٹی اسپیکر! مجھے بات کرنے کا جو موقع دیا گیا اس کے لئے میں شکریہ ادا کرتا ہوں۔ ہمارے MLAs یہاں پر cut motions پر بات کئے ہیں۔ خاص طور سے ریونیو ڈپارٹمنٹ تلنگانہ بننے کے بعد بہت اچھا کام کیا۔ کئی ایک اسکیمس لاتے ہوئے غریبوں کو فائدہ پہنچانے کی کوشش کی گئی۔ اور ہمارے محترم سی ایم صاحب سب سے پہلے جو 21 نئے اضلاع بنائے گئے ہیں، اس سے administration کے لئے بہت فائدہ ہونے والا ہے۔ اس میں کوئی شک نہیں کہ ہمارے کئی MLAs بھی بات کئے جیسے سنم راجیا صاحب کہ اسٹاف کی کمی ہے۔ سی ایم صاحب نے 2,100 کا اسٹاف sanction کیا۔ وہ بہت جلد fill up کیا جائے گا۔ صاحب! نئے اضلاع بننے کے بعد، نئے منڈلس بنائے گئے اور نئے Revenue Divisions بنائے گئے۔ اسی طرح administration کو کافی سدھارا گیا۔ سی ایم صاحب نے تلنگانہ بننے کے بعد کئی ایسی اسکیمس لائے، G.O.No.58 and 59 سے رنگاریڈی اور حیدرآباد اور اطراف کے اضلاع کے لاکھوں لوگوں کو، ایک لاکھ پچیس ہزار سے زیادہ غریب لوگوں کو پٹے دئے گئے۔ اسی طرح سادہ بیع نامہ کے بارے میں صبح بھی ایک question آیا تھا، 11 لاکھ سے زیادہ اس میں applications آئے۔ اور اس پر کافی exercise کی جاری ہے۔ ہم یہی چاہتے ہیں کہ جو کسان ہیں جن کے پاس documents نہیں ہیں، اپنے گھروں میں وہ سادہ کاغذ پر property transfer کرکے possession لے کر وہ لوگ زراعت کررہے ہیں۔ نہ ان کو بینک سے لون مل سکتا، نہ ان کے پاس ٹائٹل صحیح رہتا۔ یہ پہلی حکومت ہے، حالانکہ سابقہ حکومت میں بھی یہ G.O. آیا تھا، لیکن registration کیلئے ان کو پیسے خرچ کرنا پڑ رہا تھا۔ محترم سی ایم صاحب نے بغیر کچھ پیسے خرچ کئے ان لوگوں کو ٹائٹل فراہم کررہے ہیں۔ ہمارا تمام جو Revenue staff ہے، وہ ہمیشہ welfare کے لئے بہت اچھا کام کرتا ہے۔ جتنے welfare schemes ہیں، ان پر ریونیو ہی سے خرچ کیا جاتا ہے۔ ریونیو ڈپارٹمنٹ ہی سے کام ہوتا ہے۔ اور سی ایم صاحب نے ریونیو ڈپارٹمنٹ کے administration کو سدھارنے کے لئے 21 نئے اضلاع بنانے کے بعد administration کافی سدھرا ہے۔ اسٹاف پورا ہو چکا ہے اور کچھ اسٹاف باقی ہے۔ اسٹاف اگر پورا ہو جائے گا تو اس کے بعد ہمارا ریونیو ڈپارٹمنٹ اچھے سے اچھا کام کرے گا۔ ہمارے چنا ریڈی صاحب نے بھی اس معاملہ میں توجہ دلائے ہیں، اور بہت سے لوگوں نے اچھے اچھے مشورے دئے ہیں۔ ہمارے رام چندر ریڈی صاحب بھی اچھے اچھے suggestions دئے۔ اس سے پہلے land survey کے لئے مرکزی حکومت سے بھی کچھ رقم منظور ہوئی تھی۔ آپ نے جیسے بتایا نظام اسٹیٹ کے زمانہ کا جو land survey ہے، آج بھی وہی چل رہا ہے۔ اس کے لئے مرکزی حکومت سے ہمیں 139 کروڑ sanction ہوئے، 89 کروڑ آچکے ہیں، اور اس کا کام شروع ہو چکا ہے۔ ہم تقریباً دس ہزار گاؤں کے maps بنا چکے ہیں اور ہزار، ڈیڑھ ہزار گاؤوں کے maps بننے کے بعد وہ کام شروع کردیا جائے گا۔ ایک بار اگر مکمل سروے ہو جائے گا تو ہمارے پاس ایک اچھا ریکارڈ آئے گا۔ اور ریونیو ڈپارٹمنٹ جو بھی کام کرتا ہے، جتنے welfare schemes آتے ہیں، وہ ریونیو کے ذریعہ ہوتے ہیں۔ آج ریونیو ڈپارٹمنٹ بہت اچھے سے اچھا implementation کرتے ہوئے اور نئے 21 اضلاع بننے کے بعد نئے کلکٹرس آئے ہیں، اور پہلے کے مقابلہ میں کام کا لوڈ اب تقسیم ہو چکا ہے۔ اس تقسیم سے غریب کسانوں کو، اور جہاں بھی mutations کے کام ہیں، جو بھی pending works ہیں، بہت تیزی سے سی ایم صاحب بھی ہدایت دے رہے ہیں کہ پورا pending work مکمل کیا جائے، اس لئے نئے اضلاع بنائے گئے۔ یہ G.O.No.58 and 59 سے حیدرآباد اور اطراف کے لوگوں کو بہت فائدہ پہنچا۔ جو ریونیو اضلاع بنے ہیں، وہ پچیس نئے Revenue Districts بنے ہیں۔ اس سے کافی لوگوں کو ریونیو جمع کرنے میں اور نئے 584 منڈلس ہو چکے ہیں جس سے کافی لوگوں کو منڈل میں کام کرنے میں RDOs کے لئے سہولت ہوگی۔ اور تلنگانہ میں تمام RDOs کی posting ہو چکی ہے۔ MRO کی posting کے سلسلہ میں تھوڑے لوگوں کو promotions آئے اور تھوڑے pending ہیں۔ اس پر بھی بہت جلد عمل کرتے ہوئے ریونیو ڈپارٹمنٹ اچھے سے اچھا کام کرے گا، اور جتنے بھی ہمارے ساتھی اس معاملہ میں cut motions دئے ہیں، ان سے میری گزارش ہے کہ ان کو withdraw کرتے ہوئے ہمارا بل پاس کریں۔

2.40 మ.

**శ్రీ ఈటల రాజేందర్:-** ఈ విషయాలను ఉదయం చర్చించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి బియ్యం అందిచాలన్న సంకల్పంతో ఉందే, తప్ప ఎక్కడా కూడా నిబంధనలు, ఆంక్షలు పెట్టి, కార్డులను తీసివేయాలని కానీ, ఇప్పుడు ఇస్తున్న 2కోట్ల,74లక్షల మంది కార్డులను తగ్గించాలన్న కాన్సెప్ట్ లేదు. అనేక జిల్లాల నుంచి వచ్చిన సమాచారమేమంటే, గ్రామీణ ప్రాంతాల్లో కార్డ్సును ఆరోగ్యశ్రీ కోసం, ఫీ-రీఇంబర్స్‌మెంట్ కోసం ఇతర ఇతరత్రా కార్యక్రమాలకు వినియోగిస్తూ, బియ్యం తీసుకోకపోవడం వల్ల, అవి పక్కదారి పడుతున్నాయి. ఈ విషయంలో ఎంత చేసినా కూడా బియ్యం అక్రమాలను అరికట్టలేక పోతున్నామన్న భావన ఉంది, కనుక మొత్తం కార్యక్రమాన్ని స్ట్రీమ్‌లైన్ చేసేటువంటి ప్రక్రియ తప్పకుండా కొనసాగుతుంది.

కిషన్ రెడ్డి గారు, సున్నం రాజయ్య గారు, రామచంద్రారెడ్డి గారు చెప్పినట్లు హైదరాబాద్‌లో కానీ, గిరిజన ప్రాంతాల్లో కానీ ఎక్కడెక్కడ ఇటువంటి సమస్యలున్నాయో తప్పకుండా వాటిని స్ట్రీమ్‌లైన్ చేయించే ప్రయత్నం చేస్తునాసము. ఆర్.క్రిష్ణయ్య గారు మాట్లాడుతూ, ట్యాక్సీ, ఆటోలు, ఫోర్‌వీలర్స్ కొని, గ్రామాల నుంచి పొట్ట చేతపట్టుకుని హైదరాబాద్‌కి ఎవరైతే వచ్చారో, వారు పేదవారు. అప్పులు తీసుకుని బ్రతుకున్నవారు, కనుక అటువంటి వారి విషయంలో వెయ్యి రూపాయలు ప్రాపర్టీ ట్యాక్స్ కడుతున్నారా అనే విషయాలు క్రైటీరియా కాకుండా వారికి కూడా తప్పకుండా సహాయం చేద్దాము.

గతంలో 5 కిలోలు బియ్యాన్ని అందిస్తున్న వద్ద, 6కిలోల బియ్యాన్ని ఇస్తూ క్యాప్‌ని తొలగించి, లిమిట్‌లెస్‌లో ఇస్తున్నామంటేనే పేదలకు కడుపునిండాలనే ఉద్దేశమే తప్ప మరొకటి లేదు. చింతల రామచంద్రారెడ్డి గారు సివిల్ సప్లైస్ శాఖ మొత్తం అప్పుల పాలయ్యిందని మాట్లాడారు. ఈ విషయంలో కేంద్రం ఏ కార్యక్రమానికైనా వెంటనే డబ్బును ఇవ్వదు, ఆరు మాసాల నుంచి సంవత్సరానికి ఒకసారి దశల వారీగా డబ్బులు ఇచ్చే ఆస్కారం ఉంటుంది. కేంద్రం నుంచి రూ.4వేలకోట్ల పైచిలుకు రావలసి ఉంది. రాష్ట్ర ప్రభుత్వ గోడౌన్లలో స్టాక్స్ ఉంటాయి, వాటిని రొటేట్ ప్రక్రియ ద్వారా రొటేట్ చేసుకుంటాము.

గౌరవసభ్యులు మాట్లాడుతూ, రూ.2400కోట్ల బడ్జెట్‌లో పెట్టుకుని, రూ.900కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు, అంటే బియ్యం ఇస్తున్నట్టా లేనట్టా అని అన్నారు. ప్రభుత్వానికి ఇవ్వడంలో కొంత ఇబ్బందులు ఉన్నప్పటికీ, మాకు ఓ.డి. ఉన్నందున, సివిల్‌సప్లస్ శాఖ వడ్లు కొనుగోలు చేసే ఆస్కారం ఉంటుంది. కనుక వేల కోట్ల రూపాయలు transactions ఉంటాయి. కనుక ఒక్కొక్కసారి ఓ.సి.సి పెరగడం, ఓ.సి.సి తగ్గడం ఉంటుంది, తప్ప కార్పొరేషన్ అప్పులపాలైపోతుందన్న భావన ఉండదు.

2014 సంవత్సరంలో నేను ఛార్జ్ తీసుకున్న తరువాత అనేక సమావేశాలు జరిపాము, కొన్ని విషయాలు బయటికి తెలుపలేదు, అక్రమ బియ్యం తరలింపు అరికట్టే విషయంలో టాస్క్‌ఫోర్స్ నుంచి చాలా చేశాము. గతంలో మిల్లులో వడ్లు ఇస్తే బియ్యం వాపసు ఇచ్చే పద్ధతి ఉన్నంది. కానీ గతంలో రెండు నుంచి ఐదు సంవత్సరాలు ఆ బియ్యాన్ని అమ్ముకుని బ్యాంకులకు ఎగనామాలు పెట్టిన సందర్భాలను మనం చూశాము. మొట్టమొదటగా నేను అధికారం చేపట్టిన తరువాత రైస్ మిల్లర్స్ యజమానులను పిలిపించి, దొరల్లాగా వ్యాపారం చేసుకోవాలని, ప్రతినిత్యం దొంగల్లా వ్యాపారం చేసుకోవడం మంచిది కాదని, అదే విధంగా ప్రభుత్వ పరంగా ఏమి సపోర్ట్ అందిచాలో చెప్పండి, ఆ సపోర్టును అందిస్తామని చెబుతూ, మీరు ప్రభుత్వానికి సహకరించాలని అడిగినందున, వారు కూడా కొంత సహకరించారు. మొట్టమొదటిసారి ఈ విషయాలపై పి.డి.యాక్ట్‌లను పెట్టి, తప్పు చేసిన వారిని జైలుకు పంపిన చరిత్ర ఎప్పుడూ లేదు. పేదల కోసం ఉన్న శాఖ కనుక పేదలకు ఎక్కడా కూడా ఇబ్బంది కలగకుండా కార్యక్రమాలను చేస్తున్నాము. కొన్ని అంశాల్లో ప్రజలకు కొంత ఇబ్బంది ఉందని గౌరవసభ్యులు తెలిపారో, ఆ విషయాలన్నిటినీ తూ.చ తప్పకుండా సవరించుకునేందుకు ప్రయత్నిస్తామని మనవి చేస్తున్నాను. వడ్లు కొనుగోలు చేయడానికి డబ్బు లేని సందర్భాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి. ఉన్నంతలో వడ్లను తెచ్చి రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాము. గతంలో ఐ.కె.పి కేంద్రాలకు వెళితే వారం వారం కార్డులు రాని పరిస్థితులు ఉండేవి, వాటిని ఇరవై నాలుగు గంటలు వారితో కాంటాక్ట్‌లో పెట్టుకుని, రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ రైతులు పండించిన పంట కొనుగోలు విషయంలో, పేదలకు అందించే బియ్యం విషయంలో, తెలంగాణ రాష్ట్రం మంచిగా కార్యక్రమాలను చేస్తున్నట్లు మేము భావిస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం మన ఆధార్ సీడింగ్‌ను కానీ, పర్ఫార్మెన్స్‌ను అప్పుడప్పుడు బాగా చేస్తున్నందున, వారు మనకు సపోర్టు చేస్తున్న సందర్భం ఉందని తెలియచేస్తున్నారు. హాస్టళ్లకి బియ్యాన్ని అలకేట్ చేసే విషయంలో, రాష్ట్రానికి బియ్యాన్ని అలకేట్ చేసే విషయంలో, కేంద్ర ప్రభుత్వం మనకు సపోర్ట్ చేస్తున్నందున రాబోయే కాలంలో మీ సూచనలు,

సలహాల మేరకు ఈ శాఖను మరింత గొప్పగా నడిపే విధంగా పని చేస్తుందని మనవి చేస్తూ, దీనిని ఆమోదించాలని కోరుతున్నాను.

**శ్రీ టి.పద్మారావు (అబ్కారీ శాఖ మంత్రి):–** గౌరవ వనపర్తి శాసన సభ్యులు జి.చిన్నారెడ్డి గారు రాష్ట్ర వ్యాప్తంగా బెల్లం అమ్ముతున్న వారి మీద అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని ప్రశ్న వేశారు, కానీ, తెలంగాణ రాష్ట్రమును గుడుంబా రహిత రాష్ట్రంగా తయారు చేసుకొనుటకు అక్రమ సారా తయారీదారులు, అమ్మకం దారులు మరియు సారా రవాణా దారుల మీద మాత్రమే కేసులను పెట్టడం జరుగుచున్నది. అలాగే సారా తయారీదారులకు బెల్లం అక్రమంగా సరఫరా చెస్తున్న వారి మీద మాత్రమే కేసులు పెట్టడం జరుగుచున్నది.

వనపర్తి మండలం పెద్దగూడెం తండాలో సారా కాచుకునే వారి మీద అక్రమ కేసులు మరియు ఒక మహిళపై ఎక్సైజ్ సూపరింటెండెంట్ అధికారి చెయ్యి చేసుకున్నారని ప్రశ్నించారు, తేదీ 20.2.2017నాడు పెద్దగూడెం తండా, వనపర్తి మండలంలో సారాయి తయారీ దారులపై దాడి చేసి మొత్తం ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకొని 15లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. అధికారులు ఎవరూ చెయ్యి చేసుకోవడం జరుగలేదు.

గౌరవ సభ్యులు వి.శ్రీనివాస గౌడ్ గారు ఎక్సైజ్ శాఖలో ప్రభుత్వ వాహనాల కల్పన, ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవన నిర్మాణాల గురించి అడిగారు, అబ్కారీ శాఖలో ప్రభుత్వ వాహనాలు కల్పించుట కోసం ప్రతిపాదనలు సమర్పించడం జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలు, అబ్కారీ స్టేషన్ల శాశ్వత భవన నిర్మాణం గురించి 19 స్టేషన్ల కోసం ప్రభుత్వమునకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగింది. మిగిలిన స్టేషన్ల భవనాల స్థలాల గుర్తింపు కోసం రెవెన్యూ శాఖతో సంప్రదింపులు జరుపుచున్నది.

సారాయి మానివేత దారులకు భృతి కల్పించాలని కోరారు, అక్రమ సారాయి తయారీ, అమ్మకం, రవాణా మానివేసిన వారిని రాష్ట్రవ్యాప్తంగా 7,886 మందిని గుర్తించి పునరావాసం కల్పించుటకు రూ.157.72కోట్లతో ప్యాకేజీ తయారు చేయడం జరిగింది. త్వరలోనే జిల్లా కలెక్టర్లందరికి తగిన ఆదేశాలిచ్చి దానిని అమలుచేయడం జరుగుతుంది.

తాటిచెట్టు/ఈతచెట్టు పై నుండి క్రింద పడి మరణించిన వారి కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించమని అడిగారు, తాటిచెట్టు/ఈతచెట్టు గీత కార్మికులు చెట్టుపై నుండి క్రింద పడి మరణించినచో వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయలు చెల్లించుటకు ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే దాన్ని అమలు చేయడం జరుగుతుంది.

"నీరా" ని ప్రవేశ పెడతారా అని అడిగారు, నీరాను ప్రవేశ పెట్టుటకు అబ్కారీ శాఖ పంపిన ప్రతిపాదనలు ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

మద్యం పాలసీ యందు గౌడ వృత్తిదారలకు 40శాతం రిజర్వేన్ కల్పిస్తారా అని అడిగారు, రాబోవు మద్యం పాలసీ యందు సాధ్యాసాధ్యాలు పరిశీలించి తగిన విధముగా చర్య తీసుకోవడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు ఎమ్.ఐ.ఎమ్ సభ్యులు పాషా ఖాద్రీగారు పాత హైదరాబాద్ నగరము యందు మజీద్, దేవాలయం, చర్చి ప్రాంతములలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయకుండా అలాగే రూల్స్‌నకు విరుద్ధంగా పాత బస్తీ యందు, రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ ప్రక్కన ఉన్న మద్యం దుకాణాలు ఎత్తివేయాలని కోరారు, తెలంగాణ అబ్కారీ చట్టము 1968, రూల్ 25 ప్రకారం మద్యం దుకాణాల ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఒకవేళ రూల్స్‌నకు విరుద్ధంగా మద్యం దుకాణములు ఉన్నట్లైతే వాటిని పరిశీలించి ఎత్తివేయడం జరుగుతుంది.

**2.50 మ.** చింతల రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ, బంగారు తెలంగాణ అంటూ తెలంగాణ రాష్ట్రమును మద్యపు తెలంగాణగా మారుస్తున్నారన్నారు. బడ్జెట్‌లో పొందుపర్చిన ఆదాయపు వివరాలు ఒక అంచనా మాత్రమే. దానిని వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా, బడ్జెట్‌లో గత సంవత్సరం వచ్చిన ఆదాయానికి అనుగుణంగా ఈ సంవత్సరం బడ్జెట్‌లో పొందుపర్చడం జరిగింది. గౌరవ సభ్యులు ఆర్.కృష్ణయ్యగారు మాట్లాడుతూ, బెల్టుషాపులను నియంత్రించి కల్లు అమ్మకాలను ప్రోత్సహించాలని, నీరాను ప్రవేశ పెట్టాలని కోరారు. ఈత చెట్లు, తాటి చెట్లు నరికి వేతను అరికట్టే చట్టం మీద ప్రజలకు అవగాహన కల్పించాలని, తాటిచెట్లు, ఈతచెట్లు ఎక్కె యంత్రాలపై రిసెర్చ్ జరిపి యంత్రాలను కనుగొనాలని కోరారు. వైన్స్ పాలసీ యందు గీతకార్మికులకు 70శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వంలో మద్యను అమ్మకాలు చట్ట ప్రకారం మాత్రమే జరుగుతున్నాయి. ఎక్కడైన బెల్టుషాపులు ఉన్నట్లయితే కేసులు నమోదు చేయడం జరుగుతుంది. గత సంవత్సరంలో 2663 కేసులు నమోదు చేయడం జరిగింది. కల్లు, నీరాను

ప్రోత్సహించుటకు ఒక పాలసీని రూపొందించడానికి ప్రభుత్వం పరిశీలన చేస్తున్నది. ఈత చెట్లు, తాటి చెట్లు నరికి వేత గురించి చట్టం రూపొందించడం జరిగింది. ఎక్కడైన నరికి వేతలు జరిగినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గీత కార్మికులు చెట్టుపై నుండి పడిపోకుండా ఈత చెట్లు, తాటి చెట్లు ఎక్కె యంత్రాలను గీత కార్మికులకు ఇవ్వడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్నది. దానిలో భాగముగానే కోయం బత్తూరు, కేరళలో ఉన్న యంత్రాలను, సప్లయి చేసే సంస్థలతో సంప్రదింపులు జరుగుచున్నాయి. త్వరలోనే నిర్ణయం తీసుకుంటాము.

ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 54.84లక్షల తాటి, ఈత చెట్లను నాటడం జరిగింది.. 2017-18 సంవత్సరానికి గాను రెండు కోట్ల మొక్కలను నాటడం జరిగింది. రాబోవు వైన్స్ పాలసీ యందు గౌడ కులస్తులకు రిజర్వేషన్ కల్పించడం గురించి సాధ్యాసాధ్యాలు పరిశీలించి తగిన విధంగా చర్యలు తీసుకొంటాము. గీత కార్పొరేషన్ ప్రస్తుతం బీ.సి. కార్పొరేషన్ పరిధిలో ఉన్నది. దాని యొక్క బడ్జెట్‌ను పెంచడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

సభ్యులు మల్లుభట్టి విక్రమార్కగారు మాట్లాడుతూ, రాష్ట్రములో విచ్చల విడిగా బార్లు, మైక్రో బివరేజస్, లిక్కర్ మాల్స్‌లకు లైసెన్సులు ఇస్తున్నారని, విచ్చల విడిగా బెల్టు షాపులు నడుస్తున్నాయని అన్నారు. రాష్ట్రప్రభుత్వం 2011జనాభా లెక్కల ప్రకారం జి.ఓ.ఎం.ఎస్.నెం.211ప్రకారం బార్లకు లైసెన్సులు ఇవ్వడం జరుగుతున్నది. 2003 సంవత్సరంలో 2,216 మద్యం దుకాణాలు ఉన్నాయి. 2016 సంవత్సరంలో 2,114షాపులకు మాత్రమే లైసెన్సులు ఇవ్వడం జరిగినది. మద్యం షాపుల సంఖ్య ఎక్కడ పెంచడం జరగలేదు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన కర్ణాటక, బెంగళూరు నగరంలో 20 మైక్రో బివరేజస్ ఉంటే, హైదరాబాద్ మహానగరంలో కోటి జనాభాకి ఆరు మైక్రో బివరేజస్ మాత్రమే ఇవ్వడం జరిగింది.

గౌరవ సభ్యులు సున్నంరాజయ్య మాట్లాడుతూ, కల్లుగీత కార్మికులు చెట్టుపై నుండి మరణించినచో వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించడం లేదని అన్నారు. అలాగే స్థానిక ప్రజలకు లైసెన్సులు మంజూరు చేయాలని అడిగారు. తాటి చెట్టుపై నుండి పడి మరణించి, శాశ్వత వికలాంగులైన వారికి ఎక్స్‌గ్రేషియా 5లక్షలు చెల్లించుటకు నిర్ణయించాము. త్వరలోనే అమలు చేయడం జరుగుతుంది. ఏజెన్సీ ప్రాంతములో కల్లుగీత లైసెన్సులు స్థానిక గిరిజనులకు తెలంగాణ కల్లుగీత రూల్స్ 2007ప్రకార రూల్ నెం 3(9) ద్వారా ఇవ్వడం జరుగుతుంది. ఇతర కులస్తులకు ఇవ్వడం సాధ్యం కాదు. ఏజెన్సీ ప్రాంతములో కేంద్ర చట్టం 1/70 ప్రకారం భూమి మీద హక్కు స్థానిక గిరిజనులకు మాత్రమే ఉంటుంది.

చివరగా సభ్యులు ఇచ్చిన కట్‌మోషన్స్ విత్‌డ్రా చేసుకొని ఎక్సైజ్ డిమాండ్‌ను ఆమోదించాల్సిందిగా మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

**శ్రీ పి.మహేందర్ రెడ్డి (రవాణా శాఖ మంత్రి):-** అధ్యక్షా, జాతీయ రహదారులపై మద్యం సేవించి ప్రమాదాలు జరుగుతున్నాయని, వారిపైన ఏమైన క్రిమినల్‌కేసులు పెట్టారా అని చింతల రామచంద్రారెడ్డిగారు అడిగారు. పోలీసుశాఖ, రవాణ శాఖ రెండు కలిసి, ఎవరైతే మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారో వారి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గ్రేటర్ హైదరాబాద్‌లో బస్సులు చాలా ఉన్నప్పటికి ఎందుకు నడపడం లేదని వారు అడిగారు. కోడ్ ఉన్నందున బస్సులు వచ్చాయి. కోడ్ అయిపోగానే గౌరవ ముఖ్యమంత్రిగారి చేతి మీద బస్సులు, మినీ బస్సులు కూడా నడుపుతాము. కృష్ణయ్యగారు మాట్లాడుతూ, ప్రతి గ్రామానికి బస్సులు నడపాలని కోరారు. ఇంకా 1300గ్రామాలకు ఇంత వరకు బస్సు సౌకర్యాలు లేదు. ఈ మధ్య కాలంలో అన్ని చోట్ల ఆర్.అండ్.బి రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్లు వేస్తున్నారు. త్వరలోనే అన్ని గ్రామాలకు బస్సులు నడుపుతాము. ఆటోలు, జీపుల వల్ల ప్రమాదాలు జరిగి పేదవాళ్లు చనిపోతున్నారని సభ్యులు చెప్పారు. ఎక్కడైతే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయో అక్కడ బస్సుల్లో పోవడమే క్షేమంగా ఉంటుంది, కాబట్టి బస్సులు అన్నీ గ్రామాలకు నడిపినట్లయితే ప్రమాదాలు కూడా తగ్గుతాయి.

భట్టి విక్రమార్కగారు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆర్.టి.సి. ల్యాండ్లలో సినిమా టియోటర్లు పెడతారా అని అడిగారు. వీటిని టెండర్ల ద్వారా పెడతాము. దానికి తోడుగా పెట్రోల పంపు పెట్టుకుంటామని కొంత మంది అడిగారు. ఈ ప్రాసెస్ కూడా టెండర్ ప్రక్రియ ద్వారానే జరుగుతుంది. ప్రమాదాలను అరికట్టడానికి డ్రైవర్లకు ఏమైనా శిక్షణ ఇస్తారా అని అడిగారు. సిరిసిల్లలో 18కోట్లతో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాము. సున్నం రాజయ్యగారు అడిగినట్లుగా పాత బస్సులు ఎక్కువగా ఉన్నాయి. కొత్త బస్సులు నడుపుతారా అని అడిగారు. 1600 కొత్త బస్సును తీసుకోవడం జరుగుతుంది. 500 బస్సులు ముందుగా రిలీజ్‌చేయడం జరిగింది. త్వరలోనే అన్ని కొత్త బస్సులు తీసుకొని పాత బస్సులను తీసివేస్తాము. ఆర్.టి.సిలో ప్రమాదాలు జరిగినప్పుడు చనిపోతే, దెబ్బలు తగిలితే ఏమైనా ఎక్స్‌గ్రేషియా

ప్రకటిస్తారా అని అడిగారు. ఖమ్మంలో ప్రమాదం జరిగినప్పుడు నేను అక్కడకు వెళ్లి ఆ కుటుంబాలను ఆదుకోవడం జరిగింది. ఎక్కడైన ప్రమాదాలు జరిగి చనిపోతే, దెబ్బలు తగిలితే ఆ కుటుంబాలను తప్పకుండా ఆదుకుంటాము. పాషాఖాద్రిగారు మాట్లాడుతూ, పాత బస్తీలో మినీ బస్సులు, దానితోపాటు బస్సు షెల్టర్లు కావాలని అడిగారు. బస్సు షెల్టర్లు గ్రేటర్ హైద్రాబాద్ పరిధిలోకి వస్తాయి కాబట్టి మున్సిపల్ మంత్రిగారికి ఈ విషయాన్ని తెలియజేస్తాను.

రవాణా శాఖ డిమాండ్‌ను సభ ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్శింహారెడ్డి (హోం శాఖ మంత్రి):–** అధ్యక్షా, హోం శాఖ డిమాండ్‌పై శ్రీనివాస్‌గౌడ్‌గారు, చాలా బాగా మాట్లాడారు. మంచిగా పని చేస్తుందని వారు ప్రసంశించారు. ప్రభుత్వం పోలీస్‌శాఖను ఆధునికీకరించడానికి, పటిష్టపరచడానికి అనేక చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలో ప్రపంచస్థాయి పోలీస్ సేవలు అందించడానికి, హైదరాబాద్‌ను సేఫ్, స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దే ప్రధాన లక్ష్యంతో బడ్జెట్ కేటాయింపులు జరుపుతున్నాము. నేరాల నివారణకు విజిబుల్ పోలీసింగ్ సమర్థంగా పని చేయాలి. అలాగే, నేరం జరిగిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకోగలగాలి, కాబట్టి మొబిలిటి చాలా అవసరం. ఈ ఉద్దేశంతో, వివిధ ఉపకరణాలతో ఆధునిక సాంకేతికతతో కూడిన బ్రాండెడ్ వాహనాలు, బ్లూ కోల్ట్‌మోటార్ సైకిళ్ల రాష్ట్రం ఆవిర్భావం అయిన వెంటనే కొని హైదరాబాద్, సైబరాబాద్‌లలో కేటాయించడం జరిగింది. వెనువెంటనే, రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్‌కు వాహనాలు కేటాయించడం జరిగింది. డయల్ 100 కంట్రోల్ రూంతో అనుసంధానం చేయడం జరిగింది. ఆర్గనైజ్డ్ నేరాల అదుపు మరియు ట్రాఫిక్ నిర్వహణ కొరకు టెక్నికల్ బ్యాక్ బోన్ మరియు ఐటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉపయోగిస్తున్నాము. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌లో దేశంలో మొదట్టమొదటిసారిగా హైదరాబాద్, సైబరాబాద్‌లలో క్యాష్‌లెస్ ఈ–చలాన్ల ఆన్‌లైన్ పద్ధతిని ప్రవేశపెట్టాము. దీని వల్ల అనేక లాభాలు ఉన్నాయి. ఇది నేర పరిశోధనలో కూడా ఉపయోగపడుతుంది. పారదర్శకత కొరకు సిబ్బందికి బాడీ వార్న్ కెమెరాలు ప్రవేశపెట్టాము. ట్రాఫిక్ పోలీసులకు 30శాతం అలవెన్స్ ఇస్తున్నాము. హైదరాబాద్ సైబరాబాద్‌లో పూర్తిగా వీడియో అనలిటిక్స్‌తో కూడి ఫైబర్–లైన్ నెట్–వర్క్‌తో కమాండ్ సెంటర్‌కి కనెక్ట్ చేస్తూ సి.సి.టి.వి నిఘా సిస్టం ఏర్పాటు చేస్తున్నాము. మొత్తం సిటీలో లక్ష సి.సి.టి.వి కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాము. అంతే కాకుండా, పబ్లిక్ సేఫ్టీ మెజర్స్ ఎన్–ఫోర్సుమెంట్ యాక్ట్ ప్రకారం కమ్యూనిటీ సి.సి.టి.వి ప్రాజెక్ట్ కూడా మొదలుపెట్టాము.

**3.00 మ.** 350 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో, అత్యంత అధునాతన ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ మరియు కంట్రోల్ సెంటర్‌ను మరియు సిటీ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయాన్ని బంజారా హిల్స్‌లో నిర్మిస్తున్నాము.

ఈ కమాండ్ సెంటర్‌లో రాష్ట్రం మొత్తం ట్రాఫిక్ వ్యవస్థ అనుసంధానం చేయబడుతుంది. క్రైమ్ మరియు క్రిమినల్స్ ఇంటిగ్రేటెడ్ డాటాబేస్, ఇంటిగ్రేటెడ్ ఇంటలిజెన్స్ వ్యవస్థ, అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ వ్యవస్థ, ప్రపంచ శ్రేణి సాంకేతికత కలిగి ఉంటుంది. ఇరవై నాలుగు నెలల్లో నిర్మాణం పూర్తి అయ్యేటట్లు చూస్తున్నాము.

పోలీస్ సర్టిఫికేట్‌లు పొందుటకు, పోయిన వస్తువుల, డాక్యుమెంట్‌ల కేసుల కొరకు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ మరియు పౌరులకు మరింత సులువుగా పోలీసు సేవలు అందించేందుకు ఐ.టి. ఆధారిత ఆప్స్ ప్రవేశ పెట్టాము.

హైదరాబాద్ సైబరాబాద్‌లలో పోలీస్ స్టేషన్ బిల్డింగులు రిసెప్షన్ ఏరియా ఇతర సదుపాయాలు ఉండేటట్లు అప్‌గ్రేడ్ చేయుటకు, అవసరమైన చోట నూతనంగా భవనాలు నిర్మించుట జరుగుతోంది. అవసరాలకు అనుగుణంగా వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, రామగుండం, సిద్ధిపేట, ఖమ్మం లలో కొత్త పోలీస్ కమీషనరేట్లను ఏర్పాటు చేశాము. సైబరాబాద్ కమీషనరేట్‌ను రాచకొండ–సైబరాబాద్ అనే రెండు కమీషనరేట్లుగా విభజించాము.

పోలీస్ స్టేషన్, పోలీస్ ఆఫీసులు, ఇతర భవనాల కొరకు, బ్యారక్ ల నిర్మాణానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల నిరోధానికి, నేర పరిశోధనకు, సైబర్ నేరాల అదుపు కొరకు పోలీస్ శాఖ కు సిబ్బందికి కావాల్సిన ఆధునిక వస్తు సామగ్రిని, గ్యాడ్జెట్లు సమకూర్చడం జరిగింది.

మెరుగైన సేవల కొరకు, ప్రతి పోలీస్ స్టేషన్‌కు నిధులు కేటాయిస్తున్నాము. సిటీ లోని ప్రతి పోలీస్ స్టేషన్‌కు నెలకు డెబ్భై ఐదు వేలు, టౌన్ పోలీస్ స్టేషన్ ఒక దానికి నెలకు యాభై వేలు, రూరల్ పోలీస్ స్టేషన్‌కు ఒక దానికి ఇరవై ఐదు వేలు కేటాయిస్తున్నాము. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ప్రవేశపెట్టాము. పోలీస్ స్టేషన్‌లు పౌరులతో స్నేహపూర్వకంగా ఉండేటట్లు చూస్తున్నాము. ప్రతి పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ ఆఫీస్‌ను ఆధునీకరించి స్టేషన్‌కు వచ్చే పౌరులతో సమన్వయం

పెంపొందించేలా చూస్తున్నాము. సిబ్బందికి ఈ విషయంలో ట్రైనింగ్ ఇస్తున్నాము.

మహిళా పోలీస్ స్టేషన్లలో కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాము. ప్రతి పోలీస్ స్టేషన్‌లో విమెన్ హెల్ప్ డెస్క్‌లు, మహిళలచే నడుపబడే రిసెప్షన్ సెంటర్, ప్రొఫెషనల్ కౌన్సిలర్‌లు, లీగల్ అడ్వైజర్‌లతో కూడిన కౌన్సిలింగ్ సెంటర్ కొరకు ఏర్పాట్లు చేస్తున్నాము. ప్రభుత్వం హైదరాబాద్, సైబరాబాద్‌లలో మహిళల పట్ల వేదింపులకు వ్యతిరేకంగా " షీ" టీం లను ఏర్పాటు చేయడం జరిగింది. వీటిని రాష్ట్రంలోని ఇతర టౌన్‌లకు నగరాలకు విస్తరించడం జరుగుతోంది.

పోలీస్ అకాడమీ, పోలీస్ ట్రైనింగ్ సెంటర్లలో, డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్లలో ట్రైనింగ్ సదుపాయాలను అప్‌గ్రేడ్ చేస్తున్నాము.

ఉగ్రవాదుల, తీవ్రవాదుల అసాంఘిక శక్తుల చర్యలలో చనిపోయిన, గాయపడిన పోలీస్ ఆఫీసర్లకు, సిబ్బందికి ఇస్తున్న ఎక్స్-గ్రేషియాను దేశంలోనే ఎక్కడా లేని వధంగా గణనీయంగా పెంచడమే కాకుండా, వారి కుటుంబాలకు హౌసింగ్, విద్య లాస్ట్ పే-పెన్షన్ ఇతర సదుపాయాలు కల్పిస్తున్నాము. ఇట్టి విషయంలో హోం గార్డ్‌లకు కూడా ఎక్స్-గ్రేషియా చెల్లింపు కొరకు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఉత్కృష్ట సేవలు అందించిన పోలీస్ సిబ్బందికి, ఆఫీసర్‌లకు ప్రతి సంవత్సరం ఇరవై మందికి ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల పారితోషికంతో కూడిన ఛీఫ్ మినిస్టర్ మెడల్ ఇస్తున్నాము. ఈ పారితోషికం దేశం లోనే ప్రప్రథమం, గరిష్టం.

పోలీస్ పోస్టుల భర్తీ విషయంలో ఇప్పటికే 1,500 పోలీస్ కానిస్టేబుళ్ల మరియు 539 ఎస్సైల రిక్రూట్‌మెంట్ చేపట్టాము. ఈ ప్రక్రియ పూర్తి కావొచ్చింది. త్వరలో సెలెక్ట్ అయిన వారిని ట్రైనింగ్‌కు పంపుతాము. ప్రప్రధమంగా సివిల్ పోలీస్ ఫోర్సులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను ప్రవేశపెట్టి అమలు చేశాము.

ఎస్సై పోస్టులకు గరిష్ట వయోపరిమితి 4 సంవత్సరాలు పెంచాము. (మొదట 3 సంవత్సరాలు ఇచ్చాము. తరువాత, వివిధ విద్యార్థి సంఘాల విజ్ఞప్తి ప్రకారం, వయసు లెక్క ప్రకారం ఈ సంవత్సరం జూలై ఒకటవ తేదీని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉన్న కారణంగా, నిరుద్యోగులకి ఇబ్బంది కలుగకుండా మరొక సంవత్సరం పెంచాము). కానిస్టేబుల్ పోస్టులకు గరిష్ట వయోపరిమితి 3 సంవత్సరాలకు పెంచాము.

జిల్లాల పునర్విభజన నేపధ్యంలో, కొత్త సర్కిళ్లు, పోలీస్ స్టేషన్‌లు, సబ్ డివిజన్ ఆఫీసులు ఏర్పాటు చేశాము. శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయి. అన్ని పండుగలు, పర్వదినాలు అనగా బోనాలు, వినాయక చవితి, రంజాన్, బతుకమ్మ మొదలైనవి ప్రశాంతంగా జరిగేటట్లు అన్ని చర్యలు తీసుకొని నిర్వహించాము. అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపాము. అవసరమైన చోట అనేక మందిపై పి.డి. చట్టం ప్రయోగించాము. ప్రతి నియోజక వర్గానికి ఒక ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నాము. అగ్ని ప్రమాదాలలో ప్రాణ ధన నష్టం తగ్గించడానికి ద్విచక్ర ఫైర్ టెండర్లను ప్రవేశ పెట్టాము. ఫైర్ అవుట్ పోస్టులను పూర్తి స్థాయి ఫైర్ స్టేషన్లు గా మారుస్తున్నాము.

జైళ్ల శాఖలో అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టాము. నిరక్షరాస్యులయిన ఖైదీలను అక్షరాస్యులుగా మారుస్తున్నాము. జైళ్లలో పరిశ్రమలను ఆధునీకరిస్తున్నాము. పెట్రోల్ బంకులు విజయవంతంగా నిర్వహిస్తున్నాము. దీనిపై సర్వత్రా హర్షం వ్యక్తమౌతోంది.

సైనిక వెల్ఫేర్ శాఖను పూర్తిగా ఆధునీకరిస్తున్నాము. వీరి కోసం తీసుకున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను గౌరవ ముఖ్యమంత్రి గారు సభకు ఇప్పటికే తెలియజేశారు.

హాకర్స్‌ను, ఫుట్ పాత్ మీద ఉండేవారిని చాలా ఇబ్బంది పెడతున్నారనీ, జైళ్లకు కూడా పంపిస్తున్నారనీ ఎమ్.ఎల్.ఏ ఖాద్రీ సాబ్ చెప్పారు. పోలీస్ అధికారులను కమీషనర్‌ను అందరినీ పిలిపించి మాట్లాడాము. వారి మీద ఎలాంటి నేరాలు మోపి జైళ్లకు పంపుతూ ఇబ్బంది పెట్టకుండా మానవతా దృక్పథంతో ఉండాలని వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. త్వరలో హైదరాబాద్ ఎమ్.ఎల్.ఏ.లు మరియు కమీషనర్ ట్రాఫిక్ పోలీస్ కమీషనర్‌తో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాము. బీదవారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

దురదృష్టవశాత్తు ఇటీవల ఎస్.ఐ. స్థాయిలోని పోలీస్ అధికారులు ఆత్మహత్యలు చేసుకొని మరణించిన సంఘటనలు కొన్ని జరిగాయి. ప్రాథమికంగా ఈ సంఘటనల వెనుక వారి, వారి వ్యక్తిగత కారణాలు ఉన్నప్పటికీ, ఇట్టి మరణాలు ఎందుకు జరుగుతున్నాయనే విషయంపై ప్రత్యేకమైన దృష్టి సారించి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు నివారించడానికి చర్యలు చేపట్టాము. దీనిపైన పూర్తిగా సమగ్రంగా విచారణ జరిపి పోలీస్

సిబ్బందికి మనో ధైర్యాన్ని పెంచడానికి వారికి ట్రైనింగ్ ఇస్తున్నాము. ఆత్మహత్యలకు పాల్పడకుండా చూసే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయని విచారణ చేసి సమగ్రమైన న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

గౌరవ సభ్యులు చాలా మంది కట్ మోషన్స్ ఇచ్చారు, వాటన్నింటిని విత్‌డ్రా చేసుకుని హోం డిపార్ట్‌మెంట్ డిమాండ్‌ను ఆమోదించాలని కోరుతున్నాము. 60 సంవత్సరాల తరువాత మొదటిసారి ఈ రెండున్నర సంవత్సరాల్లో ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసు వారు చాలా ప్రశాంతంగా తమ విధులను నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ ప్రభుత్వ పోలీసు సిబ్బందిని ప్రశంసిస్తోంది. కాబట్టి గౌరవ సభ్యులు కట్ మోషన్స్‌ను విత్ డ్రా చేసుకొని మా పద్దులను శాంక్షన్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

**3.10 మ.** కట్ మోషన్స్ విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే 60 సంవత్సరాల తరువాత మొదటిసారి ఈ రెండున్నర మూడు సంవత్సరాలలో ఎక్కడ ఏ సంఘటన జరగకుండా చాలా ప్రశాంతంగా ఉంది. పోలీసులు అనుసస్తున్న విధానాలను కేంద్ర ప్రభుత్వం కూడా ప్రశంసిస్తోంది. తెలంగాణ పోలీస్ అంటే నెంబర్ - 1 పోలీస్ అనే విధంగా రాణిస్తున్నారు. కాబట్టి ఈ కట్‌మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని మా పద్దులను శాంక్షన్ చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ టి. శ్రీనివాస యాదవ్ (పశుసంవర్థక శాఖ మంత్రి):-** అధ్యక్షా, గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు, గీతారెడ్డిగారు, రామ చంద్రారెడ్డిగారు, రాజయ్యగారు, కృష్ణయ్యగారు డిమాండ్స్ మీద తమ అమూల్యమైన సూచనలు సభ దృష్టికి తెచ్చారు. 60 సంవత్సరాల సుధీర్ఘ చరిత్రలో ఈ వర్గాలకు ఏనాడు న్యాయం జరగలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత మన గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో ఒక స్వాతంత్ర్యం వచ్చిన విధంగా బలహీన వర్గాల వారు ఫీల్ అవుతున్నారు.

వెటర్నరీ డాక్టర్స్ రిక్రూట్‌మెంట్ విషయంలో వేకెన్సీస్ ఉన్నాయన్న విషయం గౌరవ సభ్యులు చెప్పారు. మొదటిసారి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా 161 ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఖాళీలున్నటువంటి వాటిని పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని చూస్తోంది. ఆయా వర్గాలకు కేటాయింపులు పెద్దయెత్తున చేశాము. దీన్ని దృష్టిలో ఉంచుకొని కొత్త పోస్ట్‌లు క్రియేట్ చేయాలనే ఉద్దేశ్యముతో ప్రభుత్వం ఉందని సభ దృష్టికి తెస్తున్నాను. మొత్తం 489 ఖాళీలుంటే, వాటిని త్వరితగతిన పూర్తి చేయడానికి మనం కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. గడచిన రెండున్నర సంవత్సరాల నుండి వైద్యశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా, పశువులకు సంబంధించి, గొర్రెలకు, మేకలకు ప్రభుత్వం ఇచ్చే సదుపాయాలు కల్పిస్తోంది. అంతేకాక గోపాలమిత్ర సేవలను ఉపయోగించుకుంటున్నాము. భారతదేశంలో ఎన్నడూ లేని విధంగా రాబోవు కాలంలో 100 మొబైల్ వెహికిల్స్‌ను ఇస్తున్నాము. మే నెలలో వస్తున్నాయి. మొబైల్ వెహికిల్ అంటే సంచార వైద్యశాలలో డాక్టర్, కాంపౌండర్, మెడిసిన్‌లను రైతులున్న చోటకు వెళ్లి సర్వీస్ చేయాలని సంకల్పంతో మనం ఆర్డర్ చేయడం జరిగింది. పశువైద్య కళాశాలలకు కూడా మనం రూ.25కోట్ల బడ్జెట్ ఏర్పాటు చేయడం జరిగింది.

కల్తీ పాల గురించి హెల్త్ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడాము. వారు కూడా యాక్షన్ తీసుకుంటున్నారని సభకు తెలియ చేస్తున్నాను. పశువులకు గాలికుంటు వ్యాధి, బ్లూటంగ్ వ్యాధులు వస్తున్నటువంటి సందర్భాన్ని దృష్టిలో ఉంచుకొని మన ప్రభుత్వం వచ్చిన తరువాత సంవత్సరానికి రెండు సార్లు టీకాలు వేస్తున్నామని తెలియ చేస్తున్నాను. గాలికుంటు వ్యాధి అనేక సంవత్సరాల నుండి వస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో ఆ వ్యాధి లేకుండా చూడాలని ఒక దృఢ సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోంది. రూ.1.40కోటి రూపాయలు బడ్జెట్‌లో పెట్టుకున్నాము. గడిచిన రెండున్నర సంవత్సరాల నుండి ఎప్పటికప్పుడుబు మానిటరింగ్ చేస్తున్నారు. అవేర్‌నెస్ కోసం ట్రెయినింగ్ క్యాంప్స్ ఏర్పాటు చేసి ప్రజలలో అవేర్‌నెస్ కల్పించడానికి 6251 ఆరోగ్య పరిరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసిన విషయం సభకు తెలియ చేస్తున్నాను. వైద్యశాలలకు తగినంతగా పొదుగువాపు, పాము, కుక్కకాటు వ్యాక్సిన్‌ల విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని తెలియచేస్తున్నాను. మనకు ఐబిఆర్ఐ లైసెన్స్ లేకున్నా ఆల్టర్‌నేటివ్ ఎలా చేస్తే బాగుంటుందనే దాని మీద శ్రద్ధ పెడుతున్నాము.

రాష్ట్రంలో వ్యవసాయం అతి పెద్ద డిపార్ట్‌మెంట్. దానికి అనుసంధానంగా ఉన్న ఈ డిపార్ట్‌మెంట్ 60 సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకోలేక పోయింది. గతంలో రాజకీయ వ్యవస్థలో ఉన్న రాజకీయ నాయకులు, గతంలో ఉన్న ప్రభుత్వాలు రాజకీయ పార్టీలపొలిటికల్ కంపల్షన్ ఉంటే ఎవరికైనా పోర్ట్‌ఫోలియో ఇవ్వాలంటే ఈ శాఖను ఇచ్చేవారు. దీనికి బడ్జెట్ ఉండదు, దీనికి గురించి

పట్టించుకొనేవారు లేరు. నిండు శాసనసభలో చేపల గురించి, గొర్రెల గురించి ప్రతి ఒక్కరూ మాట్లాడుకునే అవకాశం రావడం జరిగింది. సమావేశాలలో కూడా చేపలు, గొర్రెల గురించి మాట్లాడే పరిస్థితి వచ్చిందంటే బయట ఈ కులాలకు చెందిన వారు తమకు ఇప్పుడు స్వాతంత్ర్యం వచ్చిందన్నట్టుగా సంతోషపడుతున్నారు. చాలామంది సభ్యులు ఎక్కడ ఎవరు మాట్లాడినా చేపలు, గొర్రెల గురించి మాట్లాడుతుంటే, మా ప్రభుత్వానికి అంతకంటే గర్వకారణం ఇంకొకటి ఉండదు. అదే విధంగా రూ.4వేల కోట్లతో ఏ విధంగా చేస్తారనే ఆలోచనను గౌరవ సభ్యులు ప్రశ్నోత్తరాల సమయంలో, బడ్జెట్‌లో, పద్దుల మీద మాట్లాడారు. ప్రభుత్వం పకడ్బందీగా ప్లాన్ చేస్తోంది.

మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి ఆంధ్రప్రదేశ్, కర్నాటక వేరే ప్రాంతాల నుండి ఇప్పటికే ఆరు రాష్ట్రాలకు మన అధికారులను మరియు మన టీమ్‌లను పంపించాము. అధికారులతోపాటు ఆయా సంఘాలకు సంబంధించిన ప్రతినిధులను పంపించాము. ఎందుకంటే ఏ గొర్రెలు కొంటే బాగుంటుందని, మన వాతావరణానికి అనుకూలంగా ఉండే విధంగా, ఇప్పటికే మనకున్న దక్కన్ బ్రీడ్స్, నెల్లూర్ బ్రాండ్స్ అయితే బాగుంటాయనే ఆలోచనతో ఉన్నాము. ఇవి అందుబాటులో ఉంటాయా అనే అనుమానాలు చాలామంది మిత్రులు వ్యక్తం చేశారు. 84 లక్షల గొర్రెలు రెండు సంవత్సరాలలో తీసుకురావాలి. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం పకడ్బందీగా ఒక ప్రణాళికతో ముందుకు వెళుతుంది. కలెక్టర్స్ ఆధ్వర్యంలో చేయాలనే సంకల్పం, గతంలో ఉన్నటువంటి సొసైటీలు, ఆ సొసైటీల ద్వారా ఉన్న వ్యక్తులు కూడా వాళ్ల జనరల్ బాడీ మీటింగ్ పెట్టుకున్న తరువాత కొత్త వారిని చేర్చుకోవాలి. అవన్నీ పరిశీలన చేస్తున్నాము. ఎగ్జిస్టింగ్ సొసైటీలను అలాగే ఉంచి, ఫెడరేషన్ ద్వారా చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం . ముఖ్యమంత్రిగారి ఆలోచన ఒక్క సొసైటీలోని మెంబర్సే కాకుండా ఈ జాతిలో పుట్టిన ప్రతి ఒక్కరికి మేలు జరగాలనే సంకల్పంతో మన ప్రభుత్వం పని చేస్తోంది. ఒక యూనిట్ కాస్ట్ ట్రాన్స్‌పోర్ట్, ఇన్సూరెన్స్‌తో కలిపి రూ. 1.25లక్షలు . ఈ విధంగా ఈ కార్యక్రమాలను తీసుకోవడం జరుగుతోంది. మనకు ఫారెస్ట్‌లో మేతకు ఇబ్బందులైతే మన ముఖ్యమంత్రిగారు ఆ విషయంలో ఫారెస్ట్ అధికారులతో మాట్లాడడం జరిగింది. ఆ ప్రాంతంలో కూడ మేత కోసం పెద్దయెత్తున ఈ ప్రభుత్వం హరితహారం క్రింద ఖర్చు చేయడానికి ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఈ విధంగా ఒక మంచి కార్యక్రమాన్ని, ఎన్‌సిడిసి విషయంలో సభ్యులు మాట్లాడారు. 1998వ సంవత్సరం అంటే 20 సంవత్సరాల క్రితం ఈ కార్యక్రమం క్రింద రూ.398కోట్లు శాంక్షన్ చేశారు. ఈ రాష్ట్రంలో సొసైటీలు ఏర్పాటు చేసుకొని కళ్లల్లో వత్తులు పెట్టుకొని, ఎప్పుడు ఈ డబ్బులు వస్తాయా అని ఎదురు చూడడం జరిగింది. అప్పుడున్న కేంద్ర ప్రభుత్వం ఎన్‌సిడిసి, రాష్ట్ర ప్రభుత్వాన్ని కౌంటర్ గ్యారంటీ అడిగింది.

**3.20 మ.** కాని గతంలో పాలకులు కనికరించలేదు. మేము ఈ కార్యక్రమాన్ని ఇచ్చేదెంటనే ఆలోచనతో ఉండడం వల్ల ఈ ప్రాజెక్టు వెనుకబడిపోయింది. ఇరవై సంవత్సరాల తరువాత, ఈ శాఖను నాకు అప్పజెప్పిన తరువాత ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి ఎన్.సి.డి.సి అధికారులు కౌంటర్ గ్యారెంటీ అడుగుతున్నారని చెప్పాను. ఈ బిడ్డలు మన బిడ్డలు కదా, నేను గ్యారెంటీ ఇస్తానని ముఖ్యమంత్రి గారు గ్యారెంటీ ఇచ్చిన తరువాత ఈ డబ్బు రిలీజ్ అయ్యింది. దానికి 10.7 శాతం ఇంట్రస్ట్ రేటును నిర్ణయించారు అధ్యక్షా. మళ్లీ రెండు నెలల తరువాత నేను ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి సార్, ఇంట్రస్ట్ రేట్ ఎక్కువ అవుతోందని చెప్పాను. ఎన్.సి.డి.సి అరవై శాతం లోన్ ఇస్తుంది, ఇరవై శాతం ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది, 20 శాతం బెనిఫిషరీ కట్టుకోవాలి. 10.7 శాతం ఇంట్రస్ట్ ఎక్కువ అవుతుందని ముఖ్యమంత్రి గారితో చెబితే, ఆ లోన్ ఇంట్రస్ట్‌ను పావలా వడ్డీ క్రింద కన్వర్ట్ చేశారు. ఇది కొత్తగా వచ్చినటువంటి స్కీమ్ కాబట్టి కేంద్రప్రభుత్వ కన్సర్న్ లేకుండా ఇది బ్రహ్మాండంగా చెయ్యాలని ముఖ్యమంత్రి గారు ఆలోచించారు. ఈ వెనుకబడిన కులాలలో గొర్రెల మీద ఆధారపడిన వాళ్లు పెద్ద సంఖ్యలో ఉన్నారు, మనం ఇచ్చే రూ. 300-400/- కోట్లు సరిపోవు, నాలుగు వేల కోట్ల రూపాయలివ్వాలని సీ.యం గారు నిర్ణయించారు. ముఖ్యమంత్రి గారు, ఎన్.సి.డి.సి సహకారం, కేంద్రప్రభుత్వ సహకారం అని ఆలోచించకుండా గొప్ప నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రప్రభుత్వం వారికి డెబ్బై అయిదు శాతం సబ్సిడీ ఇచ్చే విధంగా ఒక గొప్ప మనసుతో ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి గారు శ్రీకారం చుట్టారు. మిత్రులు కిషన్ రెడ్డి గారు మొన్న మాట్లాడినప్పుడు దీంట్లో సెంట్రల్ గవర్నమెంట్ వాటా ఉంది అని అన్నారు. తప్పకుండా కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకుందాము. ఈరోజు మనం ఇంత భారీఎత్తున నాలుగు వేల కోట్ల రూపాయలతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినప్పుడు తప్పకుండా కేంద్రప్రభుత్వ సహకారం కూడా తీసుకుందాము. కిషన్

రెడ్డి గారు మేము వెళ్లి నరేంద్రమోదీ గారికి గొర్రె పిల్లలు ఇచ్చి, గొంగడి కప్పి వస్తామని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్నటువంటి బ్యాక్‌వర్డ్ కమ్యూనిటీస్‌కి సంబంధించిన ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారో మీరు చూస్తున్నారు. ఈ స్కీమ్‌ను మీరు ఎంత పెద్దఎత్తున ఉపయోగించుకుంటే అంత మేలు జరుగుతుందని నేను గౌరవసభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను. ఒకవేళ దీనికి అడ్డు తగిలితే రివర్స్ తగులుతుందని, మీరు రివర్స్ అవుతారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గొల్లలు, కుర్మలు అన్ని నియోజవర్గాలలో ఉన్నారు. వారి కోసం తప్పకుండా గవర్నమెంట్ పకడ్బందీగా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తుందని మనవిచేస్తున్నాను. మన దగ్గర నుండి గొర్రె పిల్లలు కొంటే లేనిపోని సమస్యలు వస్తాయి అని, వేరే ప్రాంతం నుండి వాటిని తెప్పించుకొని, ఇన్సూరెన్స్ చేయించి, ఒక గొర్రె పిల్లకు ఒక పోగు, జియో ట్యాగ్ చేసి తీసుకొస్తామని మనవిచేస్తున్నాను. ఆ స్కీమ్ క్రింద గొర్రెలు రావడం లేదని మొన్న సభ్యులు మాట్లాడారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిని వదిలిపెట్టి మీరు ఏ దారిలో వచ్చినా, ఆ దారిలో గొర్రె పిల్లలు ఉండే విధంగా ఈ కార్యక్రమం ఉంటుందని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున తీసుకుంటున్నాము. 86 లక్షల గొర్రె పిల్లలు రెండున్నర సంవత్సరాలలో మూడింతలు వస్తాయి. అంటే రమారమి మూడు కోట్లు దాటుతాయి. డెఫినెట్‌గా, ఆర్థికంగా, సామాజికంగా వాళ్లకి మనం ఇతోధికంగా సహాయం చెయ్యవలసిన అవసరం ఉంది. మనం ఈ శాసనసభలో ఈ శాఖపైన పెట్టిన బడ్జెట్‌ను గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. పక్క రాష్ట్రం వారు మనకు గొర్రె పిల్లల ఇవ్వము అని అన్నారు. ఎవరి మీద మన రాష్ట్రం ఆధారపడి ఉండదని వారు కూడా గుర్తు పెట్టుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఇతర రాష్ట్రాలలో గొర్రెలు విపరీతంగా ఉన్నాయి. డెఫినెట్‌గా తెస్తాము. ఆ విధంగా వాటిని తెచ్చినప్పుడు, గౌరవ శాసనసభ్యులు పండుగ లాగ ఆ కార్యక్రమాన్ని జరుపుకోవాలని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. పెద్దలు కట్‌మోషన్స్ ఇచ్చినప్పుడు చేపల గురించి చెప్పారు. ఎందుకు ఇవ్వాళ చెబుతున్నామంటే అగ్రికల్చర్ శాఖకు సంబంధించి మన అభివృద్ధి కొంతమందికి నచ్చడం లేదు. ఈ ప్రభుత్వం ఒక సంకల్పంతో నడుస్తోంది. ఎవరైతే కుల వృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్నారో, వారి జీవితాలలో వెలుగు నింపాలనే ప్రయత్నం జరుగుతోంది. అదే విధంగా ముదిరాజులు, గంగపుత్రులు చేపలు పట్టే వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, గతంలో నేను సభ్యునిగా ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేవలం సంవత్సరానికి ఈ శాఖకు బడ్జెట్‌లో అయిదు కోట్ల రూపాయలు మాత్రమే పెట్టారు. వారు ఖర్చుపెట్టింది కేవలం కోటి రూపాయలు మాత్రమే. మీరు రికార్డ్స్ వెరిఫై చెయ్యండి. ఈరోజు వంద కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెట్టారు. బడ్జెట్‌లో పెట్టడమే కాకుండా భారతదేశ చరిత్రలోనే ఫ్రీగా చేప పిల్లలను పంపిణీ చేసే కార్యక్రమం ఏ రాష్ట్రంలో జరగలేదని మనవిచేస్తున్నాను. ఆ విధంగా ఎక్కడైనా జరిగితే మీరు ధైర్యంగా ఇక్కడకి వచ్చి చెప్పవచ్చని అంటున్నాను. అది మా ప్రభుత్వ ఆలోచన. మా ముఖ్యమంత్రి గారి ఆలోచన. గత సంవత్సరం వర్షాలు వచ్చిన తరువాత ఈ చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరిగితే ఈరోజు ఆ కులాలకు సంబంధించిన వాళ్లు ఎంతో సంతోషించారు. ఆ చేపలు వచ్చినందుకు వారు సంతోషపడ లేదు. మంత్రులు, ఎం.ఎల్.ఏలు, జిల్లాపరిషత్ ఛైర్మన్లు, అపోజిషన్ లీడర్లు, మిగిలిన వాళ్లు చెరువుల దగ్గరకు వెళ్లి అందులో చేప పిల్లలు వేస్తుంటే దాన్ని చూసి వాళ్లు సంతోషించారు. పెద్ద నాయకులు వచ్చి చెరువులలో చేప పిల్లలు వేస్తున్నారని సంతోషాన్ని వెలిబుచ్చుతున్నారు. సొసైటీ ప్రెసిడెంట్స్, డైరెక్టర్స్, అధికారులు, కాంట్రాక్టర్లను పిలిచి ప్రభుత్వ లక్ష్యం గురించి చెప్పాము. క్వాలిటీ, క్వాంటిటీ, సైజ్ విషయంలో కాంప్రమైజ్ అవ్వమని చెప్పాము. ఒకపద్ధతితో ఈ కార్యక్రమాన్ని చేశాము. డిపార్ట్‌మెంట్‌లో మా అధికారుల సంఖ్య తక్కువగా ఉంది. కొత్త ఎక్స్‌పెరిమెంట్ కాబట్టి మొన్న జరిగిన కార్యక్రమంలో వెనకా ముందు అయినా భవిష్యత్‌లో ముందుంటాము. మన ఇరిగేషన్ మంత్రికి ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మిషన్ కాకతీయ ద్వారా ఈరోజు బ్రహ్మాండంగా చెరువులను నింపారు. ఆ చెరువులలో, నేను అందుకే ఏమి చెబుతున్నానంటే ..

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారిచే అంతరాయం)

భట్టి విక్రమార్క గారు జాతీయ నాయకుడు. ఆయనకి బాగా అనుభవం ఉంది. నేను ఎం.ఎల్.ఏగా ఉన్నప్పుడు ఆయన డెప్యూటి స్పీకర్‌గా ఉన్నారు. బాగా చదువుకున్న వ్యక్తి. ఆయన స్టైల్ చూస్తే నేషనల్ లీడర్ మాదిరిగా ఉంటారు. అవన్నీ మీరు అధికారంలో ఉన్నప్పుడు చేస్తే మీకు ధన్యవాదాలు తెలిపేవాళ్లం. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీసే కార్యక్రమం చేశారు. గతంలో బతుకమ్మలు ఆడినప్పుడు, బతుకమ్మలను కలపడానికి చెరువుల దగ్గరకు వెళ్లి నీళ్లు లేవని అనుకునే వారు. ఇప్పుడు నీళ్లు ఉన్నాయి. నీళ్లు ఉన్న చోట బ్రహ్మాండంగా చేపలు వేశారు. ఆ రోజు మెదక్‌లో, మీరున్నప్పుడు నేను కూడా అక్కడికి వచ్చాను.

**3.30 మ.** వేలాది మంది అక్కడికి వచ్చి బ్రహ్మాండంగా చేశారు. గతంలో చేపలు అనగానే పక్క రాష్ట్రం గుర్తుకొచ్చేది. కానీ రాబోయే కాలంలో భారతదేశంలో చేపలు ఎక్కడ దొరుకుతాయంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే దొరుకుతాయనే విధంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుంది. ఈ మధ్య పెద్దఎత్తున రాష్ట్రప్రభుత్వం చేపట్టిన చేపపిల్లల సీడ్ పంపిణీ కొన్నిచోట్ల వాటర్ లెవల్ లేక గ్రామ పంచాయతీ చెరువుల వరకు అందించలేకపోయాము. వచ్చే సంవత్సరం పకడ్బందీగా ముఖ్యమంత్రిగారి ఆలోచన మేరకు వాటర్ స్ప్రెడ్ ఏరియా ఉన్న మేరకు కుంటలు, చెరువులలో చేపలు వేయాలనే కార్యక్రమం తప్పకుండా రాబోయే కాలంలో ప్రభుత్వ చేపడుతుంది. అలాగే మంచి మార్కెట్లు ఏర్పాటుచేసుకొని చేపలు ఎక్స్‌పోర్ట్ పెద్దఎత్తున చేయడానికి వారికి సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటాము. కొన్ని కొన్ని గ్రామాలలో ఇంటర్నల్ ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. ఎందుకంటే చేపల వల్ల వాళ్లకి ఆదాయం ఎక్కువగా వస్తున్నది. మనం 27 కోట్ల చేపపిల్లలను చెరువులు, కుంటలలో వేస్తే దానికైన ఖర్చు రూ.27 కోట్లు. కానీ వాటిమీద వచ్చే ఆదాయం రమారమి రూ.300 కోట్ల వరకు వస్తుంది. వెయ్యి రూపాయలు కూడా దొరకని ప్రాంతాలలో ఇంత భారీ మొత్తంలో డబ్బులు వస్తున్నాయి కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు ఏర్పడే అవకాశమున్నందున దయచేసి శాసనసభ్యులే పెద్ద మనుషుల మాదిరిగా కూర్చొని బాధ్యతగా సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ఆ నియోజకవర్గాలకు మనమే ఎమ్మెల్యేలుగా ఉన్నందున రెండు మూడు వర్గాల మధ్యన కోఆర్డినేషన్ చేసి చెయ్యాలి.

గొర్రె పిల్లల గురించి సొసైటీలు పెరగాలని చెప్పినట్లుగా, చేపపిల్లలు కూడా ఆ కమ్యూనిటీలో చేపల మీద ఆధారపడి జీవించే అందరికీ దొరికే విధంగా గతంలో ఉండే కోఆపరేటివ్ యాక్టును ప్రక్షాళనచేసి తప్పనిసరిగా చేపపిల్లలు అందరికీ అందే విధంగా చర్యలు చేపట్టాలనే ఆలోచనతో ప్రభుత్వమున్నది. దానికి శాసనసభ్యులందరి సహకారం కావాలి. ఈ కమ్యూనిటీలో పుట్టిన ప్రతి ఒక్కరు మెంబర్ కావాలి. చేపలు పట్టేవారు ఏమనుకుంటున్నారంటే వారే చెరువులలో ఉన్న చేపలన్నింటిని పట్టుకోవాలి, వారి కులానికి చెందిన వారు కూడా ఇతరులు రావొద్దనే భావనలో ఉన్నారు. నేను వారితో కూడా మాట్లాడాను. తప్పనిసరిగా ప్రత్యామ్నాయ చర్యలు కూడా చేపడతాము. కాబట్టి మాట్లాడిన పెద్దలకు వినే ఓపిక ఉన్నది, చేయాలనే తపన ఉన్నది, మొట్టమొదటిసారిగా ఇంత పెద్దఎత్తున బడ్జెట్ కేటాయించాం కాబట్టి పకడ్బందీగా అమలు చేయాలనే ఆలోచనలో మన ప్రభుత్వమున్నదని నేను ఈ సందర్భంగా తెలియజేస్తూ, సభ్యులు ఇచ్చిన కట్‌మోషన్‌లను విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతూ ఈ డిమాండుకు ఆమోదం తెలపాల్సిందిగా మీద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మన రాష్ట్ర అవసరాలు, రాష్ట్రంలో ఉండే పరిస్థితిని బాగా గమనించిన తరువాత రాష్ట్రంలో కొత్తగా మరో 30 మార్కెట్ యార్డులను మంజూరు చేసుకొని 180 మార్కెట్ యార్డులను తెలంగాణ రాష్ట్రం క్రయ విక్రయాలను జరుపుతున్నది. ఇదే సభలో గౌరవ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు కూడా గత సమావేశాలలో చెప్పిందేమిటంటే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనేకసార్లు నల్గొండలో బత్తాయి మార్కెట్ ఏర్పాటు చేయమని అడిగితే ఏరోజు కూడా పట్టించుకోలేదని చెప్పిన విషయాన్ని గుర్తుచేస్తూ, అక్కడి అవసరాలను గుర్తించి రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత నల్గొండ జిల్లాలో బత్తాయి మార్కెట్‌ను, నకిరేకల్‌లో నిమ్మ మార్కెట్‌ను, దేవరకొండ నియోజకవర్గంలో దొండ మార్కెట్‌ను, అదే విధంగా మామిడికాయల మార్కెట్ గతంలో జగిత్యాలలో మాత్రమే ఉంది. జగిత్యాలతోబాటు ఆదిలాబాద్ జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గంలో కూడా మామిడిపంట ఎక్కువగా ఉంటుందని అక్కడ కూడా మామిడికాయల మార్కెట్‌ను ఏర్పాటు చేశాం. హైదరాబాదు తరువాత అతి పెద్ద నగరమైన వరంగల్ జిల్లాలో ఫ్రూట్ మార్కెట్ లేదని గౌరవ శాసనసభ్యులు సురేఖగారు, వినయ్ భాస్కర్‌గారు, డెప్యూటీ సీ.ఎం కడియం శ్రీహరి గారు మా దృష్టికి తెచ్చినప్పుడు వెంటనే వరంగల్‌లో ఒక ఫ్రూట్ మార్కెట్‌ను తీసుకొచ్చాం.

అదే విధంగా గడ్డిఅన్నారం ఫ్రూట్‌మార్కెట్ ఎన్నో సంవత్సులుగా అక్కడ ఉన్నది. అటు రైతులకు మరియు అక్కడ నివసించే ప్రజలకు ఇబ్బంది జరుగుతుంటే శంషాబాద్ మండలంలోని కోహెడాలో దాదాపు 178 ఎకరాల విస్తీర్ణంలో పెద్దఎత్తున అధునాతన సౌకర్యాలతో ఫ్రూట్ మార్కెట్‌ను నిర్మించబోతున్నాం. గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు, మల్లు భట్టి విక్రమార్క గారు, చింతల రాంచంద్రారెడ్డి గారు, చెన్నమనేని రమేష్‌గారు, రాజయ్య గారు ఇంకా అనేకమంది సభ్యులు సూచనలిచ్చారు.

గత ప్రభుత్వాలు ఎవరూ ఆలోచించని విధంగా మొదటిసారిగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు తెలంగాణ మార్కెట్లలో ఎస్.సి, ఎస్.టి, బి.సిలకు రిజర్వేషన్‌లను తెచ్చిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే అని తెలియజేస్తున్నాను. ఈ విషయంలో

మల్లు భట్టి విక్రమార్క గారు మా ప్రభుత్వాన్ని అభినందిస్తారని నేను భావిస్తున్నాను. ఇదే సభలో గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు లేచి మార్కెట్లలో మహిళలకు కూడా రిజర్వేషన్‌లు కల్పిస్తే బాగుంటుందని సూచించగా అప్పటికప్పుడు మా యాక్టును అమెండ్‌మెంట్ చేశాము. జనరల్‌గా ప్రతిపక్షాలిచ్చిన సూచనలు అధికారపక్షం పరిగణనలోనికి తీసుకోని సందర్భాలను గతంలో చూశాము. కానీ ఈ ప్రభుత్వం మంచిని స్వీకరిస్తుంది. ప్రతిపక్షాలు మంచి సూచనలిస్తే వాటిని స్వీకరించే గొప్ప మనసున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఉన్నారు కాబట్టి చిన్నారెడ్డి గారి సూచనను పరిగణనలోనికి తీసుకొని మహిళలకు రిజర్వేషన్‌లను మార్కెట్ కమిటీలలో కల్పించినందున ఇప్పుడు మలక్‌పేట మార్కెట్ కమిటీకి ఒక ముస్లిం మహిళ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికవడం హైదరాబాదు చరిత్రలోనే ఇది మొదటిసారి. హైదరాబాదు చరిత్రలో ఏరోజు కూడా ఒక మహిళకు మార్కెట్ కమిటీలలో అవకాశం రాలేదు. అందులో ఒక ముస్లిం మహిళ హైదరాబాదు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా రావడమంటే ఈ ప్రభుత్వం తెచ్చిన రిజర్వేషన్ వల్లనే అని మనం చెప్పుకోక తప్పదు.

(కాంగ్రెస్ పార్టీ గౌరవ సభ్యులు సంపత్ కుమార్ నుంచి అంతరాయం)

సంపత్ కుమార్ గారూ, ముస్లిం మహిళ ఛైర్మన్ అయితే మీకేమైనా ఇబ్బంది అవుతున్నదా? తమ్ముడు సంపత్ మా రైతులు పండించిన ఉల్లిగడ్డ ధర రూ.3 పడిపోయినందున ఇబ్బందిపడుతున్నారని నాకు చెబితే వారు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే అని కూడా అనుకోకుండా సంపత్ మా తమ్ముడు, యంగ్ ఎమ్మెల్యే అని వెంటనే మా డైరెక్టర్‌ని పిలిచి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మార్కెటింగ్ డిపార్ట్‌మెంటునే ఆలంపూర్‌కు పంపించి రూ.8లకు రైతు పొలం దగ్గర నుంచే కొన్నాం కదా! ఈ సందర్భంగా వారు కూడా సంతోషించి ఒక బస్తా ఉల్లిగడ్డ ఇచ్చారు.

(ఈ దశలో గౌరవ సభ్యులు మంత్రిగారికి థ్యాంక్స్ లిపారు)

థ్యాంక్స్ చెప్పినందుకు మరొక్కసారి వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అదే విధంగా మార్కెట్ కమిటీలలో మౌలిక వసతుల కల్పనకు సంబంధించి గతంలో వర్షమొచ్చినా, వడగండ్లవాన వచ్చినా చాలా ఇబ్బంది పడేవారు. అందువల్ల మార్కెట్ యార్డులలో మౌలిక వసతులు పెంచాలనే ఉద్దేశంతో 52 కవర్ షెడ్లను దాదాపు రూ.45 కోట్లతో నిర్మించడం జరుగుతున్నది. మార్కెట్ కమిటీలలో ఇతర సౌకర్యాలను కూడా ఆధునీకరించి రైతు విశ్రాంతి గృహాలు గానీ టాయిలెట్లు గానీ క్యాంటీన్లు గానీ మంచి క్వాలిటీతో మెయింటెయిన్ చేసేందుకు కృషి చేస్తున్నాము.

రాష్ట్రం ఏర్పడేనాటికి రాష్ట్రంలో గోడౌన్‌లు లేక చాలా సందర్భాలలో క్రయవిక్రయాలు జరిగినప్పుడు గిట్టుబాటు ధర విషయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాం. రాష్ట్రం ఏర్పడేనాటికి మన తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 4 లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్‌లు మాత్రమే ఉండేవి. ఆ నాలుగు లక్షలలో కూడా సైంటిఫిక్ విధానం లేదు.అందువల్ల గౌరవ ముఖ్యమంత్రిగారు బాగా ఆలోచించి ఎరువుల కొరత రావద్దన్నా, విత్తనాల కొరత రావద్దన్నా, కొనుగోళ్లలో రైతులకు ఇబ్బంది రావద్దన్నా, అదే విధంగా సివిల్ సప్లైస్ గోడౌన్స్ ఏ ప్రాంతంలో సేకరించిన బియ్యాన్ని ఆ ప్రాంతంలోని గోడౌన్‌లలో పెట్టి అవే బియ్యాన్ని ప్రజలకు ఇవ్వడం కోసం ఆలోచించి ప్రతి మండలానికొక సైంటిఫిక్ గోడౌన్ ఉండాలని రూ.1,024 కోట్లతో 18 లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్‌లను ఈ రాష్ట్రంలో నిర్మించడం జరిగింది. ఇందులో 330 గోడౌన్‌లకు గాను ఇప్పటికే 220 గోడౌన్‌ల నిర్మాణం పూర్తి చేశాము. మిగతా 110 గోడౌన్‌లు వివిధ దశలలో ఉన్నాయి. ఒకటి, రెండు మాసాలలోనే పూర్తిచేసి వచ్చే రబీ పంటకు అందుబాటులోకి తేవడానికి డిపార్ట్‌మెంట్ రాత్రింబవళ్లు కృషి చేస్తున్నది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి కూడా ధన్యవాదాలు చెప్పాలి. ఎవరైనా సహాయం చేస్తే వారికి తప్పనిసరిగా ధన్యవాదాలు తెలియజేస్తాము కిషన్‌రెడ్డి గారూ! గోడౌన్‌లకు సంబంధించి సబ్సిడీ పథకం లేకపోయినా కేంద్రమంత్రి రాధామోహన్‌సింగ్ గారు మెదక్ జిల్లాలోని ములుగులో హార్టీకల్చర్ యూనివర్సిటీ శంకుస్థాపనకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారి ద్వారా వారికొక రెప్రజెంటేషన్ రూపంలో గోడౌన్‌లకు కేంద్రప్రభుత్వం ద్వారా కొంత సబ్సిడీ ఇవ్వమని ఇచ్చాము. గతంలో యూపీఏ ప్రభుత్వ హయాంలో ప్రైవేట్ వ్యక్తులు గోడౌన్‌లకు కడితే సబ్సిడీ ఇచ్చారు. ఇప్పుడు ఈ గోడౌన్‌లను రాష్ట్ర ప్రభుత్వమే కడుతున్నది. కాబట్టి తప్పకుండా సబ్సిడీ ఇవ్వాలని అడిగితే వారిదగ్గర సబ్సిడీ ఇచ్చేందుకు వీలుగా ఎటువంటి పథకం లేదని అన్నారు.

**3.40 ము.** అయినప్పటికీ, నేను మూడు, నాలుగు సార్లు ఢిల్లీకి వెళ్లి వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేసినప్పుడు ఆర్‌కెవిపై క్రింద 464 కోట్ల రూపాయల విలువైన గోదాములను సబ్సిడీ క్రింద సాధించాము. మార్కెటింగ్ శాఖకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన చరిత్ర గతంలో లేదనీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో

మొదటిసారిగా గోదాములకు నిధులు సాధించామని అధికారులు చెప్పడం జరిగింది.

ఉల్లిగడ్డల ధరలు కేజీకి 60 నుంచి 80 రూపాయలుగా పెరిగిన సమయంలో కేంద్ర నుంచి కొంత డబ్బు మరియు రాష్ట్రం నుంచి కొంత డబ్బులు కలిపి రూ.25కోట్ల రూపాయలను సబ్సిడీగా పెట్టి రూ.25 లకే కిలో ఉల్లిని అందించి ధరల స్థిరీకరణ చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఉల్లి ధరలు బాగా తగ్గిన సమయంలో సహాయం కోసం కేంద్రం దగ్గరకు వెళ్లినప్పటికీ కేంద్రం సహాయం చేయలేదు. చరిత్రలో ఏ ప్రభుత్వాలూ ఉల్లి ధరలు పెరిగినా, తగ్గినా ఎటువంటి చర్యలు చేపట్టలేదు. కానీ, తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా ఉల్లి ధరలు పెరిగితే వినియోగదారుడిని కాపాడటానికి, ధరలు తగ్గితే రైతులను కాపడటానికి రూ.25 కోట్లు కేటాయించి రైతులకు ప్రజలకు అండంగా ఉంది.

గోదాముల వల్ల కందుల కొనుగోలు విషయంలో గొప్ప వెసలు బాటు కలిగింది. గోదాములు ఉన్నందునే 95 కేంద్రాల్లో కందుల కొనుగోలును ప్రారంభించాము. గోదాములు ఉన్న ప్రదేశాల్లోనే కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల గోదాముల్లో వెంటనే నింపుకోగలిగాము. కందుల కొనుగోలు విషయంలో గోదాముల ఇంప్యాక్ట్ కనబడింది. కందులకు మద్దతు ధర క్వింటాళుకు రూ.4200 ఇస్తున్నారని గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు భట్టివిక్రమార్క గారు అన్నారు. రాష్ట్రప్రభుత్వ ఎంకరేజ్ వల్ల, వాతావరణ పరిస్థితుల అనుకూలత వల్ల భూసారం వల్ల దిగుబడి బాగా పెరిగి ఐదారు క్వింటాళ్లు పంట రావాల్సిన చోట పది నుంచి పన్నెండు క్వింటాళ్లు దిగుబడి వచ్చింది. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల కూడా ఈ సారి ధర బాగా తగ్గింది. గత సంవత్సరం కిలో కందిపప్పు రూ.200 అయిన సందర్భంలో పెద్ద ఎత్తున రైతులను ప్రోత్సహించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆదేశాలు ఇచ్చింది.

ఆఫ్రికా నుంచి కందులు దిగుమతి చేసుకుంటామని ఒప్పందం చేసుకోవడంతోబాటుగా మన దేశం నుంచి కందుల ఎగుమతిని నిషేధిస్తు నిర్ణయం తీసుకున్నారు. ఎగుమతుల నిషేధం, ఆఫ్రికా నుంచి దిగుమతులు, అత్యధిక దిగుబడుల మూలంగా ధర తగ్గింది. ఈ విషయాన్ని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ గారికి ఎగుమతులపై నిషేధం ఎత్తివేస్తే రైతులకు మేలు జరుగుతుందని ఉత్తరం రాశాము. ఆఫ్రికా నుంచి దిగుబడి తగ్గించే ప్రయత్నం చేయమని ప్రభుత్వానికి సూచించాము. ఈ విషయంలో ప్రభుత్వం సహకరించకపోయినా, కొనుగోలు విషయంలో కేంద్రం సహకరించింది. గతంలో ప్రభుత్వం ఎన్నడూ కందులు కొనుగోలు చేసింది లేదు. మొదటిసారిగా 95 కేంద్రాల ద్వారా 17,49,935 క్వింటాళ్ల కందులను కొనుగోలు చేశాము. మార్కెట్ యార్డుకు వచ్చిన కందుల్లో 8౦ నుంచి 90 శాతం కందులను ప్రభుత్వమే ద్వారానే కొనుగోలు చేసిన సందర్భంలో ఈ 4200 రూపాయల ధర ఎక్కడ నుంచి వచ్చింది. ఈ రోజు ప్రభుత్వం కొనుగోలు చేసిన విలువ రూ.881 కోట్లు. రూ.5050 మద్దతు ధర ప్రకారం కందులను కొనుగోలు చేయగా, 4200 రూపాయలే ధర వచ్చిందని మాట్లాడిన విషయాన్ని మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను.

ఈ రోజు భారతదేశంలో మొత్తం కొనుగోలు చేసిన కందుల్లో 25 శాతం కందులను తెలంగాణ రాష్ట్రం నుంచే కొనుగోలు చేయడం జరిగింది. ప్రభుత్వ సంస్థల ద్వారా కందులను కొనుగోలు విషయంలో మహారాష్ట్రమొదటి స్థానంలో, తెలంగాణ రాష్ట్రం రెండవ స్థానంలో ఉంది. ఈ రకంగా ధర తగ్గిన సమయంలో రైతులు నష్టపోకుండా చూశాము. కందులు కొనుగోలు విషయంలో ఒక దశలో గన్ని బ్యాగులకు కొరత ఏర్పడింది. మూడు నాలుగు వందల కోట్ల విలువైన అనగా దాదాపు పది లక్షల క్వింటాళ్ల కందులు వస్తాయని అనుకోగ, ఒక దశలో దిగుబడి మార్కెట్ అధికంగా వచ్చి గన్ని బ్యాగుల కొరత ఏర్పడింది. సివిల్ సప్లై శాఖ మంత్రి గారితో రాత్రికే రాత్రి మాట్లాడి 18.5లక్షల గన్ని బ్యాగులను సివిల్ సప్లైస్ నుంచి మార్కెట్ తరలించి రైతులకు ఇబ్బంది కాకుండా చూడటం జరిగింది. ధరల విషయంలో, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలోని మార్పులకు అనుగుణంగా, వాతవారణ పరిస్థితుల ఆధారంగా ధరలు ఉంటాయనే విషయం తెలియనిది కాదు.

కొన్ని పంటలకు మద్ధతు ధర ఉండగా మరికొన్ని పంటలకు మద్దతు ధర ఉండదు. మద్దతు ధర ఉన్న పంటలను ఒక గింజను వదలకుండా రైతుల నుంచి కొనుగోలు చేయడం జరుగుతోంది. ఖచ్చితంగా రైతుల వద్ద ఉన్న చివరి గింజ వరకు కందులను కొని రైతులకు మద్దతు ధర చెల్లిస్తాము.

గత సంవత్సరం కంటే ఈసారి కాటన్‌కు ధర అధికంగా ఉంది. ఈసంవత్సరం కాటన్‌కు మద్ధతు ధర క్వింటాల్‌కు రూ. 4160 ఉండగా ప్రస్తుతం, ఆరు వేల వరకు రేటు వస్తోంది. దీనికి గల కారణాలు పాకిస్తాన్‌లో వైరస్ రావడం, ఉత్తర భారతదేశంలో దిగుబడి తగ్గడం వల్ల మన పత్తికి డిమాండ్ వచ్చింది. ఈ రోజు క్వింటాల్‌కు రు.5500గా ఉంది. పత్తి మరియు పత్తి గింజపై మార్కెట్ ఫీజు ఉండటం వల్ల రైతులకు నష్టం కలుగుతుందనే గౌరవ అటవి శాఖ

మంత్రి జోగు రామన్న గారు మరియు ఇంద్రకరణ్ రెడ్డి గార్లు నా దృష్టికి తీసుకవచ్చిన వెంటనే, పత్తి గింజలపై మార్కెట్ ఫీజును మినహాయించడం వల్ల రైతుకు క్వింటాల్‌కు 50 నుంచి 100 రూపాయలు లాభం జరగుతుందని చెప్పినప్పుడు రైతులకు వెసలుబాటు కలిగించేలా నిర్ణయం తీసుకున్నాము.

వరి ధాన్యం విషయంలో మద్దతు ధర తక్కువగా ఉందన్నారు. 2025 కొనుగోలు కేంద్రాల ద్వారా క్వింటాల్ వరికి మద్దతు ధర రూ.1450 చొప్పున చెల్లించి ఖరీఫ్‌లో పండిన ప్రతి గింజ ధాన్యాన్ని మేము కొనుగోలు చేశాము. రబీలో 30 లక్షల క్వింటాళ్ల ధాన్యం వస్తుందని ఆశిస్తున్నాము. భూమి బరువయ్యే అంత పంట పండుతుందని, అత్యధిక దిగుబడులు వస్తాయని ప్రాథమిక అంచనా. గతంలో ఎన్నడు రానంత దిగుబడి వస్తుందంటే కావాల్సిన ఏర్పాట్లన్ని చేసుకుంటున్నాము. పౌరసరఫరాల శాఖ, మార్కెంటింగ్ శాఖ, ఎఫ్‌సిఐతో సమన్వయం చేసుకున్నాము. ముందస్తుగా వచ్చే పంటకు కావాల్సిన గన్నీ బ్యాగుల, ప్యాడీక్లీనర్ల కొరత లేకుండా, అకాల వర్షాలతో నష్టం రాకుండా, గోదాములతో ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు ఏర్పాటు చర్యలు తీసుకున్నాము.

వేరుశనగకు కేంద్ర మద్దతు ధర రూ.4220 కాగా, ఈరోజు మార్కెట్‌లో రూ.4500 నుంచి రూ.6000 వరకు రేటు పలుకుతోంది. ఈ మధ్య కాలంలో వనపర్తి మార్కెట్‌లో క్వింటాల్ వేరుశనగకు రూ.6000 రికార్డు రేటు రావడం జరిగింది. మద్దతు ధర కన్నా అధిక రేటు వస్తున్నందున కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం రాలేదు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల వల్ల, ఆయకట్టుకు నీళ్లివ్వడం వల్ల మార్కెట్‌లో పట్టనంత దాన్యం వస్తోంది. కావున, మార్కెట్‌కు ఒక రోజు సెలవు ప్రకటించి, రోజు విడిచి రోజు కొనుగోలు చేసే పరిస్థితి వచ్చిందంటే, రైతుకు ఎంత మంచి దిగుబడి వచ్చిందనే విషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాను. మొక్కజొన్నకు రూ.1365 మద్దతు ధర ఉండగా, రూ.1400-1450గా ధర వస్తోంది.

గత సంవత్సరం పత్తికి, పల్లికి ధర తక్కువగా ఉంటే ఈ సంవత్సరం పత్తికి, పల్లీకి ధర అధికంగా ఉంది. పంటల ధరలు జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. మిర్చి ధర తగ్గిందన్నారు. మిర్చి ధర కేవలం ఒక హైదరాబాదులోనే తగ్గిందా, తెలంగాణలోనే తగ్గిందా. కంబైన్డ్ స్టేట్‌లో గుంటూరులో మిర్చి అధికంగా వచ్చేది. 2017 ఫిబ్రవరిలో వరంగల్‌లో రూ.7687 , ఖమ్మంలో రు.8194గా ఉంటే గుంటూరులో రూ.5880 గా ఉంది. మార్చి నెలలో వరంగల్‌లో రూ.7183, ఖమ్మంలో రూ.7739 గా ఉంటే గుంటూరులో రూ.5554 గా ఉంది. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌ల ధరల ఆధారంగా పంటల రేట్లు ఉంటాయే కానీ రాష్ట్రం మీద ఆధారపడి రేట్లు ఉండవు. పంటలకు ధర తగ్గిన సందర్భంలో ప్రభుత్వం మద్దతు ధర ప్రకారం పంటలను కొనుగోలు చేసి రైతులకు మేలు జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

**3.50 ం.** కేంద్ర ప్రభుత్వం ఇ-నామ్ (ఇ-నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్) మార్కెటింగ్ విధానాన్ని తీసుకొచ్చింది. అది కొత్త సిస్టమ్ అయినప్పటికీ, సెటిల్ అవ్వడానికి కొంత సమయం పడుతున్నప్పటికీ మంచి శుభ వార్త మీకు చెప్పాలని అనుకుంటున్నాను. ఈ ఈనామ్ మార్కెట్ల అమలులో దేశంలో ప్రథమ స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉన్నది. ఈ మధ్య ప్రధాన మంత్రి వద్ద ప్రజెంటేషన్‌కు వెళ్లినప్పుడు నీతి ఆయోగ్‌లో ప్రెజెంటేషన్ అయినప్పుడు దేశంలోని 30 మార్కెట్ యార్డుల్లో 5 మార్కెట్ యార్డులను, 5 మార్కెట్ యార్డుల నుండి 3 మార్కెట్ యార్డులను షార్ట్‌లిస్ట్ చేశారు. ఆ మూడు మార్కెట్ యార్డుల్లో గుజరాత్, హర్యాణ, తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ మార్కెట్ యార్డ్ కూడా అందులో ఉందని మనవి చేస్తున్నాను. ఎం.ఎల్.ఏ. గణేష్ బీగాల గారు, మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు, నిజామాబాద్ జిల్లా కలెక్టరు గారు చాలా బాగా నిజామాబాద్ జిల్లా మార్కెట్ యార్డ్‌ను మానిటర్ చేయడం ద్వారా ఈనామ్‌లో దేశంలో మొదటి మూడు స్థానాల్లో నిజామాబాద్ జిల్లా మార్కెట్ యార్డ్ ఉంది, బహుశా మొదటి స్థానం కూడా తెలంగాణ రాష్ట్రానికే దక్కుతుందనే ఆశా భావాన్ని నేను వ్యక్తం చేస్తున్నాను. ఏ స్కీము వచ్చినా, ఏ పథకం వచ్చినా మన రాష్ట్రం చాలా బాగా అమలు చేస్తోంది.

గోదాముల నిర్మాణాన్ని అత్యంత వేగంగా ఒక సంవత్సరంలో పూర్తి చేసి, కేంద్ర ప్రభుత్వం నుండి రూ.464కోట్లు తెచ్చుకోగలిగాము. ఇ-నామ్ విషయంలో 44 మార్కెట్లను మొదలు పెట్టాము. ఈ సంవత్సరం మరో 16 మార్కెట్లను కలుపుకుని 60 మార్కెట్లలో ఇ-నామ్‌ను అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాము. ఇ-నామ్ అమలు చేసే ఒక్కొక్క మార్కెట్‌కు రూ.75లక్షలు రూపాయలు గ్రాంట్‌గా ఇస్తామని కేంద్ర ప్రభుత్వం మొన్న ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో చెప్పింది. 60 మార్కెట్లకు కేంద్ర ప్రభుత్వం నుండి రూ.75లక్షలు తెప్పించి ఇంకా మన మార్కెట్ యార్డులను అభివృద్ధి చేసి ఇ-నామ్ ద్వారా రైతులకు మేలు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

గోదాముల నిర్మాణం వలన రైతు బంధు పథకం మనకు ఎక్కువగా ఉపయోగ పడే అవకాశం ఉంది. రైతుకు మార్కెట్‌లో ధర రానప్పుడు, ఆ ధాన్యాన్ని మార్కెట్ యార్డ్‌లో పెట్టుకుని ఆరు నెలల పాటు ఒక్క రూపాయి కూడా లేకుండా 180 రోజుల పాటు, దాన్యం విలువలో 75శాతాన్ని అంటే రూ.2లక్షల వరకు తీసుకునే విధంగా రైతు బంధు పథకాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నాము.

రైతులకు ఏదైనా ఇబ్బంది కలిగినప్పుడు ఎప్పటికప్పుడు ఫోన్ చేసి మానిటర్ చేయడానికి ఒక కాల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశాము. రైతుకు దరల చెల్లింపులో ఆలస్యమైనా, కొనుగోలులో ఏదైనా ఇబ్బంది వచ్చినా స్టేట్ లెవల్‌లో ఒక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఏరోజుకు ఆరోజు వచ్చే కాల్స్‌ను అటెండ్ చేసే విధంగా ఒక కాల్ సెంటర్‌ను రాష్ట్రమార్కెటింగ్ డైరెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి రోజు మా ఆఫీసు సిబ్బంది కూడా మానిటర్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

హైదరాబాదులో ధరల స్థిరీకరణ చేయాలని, రైతుకు మంచి ధర రావాలని మన కూరగాయల పథకాన్ని ఏర్పాటు చేశాము. ఇప్పటికే హైదరాబాదులో 40 సెంటర్లను ప్రారంభించాము. మరో 60 సెంటర్లను ప్రారంభించి రైతు పండించిన కూరగాయలను నేరుగా డిపార్ట్‌మెంట్ ద్వారా మన కూరగాయల స్టాళ్లలో అమ్మించే విధంగా, హైదరాబాదు జంట నగరాల ప్రజలకు తాజా కూరగాయలను తక్కువ ధరలకే అందించడం, దళారులు లేకుండా రైతులు మంచి ధర అందించే విధంగా మన కూరగాయల పథకాన్ని అమలు చేస్తున్నాము.

రైతు బజార్లను కూడా ఆధునీకరిస్తున్నాము. గతంలో ఉన్న రైతు బజార్లకు అధనంగా మరికొన్ని రైతు బజార్లను ఏర్పాటు చేసి ప్రతి రెవెన్యూ డివిజన్ కేంద్రానికి ఒక రైతు బజారును ప్రారంభించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోతోంది. ప్రస్తుతం ఉన్న రైతు బజార్లను ఆధునీకరించడం కోసం పెద్ద స్థలాలు దొరికితే మరింత విస్తృతంగా అన్ని సౌకర్యాలు కల్పించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోంది. మార్కెటింగ్ యార్డ్‌కి వచ్చిన రైతు నవ్వుతూ ఇంటికి పోవాలి, రైతుకు నష్టం జరగకుండా చూడాలనే ఉద్దేశంతో ఈ రకంగా మార్కెటింగ్ శాఖ చిత్తశుద్ధితో పని చేస్తోంది.

"నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా"ను సంప్రదించి, వారి సూచనల మేరకు మార్కెటింగ్ రిఫార్మ్ యాక్ట్‌ను తీసుకొచ్చే ప్రయత్నంలో ఉన్నాము. దేశంలో ఉన్న మార్కెటింగ్ చట్టం ఇప్పటిది కాదు. రాష్ట్రం ఏర్పడక ముందు 1916 సంవత్సరంలో ఏర్పడ్డది. తర్వాత 1956-60 సంవత్సరాల్లో దానిని అడాప్ట్ చేసుకున్నాము. చట్టంలో చాలా మార్పులు తీసుకురావాల్సి ఉంది. 50 నుండి 60 సంవత్సరాల క్రిందట రాసుకున్న చట్టాన్ని అమలు చేయడం ద్వారా ఇంకా అవకతవకలు జరుగుతున్నాయి. ఆ చట్టాన్ని మార్చి, ఒక సమగ్రమైన మార్కెటింగ్ చట్టాన్ని తీసుకొచ్చి ఇప్పుడు ఉన్న కమీషన్ ఏజెంట్ల మీద, దళారి వ్యవస్థ మీద ఇంకా పట్టు పెంచాల్సిన అవసరం ఉంది. దానిని ఇంకా నియంత్రించి రైతుకు మేలు చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు తీసుకొస్తున్న యాక్ట్‌లో ఒక అడుగు ముందుకు వేసి పండ్లు కూరగాయలు పండించే రైతులకు ఇంకా కొంత వెసులుబాటు కల్పిస్తూ, దేశంలోగాని, రాష్ట్రంలోగాని ఎక్కడైనా తాము పండించే పంటను అమ్ముకునే విధంగా వెసులుబాటు కల్పించి, రైతుకు మంచి ధర వచ్చే విధంగా కొత్త చట్టాన్ని కూడా రూపకల్పన చేస్తున్నాము. ఇప్పుడున్న చట్టంలో రైతులు ఎక్కడంటే అక్కడ అమ్ముకునే వెసులుబాటు లేదు. త్వరలోనే ఆ చట్టాన్ని మీ ముందుకు తీసుకొచ్చి మీ అందరి అనుమతులతో, సూచనలతో రైతు కోసం దేశానికే ఆదర్శంగా మరొక మార్కెటింగ్ చట్టాన్ని తీసుకురాబోతున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు, మరి కొంత మంది మిత్రులు ఇచ్చిన కట్ మోషన్స్‌ను సహృదయంతో విత్‌డ్రా చేసుకుని మా పద్దును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి :-** అధ్యక్షా, చాలా మంది సభ్యులందరూ మాట్లాడుతూ, వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్లిపోయిందని మాట్లాడారు. వ్యవసాయాన్ని సంక్షోభం నుండి సంక్షేమ దిశగా ఏ రకంగా తీసుకొచ్చారో చెప్పడానికి మా మంత్రి గారికి కనీసం రెండు గంటల సమయం కావాలి. అన్ని అంశాలను మాట్లాడడానికి వారికి పూర్తి సమయాన్ని కేటాయించాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి :-** అధ్యక్షా, 2017-18 సంవత్సర వ్యవసాయ పద్దులపైన జరిగే చర్చకు సమాధానం ఇచ్చే అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ పద్దుపైన అనుభవజ్ఞులు, వ్యవసాయ పట్టబద్రులు చిన్నా రెడ్డి గారు, రామ చంద్రా రెడ్డి గారు, ఆర్ కృష్ణయ్య గారు, భట్టి విక్రమార్క గారు, ఆరూరి రమేష్‌గారు, సున్నం రాజయ్య గారు అందరూ వారి వారి సూచనలు ఇచ్చారు. పార్టీలకు అతీతంగా అనేక సమావేశాల్లో నేను, చిన్నా రెడ్డి గారు కలుస్తూ ఉంటాము. వేదిక మీద ఒకరినొకరు షేర్ చేసుకుంటాము. వ్యవసాయమనేది రాజకీయాలకు ముడి పెట్టకూడదు. ఇక్కడ కూర్చున్న 119మంది శాసన సభ్యుల్లో

100మందికి పైగా రైతులే ఉన్నారు. పార్లమెంట్‌లో గాని, ఏ శాసన సభలో గాని ఇంత మంది రైతు సభ్యులు ఉండరు. రాష్ట్రరైతాంగానికి ఉన్న ఇబ్బందులను ఏ విధంగా తొలగించాలి, లాభాల దిశలో ఏ విధంగా తీసుకు వెళ్ళాలి, అనే విషయాలను నేను చిన్నా రెడ్డి గారు చాలా సందర్భాల్లో వేదికపైన మాట్లాడుకున్నాము. చిన్నా రెడ్డి గారు మాట్లాడే సమయంలో నేను సభలో లేను. నా ఆరోగ్యం బాగుండక ఆసుపత్రిలో ఉన్నాను. మా అధికారులు వారు మాట్లాడిన అంశాలను, మంచి సలహాలను రాసి నాకు ఇచ్చారు. ప్రొడక్షన్, వర్షపాతం, బడ్జెట్, ఆఫీసర్ల స్ట్రెంతనింగ్, ఫార్మర్ సొసైటీ, సాయిల్, సీడ్ డిస్ట్రిబ్యూషన్ విధానం, ఫెర్టిలైజర్ సప్లై, లోన్ వీవర్, ఇన్సూరెన్స్ పాలసీ, మినిమమ్ సపోర్ట్ ప్రైస్, పర్చేజ్ సెంటర్, గోదాములు, ఆయిల్ ఫాం వంటి విషయాలను గురించి చిన్నా రెడ్డి గారు చాలా సుదీర్ఘమైన ఉపన్యాసం ఇచ్చారు. సభ్యులు రామ చంద్రా రెడ్డి గారు, భట్టి విక్రమార్క గారు కూడా ఈ అంశాలను చెప్తూ మరి కొన్ని అంశాలను కవర్ చేశారు.

**4.00 సా.** వాస్తవానికి నాకు తెలియనటువంటి సమస్య, ఇప్పటకీ నాకర్థం కాని సమస్య ఏమంటే మాది ఉమ్మడి కుటుంబం గతంలో, మా తండ్రిగారు వ్యవసాయం చేస్తున్నప్పుడు. ఏ సంవత్సరం నాన్నని పెట్టుబడికి డబ్బులు ఉన్నాయా అని అడిగితే, లేవు బిడ్డా! ఈ సంవత్సరం పండిన పంట, అప్పు, వడ్డీపోను నాకేమి మిగలలేదని చెప్పేవాడు. గత సంవత్సరం రెండు లక్షల రూపాయలు అప్పు తెచ్చాను, ఈ సంవత్సరం మరో లక్ష రూపాయలు అప్పు తెస్తే గానీ, పెట్టుబడి పెట్టగలను అనే మాటలు ఇప్పటికీ నా చెవిలో వినిపిస్తూనే ఉన్నాయి. ఈ సమస్య కేవలం పోచారం శ్రీనివాస రెడ్డి తండ్రి బాధ కాదు. యావత్ దేశంలో ఉన్న రైతుల బాధ అధ్యక్షా.

రూ.9లక్షలకోట్లు గత సంవత్సరం కేంద్ర బడ్జెట్‌లో అప్పు ఉంటే, ఈ సంవత్సరం రూ.10లక్షల కోట్లు ఇప్పిస్తున్నామని అన్నారు. నాకు తెలియక ఒకరైతుగా అడుగుతున్నాదేమంటే, రైతులకు ప్రతి సంవత్సరం వారిని లాభసాటి వ్యవసాయ దిశగా నడిపించకుండా, గిట్టుబాటు ధరలు కల్పించకుండా, ప్రొడక్టివిటీని పెంచకుండా, సకాలంలో రాయితీలు కలిగించకుండా, అప్పు ఇస్తున్నామంటే అంటే, రైతుల్ని అప్పుల్లో ముంచుతున్నట్లే కదా, 70 సంవత్సరాల పరిపాలన కాలంలో ఏ వర్గం వారైనా రూ.10కోట్లు అప్పు తీసుకుని పరిశ్రమ పెట్టుకుంటాడు. తరువాత సంవత్సరానికి అప్పు కావాలా అంటే, పరిశ్రమ బాగా నడుస్తున్నది, అప్పు అవసరం లేదని అంటాడు. బ్యాంకులో తీసుకున్న అప్పును కడుతున్నాను, ఇక అప్పు అవసరం లేదంటాడు. కానీ, ప్రతి సంవత్సరం కొంతమంది రైతుల్ని మినహాయిస్తే, ప్రతి రైతు బ్యాంకు గడప తొక్కకుండా, అదే విధంగా తీసుకున్న అప్పు సంవత్సరం, సంవత్సరం పెరగకుండా ఏ రైతు లేడు అధ్యక్షా. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అప్పులను తగ్గిచ్చే ప్రయత్నాలు చేయలేమా.

జీవన్ రెడ్డి గారికి వ్యవసాయంపై అనుభవముంది, బడ్జెట్‌లో చాలా సూచనలు కూడా చేశారు. ఈ విధంగా ఎందుకు జరుగుతుంది. అప్పు ఇవ్వడం తప్పా, అప్పు లేకుండా ఒక సంవత్సరం మంత్రం వేస్తే తగ్గదు అది. సంవత్సరం, సంవత్సరం రైతాంగానికి ప్రొడక్టివిటీని పెంచడం, పెంచిన ధాన్యానికి ధర కలిగించడం, కలిగించిన ధరకు పైసా తక్కువ కాకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయడం, ఎప్పుడైనా దురదృష్టవశాత్తు ప్రకృతి వైపరీత్యాలు కలిగినప్పుడు, పంటకు దోఖా లేదని భావించి, నష్టపరిహారం లభిస్తుందనే ధైర్యాన్ని కలిగించడం, మరియు సకాలంలో విత్తనాలు, ఫర్టిలైజర్స్ వగైరా వంటి ఇన్‌పుట్స్‌ను అందచేయడం వంటి వీటిని చేయగలగితే, పండించిన పంట ప్రొడక్షన్‌ను పెంచే విధంగా కాకుండా ప్రొడక్టివిటీని పెంచే విధంగా ఉండాలి. మొదటి పంచవర్ష ప్రణాళికలో ఇండియాలో 50 మిలియన్ టన్స్ ఉంటే, ఈ సంవత్సరం 2016-17సంవత్సరాలకు 2లక్షల,72వేల మిలియన్ టన్స్‌ను ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. వివిధ కారణాల వలన ప్రొడక్షన్ పెరిగింది, కాని ప్రొడక్టివిటీ పెరగలేదు. నాకు పొలము ఉంది అధ్యక్షా. ఎంత కష్టపడ్డా ఆవరేజ్‌గా 20క్వింటాలు వస్తాయి. కానీ 30క్వింటాళ్ల ధాన్యం పండింది. మహబూబ్ నగర్, జగిత్యాల్లో 20 క్వింటాలకుగాను, రూ.1500 లెక్కకడితే, రూ.30వేలు అధ్యక్షా.

ఈ రోజు రాష్ట్రంలో దాదాపు కోటి ఎకరాలు సాగులో ఉంది. ఈ కోటి ఎకరాల్లో బోర్ల క్రింద కానీ, గ్రామాల్లో ఉన్న చెరువుల క్రింద కానీ, ప్రాజెక్టుల క్రింద దాదాపు 50లక్షల ఎకరాలు వరి పంట పండిస్తాము. మిగిలిన 50లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, సోయాబీను, కందులు, పెసలు, మినుములు, ఇతరములు పండిస్తాము. 50లక్షల ఎకరాలకు ఒక ఎకరానికి 20క్వింటాలు వస్తే రూ.1500లతో లెక్కకడితే, మొత్తం రూ.30000 వస్తే, ఇందులోనే పురుగుమందులు, ఎరువులు, దున్నలు, ట్రాక్టర్లు, కూలీలు, కోత వంటి వాటన్నిటినీ కలుపుకుని, భార్యాభర్తలు పని చేసిన కూలీని కూడా లెక్కపెట్టుకుంటే, రైతుకు మిగిలేది ఎంత రూ.5000 మాత్రమే. ఐదువేల రూపాయలతో వాడి పొట్ట, బట్ట ఏమి చేయాలి. ఈ ఐదు వేల

రూపాయలతో కుటుంబాన్ని ఏ విధంగా పోషించాలి. కనుక ఈ విషయాలను పరిగణనలోకి తీసుకుని పార్టీలకు అతీతంగా, ఆ పార్టీ, ఈ పార్టీ అని కాకుండా అందరం రైతు బిడ్డలం. రైతు లేనిదే రాజ్యం లేదు. రైతు లేనిదే భారతదేశం లేదు.

నేను ఈ మధ్య కాలంలో అమెరికా వెళ్లొచ్చాను. అక్కడ 30కోట్ల మంది జనాభా ఉంటే, కేవలం ఒక శాతం మాత్రమే రైతులు ఉన్నారు. కానీ ఇక్కడ వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడ్డ వారి సంఖ్య గ్రామాల్లో 70శాతం ఉంది. ఈ 70శాతం మంది రైతాంగంలో ఒకరు వ్యవసాయం, ఒకరు గొర్రెలు కాసుకుంటారు, ఒకరు బర్రెలు పెంచుకుంటారు, చేపల్ని పెంచుకుంటాడు, ఈ విధంగా ఈ 70శాతం మందిలో వ్యవసాయం ప్రత్యేకంగా చేస్తున్నటువంటి వారు దాదాపు 55శాతం ఉన్నారు. మిగిలినవారు 15 శాతం ఉన్నారు. రూ.30వేలు ఆదాయం వచ్చిన రైతుకి వచ్చే సంవత్సరం లక్ష రూపాయలు అప్పు ఇస్తామంటే కరెక్ట్ కాదది. ఎంత అప్పు ఇచ్చినా, ఇప్పించినా కూడా, రైతు పంట పండించి వడ్డీతో సహా రైతు మరల ఆ డబ్బును కట్టాలి.

**4.10 సా.** నేను శాస్త్రవేత్తలతో యూనివర్శిటీలో మీటింగు పెట్టి, ప్రొడక్షన్‌ను పెంచుకోవడానికి కావల్సిన మార్గాల గురించి మాట్లాడాను. ప్రొడక్టివిటీని పెంచుకోవడం చాలా ముఖ్యం. నేషనల్ ఫార్మర్ ఛైర్మన్ స్వామినాథన్‌గారు పండించిన పంటకు మినిమమ్ సపోర్ట్ ప్రైజ్ కోసం చక్కటి సిఫారసులు చేశారు. ఒక పెన్ను తయారు చేసేవాడు రూ.9కి ఒక పెన్నును తయారు చేసి, రూ.10కి అమ్ముకుంటాడు. రూపాయి లాభం వస్తుంది. కానీ, వ్యవసాయంలో 70శాతం మంది రైతులు 'నా పంట ధర ఇది' అని చెప్పుకోవడం లేదు. ఈ వ్యవస్థ రివర్స్ కావాలి. దీనిపై స్వామినాథన్‌గారు చాలా స్టడీ చేశారు. ఉదాహరణకు వ్యవసాయదారుడు ఒక ఎకరంలో పంట వేసినప్పుడు అతనికి రూ.25వేల ఖర్చు, 20క్వింటాల్ యావరేజ్ వస్తే, అందులో 50శాతం ధర పెంచమని చెప్పారు. అంటే రూ.37వేలు ఆదాయం వచ్చే విధంగా ధర పెంచాలి. అలా ధర పెరగడానికి ఆయన కొన్ని సిపారస్సులు చేశారు. ఉదాహరణకు రూ.1500 నుంచి రూ.3000వేలకు మనం పెంచగలిగామనుకుంటే 25శాతం ఖర్చులకు పోయినా, రూ.35వేలు మిగులుతుంది. ఆ రూ.35వేలు రైతు చేతుల్లో ఉంటే, వచ్చే సంవత్సరం బ్యాంకు వాళ్లతో ఆ రైతులకు అవసరం ఉంటుందా? అవసరం ఉండదు. ఏం బిడ్డా నీకు డబ్బులు కావాలా అంటే, వద్దు సార్ మొన్న వడ్లు అమ్ముకున్నాను. ఖర్చులు పోగా నాకు రూ.35వేలు మిగిలాయి, నా పెట్టుబడి నేను పెట్టుకుంటాను అంటాడు. అటువంటి రోజులు రావాలి. ధర నిర్ణయించే అధికారం కేంద్రానికి ఉంటుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఆలోచన చేయాలి. రాష్ట్ర ప్రభుత్వాలు సిఫారస్సులు మాత్రమే చేస్తాయి. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా ధరను నిర్ణయించే అధికారం కేంద్రానికి ఉంటుంది.

పెద్దలు చిన్నారెడ్డిగారు అనేక కారణాల వలన ప్రొడక్షన్ తగ్గిపోయిందని అన్నారు. 2011 నుంచి 2016 వరకు ప్రొడక్షన్ విషయం తీసుకోగా సంవత్సరానికి సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ, 2011-2012 ప్రొడక్షన్ గాను 75లక్షల మెట్రిక్ టన్నులు, 2012-2013లో 82లక్షలు మెట్రిక్ టన్నులు, 2013-2014లో 120 మెట్రిక్ టన్నులు, 2014-2015లో 72లక్షలు మెట్రిక్ టన్నులు ఉండగా, 2015-2016లో కరువు ప్రకటించారు. ఈ సంవత్సరం ప్రొడక్షన్ 51.45గా ఉన్నది. ఈ సంవత్సరం ఎన్ని చేసినా, ప్రకృతి సహకరించకపోతే మనం ఏమి చేయలేము. మంచి వర్షాలు పడ్డాయి. ఖరీఫ్‌లో కొద్దిగా రేటు వచ్చినా 90శాతం సోయింగ్ చేయగలిగాము. రబీలో యావరేజ్ సోయింగ్ అన్ని పంటలు కలుపుకొని 12లక్షలు హెక్టార్లు అయితే, ఈనాటికి 14.48లక్షల హెక్టార్లు విస్తీర్ణంలో మనం పంటలు వేసుకున్నాము. అందులో ప్యాడీని యావరేజ్‌గా యాసంగిలో 5.33లక్షల హెక్టార్లు వేసుకునేది ఈ సారి 8లక్షల హెక్టార్లలో వేసుకున్నారు. సుమారు 20లక్షల ఎకరాల్లో వరి పంటను ఈ సంవత్సరం వెసుకున్నాము. అన్ని ఆహారధాన్యాలన్నీ కలుపుకొని 84.66లక్షల మెట్రిక్ టన్నులు రావచ్చును. అంటే గత 5 సంవత్సరాల యావరేజ్ 85.75లక్షల మెట్రిక్ టన్నులు అనుకుంటే ఈ సంవత్సరం ఎక్స్‌పెక్టెడ్ ఫుడ్ గ్రైన్ ప్రొడక్షన్ 84.66లక్షల మెట్రిక్‌గా ఉన్నది.

కొంతమంది గౌరవ సభ్యులు వ్యవసాయానికి బడ్జెట్ తక్కువగా కేటాయించారన్నారు. వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్ ఎందుకు తక్కువగా కనిపిస్తుందంటే, పర్ డ్రాప్ మోర్ క్రాప్ కోసం నాబార్డ్ నుంచి తీసుకున్న వెయ్యి కోట్ల రూపాయలు ఇందులో చేర్చలేదు. కానీ, క్రాప్ ఇన్సూరెన్స్‌కు మనం ప్రీమియం కడుతాము. ఇన్సూరెన్స్, ప్రీమియంకు సంబంధించి రైతు యాసంగిలో ఒకటిన్నర శాతం, వానాకాలంలో రెండు శాతం కడుతాడు. మిగతాది సగం సగం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కడుతారు. ఇన్సూరెన్స్, ప్రీమియం కోసం గత సంవత్సరం రూ.169కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ.224కోట్లు కేటాయించారు. వడ్డీ లేని ఋణాల కోసం గత సంవత్సరం రూ.211కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ.343

కోట్లు కేటాయించారు. ఫామ్‌మెటర్నలైజేషన్ క్రింద గత సంవత్సరం 335కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ.336కోట్లు కేటాయించారు. రైతులకు సబ్సిడి మీద సర్టిఫైడ్ సీడ్ ఇస్తాము. దీనికి గత సంవత్సరం రూ.68కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ135కోట్లు కేటాయించాము. దానితోపాటు నాలుగువేల కోట్లు నాలుగో విడత ఋణమాఫీ కోసం కేటాయించాము. రూ.234 కోట్లు హార్టీకల్చర్‌కు కేటాయించాము. ఇదే హార్టీకల్చర్‌కు సంబంధించి పర్ డ్రాప్ మోర్ క్రాప్ విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 2016-2017లో రాధామోహన్ సింగ్ గారు

میرے پوچھنے پر کہا کہ ارے بھائی آپ کو 112 کروڑ روپے دے دئے۔ آپ لوگوں کا کام اچھا ہو رہا ہے۔ ہمارے لوگوں نے کہا۔ اور پچاس کروڑ روپے دوں گا۔

అని చెప్పి మళ్లీ 50కోట్లు ఇచ్చారు. ఈ సంవత్సరం మేము పెట్టినటువంటి వెయ్యి కోట్లు నాబార్డ్ నుంచి కాకుండా, మరొక రూ.250కోట్ల రూపాయలు కేంద్రం నుంచి ఇస్తామని నాకు హామీ ఇచ్చారు. 2016-2017కు రూ.663కోట్లు బడ్జెట్ ఉంటే, ఇప్పుడు ఇవన్నీ కలుపుకొని రూ.7184కోట్లు అయినది. ఎక్కడికెళ్లినా డ్రిప్, స్ప్రింక్లర్లకు సంబంధించిన అనాము ధరఖాస్తులు చాలా పెండింగ్ ఉన్నాయని గౌరవ శాసన సభ్యులు చెప్పారు. ఈ విషయం పరిశీలనలో ఉన్నది. నిధులు లేవని గౌరవ ముఖ్యమంత్రి గారిని అడిగితే రూ.300కోట్లు సరిపోవని, నాబార్డ్‌కు మీరు అప్లై చేయండని, నేను క్యాబినేట్‌లో పెట్టి రెకమండ్ చేస్తానని చెప్పి, పర్ డ్రాప్ మోర్ క్రాప్ క్రింద 1000కోట్లు ఇప్పించారు. అది ఇప్పుడు బడ్జెట్‌లో ఉంది. లక్షా నలభై ఆరు వేల మంది రైతులకు గానూ, లక్షా ఇరవై ఆరు వేల హెక్టార్ల భూమికి సంబంధించిన ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అవన్నీ కూడా జిల్లాల వారీగా అలాంట్‌మెంట్ చేస్తున్నాము. భారీ సబ్సిడి ద్వారా ఎస్.సి, ఎస్.టిలకు వంద శాతం, బిసిలకు 90శాతం, చిన్నకారు సన్నకారు రైతులు irrespective of caste 90శాతం, మిగతావారికి 85చొప్పున అప్లికేషన్లన్నీ మొత్తం క్లియర్ చేస్తాము.

**4.20 సా.** కూరగాయలు, పళ్లు, పువ్వులు వేసుకున్నారు. కొంత మంది మక్కలు వేసుకున్నారు, పసుపు వేసుకున్నారు. లక్షా 26వేల హెక్టార్లకు వచ్చిన దరఖాస్తులన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 1,000 కోట్ల రూపాయలు, కేంద్రం ప్రభుత్వం కేటాయించే మరొక 250 కోట్ల రూపాయలు మొత్తం కలుపుకుంటే దరఖాస్తులన్నీ క్లియర్ అవుతాయి. మొన్న గౌరవ సభ్యులు చిన్నా రెడ్డి గారు సాయిల్ హెల్త్‌కార్డుల గురించి మాట్లాడారు. ఈ సాయిల్ హెల్త్ పద్ధతి దేశంలో అశాస్త్రీయంగా ఉంది. డ్రై ల్యాండ్‌లో 10 హెక్టార్లకు, వెట్ ల్యాండ్‌లో రెండున్నర హెక్టార్లకు ఒక శాంపిల్ తీసుకోవాలి. కుస్కీలో 25 ఎకరాలు, కరీలో ఆరుంపావు ఎకరాలు. కుస్కీ భూమిలో 25 ఎకరాలు తీసుకుంటే ఏవరేజ్ హోల్డింగ్ రైతుకు ఒక హెక్టారు. పది మంది రైతులకు కలిపి 25 ఎకారాలకు శాంపిల్ తీసుకొని దాన్ని టెస్ట్ చేస్తే అది అందరికీ వర్తిస్తుందా? ఆ 25 ఎకరాల్లో ఒకరికి నల్ల భూమి ఉంటే, ఒకరికి తెల్ల భూమి ఉంటుంది. ఒకరికి ఎర్ర భూమి ఉంటే, ఒకరికి ఇసుక భూమి ఉంటుంది. ఒకాయనకు తేలిక భూమి ఉంటే ఒకాయనకు చౌడు భూమి ఉంటుంది. పోచారం శ్రీనివాస్ రెడ్డి గారికి రక్త పరీక్షను సపరేట్‌గా చేస్తే షుగర్ ఉందా, బి.పి. ఉందా అని నాది నాకు తెలుస్తుంది కానీ పది మందితో కలిపి రక్త పరీక్ష చేసి పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు మీ రక్త పరీక్ష ఇది అంటే ఆ పరీక్ష కరెక్టా అధ్యక్షా? అశాస్త్రీయం.

ఈ విస్తరణ కార్యక్రమం స్పీడ్‌గా జరగడానికి ప్రస్తుతమున్న 1,112 ఎ.ఇ.ఓ. పోస్టులు సరిపోవని గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తే వారు దయతో మరొక 1,000 పోస్టులకు శాంక్షన్ ఇచ్చారు. మొత్తం 2,112 మంది అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లకు పోస్టింగ్ కూడా ఇచ్చాము. ఏ జిల్లాకు ఎంత మందనే లిస్టు కూడా ఉంది. కొంత మంది జాయిన్ కాలేదు. ఈ 2,000 మందికి ఒక్కొక్కరికి 2వేల హెక్టార్లు ఇస్తాము. 5వేల ఎకరాలు. ఇప్పటి వరకూ శాంపిల్ తీశాము. రెండు సంవత్సరాలకు డ్రై ల్యాండ్ 10 హెక్టార్లకు, వెట్ ల్యాండ్ రెండున్నర ఎకరాలకు యూనిట్‌లు తీస్తే రాష్ట్రంలో పది లక్షల యూనిట్‌లు అయ్యాయి. 2015-16 సంవత్సరానికి 5 లక్షల యూనిట్‌లు, 2016-17కు 5లక్షల 34వేల యూనిట్‌లు.

5 లక్షల శాంపిల్స్ టెస్ట్ చేసి 21 లక్షల కార్డులు ఇచ్చాము. ఈ సంవత్సరం 5 లక్షల 34వేల శాంపిల్స్‌లో 4 లక్షల 22వేల శాంపిల్స్ అనలైజ్ అయ్యాయి. Cards on the distribution. అయినా that is not perfect. మేము 2,000 మంది ఎ.ఇ.ఓ.లను 2,000 హెక్టార్లకు ఒకరు చొప్పున అపాయింట్ చేయబోతున్నాము. సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌లు 24 మార్కెట్ కమిటీలో ఉన్నాయి, 11 అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నాయి. 4 మొబైల్‌లో ఉన్నాయి. రోజూ పరీక్ష చేయాలి కాబట్టి సరిపోవు. ఒక్కొక్క ఎ.ఇ.ఓ.కు ఒక మినీ ల్యాబ్ కావాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధా మోహన్ సింగ్ గారికి మూడు నెలల క్రితం నేనే ఒక ఉత్తరం వ్రాశాను. ప్రతి రైతు తన భూమిలో ఎక్కడ టెస్ట్ చేయమంటే అక్కడ చేయడానికి మినీ ల్యాబ్

కావాలి. Every land of farmer shall be identified and sample sent. అందుకు ఒక్కొక్క ఎ.ఇ.ఓ. కావాలి, 2,050 యూనిట్లు కావాలని అడిగాము.

మొన్న ఢిల్లీలో I.C.A.R జనరల్ మీటింగ్ అయితే నేను వెళ్లాను. ఆ రోజు వారు నాకు 4 గంటలకు అపాయింట్‌మెంట్ ఇచ్చి గంటన్నర కూర్చోపెట్టి, ఆర్.కె.వై., పి.కె.వై. పర్ డ్రాప్ మోర్ క్రాప్, సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ అధికారులను అందరినీ పిలిపించి, మంత్రి గారు వచ్చారు.

دیکھو ہماری ریاست کے منسٹر بہت چنگے ہیں ان کی ریاست میں extension کام بہت اچھا کر رہے ہیں۔ 2008 میں بھی لوگ بھرتی کر رہے ہیں ان لوگوں کو mini lab دیا جائے۔

అని చెప్పి సంతకం పెట్టారు. సంతకం అయి ఫైల్ ఫైనాన్స్‌కు వెళితే ఫైనాన్స్ వాళ్లు ఆబ్‌జక్షన్ చెప్పడంతో, నా ముందే ఫైనాన్స్ సెక్రటరీని పిలిపించి

ارے بھائی کیوں روکے تم؟ ریاست کے منسٹر صاحب نے بھیجا، ہم sign کر دیے، تم کون ہیں روکنے والے؟

4రోజుల క్రితం నాకు ఫోన్ చేసి, మంత్రి గారు

منسٹر صاحب! آپ نے دو ہزار پوچھا۔ First phase میں چھ سو دے رہا ہوں۔

అని ఉత్తరం వచ్చింది, డబ్బు కూడా వచ్చింది. వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మిగిలిన 1,400 కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. Under 60:40 basis, దానికి అయ్యే ఖర్చులో 60 శాతం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, 40 శాతం మన రాష్ట్రప్రభుత్వం భరించాలి. ఒక్కొక్క ల్యాబ్‌కు టెండర్ పిలిస్తే 90 వేల నుంచి లక్ష రూపాయల వరకు రావొచ్చు. దానితో 20 కోట్ల రూపాయలు అవుతుంది. అశాస్త్రీయంగా ఉన్న సాయిల్ టెస్టింగ్‌ను శాస్త్రీయంగా ముందుకు తీసుకు వెళదాము. అందుకే ఎవరి భూమిలో వారికి సాయిల్ టెస్ట్ చేస్తే ఏ సాయిల్లో ఏ పంట వేసుకోవాలో తెలుస్తుంది. మైక్రో, మాక్రో రెండు లెవల్లో టెస్ట్ చేస్తేనే ఫలితం ఉంటుంది.

**శ్రీ జి. కిషన్ రెడ్డి:-** రాష్ట్రంలో చాలా ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. ఆ ఇంజనీరింగ్ కాలేజీలను, పాలిటెక్నిక్ కాలేజీలను సాయిల్ టెస్టింగ్ కోసం ఉపయోగించుకుంటే విద్యార్థులకు కూడా అనుభవం వస్తుంది. అలాంటి సూచన బాగుంటుందేమో ఆలోచన చేయండి.

**శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి (వ్యవసాయ శాఖ మంత్రి):-** గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డి గారు చెప్పినట్లుగా మొన్న 1,311 మందిని భర్తీ చేశాము. 1,000 క్రొత్త పోస్టులు, 311 పోస్టులు పాతవి. 1,311 పోస్టుల్లో ప్రపోర్షనేట్‌గా 5+4+1, 4 అగ్రికల్చర్ పాలిటెక్నిక్, 5 అగ్రికల్చర్ డిగ్రీ, ఒక శాతం ఇంజనీరింగ్. అగ్రికల్చర్ ఇంజనీరింగ్‌లో విద్యార్థులు వచ్చి సార్, మీరు పాలిటెక్నిక్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కాలేజీ వాళ్లకు అవకాశం ఇచ్చారు డిగ్రీ అయిన వాళ్లకు కూడా అవకాశం ఇవ్వమని అడిగితే, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇచ్చే జాబ్‌లో పాలిటెక్నిక్ విద్యార్థులతో పాటు బి.ఎస్.సి. అగ్రికల్చర్ చదివిన వారికి కూడా 50 శాతం ఇచ్చే విధంగా మొన్ననే ఫైల్ సంతకం అయింది. వచ్చే ఉద్యోగాల్లో వారిని కూడా భర్తీ చేయబోతున్నాము.

మీరంతా అనుమతిస్తే తమరి అనుమతితో, Centre of Excellency for Horticulture at Jeedimetla కు వెళదాము. కబ్జాదారుల చెర నుంచి ఆ స్థలాన్ని తీసుకొని, 11 కోట్ల రూపాయలతో దీన్ని నిర్మించాము. 6 ఎకరాల్లో పాలీ హౌజ్ కట్టాము. కోటిన్నర రూపాయలు ఖర్చు పెట్టి విత్తనాలు తయారు చేయడానికి క్రొత్త పద్ధతిలో సీడ్‌లింగ్స్ తయారు చేస్తున్నాము. టమాటా, బీరకాయ విత్తనాలకు సీడ్‌లింగ్స్ తయారు చేస్తున్నాము. ఒకే దఫాలో నెలలో 6 లక్షల సీడ్‌లింగ్స్ వస్తాయి. ప్రతి నెల 6 లక్షల చొప్పున సంవత్సరానికి 72 లక్షల మొక్కలను తయారు చేస్తాము. ఒక్క సీడ్‌లింగ్ తయారు చేయడానికి 3 రూపాయల ఖర్చు అయినా, ఎస్.సి., ఎస్.టి., రైతులకు ఫ్రీగా ఇస్తున్నాము మిగతా రైతులకు 25 పైసలకు ఇస్తున్నాము. వంద శాతం జెర్మినేషన్. చౌదరిపల్లి మండలం యాచారం అనే గ్రామంలో ఎకరం భూమి ఉన్న ఎస్.సి. రైతుకు ఇచ్చాము. ఆయన బోరువెల్లో ఆఫ్ ఇంచ్ వాటర్ ఉంది. ఇబ్రహీంపట్నంలోను, యాచారం మండలంలోను వర్షపాతం తక్కువ. 4 నెలల క్రితం నేను అక్కడకు వెళ్లి 4వేల మంది రైతులతో మీటింగ్ పెట్టాను. బిడ్డా మీకు ఏమి కావాలి, బ్రతకడానికి నీళ్లు లేవు, ప్రాజెక్టులు లేవు భూగర్భ జలాలు లేవు మీరు ఎలా బ్రతుకుతారో చెప్పండి ప్రభుత్వం సహాయం చేస్తుందని చెప్పగా, ఆ రైతులు మాకు డ్రిప్ ఇవ్వండి, మల్చింగ్ ఇవ్వండి, విత్తనాల సబ్సిడీ ఇవ్వండి. పందిరి కూరగాయలకు సబ్సిడీ ఇవ్వండి. ఇంటరెస్ట్ ఉన్న వారికి పాలీ హౌస్ ఇవ్వండి, మేము పంటలు పండించుకుంటామని చెప్పారు.

**4.30 సా.** నాలుగువేలమంది రైతులు వస్తే మీటింగ్ పెట్టాము. ఆ మీటింగ్‌లో భూగర్భ జలాలు లేవని బ్రతకడానికి మీకు ఏమి కావాలని అడిగితే వారు మాకు డ్రిప్, మల్చింగ్ , విత్తన సబ్సిడీ, పందిరి కూరగాయలకు సబ్సిడీ, ఇంట్రస్ట్ ఉన్న వాళ్లకి పాలీహౌస్ ఇస్తే పంట పండించుకుంటామని అన్నారు. డ్రిప్ ద్వారా బోర్ వాటర్ ద్వారా పంట పండిస్తామన్నారు , దానికి మేము ఒప్పుకొని ప్రాజెక్ట్ తయారు చేశాము. మంచిరెడ్డి కిషన్‌రెడ్డిగారి నియోజక వర్గం అది.

ఆంజనేయులుగారి నియోజకవర్గం షాద్‌నగర్ డ్రౌట్ ప్రోన్ ఏరియా. అంటే భూగర్భ జలాలు తక్కువగా పడిపోయి నీటి శాతం బాగా తక్కువగా ఉన్న చోట క్లస్టర్స్ తయారు చేశారు. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, చేవెళ్ల, షాద్‌నగర్ అంటే 25 శాతం హైదరాబాద్ పాపులేషన్ కలుపుకొని నాలుగు క్లస్టర్స్‌లో రైతాంగానికి కూరగాయలు, పువ్వులు, పండ్లు పండించడానికి కావలసిన ఇన్‌పుట్స్ ఇవ్వడానికి మేము ఒప్పుకున్నాము. మొదటి క్లస్టర్ ఇబ్రహీంపట్నం నుండి మొదలు పెడుతున్నాము. ఇబ్రహీంపట్నంలో పన్నెండు గ్రామాలు, యాచారంలో 14 గ్రామాలు, మంచాల మండలంలో 12 గ్రామాలు మొత్తం 38 గ్రామాలలో 2780 మంది రైతులను, 1425 హెక్టార్స్‌ను ఐడెంటిఫై చేశాము.

అసెంబ్లీ అవగానే వారితో మీటింగ్ పెట్టి వారికి ఏమేమి కావాలో అవన్నీ తయారు చేశాము. ఈ సంవత్సరం మనకు ఇస్తున్న నిధులు ఎమ్ఐడిహెచ్ క్రింద అందులో రూ.4 కోట్లు 38 గ్రామాల కోసం ఖర్చు పెట్టి పండాల్స్, వెజిటబుల్ సీడ్స్, సీడ్‌లింగ్ సబ్సిడీ పైన ప్లాస్టిక్ క్రేట్స్, స్ప్రేయర్స్, మల్చింగ్స్ ఆర్గానిక్ మాన్యూర్ మొదలైనవన్నీ వారికి సరఫరా చేస్తాము. నేను, గౌరవ శాసనసభ్యులు, స్థానిక నాయకులు, కలెక్టర్‌గారు మీటింగ్ పెట్టి వాటన్నిటినీ వారికి పంపిణీ చేస్తాము. ప్రతి మనిషి ఆఫీసుకు వచ్చి డ్రిప్ కావాలని, విత్తనాలు కావాలని బిచ్చమెత్తే పరిస్థితి లేదు. అప్లికేషన్ తీసుకొని ప్రాసెస్ చేయడం, శాంక్షన్ ఇవ్వడం జరుగుతుంది. ఈ ప్రాసెస్‌లో మూడు మండలాలు, హైదరాబాదు శివారు ప్రాంతాలలోని 7.7 లక్షల పాపులేషన్ కవర్ అవుతుంది. వారికి మొత్తం 92, 425 మెట్రిక్ టన్నుల కూరగాయాలు కావాలి. మా లెక్క ప్రకారం 44వేలు. ఇంకా 42వేలు కూరగాయలు పండే విధానానికి ప్రోత్సహిస్తాము.

అంతేగాక హరీష్‌రావుగారు చెప్పినట్లుగా హైదరాబాద్‌కు వస్తే అడుగడుగునా దోపిడీ, బండ్లు టెంపోలు ఆపుతారు, ఆఖరికి మార్కెట్‌కు పోతే నువ్వు అమ్ముకోనే వెళ్లాలి కదా, నేను చెప్పిన ధరకు ఇవ్వు, 12 శాతం కమీషన్, పది శాతం మధ్యవర్తికి డబ్బాకు పది రూపాయలు, కమీషన్ 12 శాతం అని రకరకాలుగా దోచుకుంటున్నారు. అవన్నీ పోగా రైతుకు వచ్చేది ధరలో యాభై శాతమే. కర్నాటక, ఆంధ్ర నుండి వెహికిల్స్ వస్తాయి. వాళ్లు పోటీ పడతారు. నేను జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి రింగ్‌రోడ్‌కు ఆనుకొని బొంగులూరు గ్రామంలో కొంత స్థలం ఇమ్మని అడిగాము. రఘునందన్ కలెక్టర్‌గారు అక్కడ రెండు ఎకరాల స్థలం కేటాయించారు. అక్కడ కాంపౌండ్ వాల్‌తో స్ప్రేయర్స్, స్ప్రింక్లర్స్‌తో మార్కెట్ యార్డ్ కోటి రూపాయలతో కట్టాలని అనుకుంటున్నాము. రైతు ఇంకా మధ్యదళారుల వద్దకు పోకుండా ఉత్పత్తి దారు, కొనుగోలు దారుకు మాత్రమే లింక్ ఉంటుంది. బ్రోకర్స్ ఉండరు. అలా కట్టించి 15 టన్నుల కెపాసిటీ గల మొబైల్ కోల్డ్ స్టోరేజ్ నిర్మిస్తాము. రైతు అమ్ముకోగా మిగిలింది ధైర్యంగా అక్కడ పెట్టుకుని వెళ్లి మరల ఉదయమే వస్తాడు. స్ప్రింక్లర్స్ పెడతాము కాబట్టి వేడిని తట్టుకొని మార్కెట్ యార్డ్‌లో కూరగాయలు చెడిపోవు. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ మార్కెట్ యార్డ్స్ బొంగులూరులో ఒకటి, మేడ్చల్ జిల్లా కీసరలో ఒకటి పెడుతున్నాము. నాలుగు క్లస్టర్స్‌కు రైతాంగానికి విత్తనం ఇస్తూ , డ్రిప్‌తో పంట పండిస్తాడు. పంట పండేలోపు మార్కెట్ ధర కట్టిస్తాము. ఇక హైదరాబాద్ రానవసరం లేదు. బ్రోకర్‌తో పని ఉండదు. ఉత్పత్తి చేసే సమయానికి డబ్బులు ఎమ్ఐడిహెచ్ క్రింద తీసుకొని అక్కడ కట్టించుకుంటాము. అవసరం వస్తే అందరం వెళ్లి వద్దాము. ఆ రైతు అక్కడ మధ్య దళారీ ప్రమేయం లేకుండా అమ్ముకుంటాడు. దాని కోసం ప్లాన్ చేశాము. అది కూడా త్వరలోనే అమలు చేస్తాము.

హార్టీకల్చర్: మనది కొత్త రాష్ట్రం . ఇంతకు ముందు పాలీ హౌసెస్ స్కీమ్ మన రాష్ట్రానికి సంబంధించిన స్కీమ్ కాదు. అది సెంట్రల్ స్కీమ్. ఎమ్ఐడిహెచ్ క్రింద యాభై శాతం సబ్సిడీ క్రింద కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. గతంలో అనేక సంవత్సరాలు ఇచ్చారు. కాని చాలా తక్కువ. అంటే మన రాష్ట్రం విడిపోయేనాటికి పది సంవత్సరాలలో 129 ఎకరాల 32 గుంటలు ఇచ్చారు. Subsidy has been given only Rs.24 Crores. మన గౌరవ ముఖ్యమంత్రిగారు పాలీహౌస్ వల్ల పంటలకు దిగుబడి వస్తుంది, నాణ్యత వస్తుందని, మంచి రేటు వస్తుందని , వారు స్వయాన రైతు కాబట్టి చెప్పారు. ఈ మూడు సంవత్సరాలలో 1087 ఎకరాలు శాంక్షన్ చేశాము. 700 పై చిలుకు పాలీ హౌస్‌ల నిర్మాణం అయ్యాయి, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయి. దేశంలో హర్యానా మనకంటే ఎంతో ముందు పాలీహౌస్‌లు మొదలు పెట్టి 408 ఎకరాలు, కర్నాటక 358 ఎకరాలు రూ.64 కోట్లతో, మహారాష్ట్ర 328 ఎకరాలు రూ.34 కోట్లతో, తమిళనాడు344 ఎకరాలు రూ.59 కోట్లతో, పంజాబ్ 303 ఎకరాలు రూ.51 కోట్లతో, ఆంధ్రప్రదేశ్ 88 ఎకరాలు రూ.21 కోట్లతో, ఉత్తరప్రదేశ్ 74 ఎకరాలు రూ.10 కోట్లతో, కేరళ 43 ఎకరాలు రూ.7 కోట్లతో, వెస్ట్ బెంగాల్ 38 ఎకరాలు రూ.8 కోట్లతో, మన తెలంగాణలో1087 ఎకరాలలో పాలీ హౌస్‌ల నిర్మాణం చేపట్టాము.

హర్యానా నుండి వచ్చి తాము పది సంవత్సరాల నుండి చేస్తున్నాము, మీరు

ارے بھائی ہم لوگ دس سال سے کام کر رہے ہیں۔ ہم سال میں [illegible] construction [illegible] کرتے تو آپ لوگوں نے کیا کیا؟ ان لوگوں نے تعریف کی۔

ఇందులో చిన్న సమస్య కూడా ఉంది. ఎంపెనల్‌మెంట్ కంపెనీలు తయారు చేసేవి బాగున్నాయి. గ్యారంటీ ఉంటాయి. లిస్ట్ చేస్తే ఏడుగురు సెలెక్ట్ అయ్యారు. రిజిస్టర్డ్ కంపెనీలు 30 ఉన్నాయి. వాటి మీద నమ్మకం లేదు. చెడిపోతాయి. ఎంపెనల్‌మెంట్ కంపెనీలు నిర్మించబడే పాలీ హౌస్‌లే గట్టిగా ఉంటాయి. వాటికి మేము ప్రాధాన్యత ఇస్తున్నాము. 1087 ఎకరాలకు శాంక్షన్ ఇచ్చాము. 700 ఎకరాల పైచిలుకులో పంటలు పండించారు. నేను మీకు బోగస్ చెప్పడం లేదు. ఎక్కడో ఒక చోట ఫెయిల్ కావచ్చు.

ఎస్‌సి, ఎస్‌టి రైతులు బి. శ్రీనివాస్ నర్సాపూర్ మండలం, ఇబ్రహీంబాద్ ఒక ఎకరం పాలీహౌస్ ఇచ్చాము, మొదటి సంవత్సరం క్యాప్సికమ్ పెట్టాడు, అందులో కల్టివేషన్ ఖర్చు రూ.3లక్షలు, ఈల్డింగ్ ఎకరానికి 40 టన్నులు, మార్కెట్ ధర మెట్రిక్ టన్నుకు రూ.20వేలు, గ్రాస్ రిటర్న్స్ రూ.10 లక్షలు, నెట్ రిటర్న్ రూ.5 లక్షలు నాలుగునెలల్లో వచ్చిందని చెబితే మేము వ్రాసుకున్నాము. ఎస్‌సి, ఎస్‌టిలకు ఇచ్చినప్పుడు 75 శాతం సబ్సిడీ ఉంది 25 శాతం కోసం బ్యాంక్ వాళ్లు ఎస్‌సి, ఎస్‌టి వారిని ఏమి తాకట్టు పెడతావు, ఏమి జమానత్ ఇస్తావని అడుగుతారు కాబట్టి 100 శాతం సబ్సిడీ ఇద్దాం శీనన్నా అని ముఖ్యమంత్రిగారు అన్నారు.

**4.40 సా.** భారతదేశంలోనే మన రాష్ట్రం ఫస్ట్ అధ్యక్షా. మేము ఇంతకు ముందు 75 శాతం సబ్సిడీ ఇచ్చాము. నవీన్ కుమార్ అనే వ్యక్తి, బీబీ పూర్, డిచ్‌పల్లి నిజామాబాద్‌కి చెందినవారు. ఆయన తను పొలంలో చేమంతి పూలు పెట్టారు. మూడు నెలలకి 8 లక్షలు ఖర్చు అయ్యింది. మూడు పంటలకి టోటల్ గ్రాస్ ఇన్‌కమ్ రూ. 16 లక్షలు వచ్చింది అధ్యక్షా. నంబర్ ఆఫ్ ఫ్లవర్స్ పర్ ఎకర్ రెండు లక్షలు అధ్యక్షా. నేను స్వయంగా వెళ్లాను. ఇంకొక ఫార్మర్ ఎస్సీ అధ్యక్షా. ఆయన పేరు పెద్ద రాములు, బుగ్గయ్య, మల్లేపల్లి, వికారాబాద్‌కు చెందిన వ్యక్తి. ఆయన పావు ఎకరం భూమిలో క్యాప్సికమ్ పెట్టారు. ఆయనకు ఖర్చులు పోగా లక్షా యాభై వేల రూపాయలు వచ్చాయి. ఇది వారిచ్చిన స్టేట్‌మెంటే. మనం ఊహించినది కాదు. చివరిగా, ఒక ఎస్టీ వ్యక్తి ఉన్నారు. ఆర్. శాంతభాను నాయక్, మొబత్‌నగర్, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లాకు చెందిన వ్యక్తి, మూడు ఎకరాలలో క్యాప్సికమ్, కుకుంబర్ పంటను వేశారు. పర్ ఎకర్ నలభై టన్నుల ఈల్డ్ వచ్చింది. మార్కెట్ ప్రైస్, కేజికి రూ.10-12 రూపాయలుంది. ఆవిడకి గ్రాస్ రిటర్న్స్ రూ. 16 లక్షలు, నెట్ రిటర్న్స్ రూ. 8 లక్షలు వచ్చింది అధ్యక్షా. మనం అర్థరాత్రికి అర్థరాత్రే అందరినీ మార్చలేము. లక్ష కి.మి ప్రయాణం చెయ్యాలంటే, ఒక్క అడుగుతోనే మొదలవుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, పాలీ హౌస్‌లకు, హార్టికల్చర్‌కు వెయ్యి కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెట్టుకున్నాము. దేశంలో పసుపు పండించడంలో మన రాష్ట్రం మొదటి స్థానంలో, పండ్లు పండించడంలో మూడవ స్థానంలో ఉన్నాము. మన రాష్ట్రంలో 7 లక్షల 39 వేల హెక్టార్లలో, పండ్లు, కూరగాయలు, పూలు, సుగంధద్రవ్యాలు పెట్టుకున్నాము. మొత్తం 90,000 మెట్రిక్ టన్నులలో వాటిని పండిస్తున్నాము. అయినా ఇంకా గ్యాప్ ఉంది. దాన్ని ఫిలప్ చేసుకోడానికి మనకు బోర్‌వెల్స్ కూడా ఉన్నాయి అధ్యక్షా. రాష్ట్రంలో 20 లక్షల బోర్‌వెల్స్ ఉన్నాయి. 17-18 లక్షల హెక్టార్ల భూమి ఉంది. చిన్నగా, బోర్‌వెల్స్ క్రింద ఉన్న రైతాంగానికి డ్రిప్, స్ప్రింక్లర్స్ సౌకర్యం కల్పించి తక్కువ నీటితో ఎక్కువ పంట వచ్చే విధంగా రైతాంగాన్ని ప్రోత్సహిస్తున్నాము. ఉదాహరణకు విజిటబుల్స్‌కి సంబంధించి మనకు చాలా గ్యాప్ ఉంది. మొత్తం ప్రొడక్షన్ 28 లక్షల టన్నులైతే, మన కన్‌జంప్షన్ 39 లక్షల టన్నులు. స్పైసిస్‌కి సంబంధించి 7లక్షల 31 వేల టన్నులైతే, మన వాడకం మూడు లక్షల టన్నులే. ఆనియన్స్‌లో తక్కువ, ఫ్రూట్స్‌లో ఎక్కువగా మన వాడకం ఉంది. రైతాంగానికి మీరేమి చేస్తున్నారు అని సభ్యులు అన్నారు. కేవలం 4 క్లస్టర్స్ కాదు, మొత్తం 54 క్లస్టర్స్ తయారు చేశాము. ఇబ్రహీంపట్నంలో ఫస్ట్ క్లస్టర్ తయారుకాబోతోంది. ఆ క్లస్టర్ ద్వారా రెండు వేల మంది రైతులకు సంబంధించి 4-5 వేల ఎకరాలకు అన్ని ఇన్‌పుట్ సబ్సిడీలు ఇచ్చి, వారి ఆదాయాన్ని పెంచే విధంగా చేస్తున్నాము. మొన్న నేను దవాఖానాలో ఉన్నప్పుడు రాములు అనే రైతు వచ్చాడు. నేను లోపలుంటే, మా ఆఫీసర్లు వచ్చి రాములు వచ్చాడు సార్ అని చెప్పారు. ఆయన టమోటాల బుట్ట పట్టుకొని వచ్చాడు. ఎందుకు వచ్చాడు అని అడిగాను. మీరు మొన్న విత్తనాలు ఇచ్చారంట అని మా అధికారులు చెప్పారు. ఒక ఎకరానికి 12 వేల మొక్కలు వచ్చాయని ఆయన చూపించాడు, ఆ వార్త టీవీలలో వచ్చింది. ఒక చెట్టుకు పది కిలోల టమోటాలు వచ్చాయి. అధ్యక్షా 12 వేల చెట్లు అంటే లక్షా ఇరవై వేల కిలోలన్నమాట. ఎంతకు అమ్ముతున్నావు రాములు అని నేను అడిగాను. కిలో టమోటా ధర మార్కెట్‌లో 9-10 రూపాయలకు

పోతుంది ఇప్పుడు అన్నాడు. రేపు ఎండాకాలంలో ఇంకా రేటు పెరుగుతుంది అధ్యక్షా. అంటే, పన్నెండు లక్షల రూపాయలు ఆదాయం వచ్చింది అధ్యక్షా. ఆ సంతోషం తట్టుకోలేక ఆయన దవాఖానాకు టమోటాల బుట్ట తీసుకొని వచ్చాడు. ఎందుక తెచ్చావు రామన్న అని అడిగాను. సార్, నువ్వు నాకు జీడిమెట్ల దగ్గర విత్తనాలు ఇచ్చావు, ఒక్క విత్తనం కూడా ఫెయిల్ కాలేదు. మీకు సంతోషంతో ఈ టమోటాలు ఇస్తున్నానని చెప్పాడు. హార్టీకల్చర్ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడంలో ప్రభుత్వం ఇచ్చే రాయితీని ఆయన స్వీకరించి, సద్వినియోగపరచుకొని పంట పండించాడు. ఆ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 54 క్లస్టర్స్ తయారుచేస్తున్నాము. ఎంత ఖర్చు అయినా ఫరవాలేదు, క్లస్టర్స్ తయారుచెయ్యమని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. మీరు క్లస్టర్స్ తయారు చేయండి, దాని ప్రకారం మనం పంట పండించుకుందామని చెప్పారు. ఆ విధంగా ఫస్ట్ క్లస్టర్ ద్వారా ఇబ్రహీంపట్నంలో పంట పండించాము. వాస్తవంగా నేను జూన్ 2వ తేదీన ప్రమాణస్వీకారం చేశాను. 7వ తేదీన బోయిన్‌పల్లి మార్కెట్‌కు వెళ్లాను. సెక్రటరీకి చెప్పకుండా ఉదయం ఆరు గంటలకే అక్కడికి వెళ్లాను. కూరగాయలేంటి, అక్కడి కథ ఏంటి అని వెళ్లాను. వాళ్లంతా తెలంగాణ పిల్లలు కాబట్టి వెళ్లగానే నన్ను గుర్తుపట్టారు. 200-300 మంది జమ అయ్యారు. అప్పటికప్పుడు పూల దండలు, కండువ తీసుకొచ్చి నాకు వేశారు. ఏమిటిది అంటే, మా సార్ కదా మీరు అని అన్నారు. నిజామాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, రంగారెడ్డి, ఖమ్మం, నల్గొండ జిల్లాల నుండి వాళ్లు వచ్చారు. మీరు ఎందుకు వచ్చారంటే, మేము ఊళ్లలో ఇదివరకూ చేపలు పట్టేవాళ్లం. ఇప్పుడు ఆ వృత్తి మరచిపోయాము, చేపలు మా ఊరిలో వేయడం లేదు, బ్రోకర్లే చేపల చెరువులు చేసుకుంటున్నారు, తక్కువ ధరకు కొంటున్నారు, మాకు ఏమి మిగలడం లేదని, ఆ వృత్తిని మానుకొని ఇక్కడికి వచ్చామన్నాము. నేను వాస్తవం చెబుతున్నాను. మూడు వందల మందిని సంప్రదిస్తే, 300 మంది జిల్లాల నుండి వచ్చిన వారే అధ్యక్షా. హైదరాబాద్ జనాభా ఎందుకు పెరుగుతుందంటే గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు, రైతు అనుబంధ సంఘాలలో పనిచేసే వారికి మౌలిక సదుపాయాలు లోపించడం వల్ల, పొట్ట చేతిన పట్టుకొని ఇక్కడికి వచ్చి ఫుట్‌పాత్‌ల మీద పడుకుంటున్నారు. మీరు ఎక్కడ పడుకుంటున్నారని వారిని అడిగాను, ఇదే సార్ మా పడుకునే స్థలం అని ఫుట్‌పాత్‌లను చూపించారు. మరి దొడ్డికి ఎక్కడికి వెళ్తారని అడిగాను, అదిగో ఆ పక్కన ఉంది దొడ్డి, అక్కడికి వెళ్తామని చెప్పారు. టిఫిన్ ఎక్కడ తింటారు అంటే, ఇదే తింటామని చెప్పారు. ఇంత దుర్భరమైన బతుకు బతుకుతున్నారు అధ్యక్షా. కన్న తల్లిని, కట్టుకున్న భార్యను ఊరిలో వదిలిపెట్టి ఇక్కడికి వచ్చి ఈ విధంగా బతుకుతున్నారు. పరిస్థితి ఈ విధంగా ఉంది అని చెబుతున్నారు. బోయినపల్లికి వెళ్లి నేను కళ్లారా చూశాను. అన్ని జిల్లాల నుండి రైతులు అక్కడికి వచ్చారు. వారిని తిరిగి గ్రామాలకు పంపాలి. వ్యవసాయం చేసుకునే వారిని, పండ్లు పండించే వాళ్లకి, కూరగాయలు పండించుకునే, వాళ్లకు, గొర్రెలు పెంచుకునే వారికి, చేపలు పెంచుకునే వాళ్లకి సబ్సిడీ ఇస్తే హైదరాబాదులో ముప్పై శాతం జనాభా ఖాళీ అవుతుంది. అది నా విశ్వాసం అధ్యక్షా. ఆ లెక్కను సార్‌కి చెబితే ఇమ్మిడియేట్‌గా స్పందించి యస్, యు, గో ఎహెడ్ అని అన్నారు. అప్పుడు ఆ శాఖ మంత్రిగా శ్రీనన్న లేడు, నేను ఉన్నాను. ఇప్పుడు 75 శాతం సబ్సిడీ ఇస్తున్నారు. అప్పుడు ఎన్.సి.డి.సి ద్వారా లోన్ తీసుకున్నాము. వసుదా మిశ్రా మన స్టేట్ అమ్మాయి, ఆవిడ 10.7 పర్సెంట్ ఇంట్రస్ట్‌తో, మనకు సహకరించి రూ. 470/- కోట్లు అలోన్ రూపంలో ఇప్పించారు. అట్లా ఆ స్కీమ్ స్టార్ట్ అయ్యింది. ముఖ్యమంత్రి గారు ఆలోచించి, అరవై పర్సెంట్ లోన్ రైతులు ఎక్కడ మోస్తారని, బ్యాంకు లేదు, ఏమి లేదని, సబ్సిడీ, బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్, రెండూ అయితేనే బాగుంటుందని శ్రీనన్న అధ్యక్షతన కమిటీ వేశారు. దాని పర్యవసానమే, గొర్రెలు, చేపలు, మేకలు పెంపకందార్లకు సబ్సిడీ ఇస్తున్నాము అధ్యక్షా. బీసీలందరికీ, గొర్రెలు పెంచడానికి ఇస్తారా అని అడిగారు. బీసీలలో ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, సెక్రటరీలు, మహామేధావులున్నారు. ఎవరి వృత్తి వాళ్లు చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వృత్తి రీత్యా బతుకుతున్న వాడికి మనం సబ్సిడీ ఇస్తున్నాము కాని ఐఏఎస్ చదువుకున్న వాడిని, ఐపీఎస్ చదువుకున్న వాడిని పిలిచి, నువ్వు రా, నీకు గొర్రెలిస్తామని అని తీసుకెళ్లి ఇవ్వడం లేదు. Those people are living in the villages. They left their villages to the city. They shall go back to their respective villages.

**4.50 సా.** ఆ లక్ష్యంతోనే మనందరం ముందుకు పోదాం. సభ్యులు చిన్నారెడ్డి గారిచ్చిన మంచి సలహాలు ఇంకా ఉన్నాయి. మా ప్రభుత్వం భేషజాలకు పోకుండా ప్రతిపక్షాలిచ్చిన సలహాలను స్వీకరించి తప్పులుంటే సవరించుకుంటుంది. ఏ ఒక్క వ్యక్తి ఆలోచిస్తే సాధ్యమయ్యేది కాదు. కాబట్టి అవసరమనుకుంటే సభాపతిగారు అనుమతిస్తే మనందరం ఈ సమావేశాలు ముగిసేలోపల

జీడిమెట్లలోని ఎక్సలెంట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని విజిట్ చేద్దాం, దీనిని కేంద్రప్రభుత్వ అధికారులు కూడా ప్రశంసించారు.

ارے، اتنا اچھا کیا تم لوگوں نے! ہم نے ملک میں کہیں بھی نہیں دیکھا۔ یہ پہلی بار دیکھنے میں آ رہا ہے۔

సభాపతిగారు అనుమతిస్తే ప్రత్యేక బస్సులో అక్కడి వెళ్లి ఎక్సలెంట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని విజిట్ చేసి అక్కడే భోజనం చేసి వద్దాం. అక్కడికి వెళితే పెద్దలు జీవన్‌రెడ్డి గారిలాంటి అనుభవజ్ఞులు ఇంకా మంచి సలహాలు ఇవ్వగల్గుతారు.

نہیں بیٹا، کچھ غلطی ہے تو کرو۔ کریں گے۔

మా నెత్తిమీద కిరీటం కిందపడదు. మంచి సలహాలను స్వీకరించడానికి భేషజాలకు, పట్టింపులకు పోవద్దు. భేషజాలకు, పట్టింపులకు పోతే అభివృద్ధి జరగదు. సంపత్ కుమార్ తమ్ముడు నా దగ్గరికొచ్చి రెండు, మూడు కంపెనీలు నకిలీ సీడ్ విషయంలో రైతులకు నష్టపరిహారం చెల్లించడం లేదని చెబితే వెంటనే కమీషనర్‌ను, మా సెక్రటరీని, ఇంకా ఇతర అధికారులను పిలిపించి

اگر تیرے seeds کی وجہ سے ہمارے کاشتکار کو نقصان ہوا تو تیرا licence منسوخ ہو جائے گا۔ تیری دکان آج ہی بند ہو جائے گی۔ اگر پیسہ بھیجنا ہے تو بھیجو۔

నష్టపరిహారం చెల్లించని కంపెనీల లైసెన్సు రద్దు చేస్తామని చెబితే రెండు కంపెనీలు రైతులకు నష్టపరిహారం చెల్లించాయి. ఒక్క కంపెనీ మాత్రం నష్టపరిహారాన్ని చెల్లించలేదు. ఆ కంపెనీని కూడా మా కమీషనర్ గారు పిలిపించి మాట్లాడి నష్టపరిహారాన్ని ఇప్పించడం జరుగుతుంది.

ضرور اس کو بلائیں گے۔

మనం రైతు బిడ్డలం కాబట్టి రైతు కంట నీళ్లు చూడకూడదు. రైతు సుఖంగా ఉండే విధంగా పార్టీలకు అతీతంగా అందరం కలిసి ముందుకు సాగుదామని మనవిచేస్తున్నాను. ఆలంపూర్ రైతు అయినా, నా భాన్సువాడ రైతు అయినా ఒక్కటే. రైతులు బాగుపడాలంటే పెద్దలిచ్చిన సలహాలు, సూచనలు వినాలి. మనకు ఉపయోగకరంగా లేని వాటిని పక్కనపెట్టాలి.

ఇన్‌పుట్ సబ్సిడి ఇప్పటివరకు రూ.702 కోట్లు విడుదలయ్యాయి. గతంలో తీవ్రమైన కరవు వచ్చినందున గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి కోసం రూ400 కోట్లు, పట్టణ ప్రాంతాలలో రూ.150 కోట్లు ఖర్చు చేశాము. ఇప్పుడు రూ.700 కోట్లు విడుదలయ్యాయి. భట్టి విక్రమార్కగారు మాట్లాడుతూ ఈ సంవత్సరం కూడా వడగండ్ల వాన పడిందని చెప్పారు. నిన్న మా నియోజకవర్గంలో కూడా వడగండ్ల వాన పడితే నా ఆరోగ్యం బాగలేకపోయినా ఫీల్డ్ విజిట్ చేసి వచ్చాను. బోధన్ ఏరియాలో ఎంపీ కవిత గారు తిరిగారు. ఎమ్మెల్యే షకీల్ గారు కూడా తిరిగారు. అధికారులంతా అదే పనిలో ఉన్నారు. వడగండ్ల వాన పడి పంట నష్టపోయిన రైతాంగానికి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామని చెప్పమని నాకు గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాబట్టి తప్పనిసరిగా వారికి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాము.

సీడ్ కార్పోరేషన్ ద్వారా సీడ్ ప్రొడక్షన్‌ని సీడ్ విలేజ్ ప్రోగ్రాం ద్వారా కూడా తీసుకొని 48వేల మంది రైతులను ఇన్‌వాల్వ్ చేశాము. సీడ్ విలేజ్ ప్రోగ్రాంలో గ్రామాలను ఎంపిక చేస్తాము. ఆ యొక్క గ్రామాలలో 48 మందిని ఎంపికచేసి వారికి ఫౌండేషన్ సీడ్ ఇచ్చాము. Number of units 2,187, each unit 50 acres. In 21,870 hectors foundation seed distributed 51,819 quintals. Number of formers covered 54,675, expected seed production of all variety i.e paddy, Soya bin, red gram, green gram, Bengal gram, groundnut expected seed production is 4,83,046 quintals. సీడ్ విలేజ్ ప్రోగ్రాం కింద సబ్సిడీపైన సీడ్ ఇచ్చాం. వీటితోబాటు ప్రభుత్వానికి 10 సీడ్ ఫామ్స్ ఉంటే గత అనేక సంవత్సరాలుగా అవి మూతబడ్డాయి. నా నియోజకవర్గంలోని బొప్పాస్‌పల్లిలో కూడా ఒక సీడ్‌ఫాం ఉన్నది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కూడా ఉన్నది. కానీ మా దగ్గర 400 ఎకరాలు, మాల్‌తుమ్మెద దగ్గర 800 ఎకరాలుంటే వాటిని శుభ్రపరిచి సీడ్‌చైన్ ప్రోగ్రాం కింద బ్రీడర్ సీడ్‌ను తీసుకొచ్చి ఆ సీడ్‌ఫాంలో ఫౌండేషన్ సీడ్‌ను తయారు చేస్తున్నాము. ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా బ్రీడర్ సీడ్‌ను తీసుకొని బొప్పాస్‌పల్లి ఫాంలో ప్రస్తుతం బోర్ వేయించి మెయిన్ ప్లాంటుకు రూ.65 లక్షలు ఖర్చుచేసి పైప్‌లైన్‌లు వేయించి 200 ఎకరాలు ఈ సంవత్సరం సాగులోకి తీసుకొచ్చాం. బ్రీడర్ సీడ్ నుంచి ఫౌండేషన్ సీడ్‌ను ప్రాసెస్ చేసి రైతులకు అందించాలి. ఫౌండేషన్ సీడ్‌ని రైతులకిస్తే వారు సర్టిఫైడ్ సీడ్‌ను ప్రొడ్యూస్ చేస్తారు. ఆ సర్టిఫైడ్ సీడ్‌ను వాళ్లు ప్రాసెస్ చేసి రైతాంగానికి సబ్సిడీ మీద సీడ్ ఇవ్వాలి. ఇంత పెద్ద ప్రాసెస్ ఉంటుంది. దాని కోసమని ఈ మధ్యనే బొప్పాస్‌పల్లిలో నేను, మా కమీషనర్‌గారు వెళ్లి అక్కడ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ అవసరం కాబట్టి

ఒక గోడౌన్‌ను మరియు సీడ్ ప్రాసెస్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నాము.

5.00 సా. జుక్కల్ ప్రాంతంలో సోయాబీన్ అధికంగా పండుతుంది. బొప్పాస్‌పల్లిలో చేపడుతున్న విధంగానే ఏ ప్రాంతానికి కావాల్సిన విత్తనాలను ఆ ప్రాంతంలోనే ఉత్పత్తి చేసి రైతంగానికి ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నాము. సీడ్ విషయంలో సీడ్ బౌల్ ఆఫ్ ది కంట్రీ అని ముఖ్యమంత్రి గారు తెలియజేసిన విధంగా ముందుకు వెళ్తున్నాము. ఆ దిశగా కొన్ని ఫలితాలు వస్తున్నాయి. ఎక్కడ కాంప్రమైజ్ కావడం లేదు.

నిన్న రామన్న మరియు కిషన్‌రెడ్డి గారు ఇన్సూరెన్స్ స్కీము గురించి చెప్పారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన క్రింద లోకలైజ్డ్ డ్యామేజ్ స్కీము, వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్సూరెన్స్ స్కీము, యునైటెడ్ ఇన్సూరెన్స్ ప్యాకేజ్ స్కీములను పథకాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. మా తెలంగాణ ప్రాంతంలో వడగళ్లు, అకాల వర్షాలు అధికంగా వస్తాయని, మండల మరియు గ్రామ యూనిట్‌గా ఇన్సూరెన్స్ చేయడం వల్ల లాభం లేదని ముఖ్యమంత్రి గారి ఆదేశం మేరకు మీ అందరి సహకారంతో 2016వ సంవత్సరంలో శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపించాము. ఈ మధ్య కాలంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గారిని కలిసిన సందర్భంలోనూ ఈవిషయమై కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం మన కోరికను మన్నించి హేల్ స్ట్రామింగ్, వాటర్ లాగింగ్, పోస్ట్ హార్వెస్టింగ్ అంటే వడగళ్ల వల్ల నష్టం, పంట కోసిన తరువాత 14 రోజుల వరకు నీట మునిగి ఉంటే, వీటికి ఫార్మరే యూనిట్‌గా తీసుకుంటారు. ఈ పథకం క్రింద 2016వ సంవత్సరం ఖరీఫ్‌లో దాదాపు 224 కోట్ల రూపాయల ఇన్సూరెన్స్ ద్వారా పరిహారం వచ్చే అవకాశం ఉంది. 6.8 లక్షల రైతుల్లో ఎవరైతే నష్టపోయారో వారికి పరిహారం వచ్చే అవకాశం ఉంది. కానీ, ఇందులో చిన్న లోపం ఉన్నదని గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారికి మనవి చేస్తున్నాను.

లోకలైజ్డ్ డ్యామేజ్డ్ స్కీము, యూనిఫైడ్ ప్యాకేజ్డ్ సీము చాలా బ్రహ్మాండంగా ఉన్నాయి. యూనిఫైడ్ ప్యాకేజ్డ్ స్కీము క్రింద నా జిల్లా నిజామాబాద్‌ను పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగింది. ఈ స్కీము ద్వారా 80వేల రైతులు కవర్‌అయ్యారు. కేంద్రం ఇచ్చిన స్కీముల్లో ఇది చాలా మంచి స్కీము. ప్రమాదవశాత్తు రైతులెవరికైనా శాశ్వత అంగవైకల్యం జరిగితే రూ.12 ప్రీమియం చెల్లించినట్లైతే రెండు లక్షల పరిహారం, సాధారణంగా చనిపోతే రూ.330 ప్రీమియం చెల్లిస్తే రూ. రెండు లక్షల పరిహారం, ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇండ్లు, ఇంట్లోని సామానులు దెబ్బతిన్నట్లైతే ఇంటికి రూ.50,000 మరియు వస్తువులకు రూ.20,000 పరిహారం, రైతు తల్లిగానీ తండ్రి చనిపోతే రూ.375 ప్రీమియం చెల్లించనట్లైతే రూ.50,000లను కొడుకు పేరున డిపాజిట్ చేస్తారు. మోటార్‌కి రూ.475 ప్రీమియం చెల్లించినట్లైతే మోటారు చెడిపోతే మోటారు కాస్ట్ ఇస్తారు, ట్రాక్టర్‌కి రూ.2730రూపాయలు ప్రీమియం చెల్లించినట్లైతే డ్యామేజ్ జరిగితే డ్యామేజ్ డబ్బులు చెల్లిస్తారు. చిన్నా రెడ్డి గారు చెప్పినట్టుగా ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేలా చర్యలు తీసుకోవాలని కేంద్రానికి సిఫార్సులు చేద్దాము.

ఉదాహరణకు మెదక్ జిల్లాలో 12 పంటలు పండే సమయంలో మేజర్ పంటనే విలేజ్ యూనిట్‌గా తీసుకుంటారు, రైస్ అధికంగా పండితే దానినే విలేజ్ యూనిట్‌గా తీసుకుంటారు, మిగతా మేజ్, సోయా మొదలైన వాటిని మండల లేదా ఏరియా యూనిట్‌గా తీసుకుంటారు. మీ దగ్గర రైస్ యూనిట్‌గా తీసుకున్నప్పుడు ఉదాహరణకు మీ మాచారంలో గ్రామంలో పంట నష్టపోతే విలేజ్ యూనిట్‌గా తీసుకోవడం సంతోషకరం, కానీ కిషన్ రెడ్డి గారు ఈ పథకంలో కొంత సమస్య ఉన్నది. గ్రామంలోని వెయ్యి ఎకరాల్లో 4 ర్యాండమ్ శాంపిల్స్ తీసుకుంటారు. ఆశాంపిల్స్‌ను లెక్కకడితే హెక్టారుకి వెయ్యి కిలోలు వచ్చినట్లైతే, ఈసారి తక్కువగా పంట దిగుబడి వచ్చిందని వెంటనే ఇన్సూరెన్స్ ఇవ్వకుండా, గత ఐదు సంవత్సరాల ఆవరేజీని అనగా థ్రెష్ హోల్డ్-ఈల్డ్ తీసుకొంటారు. గత 5సంవత్సరాల్లో 1500 కిలోలు ఏవరేజ్‌గా వచ్చి ఇప్పుడు 1000 కిలోలే వచ్చినందున మిగతా 500 కేజీలకు పంట పరిహారం చెల్లిస్తారు. లేదా గత ఐదు సంవత్సరాల ఆవరేజ్ 800 కిలోలే వచ్చినట్లైతే గతం కన్నా ప్రస్తుతం అధికంగానే వచ్చిందని పరిహారం చెల్లించరు. ఈ రకమైన టెక్నికల్ ప్రాబ్లమ్ అక్కడ ఉన్నది. ఈ ఐదు సంవత్సరాల పద్ధతి కాకుండా 35 శాతం లాస్ వచ్చిందన్నప్పుడు విలేజ్ యూనిట్‌గా తీసుకొని చెల్లించాలని, ఐదు సంవత్సరాల ఆవరేజ్‌ని తీసుకోవడం వల్ల లాభం లేదని కేంద్ర మంత్రి గారిని కోరడం జరిగింది. వడగళ్ల విషయంలో శాసనసభ తీర్మానం చేయడం సంతోషకరం, ఆమోదించిన కేంద్ర మంత్రి గారికి మరియు ప్రధానమంత్రి గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

విలేజ్ యూనిట్ స్కీముని మార్చగలిగితే రైతులకు మంచి మేలు చేయవచ్చు. రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం అందించే విషయమై ఐదారు గంటలపాటు మా అధికారులతో చర్చించాము. ఇన్సూరెన్స్ కన్సల్టెంట్లతో మాట్లాడాము. కొంత మంది మంత్రులతో

ఇంకా మాట్లాడాల్సి ఉంది. ఏవిధంగా అయితే రైతులకు మేలు జరుగుతుందని అన్ని విధాలా చర్చించిన తరువాతనే ఫైనల్‌గా శాసనసభకు తీసుకువచ్చి, ఆమోదించుకుందాము. పంట నష్టపోయిన రైతాంగాన్ని మూడు సంవత్సరాల లేదా ఐదుసంవత్సరాల లెక్కలు, ఎన్యుమరేషన్ తీసుకురా, చనిపోయిన ఆరునెలల తరువాత ఇచ్చే విధంగా కాకుండా, తక్షణమే పరిహారం అందించే విధంగా ఒకమంచి పథకాన్ని తీసుకువద్దాము, మనందరం ఈ విషయమై చర్చించి అఫీషియల్‌గా శాసనసభకు తీసుకువచ్చి ఆమోదించుకుందాము. చేవెళ్లలో ఒక రైతు రోటోవేటర్ గురించి రామచంద్రారెడ్డి గారు అడిగిన విషయంలో సబ్సిడి అయిపోయిందని తరువాత సబ్సిడి ఇస్తామంటే, సబ్సిడి వచ్చిన తరువాతే ఇవ్వమని అతని రోటవేటర్‌ను తీసుకున్నారు. ఆ విషయంలో ఇబ్బందేమి లేదు. కేంద్ర మరియు రాష్ట్ర సబ్సిడి కలిపి పంపించాము. రామన్న చెప్పిన దాంట్లో కేంద్ర ప్రభుత్వం నుంచి పైసా కూడా తక్కువ కాకుండా సబ్సిడి ఇస్తున్నారు. ఎన్ఎమ్ఎస్ఈ, ఎన్ఎమ్‌డబ్ల్యుఏపి, ఎస్ఎస్ఎమ్ఈ వివిధ స్కీముల క్రింద ఇచ్చిన డబ్బులు ఖర్చు చేసి యూసి పంపుతున్నాము. ఎక్కడా రాజీ పడకుండా వీలైనంతవరకు, సాధ్యమైనంతవరకు రైతు గర్వంగా తలెత్తుకుని బ్రతికే విధంగా తగు చర్యలు చేపడుతున్నాము.

**5.10 సా.** అప్పు తీసుకుంటావా అని శ్రీనివాస్‌ని అడిగితే, ఐదు లక్షల రూపాయలు నాకు బ్యాంక్‌లో ఉన్నాయి కదా సర్ నాకు అప్పు ఎందుకని అన్నాడు. మహబూబ్‌నగర్ జిల్లా తలకుంటపల్లిలో ఒకాయన 3/4 వంతు పొలంలో పచ్చ మరియు పసుపు రంగు క్యాప్సికమ్ పంట వేశాడు. మీరు సబ్సిడి ఇచ్చారు పచ్చ మరియు పసుపు రంగు క్యాప్సికమ్ పంట వేశాను. 40టన్నుల క్యాప్సికమ్ పండాయి. 3వేల చదరపు మీటర్ల పొలంలో 20లక్షల రూపాయలు వచ్చింది. ఖర్చులకు 5లక్షల రూపాయలు పోయాయి. మీరు ఇచ్చిన 6లక్షల రూపాయల సబ్సిడీ పోగా 9లక్షల రూపాయలు బ్యాంకులో ఉన్నాయని అన్నాడు.

ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు మనం ఇచ్చే సబ్సిడీలు పార్టీలకు అతీతంగా రైతుకు చేర్చే విధంగా చేద్దాము. ఆ విధంగా చేసి ఆత్మహత్యలు లేని తెలంగాణగా చేద్దాము. ఆత్మహత్యలు లేని తెలంగాణ తయారు కావాలంటే గౌరవ ముఖ్యమంత్రి గారు శ్రీకారం చుట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా కోటి ఎకరాలకు నీళ్లు ఇస్తే వాళ్ల పంట వాళ్లు పండించుకుంటారు. కోటి ఎకరాల్లో 40లక్షల ఎకరాలు వర్షాలు లేకుండా ఉన్నాయి. వర్షాలు లేని 40లక్షల ఎకరాలకు పాలమూరు, కాళేశ్వరం, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీళ్లు అందిస్తే రైతు రెండు పంటలు పండించుకుంటే, రైతు పండించుకున్న పంటకు మనం గిట్టుబాటు ధర కలిగించి సకాలంలో అన్ని సౌకర్యాలు అందిస్తే రైతు ఆత్మహత్య చేసుకుంటాడా? బాధ కలిగినప్పుడే, భారమైనప్పుడే ఆత్మస్థైర్యం కోల్పోయి రైతు ఆత్మహత్య చేసుకుంటాడు.

అటువంటి పరిస్థితి లేకుండా కరెంట్ పూర్తిగా ఇస్తున్నాము. ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నాయి. కోటి ఎకరాలకు నీళ్లు, కరెంట్, సకాలంలో ఇన్‌పుట్స్, మద్దతు ధర కల్పించి, ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు నీకు అండగా ఉన్నాము బిడ్డా అని భరోసా ఇస్తే రైతు ఆత్మహత్యలు జరుగుతాయా? ఆత్మ హత్యలు జరిగినప్పుడు లక్షా యాభై వేల రూపాయలు ఉండేది ప్రస్తుతం ఆరు లక్షల రూపాయలు ఇస్తున్నాము. నష్ట పరిహారం చెల్లించినప్పటికీ చనిపోయిన భర్త గాని, తండ్రి గాని తిరిగి వస్తాడా? రాడు. కాబట్టి, ఆత్మహత్యలు లేకుండా చేయాలి. మెల్ల మెల్లగా ఆత్మహత్యలు లేని తెలంగాణను, అప్పులు లేని రైతును చేద్దాము. నేను మాట్లాడిన దాంట్లో ఏమైనా తప్పులు ఉంటే మీరు సవరించండి. నేనేమీ అన్నీ తెలిసిన వ్యక్తిని కాదు. రైతాంగానికి ఏం చేద్దామా అనే ఆవేదన అయితే నాకు ఉంది. ఆ ఆవేదనను మీ ముందుంచుతున్నాను. దీనిని ఆమోద యోగ్యంగా చేసుకుని రైతును సంక్షోభం నుండి సంక్షేమం వైపుగా తీసుకుపోదాము. వ్యవసాయమనేది దండుగ కాదు, వ్యవసాయమనేది పండుగ అనే విధంగా చేసే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉందనే విషయం తెలియజేస్తున్నాను. చెప్పాల్సిన విషయాలకు ఇంకా రెండు గంటల సమయం పడుతుంది. కాని, ఇప్పటికే చాలా సమయం అయ్యింది కాబట్టి, మరో రోజు మాట్లాడుకుందాము. రామన్న, భట్టన్న, చిన్నా రెడ్డి గారు అడిగిన విషయాలన్నీ దాదాపు కవర్ చేశానని అనుకుంటున్నాను. మీరందరూ ఇచ్చిన మంచి సలహాలు, సూచనలపైన ప్రభుత్వం కూడా స్పందిస్తుంది. సభ్యులు ప్రతిపాదించిన కట్ మోషన్లను దయతో ఉపసంహరించుకుని ఈ పద్దును సహృదయంతో ఆమోదించాల్సిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ టి. జీవన్ రెడ్డి :-** అధ్యక్షా, గౌరవ వ్యవసాయ శాఖా మాత్యులు చాలా విషయాలు చెప్పారు. వాస్తవంగా పెద్దలు పోచారం శ్రీనివాస రెడ్డి గారు మంత్రిగా కంటే ఒక రైతుగా మాట్లాడినట్లు అనిపించింది. మద్దతు ధరకు సంబంధించి స్వామినాథన్ కమిటీ

సూచనలకు అనుగుణంగా వరి ధాన్యాలు, మొక్కజొన్నలకు కనీసం మూడు వేల రూపాయల మద్ధతు ధర ఉంటే బాగుంటుంది. అదే విధంగా పప్పు దినుసులకు సంబంధించి కనీసం పది వేల రూపాయల మద్ధతు ధర ఉంటే బాగుంటుందని కేంద్రప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదించడం, కేంద్ర ప్రభుత్వం వరి ధాన్యాలకు సంబంధించి 15 నుండి 30 రూపాయలకు పరిమితం కావడం, మొక్క జొన్న విషయంలో 1310 రూపాయలకు పరిమితం కావడం, కందులు 5వేల రూపాయలకు పరిమితం కావడం అనేది వాస్తవంగా రైతుకు గిట్టుబాటు కావడం లేదు. మద్ధతు ధరకు, గిట్టుబాటు ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఏ విధంగా భర్తీ చేయగలుగుతామనేది ఆలోచించాలి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్ధతు ధర రైతాంగానికి గిట్టుబాటు కానప్పుడు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. 2005 ప్రాంతంలో ఉన్నటువంటి వరి ధాన్యాల మద్ధతు ధర రైతుకు గిట్టుబాటు కావడం లేదని ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం 50 రూపాయల బోనస్ ఇవ్వడం జరిగింది. కందులతో సహా పప్పు దినుసులతో సహా 200 రూపాయల ప్రోత్సాహకం ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర గిట్టుబాటు కావడం లేదని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నప్పుడు, ఆ గిట్టుబాటు ధర వ్యత్యాసాన్ని భర్తీ చేయడానికి వరి ధాన్యాలకు 200 రూపాయల బోనస్, పప్పు దినుసులకు 500 రూపాయల ప్రోత్సాహకం గాని, బోనస్ గాని ఇవ్వాలి. ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ బోనస్‌ను ఇవ్వడం జరుగుతుంది. ఆ విధంగా ఇవ్వడం వలన రైతాంగానికి అండగా నిలిచిన వాళ్లమౌతాము. పరిశ్రమలను ప్రోత్సహించడానికి వివిధ రకాల రాయితీలను ప్రభుత్వం ఇస్తోందని అంటున్నారు. అదే విధంగా రైతాంగానికి అండగా నిలవడానికి బోనస్ కల్పించడం తప్పనిసరి అని మేము భావిస్తున్నాము. గౌరవ మంత్రి గారు స్వయంగా రైతు కాబట్టి, రైతు యొక్క కష్టసుఖాలు తెలిసిన వారు కనుక గౌరవ ముఖ్యమంత్రి గారితో మాట్లాడి బోనస్‌ను అమలు చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని తెలియజేస్తున్నాను. ఈదురు గాలులు సంభవించినప్పుడు పంట నష్టపోతున్న వారి గురించి గత రెండు సంవత్సరాలుగా ప్రతి సమావేశంలోనూ గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరుగుతుంది. 2013-14 మధ్య కాలంలో నష్టపోయిన పండ్ల తోటల రైతులకు రూ.18,11,00,000 చెల్లించాల్సి ఉంది. అందులో కేవలం కరీంనగర్ జిల్లాకు సంబంధించి రూ.6,38,29,000 చెల్లించాల్సి ఉంది.

**5.20 సా.** దీనికి సంబంధించి హార్టీకల్చర్, ప్రిన్సిపల్ కార్యదర్శి గారికి లేఖ వ్రాయడం జరిగింది. This letter is addressed on 28th March, 2016. దాదాపు సంవత్సర కాలం గడిచింది. కానీ ఇంతవరకూ కూడా ఆ బకాయిలు చెల్లింపులు జరగలేదు. తదుపరి పరిస్థితులు ఏ విధంగా ఉంటాయో ఊహించలేము. కనుక ఈ సమావేశంలోనైనా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఇన్‌పుట్ సబ్సిడీ, hailstorm affected horticulture బకాయిలు విడుదల చేయించాలని కోరుతున్నాను.

రుణ మాఫీ విషయంలో, రాష్ట్ర ప్రభుత్వం ఏక మొత్తంగా రూ.17,000 కోట్లు రుణ మాఫీ చేయడం ప్రభుత్వంపై భారం పడుతుందని, నాలుగు విడుతలుగా విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నది. రుణ మాఫీకి సంబంధించి రాష్ట్రప్రభుత్వానికి అండగా, ఆసరాగా నిలవాలని, అదే విధంగా ఆర్థికంగా సహకారం అదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. కానీ, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అండగా నిలబడడానికి సిద్ధంగా లేక రుణమాఫీ సత్‌సాంప్రదాయం కాదనే విధంగా పేర్కొనడం జరిగింది. కానీ, అదే కేంద్ర ప్రభుత్వం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా, ఆ రాష్ట్ర ప్రభుత్వంపై పడే భారాన్ని పూర్తిగా కేంద్రం భరించే విధంగా నిర్ణయం తీసుకోవడాన్ని మనం పత్రికల్లో గమనించాము. గౌరవ కేంద్ర మంత్రివర్యులు వెంకయ్యానాయుడు గారు, స్వయంగా ఈ నిర్ణయాన్ని, కేవలం ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి మాత్రమే పరిమితమని, ఇతర రాష్ట్రాలతో ఈ అంశాన్ని పోల్చడానికి వీలులేదని పేర్కొన్నారు. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయమైనా కానీ, జాతీయ స్థాయిలో ఉండే విధంగా ఉండాలే, తప్ప రాష్ట్రానికి ఒక విధంగా ఉండడానికి వీల్లేదు. రుణ మాఫీ ఏ విధంగా రాష్ట్రం యొక్క ఆర్థిక భారాన్ని మోయడానికి నిర్ణయం తీసుకుంటుందో, అదే విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో కూడా రూ.17,000కోట్ల రుణ మాఫీ చేయడానికి సంకల్పించాలి, నాలుగో విడతకు చేరుకున్నాము. కనుక ఈ విషయంలో మన రాష్ట్రానికి కూడా కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా సహకారాన్ని అందించే విధంగా శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి నివేదిస్తే బాగుంటుందనే సూచన చేస్తున్నాను. అదే విధంగా గతంలో యు.పి.ఏ ప్రభుత్వం బకాయి పడ్డ రుణానికి సంబంధించిన రూ.72వేల కోట్లు జాతీయ స్థాయిలో యూనిఫార్మ్ పాలసీగా అమలు చేయడం జరిగింది. దయచేసి స్పీకర్‌గారు అనుమతిస్తే గౌరవ వ్యవసాయ శాఖమాత్యులు దానికి అనుగుణంగా తీర్మానం చేసి కేంద్రానికి నివేదించాలని కోరుతున్నాను. కనుక అదే విధంగా

యూనిఫార్మ్‌గా అమలు చేసే విధంగా ప్రతిపాదించి, శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానించి కేంద్రానికి పంపాలని పేర్కొంటున్నాను.

పూర్వ కరీంనగర్ జిల్లాకు సంబంధించి, 448 మంది రైతులకు చెల్లించవలసిన రూ.2కోట్ల,66లక్షల, 21వేల 822 రుణ మాఫీ మొత్తం దాదాపు ఈ రెండు సంవత్సరాల గడిచి పోయింది. ఈ విషయం గౌరవ ఆర్థిక శాఖామాత్యులు దృష్టిలో ఉందని తెలియజేస్తున్నాను. కానీ, గతంలో మా జిల్లా కలెక్టర్ నీతూప్రసాద్ గారు, ప్రస్తుతం పంచాయతీరాజ్ కమీషనర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయంపై గతంలో వారు ప్రభుత్వానికి లేఖలు వ్రాసినా కూడా ఇంతవరకూ ఎటువంటి స్పందన లేదు. ప్రతి సమావేశంలో మంత్రి గారు తప్పకుండా చేస్తున్నామని అంటున్నారు. శాసన సభలో మాట్లాడే మాటలకు, మంత్రి గారి యొక్క ప్రకటనకు కొద్దోగొప్పో శ్యాంక్టిటీ ఉండాలి. కనుక ఈ రెండు సమస్యలపై సత్వరమే నిర్ణయం తీసుకుంటారని నేను భావిస్తున్నాను.

నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి, గత శాసన సభ సమావేశంలో లఘుచర్చ సందర్భంగా "గౌరవ ముఖ్యమంత్రి గారు we are not negative to reopen Nizam Sugar Factory. వారు చాలా క్లియర్‌గా చెప్పారు. ఇబ్బందులు రాకుండా ఉంటే, ఎంత డబ్బైనా దాని కోసం పెడదాము. ఆల్ పార్టీ కమిటీని ఏర్పాటు చేసి ప్రైవేట్ వారితో మాట్లాడండి. వారే దీనిని నడుపుతారా, లేక ప్రభుత్వానికి నడుపుకునే బాధ్యతను ఇస్తారా, ఒకవేళ ప్రభుత్వానికి ఇస్తే ఏ ధరకు ప్రభుత్వానికి ఇస్తారో, అప్పుడు ఈ విషయాన్ని కమిటీ నిర్ణయించిన మేరకు అవలంభించి దానిని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేద్దామని" పేర్కొన్నారు. ఈ విషయానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ పక్షాన పి.సి.సి అధ్యక్షులు, ఆల్‌పార్టీకమిటీ వేసినట్లైతే దీనిపై చర్చించి ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని, ముఖ్యమంత్రి గారికి లేఖ వ్రాయడం జరిగింది. కాని ఇంతవరకు దానిపై ఏ స్పందన కానరావడం లేదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ, అటు జగిత్యాల జిల్లాలో కానీ, బోధన్, నిజామాబాద్ జిల్లాలో కానీ, మెదక్ జిల్లా కానీ, రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంగా భావించడం లేదు. ఇది రైతాంగానికి సంబంధించిన అంశం. మీరు పూర్తి స్థాయిలో ప్రభుత్వ పరంగా సంకల్పించినా కానీ, గతంలో ఫ్యాక్టరీ ప్రైవేట్ పరంగానైనా నడిచింది, కాని ఈ రోజు పూర్తిస్థాయిలో మూతపడింది. కనుక ఈ విషయంపై నిర్ణయం తీసుకోవాలని పేర్కొంటున్నాను.

సీడ్‌బౌల్‌కి సంబంధించి, నిజామాబాద్ జగిత్యాల జిల్లాకు సంబంధించి డి.పి.ఎస్.10 పసుపు రకం ప్రోత్సాహకరంగా ఉంటుందనీ, రూ.50,000 ఉత్పత్తి వ్యయమైతే, 25శాతం రైతు భరించే విధంగా, 75శాతం రాయితీ ప్రభుత్వం కల్పించే విధంగా, మార్కెట్ సౌకర్యం కల్పించే విధంగా, దాదాపు 200మంది రైతులతో డి.పి.ఎస్10 పసుపు రకం పంటను పెట్టించారు. కానీ, చివరకు పసుపుకి ధర లేకుండా పోయింది. కొనేవాడు లేకుండా పోయాడు. రైతు ప్రభుత్వంతో రాయితీ అవకాశం లభిస్తుంది కదా అనుకుని, మొత్తం పెట్టుబడిని పెట్టుకుంటే, ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీ కూడా రావడం లేదు. కనుక రైతాంగాన్ని ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని భావిస్తున్నాను.

పౌర సరఫరాలకు సంబంధించి, గతంలో రూపాయి కిలో బియ్యం కోటి, 90లక్షల మంది సభ్యులు లబ్ధిపొందుతుంటే, ప్రస్తుతం రెండు కోట్ల,70వేల మందికి, ప్రతి సభ్యుడికి ఆరు కిలోలు ఇస్తున్నందుకు సంతోషమని తెలియజేస్తున్నాను. కానీ, గతానికి, ప్రస్తుతానికి గల వ్యత్యాసం, గతంలో అమ్మహస్తం కార్యక్రమంలో భాగంగా బియ్యం మినహాయించి, కందిపప్పు, గోదుమలు, గోదుమపిండి, ఉప్పు, చింతపండు, మిర్చి, పామ్ ఆయిల్ వంటి తొమ్మిది రకాల నిత్యావసరం వస్తువులు ఇవ్వడం జరిగింది. చక్కెర ప్రస్తుతం ఇస్తున్నారు, వచ్చే మాసానికి ఏమౌతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బియ్యాన్ని నాలుగు కిలోల నుండి ఆరు కిలోలు చేయడంతో, నిత్యావసర వస్తువుల పంపిణీలో నిరుపేద వర్గాలు ఎవరైతే లబ్ధి పొందుతున్నారో, తొమ్మిది రకాల వస్తువుల్లో ఎనిమిది రకాల వస్తువులు మాయం కావడంతో, వీటి భారం నిరుపేద వర్గాలపై పడుతున్నదని తెలియజేస్తున్నాను. రేపు ఉగాది పండుగ రాబోతున్నందున, అందరూ పచ్చడి తినాలి, బూరెలో, గారెలో చేసుకోవాలి. కనుక ఈ పండుగ కోసమైనా ఈ తొమ్మిది రకాల వస్తువులను నిరుపేద వర్గాల వారికి అందించే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నాను.

డీలర్లకు సంబంధించి, వారికి ఇళ్ల కిరాయిబాడుగలు కూడా ఇవ్వడం లేదు. They are getting Rs.20/- per quintal. కేంద్ర ప్రభుత్వం నుంచి క్వింటాకి 70 నుంచి 80 మాత్రమే వస్తుంది. కేంద్రం నుంచి ఏమి వచ్చినా, రాకున్నా, డీలరుకు రూ.10వేలు వచ్చే విధంగా చూడాలని, దయచేసి డీలర్లకు గిట్టుబాటయ్యే విధంగా తగు నిర్ణయం తీసుకుంటారని పేర్కొంటున్నాను.

హోం శాఖమంత్రి గారికి ఒక కాగితాన్ని అందిస్తాను. తీవ్రవాదులు, ఉగ్రవాదుల చేతిలో అసువులుబాసిన పోలీసులకు,

కానిస్టేబుల్స్‌కు, హోంగార్డ్‌లకు స్పెషల్ ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్లు మీరు ఇప్పుడే పేర్కొన్నారు. వాస్తవంగా తెలంగాణ రాష్ట్రంలో తీవ్రవాదుల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలన్నీ కూడా అనాథలై పోయాయి. వారిని ఆదుకోవడానికి జీ.ఓ.ఎమ్.ఎస్.50ను, 2014సంవత్సరంలో జారీ చేయడం జరిగింది.

5.30 సా. G.O. Ms. No. 50 provides either Employment or Rs.5.00 lakhs Special Exgratia. ఇందులో కొంత మందికి ఉద్యోగం లభించింది. ఉద్యోగం లేనటువంటి వాళ్లకు 5లక్షల రూపాయల స్పెషల్ ఎక్స్‌గ్రేషియాను కల్పించడం జరిగింది. కానీ, ఈ ఉత్తర్వులను 7.09.2015న విత్‌డ్రా చేశారు. మీరు గతంలో ఉద్యోగ అవకాశాలు లేనటువంటి వారికి జి.ఓ.ఎం.ఎస్ .నెం. 50 ద్వారా స్పెషల్ ఎక్స్‌గ్రేషియా 5లక్షలు కల్పిస్తామని చెప్పారు. ఈ విషయంలో రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చే విధంగా సత్వరమే నిర్ణయం తీసుకోవాలి. ఇది గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్నది. ఇందులో ఎక్కువగా 70 శాతం కరీంనగర్ జిల్లా బాధితులు ఉన్నారు. జిల్లా కలెక్టర్ గారు ప్రభుత్వానికి డి.జి. టు ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి లెటర్ పంపించడం జరిగింది. దీని మీద సత్వరమే మంత్రిగారు చర్యలు తీసుకోవాలి. లోన్‌కు సంబంధించి, లాంగ్ టర్మ్ లోన్ రిబేట్‌కు, కేంద్రప్రభుత్వం నాలుగు శాతం నిధి ఇస్తే, మనం మూడు శాతం నిధిని ఇస్తాము. ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. పి.ఎ.సి.సికి రీఇంబర్స్‌మెంట్ చేయడానికి నిధులు విడుదల చేయడం జరగలేదు. మీరు ఒక రైతుగా బాగా స్పందిస్తున్నారు. మంత్రిగా కూడా స్పందించాలి. రైతాంగానికి సంబంధించిన అంశాలపైన సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ జి.కిషన్ రెడ్డి:–** అధ్యక్షా, మంత్రులు చాలా సుదీర్ఘంగా మాట్లాడారు. మేము కూడా ఓపికతో విన్నాము. కాబట్టి క్లారిఫికేషన్‌కు మీరు కొంత సహకరించాల్సిందిగా కోరుతున్నాను. మిత్రులు జీవన్ రెడ్డిగారు మాట్లాడుతూ, ఉత్తర ప్రదేశ్‌లో ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే ఉత్తరప్రదేశ్ రైతాంగానికి సంబంధించినటువంటి అప్పులు మాఫీ చేస్తామని చెప్పిన మాట వాస్తవం. తప్పకుండా చేయబోతుంది. ఇందులో కేంద్రప్రభుత్వానికి, భారతీయ జనతా పార్టీకి ఎటువంటి సంబంధం లేదు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆ యొక్క రైతుల అప్పుల మాఫీ జరగదు. కేవలం, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే రైతుల అప్పుల మాఫీ జరుగుతుంది. వెంకయ్యగారన్నదేమంటే, భారతీయ జనతాపార్టీ నేషనల్ పార్టీ పాలసీ కాదు. ఉత్తరప్రదేశ్ భారతీయ జనతాపార్టీ శాఖ ఆ నిధులతో అప్పులు మాఫీ చేస్తామని వెంకయ్యనాయుడు గారు చెప్పారు. మరొక్కసారి ఆ స్టేట్‌మెంట్ చదివితే మీకు అర్థమవుతుంది. ఒక వేళ కేంద్రంలో పెడితే, మనం కూడా తప్పకుండా తీర్మానం చేస్తాము.

వ్యవసాయ శాఖ మంత్రిగారు ఇంతకు ముందు అనేక విషయాల గురించి చెప్పారు. అగ్రికల్చరల్ ఇంజనీర్లు చాలా మంది పట్టాలు తీసుకుంటున్నారు. వాళ్లకు ఉద్యోగాలు ఇవ్వలేకపోతున్నాము. అగ్రికల్చర్ బి.ఎస్సీ, డిగ్రీ వాళ్లకు ఉద్యోగాలు ఇస్తున్నాము. అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ చేసిన వాళ్లను మనం ఆదుకోవాలి. టి.ఆర్.ఎస్ మేనిఫెస్టోలో పంపు సెట్ల మీద సర్ చార్జీ రద్దు చేస్తామని చెప్పడం జరిగింది. ఆ సర్ చార్జీని రద్దు చేయాలని కోరుతున్నాను. ఇన్‌పుట్ సబ్సిడి రెండు వేల కోట్లు వచ్చిందని మీరు చెప్పారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ఎంత యాడ్ చేసిందో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. 702కోట్లు సెంట్రల్ నుంచి వచ్చింది. రాష్ట్రప్రభుత్వ షేర్ ఎంత అనే విషయాన్ని తెలియజేయాలి. పంటల బీమా పథకంలో రైతులను పూర్తి స్థాయిలో భాగస్వాములను చేయడం కోసం ఏ రకమైనటువంటి కార్యాచరణ రూపొందిస్తున్నారో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. శాస్త్రీయంగా సాంకేతికంగా మార్కెటింగ్ పరంగా పంటల మార్పిడిపైన ఏ రకంగా ఈల్డింగ్ పెరుగుతుందనే విషయాన్ని మంత్రిగారు చెప్పారు. దానిపై యాక్షన్ ప్లాన్ చెప్పాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

రెవెన్యూ శాఖను, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసును రెండింటిని అనుసంధానం చేయాల్సిన అవసరం ఉన్నది. ఎందుకంటే రైతు ఎక్కడైన భూమి కొంటే భూమి విలువలో ఆరు శాతం స్టాంప్ డ్యూటీ చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మోటేషన్ కోసం అంటే పట్టా మార్చుకోవడం కోసం, పాస్‌పుస్తకాల కోసం, టైటిల్ కోసం, సంవత్సరాల తరబడి తిరగవలసి వస్తుంది. లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెవెన్యూ శాఖను, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు లింక్ అప్ చేసినట్లయితే ఎటువంటి సమస్య ఉండదు. ఫిక్స్‌డ్ టైమ్‌లో పర్మిషన్లు ఇవ్వాలని టి.పాస్‌ను మీరు పెట్టారు. మీరు రెవెన్యూ ఆఫీసర్లకు చెప్పండి. రెండు, మూడు నెలల లోపు భూమి కొన్న తర్వాత ఖచ్చితంగా మ్యుటేషన్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అదే విధంగా జిల్లా కేంద్రాల్లో రెవెన్యూ స్టాఫ్ తక్కువగా ఉంది. దాని కోసం ఏ రకమైనటువంటి యాక్షన్ ప్లాన్ చేస్తున్నారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

సివిల్‌సప్లైస్ కి సంబంధించి గతంలో ఫుడ్ అడ్వైజరీ కమిటీలు ఉండేవి. టి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాల్లో ఎక్కడ కూడా ఫుడ్ అడ్వైజరీ సమావేశాలు జరగడం లేదు. ఆ కమీటిని కూడా అన్ని మండలాల్లో జరపాలి. కేంద్రం రాష్ట్ర చట్టాల ప్రకారం ఫుడ్ అడ్వైజరీ కమిటీలు ఏర్పాటు చేయాలి. కన్‌జ్యూమర్ ఫోరమ్స్‌లను ఎక్కడా వేయడం లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కజ్యూమర్ ఫోరమ్స్ పూర్తిగా ఎక్కడికక్కడ కనుమరుగైపోయాయి. ఈ రెండింటిని పునరుద్ధించాల్సిందిగా కోరుతున్నాను. దానిపైన వివరణ ఇవ్వాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. రేషన్ డీలర్ల విషయంలో ఒక గౌరవ ప్రథమైన చర్యలు తీసుకోవల్సిందిగా కోరుతున్నాను. గతంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఈ రోజు మనం అన్ని రకాలుగా పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాము. కేంద్రప్రభుత్వం డైరెక్టుగా సబ్సిడిని రైతుల అకౌంట్లలో వేస్తున్నది కాబట్టి, రైతుల భవిష్యత్తును ఆలోచన చేసి, చర్యలు తీసుకోవల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను. పశు సంవర్ధక శాఖకు సంబంధించి ఈ రోజు లక్షల గొర్రెలను మనం తీసుకుంటున్నాము. గొర్రెలకు ఏ రకమైనటువంటి ఫీడింగ్ చేస్తున్నాము. దానికి కావల్సినటువంటి భూమి ఉన్నదా,లేదా, ఫామ్ హౌస్‌లు పెడతామా, అడవి భూములను ఉపయోగించుకుంటామా, అనే విషయాల గురించి స్పష్టంగా మంత్రిగారు సమాధానం చెప్పాలి.

**5.40 సా.** ఆర్.టి.సి.కి సమ్మె కాలంలో జీతం ఇస్తామని చెప్పినా, ఇప్పటి వరకు వారికి సమ్మె కాలం నాటి జీతం రాలేదు. ఆర్.టి.సి.కి సంబంధించి మోటార్ వెహికల్ ట్యాక్స్, దేశంలో ఎక్కడా లేని విధంగా డీజిల్ మీద వ్యాట్ మన తెలంగాణ రాష్ట్రంలో, ఆంధ్ర రాష్ట్రంలో ఉంది. ఉరుము ఉరిమి పిడుగు మీద పడ్డట్టు, ఆర్.టి.సి. కష్టకాలంలో ఉన్నందున జి.హెచ్.ఎమ్.సి. నిధులను సిటీకి సంబంధించిన నిధులను ఇచ్చాము. ఫ్లైట్‌లకు పంపించే పెట్రోల్ మీద కేంద్ర ప్రభుత్వం ట్యాక్స్‌ను రద్దు చేసింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆర్.టి.సి. ని ఆదుకోవడానికి డీజిల్ మీద, విడి భాగాల మీద ఉన్న వ్యాట్‌ను కూడా తీసేయాల్సిన అవసరం ఉంది. మోటార్ వెహికల్ ట్యాక్స్‌ను రద్దు చేయాలి. గ్రామాలలో కానీ, హైదరాబాద్ సిటీలో కానీ చాలా బస్తీలలోకి మెయిన్ రోడ్లలో తప్ప ఆర్.టి.సి. బస్సులు వెళ్లవు. ఆర్.టి.సి. బస్సులు కాకుండా మినీ బస్సులు ఎప్పటి నుంచి వస్తాయో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

మద్య నియంత్రణ శాఖ గురించి చెప్పాలంటే, అది మద్య నియంత్రణ శాఖా లేక మద్యాన్ని ప్రోత్సహించే శాఖా పేరు మార్చుకునే ఆలోచనలో ఏమైనా ఉందా చెప్పాలి. ఇటీవల మద్య నియంత్రణకు సంబంధించి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంది. గతంలో మద్య నియంత్రణకు సపరేట్ కమిటీ వేసే వాళ్లు. అందులో మహిళలు కూడా కీలక పాత్ర పోషించే వాళ్లు. ప్రచారం చేసే వాళ్లు. అందుకు సపరేట్‌గా బడ్జెట్‌లో నిధులను కూడా కేటాయించే వారు. నేషనల్ హైవేలకు సంబంధించిన ప్రాంతంలో ఎక్కడ కూడా మద్యం షాపులు ఉండకూడదని ఇటీవల సుప్రీం కోర్టు ఒక తీర్పును ఇచ్చింది. అందుకు మన రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది. ఈత చెట్లు, తాటి చెట్లకు సంబంధించి, స్పీకర్ గారి జిల్లా అయిన భూపాల్ పల్లిలో సింగరేణి బొగ్గు గనుల కారణంగా, మైనింగ్ కాస్ట్ వల్ల కొన్ని వేల తాటి చెట్లను కొట్టేశారు. తిరిగి వాటిని పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హయాం నుంచి చెబుతున్నారు. అప్పటి ముఖ్యమంత్రి గారిని గీత కార్మికులు అందరూ వచ్చి కలిశారు. అలాగే ఇప్పటి మన ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారిని కూడా కలిశారు. వారు కూడా హామీ ఇచ్చారు. ఇంత వరకూ తాటి చెట్ల గురించి ఒక్క ప్రత్యామ్నాయ వ్యవస్థ కూడా ఏర్పడ లేదు. నష్ట పరిహారం కూడా ఇవ్వలేదు. గూడు చెదిరిన పిట్టల్లా ఆ రోజు నుంచి గీత కార్మికులు తిరుగుతున్నారు. ఆ విషయంలో ప్రభుత్వం ఎలాంటి ఆలోచన చేస్తోందో చెప్పాలని కోరుతున్నాను.

రాము చంద్రా రెడ్డి గారు హోం డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఒక్క విషయం అడుగుతారు. నేను ఒక్క విషయాన్ని చెప్పి ముగిస్తాను.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:-** క్లారిఫికేషన్ మీరు ఒక్కరే అడగాలి. సబ్జెక్టు ఏదైనా ఉంటే మీరే మాట్లాడండి.

**శ్రీ జి. కిషన్ రెడ్డి:-** గతంలో మహిళా పోలీస్ సిబ్బందికి స్పెషల్ ప్రమోషన్ ఉండేది. కానీ ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఆ స్పెషల్‌ప్రమోషన్‌ను తీసివేయడంతో పోలీస్ డిపార్ట్‌మెంట్లో పని చేసే మహిళలు చాలా మంది బాధ పడుతున్నారు. ఇతర రాష్ట్రాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఉంది. 33 శాతం మహిళలను పోలీసు శాఖలో కానిస్టేబుల్ నుంచి, ఎస్.పి. వరకు తీసుకోవాలి. స్టేట్ స్పెషల్ పోలీస్ సిబ్బందికి ఏకీకృతమైన పోలీస్ రూల్స్‌ను తీసుకు వస్తామని ముఖ్యమంత్రి గారు పదే పదే చెప్పారు. దానికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలి. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాత హోం గార్డులకు ఒకసారే జీతాలు పెంచారు. తిరిగి వారి జీతాలను ఎప్పుడు పెంచుతారు, వారిని రెగ్యులరైజ్ ఎప్పుడు చేస్తారు? అదే విధంగా ట్రాఫిక్

పోలీసులకు అదనంగా 30 శాతం భత్యాలను ఇస్తున్నామని చెప్పారు. సిటీలో ఒక్క పంజాగుట్ట పోలీస్ స్టేషన్లోనే 156 మంది హోం గార్డులు ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నారు. హోం గార్డులు కూడా ట్రాఫిక్‌లో ఎండ, వాన అనక దుమ్ము ధూళి అనకుండా పని చేస్తారు. వారికి 12 వేల రూపాయల జీతం ఇస్తున్నారు తప్ప, ఎలాంటి అదనపు భత్యం రావడం లేదు. కాబట్టి వారికి కూడా 30 శాతం అదనపు భత్యం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో హింసను కోపాన్ని అణిచి వేసి శాంత భద్రతలను కాపాడేందుకు ఆందోళన కారుల మీద తీవ్ర నిఘాను ఉంచాలని అన్నారు. ఆ రకంగా ఉస్మానియా యూనివర్సిటీని అనుమానంతో చూడకూడదు. అందులో చదువుకునే వారంతా మన తెలంగాణ బిడ్డలే అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. నిన్న హైదరాబాద్‌లో లాకప్ డెత్ జరిగింది. దాని మీద ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకుంటోందో తమరి ద్వారా తెలియజేయాలని కోరుతున్నాను.

جناب سید احمد پاشاہ قادری (Janab Syed Ahmed Pasha Quadri): محترمہ ڈپٹی اسپیکر صاحبہ! میں آپ کے ذریعہ ہمارے ڈپٹی سی ایم صاحب سے یہ کہنا چاہتا ہوں کہ میں نے پرسوں Demands میں کہا تھا کہ حکومت کی custody میں حکومت کے قبضہ میں موقوفہ اراضیات کو خالی کرانے کے لئے۔ میری گزارش ہے کہ حکومت کے قبضہ میں جو اراضیات ہیں اس کی ایک فہرست آپ ممبران کو فراہم کیجئے۔ میں نے مثال کے طور پر بتایا کہ بازو میں شاہی مسجد ہے باغ عام کی۔ کئی سال پہلے باغ عام کی مسجد کی زمین کو اسمبلی کی boundary میں شامل کیا گیا۔ ایسے موقوفہ اراضیات پر حکومت کا کہاں کہاں قبضہ ہے۔ اس کی ایک لسٹ circulate کیجئے۔ دوسری بات یہ ہے کہ چندرائن گٹہ میں ایک Registration Office کے لئے اکبر الدین اویسی صاحب نے کئی بار نمائندگی کی تھی۔ اس علاقہ میں ایک Registration Office کی بے حد ضرورت ہے۔ اور زیادہ تر Registration Offices جہاں پر ہیں وہ first floor یا second floor پر ہیں، اور لفٹ کی بھی سہولت نہیں ہے۔ ضعیف اور عمر رسیدہ لوگوں کو اوپر جانے کے لئے تکلیف ہوتی ہے۔ ان لوگوں کو کرسی پر بٹھا کر اوپر لے جایا جا رہا ہے۔ آپ جہاں پر بھی یہ Registration Office رکھنا چاہتے ہیں اس کو ground floor پر رکھیں تو ضعیف لوگوں کے لئے سہولت ہوگی۔ چندرائن گٹہ میں ایک Registration Office کی بے حد ضرورت ہے جس کا عرصہ دراز سے مطالبہ کیا جا رہا ہے۔ آخری بات میری آپ کے ذریعہ یہ ہے کہ موسیٰ ندی کے ناجائز قبضوں کو کب ختم کیا جائے گا؟ دن بدن پوری موسیٰ ندی پر encroachment بڑھتا جا رہا ہے۔ ایک علاقہ ایسا ہے جہاں پر غریب لوگ جھونپڑیاں ڈال کر مکان بنا رہے ہیں۔ غریب ایک مجبوری کے تحت کر رہا ہے، لیکن بڑی بڑی فیکٹریاں قائم ہو گئیں، lights بھی آ گئے، نل کا بھی کنکشن آ گیا، illegal encroachments کے علاقہ میں تمام محکمہ مل کر موسیٰ ندی کو encroach کر رہے ہیں۔ اس کا تحفظ ہونا چاہئے، اور اس کو خوبصورت بنانے کے لئے حکومت کے پاس ایک پلان ہے۔ اس کی عمل آوری کے لئے موسیٰ ندی کے قبضوں کو برخواست کرنا چاہئے۔ ہمارے Civil Supplies Minister سے میرا کہنا ہے کہ یہ جتنے بھی Food Security Cards ہیں، وہ بہت سارے لوگوں کو cancel کر دئے۔ کچھ غریب لوگوں کو غلط انکوائری کر کے cancel کئے۔ اور دو چار سال میں یہ مکمل کارڈس کبھی بھی نہیں دئے۔ آج temporary card دیا جا رہا ہے، permanent card دیجئے۔ آپ ایک بڑے پیمانے پر سروے کیجئے۔ ایک مہینہ اگر کوئی اناج نہیں لیا تو ان کا کارڈ cancel کیا جا رہا ہے۔ آپ انکوائری کیجئے میرے پاس ایسے کئی کیس ہیں، میں آپ کے علم میں بھی لاؤں گا، لیکن ریاست کے تمام غریب لوگوں کو کارڈ ملنا چاہئے۔ جس کا جینا، جس کا کھانا پینا آپ کے food security card پر ہوتا ہے، راشن کارڈ پر ہوتا ہے، ان کی مدد کے لئے ضروری ہے کہ مکمل طور پر انکوائری کروا کر مستحق لوگوں کو کارڈ دیا جائے۔ ہوم منسٹر صاحب نے تو وعدہ کیا ہے کہ اسمبلی میں ایک میٹنگ شہر کے MLAs کی بلائیں گے۔ ان کا ایک ہی demand ہے کہ بہت دنوں سے ہوم گارڈس کے مسائل رکے ہوئے ہیں، اس کو فوری حل کیجئے، اور باقی جو مسائل ہیں ہم آپ کے سامنے رکھیں گے۔ مجھے جو وقت دیا گیا ہے اس کے لئے شکریہ۔

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:-** వ్యవసాయం విషయంలో రైతులంతా కూడా చాలా సంతోషంగా ఉన్నారు. నిరంతరంగా కరెంటు ఉంటోంది. వర్షాలు బాగా పడ్డాయి. భూగర్భ జలాలు కూడా పెరిగాయి. మా మహబూబ్‌నగర్ జిల్లాలో నాలుగున్నర లక్షల ఎకరాలకు నీళ్లు రావడం జరిగింది. సంబంధిత మంత్రి గారు కూడా రాత్రింబవళ్లు కష్టపడి మాకు నీళ్లు తీసుకు రావడం జరిగింది. ఇతర రాష్ట్రాల నుంచి కూడా మా దగ్గరకు కూలీకి వస్తున్నారు. వ్యవసాయం అంటే మా జిల్లాలో చాలా వరకు వరి పంట వేస్తారు. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ నుంచి కమర్షియల్ క్రాప్స్ వచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించి, భూసార పరీక్షలు చేయించాలి. ఎండా కాలంలో జొన్న పంట వేయడమో, యాసంగి పంటలు వేసుకోవడమో, చేస్తారు. నాకు ఈ మధ్యనే తెలిసింది, కినోవా అని కొత్త రకం పంట ఇతర రాష్ట్రాల్లో పండుతోంది, కిలో 500 రూపాయలు. అది పండడానికి అనువైన ప్రదేశం మహబూబ్‌నగర్లో కూడా ఉందని తెలంగాణలో కూడా ఇతర జిల్లాల్లో ఉందని తెలిసింది. ఆ పంట పండించినట్లైతే రైతులు ధనవంతులు కావడానికి అవకాశం ఉంటుంది. పంటలు పూర్తిగా పండినా గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల పాలైన సంఘటన మా జిల్లాలో ఉంది. కమర్షియల్ క్రాప్స్ వైపు ముందడుగు వేస్తూ, కొత్త కొత్త పంటలు పండించడానికి రైతుల్లో అవగాహన కల్పించాలని కోరుతున్నాను.

పాలీ హౌజ్ విషయానికి వస్తే చాలా పాలీ హౌజ్‌లు పెట్టారు, సంతోషం. చదువుకున్న వారైతే ఆ పంటలు పండిస్తున్నారు.

**5.50 సా.**

చిన్న పిల్లల మాదిరిగా ప్రతి రోజు మందు వేయాలి. ఒక్క రోజు దానికి సంబంధించిన మందు వేయకపోతే వైరస్ వల్ల పంట పాడవుతుంది. మా దగ్గర హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్ అనుకున్న స్థాయిలో డెవలప్ కాలేదు. అలా కాకుండా ఉండడానికి మనం డిప్లొమా హోల్డర్స్‌ను కొంతమందిని ఐడెంటిఫై చేసి స్టాఫ్‌ను నియమిస్తే బాగుంటుంది. పది మంది పాలీహౌస్ వాళ్లు వారికి శాలరీ ఇచ్చి మెయింటెయిన్ చేయడానికి అవకాశం ఉందని పాలీహౌస్ రైతులు నాకు చెప్పడం జరిగింది. నేను కూడా ఒక ఎకరంలో పాలీహౌస్ పెట్టాను, నేను కూడా రైతునే. ఆ విషయమై మంత్రిగారికి కూడా చెప్పడం జరిగింది. పెట్టడం ఎంత ముఖ్యమో పంట పండించడానికి సపోర్టింగ్ స్టాఫ్‌ను పెట్టి చేయడం కూడా అంతే ముఖ్యం. అలా చేస్తే ఇంకా ఎక్కువ మంచి లాభాలు వస్తాయి. కూరగాయలు కిలో రూ.500లకు, ఒక్కోసారి రూ.100లకు, ఒక్కోసారి రూ.10లకు అమ్ముడు పోతాయి. జిల్లా కేంద్రాలలో

పెద్ద యెత్తున కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. బెంగుళూరు, ఆంధ్ర నుండి కూడా కూరగాయలు వస్తాయి. మనకు ఇంత భూమి ఉండి, నీళ్లుండి, ఇంత పెద్దయెత్తున రైతులుండి మనం కూరగాయలను పండించి బయటకు పంపడానికి అవకాశం ఉన్నందున కోల్డ్ స్టోరేజ్‌లు పెట్టి రైతాంగాన్ని ఆదుకోవాలి. కేవలం నీళ్లు ఇచ్చినంత మాత్రాన రైతులు ధనవంతులు కారు. కమర్షియల్ క్రాప్స్ వేయాలి, గిట్టుబాటు ధర కల్పించాలి, దళారీ వ్యవస్థను నిర్మూలించడం, వాటికి తెగుళ్లు తగలకుండా ఎప్పటికప్పుడు సూచనలు చేయడం మొదలైన పద్ధతులు అవలంభిస్తే బాగుంటుంది. ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేస్తున్నాము. చిన్న ,చిన్న మార్పులు చేసుకుంటే బాగుంటుంది.

గొర్రెలకు సంబంధించిన గొర్రెలను యాదవ సోదరులకు కేవలం ఆ సొసైటీలకే ఇస్తారు, సొసైటీలలో మేము సభ్యులం కాదని కొంతమంది భయపడుతున్నారు. ఈ విషయం గురించి సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. సొసైటీల్లోని వారు మిగతా యాదవులను సభ్యులుగా చేర్చుకోవడం లేదు. కొత్త సొసైటీలు ఫార్మ్ చేయడానికి అవకాశం ఇవ్వడం లేదు. చేపల చెరువులలో ఫ్రీగా మెంబర్‌షిప్ ఇవ్వడానికి మన ప్రభుత్వం ఏ రకమైన చర్యలు చేపట్టిందో, అదే విధంగా గొర్రెల విషయంలో కూడా యాదవ సోదరులా కాదా?ప్రతి ఒక్కరికి వృత్తి చేసుకోవడానికి అవకాశం ఉండాలి కాని ప్రతి ఒక్కరికి అవకాశం వచ్చేలా ప్రభుత్వం అందించే పథకాలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. పట్టణ ప్రాంతాలలో చాలామంది యాదవులున్నారు. హైదరాబాద్ మాత్రమే పెద్ద పట్టణం , మిగాతా జిల్లాలన్నీ పేరుకు పట్టణాలే కాని అంతా బీదవాళ్లే ఉన్నారు. పట్టణ ప్రాంతాలలోని బీద యాదవ సోదరులకు ఈ స్కీమ్ ఇంప్లిమెంట్ అయ్యేలా చేస్తే బాగుంటుంది. నలభై శాతం జనాభా ఉన్న పట్టణాలలో ఉన్న బీద వర్గాలకు కూడా సంతోషంగా ఉంటుంది. వారికి కూడా అన్నం పెట్టిన వాళ్లం అవుతాము. దానిని కూడా పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది.

ఫెయిర్ ప్రైస్ షాప్స్ ఖాళీలు చాలా ఉన్నాయి. క్యాన్సిల్ అయినవి కొన్ని ఉన్నాయి, కొంతమందికి నాలుగైదు కిలోమీటర్లు దూరంలో షాప్‌లున్నవారు ఉన్నారు. కనుక అతి దగ్గరలో షాపు ఉంటే వెంటనే సరుకులు తెచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది. నాలుగు కిలో మీటర్లు వెళ్లి రావాలంటే ఎవరూ పోరు. వెంటనే ఖాళీలను ఫిలప్ చేయడం, డీసెంట్రలైజ్ చేసి 500 మంది నుండి 1000 మంది జనాభాకు ఒక షాపు ఉంటే బాగుంటుంది. అక్రమంగా సరుకు తరలి పోవడానికి అవకాశం ఉండదు. కనుక దీని మీద దృష్టి పెట్టి సవరించుకుంటే బాగుంటుంది. సన్నబియ్యం ఇచ్చి స్కూల్స్‌లో, కాలేజీలలో ఎంతో గొప్ప మార్పు తెచ్చారు. అలా చేస్తే దుర్వినియోగం కాకుండా ఉంటాయి.

ఈత చెట్ల మీద నుండి తాటి చెట్ల మీద నుండి పడి చనిపోయే వారికి గత ప్రభుత్వంలోని బకాయిలు రూ.10 కోట్లు చెల్లించడం జరిగింది. అవి సరిపోవని అంటే రూ.5 లక్షలు ఇస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించడం జరిగింది. దానికి సంబంధించిన ఫైల్ చివరి దశలో ఉంది. వెంటనే ఆ జీఓను ఇష్యూ చేయించాలి రీసెంట్‌గా 100 మందికి పైగా చనిపోయారు. మా జగదీశ్వర్ రెడ్డిగారి నియోజకవర్గంలో నిన్ననే ఒకరు చనిపోయారు. చనిపోయిన వారం, పది రోజులలో డబ్బులు ఇచ్చినట్లయితే ఆ చనిపోయిన కుటుంబం అప్పులు తీర్చుకునే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా కోదాడలాంటి ప్రాంతాలలోని ప్రజలు ఆంధ్ర ప్రాంతానికి వెళ్లి పని చేస్తారు. కొంతమంది వేరే రాష్ట్రానికి వెళ్లి పని చేస్తూ చని పోతున్నారు. వేరే రాష్ట్రంలో చని పోతే ఎక్స్‌గ్రేషియాలేదు. కాని అక్కడి నుండి సర్టిఫికెట్ తెస్తే ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి అవకాశం ఉంటుందా అని అడుగుతున్నాను.

పోలీస్ డిపార్ట్‌మెంట్ చాలా కీలకమైంది. మన ఉద్యమ సమయంలో పోలీసులు ఏ విధంగా ఇబ్బంది పెట్టారో మనందరం ఉద్యమ సమయంలో చూశాము. ఈరోజు 610 జీఓకి వ్యతిరేకంగా ఎవరైతే అపాయింట్‌మెంట్ అయ్యారో, ఫ్రీ జోన్ పేరు మీద అపాయింట్ అయినవారు, ఆ రోజు ఉద్యమానికి వ్యతిరేకంగా ఎవరైతే పని చేశారో, రాజ్యాంగ విరుద్ధంగా అపాయింట్‌మెంట్ అయిన వారిని లిస్టవుట్ చేసి, వారిని వారి వారి ప్రాంతాలకు వెళ్లేలా చర్యలు చేపట్టాలి. ఎపిఎస్‌పిలోని స్పెషల్ పోలీసులు మూడు నుండి నాలుగువేల మందిని ఆంధ్రకు పంపించడం జరిగింది. త్వరగా ఆంధ్రలో ఉన్న తెలంగాణలో వారిని ఇక్కడకు తీసుకువచ్చి, ఈ ఖాళీలను వెంటనే భర్తీ చేసినట్లయితే శాంతి భద్రతల విషయంలో బాగుంటుంది.

హోమ్ గార్డ్స్ విషయంలో కూడా మా ముఖ్యమంత్రిగారు మానవీయ కోణంలో ఆలోచించి దేశంలో ఎక్కడా లేని విధంగా వారికి జీతాలు పెంచారు. వారిని క్లాస్-4 ఉద్యోగులుగా గుర్తించి ఆదుకుంటామని ప్రకటించడం జరిగింది. వారం రోజులలో ఖచ్చితంగా ప్రకటన చేస్తానని ముఖ్యమంత్రిగారు కూడా చెప్పడం

జరిగింది. కనుక దయచేసి హోమ్ మంత్రిగారు వెంటనే ఆ ఫైల్ మీద సంతకం చేసినట్లయితే, 25వేల కుటుంబాల వారు తల్చుకుంటారు. దేశంలో ఉన్న ఇతర రాష్ట్రాల వారు ఈ రకంగా ఉన్న వారిని గుర్తించాలనే మార్గం నిర్దేశించిన వాళ్లమవుతాము. 30 శాతం రిస్క్ అలవెన్స్‌ను ట్రాఫిక్‌లో పని చేసే పోలీసు వారికి ఇవ్వాలి, బాంబ్ స్క్వాడ్‌లో పని చేసే వారికి ఎలా ఇస్తున్నారో వారికి కూడా ఇస్తామని గత సమావేశాలలో మంత్రిగారు ప్రకటించడం జరిగింది. దానిని వెంటనే అమలు చేయాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

రిజిస్ట్రేషన్స్ శాఖలో ఎన్నో కొత్త కొత్త సంస్కరణలు తీసుకువచ్చారు. గతంలో ప్రయివేటు బిల్డింగ్స్‌లో ఉండేవి. ఈ రోజు ప్రభుత్వ బిల్డింగ్స్‌లో పెట్టడం జరిగింది. కొన్ని ప్రయివేటు బిల్డింగ్స్‌లోనే ఉన్నాయి. మా జిల్లాలో కూడా గతంలోనే శాంక్షన్ చేయడం జరిగింది. నేను, మంత్రిగారు వెళ్లి ఆ బిల్డింగ్‌కు టెంకాయ కొట్టి వచ్చాము. వాటిని త్వరగా పూర్తి చేస్తే బాగుంటుంది. టైప్ చేయాలన్నా, డాక్యుమెంట్ వ్రాయాలన్నా సపోర్టింగ్ స్టాఫ్ లేరు. ప్రయివేటుగా అక్కడున్న బ్రోకర్స్ వద్ద వ్రాయించాలి, అక్కడ వాళ్లు తప్పుదోవ పట్టించే అవకాశం ఉంది. డిపార్ట్‌మెంట్ ద్వారా కొంతమందికి లైసెన్స్‌లు ఇచ్చి, సర్టిఫై చేసి, టైప్ చేయడం కాని ఇతరత్రా విషయాలలో మనం డైరెక్ట్‌గా లింకప్ చేసి చేసినట్లయితే అవకతవకలు జరగవు. రిజిస్ట్రేషన్స్‌లో చాలా అవకతవకలున్నాయి. వాటిని పునఃపరిశీలించి చేయాలి. చాలా చోట్ల ఊళ్లలో నాలాలు, చెరువులను దొంగ పేర్ల మీద రిజిస్ట్రేషన్స్ చేసుకున్నారు. కబ్జాలయ్యాయి. అవన్నీ ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ఏ భూమిలో రిజిస్ట్రేషన్ చేసి అమ్ముకున్నారో దానిని పరిశీలించి ఆస్తులను జాగ్రత్తగా కాపాడుకోవడానికి మరొకసారి పరిశీలన చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

**శ్రీ టి. శ్రీనివాస యాదవ్:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ రాష్ట్రంలో గొర్రెల పంపిణీ కార్యక్రమం పెద్దయెత్తున జరిగేటప్పుడు దానికి కావలసిన ప్రికాషన్స్ ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారని అడిగారు. మన దేశంలో మొదటిసారిగా ఇంత పెద్దయెత్తున చేస్తున్నాము. కాబట్టి ప్రభుత్వం కూడా పకడ్బందీగా ప్రణాళిక తయారు చేస్తోంది. ఆ విషయంలో ప్రత్యేకించి ముఖ్యమంత్రిగారు స్పెషల్ ఇంట్రెస్ట్ తీసుకొంటున్నారు. అందులో భాగంగా ఫారెస్ట్‌లో ఎంత భూమి ఉంది, హరిత హారం క్రింద ఏ విధంగా ప్రమోట్ చేశారో , గొర్రెలకు సంబంధించిన మేత విషయంలో ఏమేమి చర్యలు తీసుకుంటున్నారు.

**6.00 సా.** పెద్దఎత్తున మేతను ఇంకా పెంచాలని అనుకున్నాము. ఇంతకు ముందు ఫారెస్ట్ ఏరియాలో గొర్రెలకాపరులను అనుమతించే వారు కాదు. ఫారెస్ట్ మినిస్టర్‌తో భూమి లభ్యత గురించి మాట్లాడాము. పశుగ్రాసం విషయంలో చాలా సందర్భాలలో మనకు కరవు వచ్చినప్పుడు, ఫాడర్‌ను ఇతర రాష్ట్రాల నుండి కొనుక్కురావడం జరిగింది. అరెకరం, రెండు ఎకరాలు, మూడెకరాలు భూమి ఉన్న గొర్రెకాపరులకు, 75 శాతం సబ్సిడీ మీద విత్తనాలు సరఫరా చేయడం జరిగింది. ఆ ప్రికాషన్స్ కూడా మనం తీసుకోవడం జరిగింది. రూ. 5.45 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అదే విధంగా పాతర గడ్డి పెంచాలనే కార్యక్రమం చేపట్టడం జరిగింది. మనం ఇన్ని గొర్రెపిల్లలను వారికి ఇచ్చేటప్పుడు ప్రికాషన్స్ కూడా తీసుకోవాలని ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాన్ని చేస్తున్నాము. రెండవది, మిత్రులు శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడారు. సొసైటీల విషయంలో, శ్రీనివాస్ గౌడ్ గారితోబాటు, సభలో ఉన్న సభ్యులను ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీ టి. రామ్మోహన్ రెడ్డి తమకు మాట్లాడే అవకాశం కల్పించాలని సభకు అంతరాయం కలిగించారు)

**మేడమ్ డెప్యూటి స్పీకర్ :-** క్లారిఫికేషన్స్ అప్పుడు సభ్యులందరూ మాట్లాడారు. మనకు టైం చాలా తక్కువగా ఉన్నప్పటికీ సభ్యులకు అవకాశం ఇవ్వడం జరిగింది. మీరు అడిగిన క్లారిఫికేషన్స్‌కే మంత్రి గారు సమాధానం చెబుతున్నారు. సభ్యులందరూ క్లారిఫికేషన్స్ అడుగుతామంటే కుదరదు. మీ పార్టీ తరపున ఒకరు అడిగారు. మంత్రి గారు క్లారిఫికేషన్స్‌కి సమాధానం చెబుతున్నారు. ఆన్సర్ కావాలా వద్దా? అందరికీ క్లారిఫికేషన్స్‌కి అవకాశం ఇవ్వమంటే ఎట్లా? సమయాన్ని బట్టి మనం వ్యవహరించాలి. జీవన్‌రెడ్డి గారు చాలా క్వశ్చన్స్ అడిగారు. ఆన్సర్ చెబుతున్నారు. సమాధానం కావాలా వద్దా?

(అంతరాయం)

**శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ :-** అధ్యక్షా, రాష్ట్రంలో పెద్ద ఎత్తున గొర్రెల పంపిణీ కార్యక్రమం జరుగుతోంది. గొర్రెకాపరులకు సంబంధించిన సొసైటీల విషయంలో కొన్ని అనుమానాలున్నాయి. నేను వారికి ఒకటే చెబుతున్నాను. ఎవరూ ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. సొసైటీలలో మెంబర్‌షిప్ కానివారికి, డబ్బు కడితే మెంబర్‌షిప్ ఇస్తారని అనుకుంటున్నారు. అది కరెక్ట్ కాదు. అటువంటి అవకతవకలకు

పాల్పడితే పీ.డి యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటాము. ఈ కమ్యూనిటీస్‌కి సంబంధించి మెంబర్‌షిప్ ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. మెంబర్‌షిప్ విషయంలో ఎవరూ ఆందోళన పడవలసిన అవసరం లేదు. ఈ ప్రభుత్వం వారి వెంట ఉంది. అన్ని కుటుంబాలకు మెంబర్‌షిప్ ఇవ్వాలనే ఆలోచన ఉంది. సొసైటీలలో మెంబర్‌షిప్ కోసం ......

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులచే అంతరాయం)

**మేడమ్ డెప్యూటి స్పీకర్** : మినిస్టర్స్ మాట్లాడిన తరువాత మీ పార్టీలో ఒకరికి అవకాశం ఇస్తాను. జీవన్ రెడ్డి గారు, మీరు చాలా సీనియర్ మెంబర్. మీకు అన్నీ తెలుసు. క్లారిఫికేషన్స్ అంటే మళ్లీ ఉపన్యాసం ఇవ్వడం కాదు. మీరు మీ సభ్యులకు చెప్పుకోవాలి. కొత్త సభ్యులున్నారు, మీరు, వారికి చెప్పాలి.

**శ్రీ టి. హరీష్‌రావు** : క్లారిఫికేషన్స్‌కి, సభ్యులందరికీ అవకాశం ఇస్తే డిస్కషన్‌కి, క్లారిఫికేషన్‌కి తేడా ఏముంటుంది జీవన్ రెడ్డి గారూ? మీరు చాలా సీనియర్ శాసనసభ్యులు, మీకన్నీ తెలుసు.

**మేడమ్ డెప్యూటి స్పీకర్** :- మీరు వివరంగా చర్చ చేశారు జీవన్‌రెడ్డి గారూ.

**శ్రీ టి. హరీష్‌రావు** : క్లారిఫికేషన్ సమయంలో కూడా మీరు ఇరవై నిమిషాలు మాట్లాడారు. మీరు రికార్డ్స్ చెక్ చేసుకోండి. అంత టైమ్‌ను మీకు స్పీకర్ గారు ఇచ్చారు. ఇన్ని గంటలైనా మేము ఓపికగా సమాధానమిస్తుంటే మీరు మమ్మల్ని అభినందించాలి. అంతేకాని, ఈ రకంగా ఛైర్‌ని డిక్టేట్ చేయడం కరెక్ట్ కాదు. మీరు అర్థం చేసుకోవాలి. మీ సభ్యులు అలిగినవెంటనే మీరు లేస్తే ఎలా అండీ? మీ సభ్యులను మీరు కంట్రోల్ చేయాలి.

**మేడమ్ డెప్యూటి స్పీకర్** : జీవన్ రెడ్డి గారు, నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. తరువాత మీ పార్టీ తరపున ఒకరు మాట్లాడండి. సభ్యులందరికీ క్లారిఫికేషన్స్ అప్పుడు అవకాశం రాదు. మీరు సీనియర్ సభ్యులు, మీకు తెలియనిది ఏముంది? మీకు అవకాశం ఇస్తాను, మళ్లీ బీజేపి నుండి రామచంద్రారెడ్డి గారు మైక్ కావాలని అడుగుతున్నారు. ఇలా మీ తరపున మీరొకరికి, బీజేపి తరపున ఒకరు, ఎం.ఐ.ఎం తరపున మరొకరికి, టీ.ఆర్.ఎస్ తరపున ఒకరికీ అవకాశం ఇచ్చాననుకోండి మళ్లీ చర్చ మొదలవుతుంది. చర్చ అయిపోయింది, ఇప్పుడు క్లారిఫికేషన్స్‌కి మంత్రులు ఆన్సర్ చెబుతున్నారు, మళ్లీ చర్చ, మళ్లీ ఆన్సర్, మళ్లీ డౌట్స్ అంటే సబ్జెక్ట్ రిపీట్ అవుతుంది. మీరు క్లారిఫికేషన్స్ అడిగారు, మంత్రులు జవాబు చెబుతున్నారు. మళ్లీ ఏదైనా ఉంటే ఒక అవకాశం ఇస్తాను.

**శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్** : అధ్యక్షా, గొర్రెకాపరుల కుటుంబాలకు సొసైటీలలో మెంబర్‌షిప్ ఇవ్వాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి గారున్నారు. గతంలో కూడా సొసైటీలున్నాయి, కొత్త వారిని సభ్యులుగా తీసుకోవాలంటే, జనరల్ బాడీ మీటింగ్‌లో డిస్కస్ చేయాలని, ఇష్టమైన వారిని తీసుకోవడం మిగిలిన వారిని వదిలెయ్యడం, కొంత డబ్బు కడితే మెంబర్‌షిప్ ఇస్తారని ఇలా రూమర్స్ అక్కడక్కడా వినిపిస్తున్నాయి. కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెకాపరులు, ఫిషర్‌మెన్ కమ్యూనిటీలకు సంబంధించి మెంబర్‌షిప్ ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది. ఎగ్జిస్టింగ్ సొసైటీలను డిస్ట్రబ్ చేయకుండా కొత్తగా అందరికీ మెంబర్‌షిప్ ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. అదే విధంగా గౌరవ సభ్యులు ఈ విషయంలో సీరియస్‌గా ఉండాలి. సొసైటీలు అనగానే దందా క్రింద వినిపిస్తోంది.

**6.10 సా.** రెండవది గతంలో ఫిషర్‌మెన్ కమిటీకి సంబంధించి కూడా అక్కడక్కడ కాంట్రాక్టర్లు ఉండటం లేదంటే బయటివారు ఆయా ప్రాంతాలలోని చెరువుల దగ్గరికొచ్చి కబ్జాలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ప్రభుత్వమే ఉచితంగా చేపపిల్లల పంపిణీ చేసినప్పుడు బయటివారికి రావడానికి అవకాశం లేదు. ఒకవేళ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్‌లలో కంప్లైంట్ ఇవ్వాలి, ఇంకా అవసరమనుకుంటే పి.డి యాక్టు పెట్టైనా కాంట్రాక్టర్లను రాకుండా చేయడానికి ప్రభుత్వం చాలా కట్టుబడి ఉన్నది.

అదే విధంగా శ్రీనివాస్ గౌడ్‌గారు మాట్లాడేటప్పుడు రాష్ట్రంలో ఉన్న యాదవులు, కురుమల విషయంలో పట్టణాలలో ఉన్న వారికి కూడా సపోర్ట్ చేస్తే బాగుంటుందని అన్నారు. తప్పకుండా అది వేరే రూపంలో చేద్దామనే ఆలోచన ముఖ్యమంత్రిగారికి ఉన్నది. ఎందుకంటే పట్టణాలలో గొర్రెలు పెంచాలంటే వీలు కాదు కాబట్టి టౌన్ మరియు హైదరాబాదులో ఉన్నవారికి ఏం చేయాలనేది ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు. తప్పకుండా ఆ సందర్భం వచ్చినప్పుడు నేను చెప్పడం జరుగుతుంది.

**శ్రీ టి. పద్మారావు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ మద్యనిషేధం అమలు విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు, నేషనల్ హైవేల మీద ఉన్న మద్యం షాపులమీద ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు, కోల్ మైనింగ్ ఏరియా అయిన భూపాలపల్లిలో చాలా తాటిచెట్లను

నరికేశారు, దానిమీద ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని అడిగారు. మద్య నిషేధం గురించి మద్యం తాగడం వలన కలిగే దుష్ప్రభావాల గురించి ఆకాశవాణి, దూరదర్శన్, ప్రైవేట్ ఎఫ్.ఎమ్ రేడియో, వాల్ బోర్డుల ద్వారా ప్రచారం చేయడం జరుగుతున్నది. హైవేల మీద ఉన్న మద్యం దుకాణాలను సుప్రీం కోర్టు తీర్పు మేరకు తీసివేయడం కోసం సంబంధిత మద్యం షాపుల లీజుదారులకు నోటీసులివ్వడం జరిగింది. భూపాలపల్లి కోల్‌మైనింగ్ ఏరియాలో నరికేసిన తాటిచెట్ల స్థానంలో భూపాలపల్లి జిల్లాలో మిగతా గ్రామాలను గుర్తించి ఈత, తాటిచెట్ల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. చెట్టు నరికిన వారిపైన కేసులు కూడా పెట్టడానికి శాఖాపరమైన ఆదేశాలు కూడా జారీ చేశాం. అలాగే సభ్యులు శ్రీనివాస్‌గౌడ్‌గారు ఈత, తాటిచెట్లపై నుంచి పడి మరణించిన వారికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఇతర రాష్ట్రాలలో చెట్లపై నుంచి పడిపోయి మరణించిన మన తెలంగాణ గీత కార్మికులకు కూడా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లిన మన గీత కార్మికులు చెట్లపై నుంచి పడిపోయి మరణిస్తే వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల విషయంలో ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుంది. అలాగే మన రాష్ట్రంలో గీత కార్మికులు చెట్టుపై నుంచి పడి మరణించినవారికి లేదంటే ప్రమాదంలో శాశ్వతంగా వికలాంగులైన వారికి ప్రభుత్వపరంగా రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ముఖ్యమంత్రిగారు అనౌన్స్ చేశారు. అంతే కాకుండా త్వరలోనే పెండింగులో ఉన్న ఎక్స్‌గ్రేషియా బకాయిలను క్లియర్ చేయడం జరుగుతుంది.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డిగారు రెండు విషయాలు అడిగారు. ఆర్‌టిసి వెహికిల్స్ మీద వ్యాట్ తీసేయాలని చెప్పారు. దానిని తప్పనిసరిగా ప్రభుత్వం పరిశీలిస్తుంది. రెండవది ఓల్డ్ సిటీలో మినీ బస్సులు నడపాలని చెప్పారు. ఇప్పటికే వంద బస్సులు నడుస్తున్నాయి. ప్రస్తుతానికి 230 మినీ బస్సులను కొనుగోలు కోసం ఆర్డర్లు బుక్ చేశాము. వాటిని గౌరవ ముఖ్యమంత్రిగారి చేతుల మీదుగా ప్రారంభింపజేస్తున్నాము. అవసరాన్ని బట్టి ఓల్డ్ సిటీతోబాటు హైదరాబాదు నగరంలోని గల్లీలలో ఎక్కడైతే మినీ బస్సులు అవసరమున్నాయో అక్కడ తప్పనిసరిగా నడిపిస్తాము.

**శ్రీ నాయిని నర్సింహారెడ్డి:-** అధ్యక్షా, సభ్యులు జీవన్‌రెడ్డి గారు జి.ఓ.నెం.50ని రద్దుచేశారన్నారు. ఇది పాత కేసుల పరిశీలనకు మాత్రమే వర్తిస్తుంది. ఈ జి.ఓ ప్రకారం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతోబాటు అర్హత ఉంటే ఉద్యోగం కూడా ఇవ్వడం జరిగింది. ఆ కేసులను పరిశీలన పూర్తయినందున ఆ జి.ఓను ప్రభుత్వం ఉపసంహరించుకోవడం జరిగింది. కాకపోతే సభ్యులు విజ్ఞాపన పత్రం ఇచ్చారు, దానిని పరిశీలిస్తాము. దాని తరువాత కేబినెట్ సబ్‌కమిటీ కూర్చొని సివిలియెన్స్ జరిగితే రూ.10 లక్షల నుండి రూ.25 లక్షలు చేయడం జరిగింది. శాశ్వతంగా అంగవైకల్యం జరిగితే రూ.10 లక్షల నుండి రూ.20 లక్షలు చేయడం జరిగింది. ఈ మధ్యన కేబినేట్ సబ్ కమిటీ నిర్ణయం ప్రకారం సాధారణ వ్యక్తుల విషయంలో ఎక్స్‌గ్రేషియా చెల్లింపును రూ.2 లక్షల నుండి రూ.3 లక్షలు చేయడం జరిగింది. అంతే కాకుండా ఏకీకృత సర్వీస్ రూల్స్ అధ్యయనం చేయడం కోసం గంగాధర్‌గౌడ్,ఐపిఎస్ (రిటైర్డ్)గారి ఆధ్వర్యంలో కమిటీ వేయడం జరిగింది. ఆ రిపోర్టు వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటాము.

హోంగార్డ్స్ అలవెన్స్ చెల్లింపుల విషయంలో తప్పకుండా పొల్యూషన్ అలవెన్స్ 30శాతం ఇవ్వడానికి పరిశీలిస్తున్నామని ఇదివరకే సభలో చెప్పాను. కాబట్టి తప్పకుండా వారికి అలవెన్స్ ఇవ్వడం జరుగుతుంది. హోంగార్డులకు వయసు, విద్యార్హతలను రిలాక్సేషన్‌నిచ్చి పోలీసు కానిస్టేబుల్‌గా ప్రమోషన్ కల్పించాలనే ఆలోచన ఉన్నది. అదే విధంగా కానిస్టేబుళ్లుగా ప్రమోషన్ అవకాశం లేనివారికి క్లాస్ – 4 ఉద్యోగులుగా పరిగణించాలని చూస్తున్నాము. దానికొరకు ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ రిపోర్టు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రిగారు చర్యలు చేపడతారు.

అదే విధంగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అడిగారు. మొట్టమొదటిసారి తెలంగాణ ప్రభుత్వం ఈ మధ్య జరిగిన వెయ్యి మంది కానిస్టేబుళ్ల రిక్రూట్‌మెంటులో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించాము. వాళ్లను ట్రైనింగ్‌కు కూడా పంపిస్తున్నాము. అంతే కాకుండా మహిళలకు గతంలో ప్రమోషన్‌లు ఇచ్చేవారు కానీ ఇప్పుడు ఆపేశారని అన్నారు. అటువంటి సమస్యనే రాదు. మహిళలు గానీ పురుషులు గానీ వారికి ఎలిజిబిలిటీ ఉంటే తప్పనిసరిగా ఆ ప్రమోషన్‌ల గురించి పరిశీలించి న్యాయం జరిగేటట్లు చూస్తాము.

మంగల్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన మరణం ఒక సహజ మరణం. ఈ కేసుకు సంబంధించి సీసీ ఫుటేజీ కూడా ఉన్నది. పోస్టుమార్టంలో కూడా ఆ వ్యక్తిది లాకప్ డెత్ కాదని రిపోర్టు వచ్చింది. హైకోర్టు జడ్జి ఆదేశాల మేరకు జరిగిన పోస్టుమార్టం రిపోర్టులో కూడా ఆ వ్యక్తి గుండెపోటుతో మరణించాడని తెలిసింది. ఆ విషయంలో ఏమైనా అనుమానముంటే గౌరవ సభ్యులకు రిపోర్టు

ప్రతులను అందజేస్తాము. అదే విధంగా మంగల్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన విషయంలో దిలీప్ అనే వ్యక్తిని భీంసింగ్ అనే వ్యక్తి మద్యం సేవించి ఆయన మీద దాడిచేశాడని పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయగా భీంసింగ్‌ను పోలీస్ స్టేషన్‌కి తీసుకొచ్చి 43/2017గా కేసు నమోదు చేయడం జరిగింది. అప్పుడు అతను తాగిన మత్తులో ఉన్నందున అతని ఆధార్ కార్డు తెచ్చుకోమంటే ఆధార్‌కార్డు తీసుకొని వచ్చిన తరువాత ఒంటికని పోయి అక్కడ పడిపోయాడు. అంతే తప్ప అతనిది లాకప్ డెత్ కానేకాదు. పోలీస్ స్టేషన్‌లో అతను ఎలా కూర్చున్నాడు, అతని పరిస్థితి ఎలా ఉందనే విషయాలు సి.సి కెమెరాలో పూర్తిగా నమోదయ్యాయి. అతను చనిపోయిన తరువాత 45/2017గా తిరిగి కేసు నమోదు చేశారు. దీనిమీద మెజిస్ట్రేట్ సమక్షంలోనే పంచనామా జరిపి ఉస్మానియా ఫోరెన్సిక్ వైద్యులు పోస్టుమార్టం చేయడం జరిగింది. వారి నివేదిక ప్రకారం నిందుతుడు భీంసింగ్ గుండెపోటుతో మరణించాడని రిపోర్టు కూడా ఇచ్చారు.

అక్కడ పరమేశ్వర్ అనే జి.హెచ్.ఎం.సి కార్పోరేటర్ ఉన్నాడు. భీంసింగ్ ఆ కార్పోరేటర్‌కు బంధువు. చనిపోయిన వ్యక్తి చాలా బీదవాడు కాబట్టి అతని కుటుంబానికి న్యాయం చేయాలని అందరు అడిగితే రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించి దానిని ఇప్పటికే పోలీస్ శాఖ ద్వారా అనౌన్స్ చేశారు. అదే విధంగా వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వోద్యోగం ఇస్తామని కూడా చెప్పాము. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ జారీచేసిన మార్గదర్శకాలు అలాగే వాస్తవ పరిస్థితుల ఆధారంగా ఈ కేసు మీద తదుపరి చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

**శ్రీ మహమ్మద్ మహమూద్ ఆలీ-** అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డి గారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ అయిన తరువాత కొనుగోలుదారునికి పట్టా పాస్‌పుస్తకం తొందరగా ఇవ్వాలని కోరారు. రిజిస్ట్రేషన్ అయిన తరువాత పదిహేను రోజులలోపు పట్టా పాస్‌పుస్తకం, టైటిల్‌డీడ్ ఇవ్వాలని ఇప్పటికే సంబంధిత శాఖను ప్రభుత్వం ఆదేశించడం జరిగింది.

**6.20 సా.** రెవెన్యూ శాఖలో ఖాళీలను భర్తీ చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరగా 2109 పోస్టులను శాంక్షన్ చేశారు, త్వరలోనే పోస్టులను భర్తీ చేయడం జరుగుతుంది.

ہمارے احمد پاشاہ قادری صاحب نے موقوفہ جائیدادوں کی بات کی۔ ضرور اس کی ایک فہرست تیار کی جائے گی۔ ایسی کوئی بات نہیں ہے۔ جو زمین حکومت کے قبضہ میں ہے، ضرور اس کی ایک فہرست تیار کرتے ہوئے دی جائے گی۔ دوسری چیز، آپ نے بنڈلہ گوڑہ میں Registration Office کی بات کی۔ اس سے پہلے ہمارے اکبر الدین اویسی صاحب نے بھی بتایا۔ نوٹ بندی کے بعد Registration Office کا کام تھوڑا کم ہوگیا، اتنے تیزی سے registrations نہیں ہو رہے ہیں۔ جیسا ہی development ہو، بنڈلہ گوڑہ میں Registration Office منظور کریں گے۔ اور جہاں بھی first floor پر Registration Office ہے، آزو بازوں جہاں بھی جگہ ملے گی، ضرور اس کو ground floor پر منتقل کرنے کی کوشش کی جائے گی۔ اور محترم سی ایم صاحب نے اس بجٹ میں موسی ندی کے لئے بہت اچھا بجٹ sanction کیا ہے۔ وہ موسی ندی کو بہت develop کرنا چاہتے ہیں۔ جو بھی وہاں پر encroachment یا قبضہ کئے ہیں، ضرور کلکٹر کو ہدایت دی جائے گی کہ ان لوگوں کو وہاں سے ہٹاتے ہوئے موسی ندی کو اپنے کنٹرول میں لیا جائے گا۔ اور ہمارے سرینواس گوڑ صاحب نے بتایا کہ Registration Office ہوتا ہے۔ مجھ سے پہلے وہ جگہ جا کر دیکھ چکے تھے، مجھے لے جا کر اس spot کا selection کروا دئے۔ وہاں ضرور Registration Office بن جائے گا۔ اور یہ بتایا کہ Document Writer کو licence دیا جائے۔ اس کے بارے میں کبھی غور نہیں ہوا۔ میں نے سنا تھا کہ شائد بہت پہلے دئے تھے، مگر اس سے اور بھی زیادہ problems آئے تھے۔ اسی لئے own buildings بنائے جا رہے ہیں۔ اس سے پہلے جتنے بلڈنگس تھے، ان ڈھائی سالوں میں ہم 12 buildings کا inauguration بھی کر چکے، اور تقریباً 40 buildings کا foundation بھی ڈال چکے۔ اب نئے ذاتی بلڈنگس بن جائیں گے کیونکہ ہو یہ رہا ہے کہ کرایہ کی عمارتوں میں دکانیں رہتیں، وہاں پر آ کر ایجنٹس بیٹھ جاتے، جو بھی registration کروانے آتے، ان سے وہ لوگ documents لے کر کچھ نہ کچھ bargaining کرنے کی کوشش کرتے۔ اس کے لئے ہر رجسٹریشن آفیس میں May I help you? کاؤنٹر قائم کیا گیا۔ جہاں تک ہو سکے، ہمارے customers جو رجسٹریشن کروانے آتے، ہم ان کو direct registration کرنے کی کوشش کر رہے ہیں۔ اور ان کو licence دینے کی بات کی گئی۔ اس پر غور کیا جائے گا۔ جہاں بھی چاہیں رجسٹریشن کرواسکتے، anywhere registration تو چل رہا ہے۔

**శ్రీ ఈటల రాజేందర్:** - అధ్యక్షా, గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి, కిషన్ రెడ్డి, పాషా ఖాద్రీ, శ్రీనివాస్ గౌడ్ గార్లు నాలుగు అంశాల గురించి మాట్లాడారు. అమ్మ హస్తంలో తొమ్మిది సరుకులుగాను రాను రాను తగ్గుతున్నాయని అన్నారు. మన ప్రభుత్వం రాకమునుపే కేంద్ర ప్రభుత్వం పామోలిన్ ఆయిల్‌పై సబ్సిడి ఎత్తేయడం వల్ల పామోలిన్ రావడం లేదు. గత సంవత్సరం కంది పప్పు ధర రూ.200కు పెరిగినప్పుడు, మనం సబ్సిడిపై రూ.50లకే కందిపప్పు అందించే సమయంలో పప్పు బ్లాక్ అవుతున్నందున ఇచ్చిన దానికన్నా బద్‌నామే ఎక్కువ అవుతున్నందున కందిపప్పు సరఫరాను రద్దు చేశాము. మొన్న కేంద్ర ప్రభుత్వం చక్కరపై కూడా సబ్సిడి ఎత్తివేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ విషయంలో మనమేమి చేయాలని ఆలోచించుకోవాల్సి ఉంది. చింతపండు, పసుపు, మిర్చి

పౌడర్లకు ప్రజల ఆదరణ లేదు, గోదుమ పిండి రూపంలో ఇస్తే కల్తీ అవుతుందని, గోదుమల రూపంలో ఇస్తున్నాము. గోదుమలు, ఉప్పు, బియ్యాన్ని ప్రజలు ఇష్టంగా తీసుకెళ్తున్నారు, కారం, చింతపండు, పసుపును ఇష్టపడట్లేదు.

రాష్ట్రం ఏర్పడిన తరువాత డీలర్లను రేషనలైజేషన్ చేయాలని పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నాము. పెద్ద గ్రామాల్లో సాధారణంగా రెండు, మూడు రేషన్ షాపులు ఉంటాయి. కానీ, పట్టణ ప్రాంతంలో ఒక డీలర్‌కు 3000 కార్డులు ఉండగా, మరో డీలర్‌కి 300 కార్డులే ఉంటున్నాయి. అందరికి సమానంగా కార్డులు ఉండేలా చూడటం మరియు ఒక్కోసారి డీలర్ ఒక చోట మరియు లబ్ధిదారులు మరోచోట ఉండటం జరుగుతోంది. అలా కాకుండా ఏ ప్రాంతంలోని డీలర్ ద్వారా ఆ ప్రాంతంలోని లబ్ధిదారులకు సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటున్నాము. బినామీల పేర్ల ద్వారా నడిపే డీలర్లను తొలగించడం, రేషన్ డీలర్ల ఖాళీలను భర్తీ చేయడంపై ఎక్సర్సైజ్ చేయడం జరిగింది. త్వరలోనే వీటన్నింటని రేషనలైజేషన్ చేస్తూనే, అవసరమైన చోట 250 కార్డులు ఉంటేనే డీలర్ షిప్ ఇవ్వాలనే నిబంధనను కూడా తొలగించాలని అనుకుంటున్నాము. చిన్న చిన్న గ్రామాలు రేషన్ షాపులకు దూరంగా ఉంటున్నాయి. వీరు రేషన్ తీసుకోవాలంటే వాగులు, వంకలు అడ్డం వస్తున్నాయి, కావున, ఈ నిబంధనను సడలించే ప్రయత్నం చేస్తున్నాము.

రేషన్ డీలర్లకు 20పైసలే కమిషన్ ఉన్నది. లీకేజీలు, అక్రమ తరలింపులు అరికట్టాలని కోరగా డీలర్లు అంగీకరించడం జరిగింది. త్వరలోనే రేషన్ డీలర్ల కమిషన్ పెంపుకు సంబంధించిన ఫైల్‌ను ముఖ్యమంత్రి గారికి పంపించడం జరిగింది. త్వరలోనే, ఆ సమస్య పరిష్కారమౌతుందని ఆశిస్తున్నాము.

ఫుడ్ అడ్వైజరి కమిటీలను త్వరలోనే వేయబోతున్నాము, వినియోగదారుల ఫోరానికి ఇంటర్వ్యూలు అయ్యాయి. అన్ని జిల్లాలో సరిపోను జడ్జిలు లేకపోయినట్లైతే సీనియర్ అడ్వకేట్లతో నియమించాలనే ఆలోచన ఉంది. వీటిని కూడా త్వరలో పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను. పాషాఖాద్రీ, కిషన్ రెడ్డి, రామచంద్రా రెడ్డి గార్లు రేషన్ కార్డులు తొలగిస్తున్నారని చెప్పారు. ఇలాంటి సమస్యలన్నింటిని సమీక్షించడం, ఈపోస్ ద్వారా ఎదురౌతున్న సమస్యలను పరిష్కరించడం, నెలవారిగా సమస్యలను పరిష్కరించడం, కార్డులు తొలగించిన వారికి మరల ఇవ్వడం, ఫుడ్ సెక్యూరిటి యాక్టు సంబంధించి పర్మినెంట్‌గా కార్డులు అందించే విషయమై కేంద్ర అభిప్రాయాన్ని తెలుసుకొని కార్డులపై ఫోటోలను ప్రింట్ చేసి ఇవ్వడమా లేదా రేషన్ కార్డులను ఆన్‌లైన్‌లో ఉంచే విషయంలో త్వరలోనే చర్యలు తీసుకుంటాము.

రూ.6000 కోట్ల పైచిలుకు ఖర్చు పెడుతున్న ఈశాఖలో ఇప్పటికీ, అక్కడక్కడ బియ్యం తరలిపోతున్నాయనే వార్తలు రావడం బాధాకరం. ఈ సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేసే ప్రయత్నం చేయాలని, ఇలాంటి వాటిని అరికట్టే విషయంలో మాకు తగు సూచనలు, సలహాలు ఇయ్యాలని, ఏదైనా సమాచారం తెలిస్తే మాకు అందిస్తే మా శాఖ ద్వారా తగుచర్యలు తీసుకుంటామని సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ శాఖ పరువు పెంచడంలో, ఈ శాఖ అక్రమాలను అరికట్టడంలో అందరి పాత్ర, సహకారం అందించాలని సభ్యులందరిని కోరుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి**: అధ్యక్షా, గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి, కిషన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ గార్లు క్లారిఫికేషన్స్ అడిగారు. ఉత్తర ప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వమే రుణ మాఫీని భరించినట్లైతే, మనం కూడా డిమాండ్ చేయాలని సూచించారు. ప్రధానమంత్రి గారు ప్రకటించినప్పటికి రాష్ట్ర ప్రభుత్వమే ఆ భారాన్ని మోస్తుందని గౌరవసభ్యులు కిషన్ రెడ్డి గారు తెలియజేశారు. ఒకవేళ కేంద్రమే ఈ రుణమాఫీని భరించి ఆ అప్పులను మాఫీ చేసినట్లైతే మన రాష్ట్రానికి కూడా రుణ మాఫీ చేయడానికి ఈశాసనసభ ద్వారా ఏకగ్రీవంగా ఆమోదించాలని మీ అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్రం తీసుకునే నిర్ణయానికి అనుగుణంగా మనం తగు చర్యలు చేపడుదాము. గౌరవసభ్యులు చిన్నారెడ్డి గారు అడిగిన ఇన్‌పుట్ సబ్సిడి విషయాన్ని నేను అనేకమార్లు పర్యా చేసినప్పటికి ఆ అంశం ఎక్కడో మిస్ అయింది.

గతంలో 2009-10 నుంచి 2014-15 వరకు 12,64,568 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వాల్సిన అవసరం ఉంది. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దృష్టికి తీసుకువచ్చి ప్రభుత్వం ఏర్పడిన ఒక నెలలోపే ఒకేదఫాలో రూ.480 కోట్లను చెల్లించడం జరిగింది. ఇందులో ఉద్యానశాఖకు సంబంధించినవి, హెవీ రెయిన్స్, వడగళ్ల వానకు సంబంధించినవి కొన్ని ఉన్నాయి. ఆ 480 కోట్లకు అదనంగా, జీ.ఓ.ఆర్‌టి.64, 2015వ సంవత్సరంలో వడగళ్ల వానకు 23.90 కోట్లను చెల్లించాము, జీ.ఓ.ఆర్‌టి.760, హేల్ స్ట్రామ్, ఫిబ్రవరిలో రూ.56 కోట్లు ఇచ్చాము. చాలా సందర్భాల్లో నీలం తుఫాను 2012కి 52 లక్షలు ఇచ్చాము. గౌరవ సభ్యులు చెప్పిన విషయం ఇంక్లూడ్ కావాల్సినప్పటికి కాలేదు. నేను గౌరవ ఆర్థిక మంత్రి గారితో మాట్లాడుతాను. అక్కడ ఉన్న పెండింగ్ విషయమై వారు, వారి ఫైనాన్స్

సెక్రటరి, మా ఫైనాన్స్ సెక్రటరి కూర్చొని ఎందుకు మిస్ అయిందో చర్చించుకొని, ఆ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి అనుమతి తీసుకోవాల్సి ఉంది, ఆవిషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించే ప్రయత్నం చేస్తాము.

**6.30 సా.** ఋణం కావాల్సిన వారు కొంత మంది ఉన్నారని వారు అడిగారు. మహేందర్ రెడ్డి గారు కూడా ఒక లిస్ట్ తీసుకొచ్చారు. వారు ఋణం పొందడానికి అర్హులైతే గనక ఆర్థిక శాఖ మంత్రి గారితో మీటింగ్ ఏర్పాటు చేసుకుని ఆ విషయాన్ని కూడా పరిశీలిద్దామని తెలియజేస్తున్నాను. **ఎన్.ఎస్.ఎమ్** క్రింద నేను కూడా రైతునే. బాన్స్‌వాడ మండలంలో కోటగిరి, వర్ని, బోధన్ మండలంలో బోధన్, ఎడుపల్లి, రంజన్ ఇది జోన్ ఏరియా. గతంలో ఒక్కొక్క సీజన్‌కి 10వేల నుండి 15వేల ఎకరాల చెరకు పండించేవాళ్లం. యావరేజ్‌గా 40టన్నులు వెళితే 4 నుండి 5 లక్షల చెరకు క్రెస్సింగ్ అయ్యేది. కాల క్రమేణా అనేక కారణాల వలన గిట్టుబాటు ధర రాక, సకాలంలో పేమెంట్స్ జరగక, రైతులు చెరకు పంట పెట్టడం మానేసారు. 30 నుండి 40 టన్నుల చెరకు మాత్రమే పండుతుందని గౌరవ ముఖ్యమంత్రి గారి వద్దకు రైతులందరూ వచ్చి చెప్పినప్పుడు, బోధన్, మెట్‌పల్లి, మెదక్ నియోజక వర్గాల నుండి కొంత మంది రైతులను నాలుగు బస్సుల్లో మహారాష్ట్రకు తీసుకువెళ్లాము. మహారాష్ట్రలో 100టన్నుల చెరకు పండిస్తున్నారు, మీరు కూడా ఆ విధంగా పండించే పరిజ్ఞానాన్ని పొందండని పంపించారు. అక్కడ కో-ఆపరేటివ్ సెక్టార్‌లో ఫ్యాక్టరీలు బాగా నడుస్తున్నాయి. అక్కడ మూడు రోజులు ఉండి ఫ్యాక్టరీలను చూశాము, రైతుల పొలాల వద్దకు వెళ్లి చూశాము.

నా నియోజక వర్గంలోని వర్ని, కోటగిరి మండలాల్లో చెరకు బాగా పండేది. గత పది సంవత్సరాల నుండి చెరకు పెట్టమని రైతులు అంటున్నారు. వరి పంట సంవత్సరానికి రెండు సార్లు వస్తున్నప్పుడు చెరకు పంట పెట్టి 12 నెలలు ఎందుకు ఆగాలి అని చెరకు పెట్టడం మానేశారు. బోధన్ మండలానికి సంబంధించి బోధన్‌లో చెరకు పంట పెట్టడంలేదు. ఒక్క ఎడుపల్లి మండలంలో కొద్దిగా చెరకు పంటను పెడుతున్నారు. బోధన్‌లోని ఉంసా, మందన్న, కాజాపూర్ గ్రామాల్లో చెరకు పంటను పెడుతున్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీకి, మెట్ పల్లికి, మెదక్‌కి కనీసం ఒక సీజన్‌కి 10 నుండి 12 లక్షల టన్నుల చెరకు కావాలి. లేకపోతే ఫ్యాక్టరీ నడవదు. దానివల్ల ఫ్యాక్టరీ కుంటుపడే పరిస్థితి ఉంది కాబట్టి, రైతులు గనక చెరకు పంటను పెట్టి, ఫ్యాక్టరీకి సరిపడా చెరకును పండించగలిగితే మూడు ఫ్యాక్టరీలను ఉచితంగా రిపేర్ చేస్తాము, మహారాష్ట్రలో ఏ విధంగా కో-ఆపరేటివ్ సెక్టార్ ఉందో ఆ విధంగా కమిటీ వేసుకోండని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయానికి కొంత మంది రైతులు అంగీకరించారు, కొంత మంది రైతులు అంగీకరించలేదు. చెరకు ఉత్పత్తి లేనప్పుడు ప్రభుత్వమైనా, ప్రైవేటైనా, రైతులైనా ఫ్యాక్టరీని నడపలేరు. గత 10 సంవత్సరాలుగా చెరకు పండించకపోవడం వలన ఈ పరిస్థితి ఏర్పడింది. మూడు ఫ్యాక్టరీలకు కావాల్సిన 12లక్షల టన్నుల చెరకును పండిస్తేనే ఫ్యాక్టరీ నడుస్తుంది. లేకపోతే నడవదు. అక్టోబర్ మాసంలో మొదలైతే మార్చ్, ఏప్రిల్ వరకు ఫ్యాక్టరీ నడిచేది కాని ఇప్పుడు ఒక్క నెల కూడా నడవడం లేని పరిస్థితిలో ఫ్యాక్టరీ ఉంది. రైతులకు డ్రిప్ కావాలంటే ఇస్తాము, ఫ్యాక్టరీని కూడా రిపేర్ చేసి ఇస్తామని ముఖ్యమంత్రి గారు అనేక సార్లు చెప్పారు. రైతులు ఒప్పుకోకపోవడం వలన ఆ ఫ్యాక్టరీ ఆగిపోయింది.

పసుపు విషయంలో నేను అదిలాబాద్ జిల్లా దన్నూరు వెళ్లాను. దన్నూరులో ఒక రైతు సేలం పసుపు పెట్టాడు. రైతులందరి ఆశక్తి మేరకు ఒక మీటింగ్ ఏర్పాటు చేసి వెయ్యి మంది పిలిస్తే కరీం నగర్, వరంగల్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల నుండి ఏడు వేల మంది రైతులు అక్కడికి వచ్చారు. మొదటి సంవత్సరం సేలం రకం పసుపును పండించిన రైతుల వద్ద నుండి పచ్చి పసుపును తీసుకుని వారికి సబ్సిడీ మీద సేలం పసుపును ఇచ్చాము. ఈ సేలం పసుపులో ఉన్న ప్రత్యేకత ఏమిటంటే, ఈ పసుపును బెడ్ మీద పెట్టాలి. క్రింద పెడితే పండదు. మామూలు పసుపు ఒక ఎకరానికి పది క్వింటాళ్ల విత్తనం పెట్టాలి. ఈ సేలం పసుపు ఎకరానికి రెండు క్వింటాళ్లు పెడితే చాలు. నా నియోజక వర్గంలో బెడ్లు పెట్టించి పండిస్తే పచ్చి పసుపు రెండున్నర క్వింటాళ్లు వచ్చింది. సేలం పసుపు విషయంలో పది క్వింటాళ్ల విత్తనానికి బదులు రెండు క్వింటాళ్లు పెడితే చాలు. దీనికి మినిమమ్ సపోర్ట్ ప్రైస్ కూడా లేదు. పసుపు పండించే ప్రాంతాల్లో మన రాష్ట్రం ఎక్కువ పసుపును పండిస్తుందని సభ్యులు కిషన్ రెడ్డి గారికి తెలుపుతున్నాను. దాదాపు 50 నుండి 60వేల హెక్టార్లలో మన రైతులు పసుపు పండిస్తున్నారు. దీనికి మినిమమ్ సపోర్ట్ ప్రైస్‌ను కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రకటింపచేస్తే రైతుకు లాభం జరుగుతుంది. ఋణాల రీపేమెంట్ విషయం గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఉంది. ఈ విషయంలో జీ.ఓ. కూడా ఇచ్చారు. లాంగ్ టెర్మ్ లోన్ కట్టే విషయంలో రైతుల్లో కొంత సందిగ్ధత ఉన్నది. పి.ఎ.సి.ఎస్.ల్లో కొంత ఇబ్బంది పడుతున్నారు. ఆ విషయం గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఉంది కాబట్టి, మీరు చెప్పారు కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి మేము కూడా

తీసుకెళతాము. బోనస్ గురించి అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ స్టూడెంట్ల గురించి కిషన్ రెడ్డి గారు చెప్పారు. ఆ విషయాన్ని కూడా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తాను. మంత్రిగా నేను ఇక్కడ ప్రకటించే అంశం కాదు.

